తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM విజయవాడ fb.com/vaartha




PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

15-1-2019 మంగళవారం సంపుటి : 24 సంచిక : 347 పేజీలు :16 వెల : 6.50






# కొత్త అభివృద్ధి పథకాలపై సర్కార్ దృష్టి!



## అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ప్రజాకర్షక కార్యక్రమాల రూపకల్పన

## కేంద్రం సహకరించకపోయినా ప్రాజెక్టులకు ఆగని నిధులు

## రైతులకు 9గం. ఉచిత విద్యుత్‌తోపాటు త్వరలో మరికొన్ని పథకాలు

**వి.ఎ.నారాయణ / అమరావతి ప్రధాన ప్రతినిధి**

సార్వత్రిక ఎన్నికల ముంచుకొస్తున్న తరుణంలో అధికార తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధి, సంక్షేమ పథకాలే ధ్యేయంగా గతంలో ఏప్రభుత్వం అమలుచేయని విధంగా అమలుచేస్తూ ప్రజలతో మమేకమవుతుండగా వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి ఎటుతిరిగి అధికారం చేజిక్కించుకోవడానికి ఏకంగా నవరత్నాలు ప్రకటనతో 14నెలలపాటు ప్రజాసంకల్పయాత్రతో పర్యటన కొనసాగిసు_ంటే టిడిపి అధిష్టానానికి ఏమి దిక్కుతోచలేదు. ఈనేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నవరత్నాల హామీలకు భిన్నంగా అలాగే గత ఎన్నికల్లో వైఎస్సార్సీ అధినేత జగన్ ఈనవరత్నాల హామీలను గతఎన్నికల్లో ఎందుకు ప్రకటించ లేకపోయారని ప్రశ్నిస్తూ ఏకంగా బాబు పెన్షన్లు, రైతులకు ఉచిత అదనపు విద్యుత్, ఉచితంగ పంపుసెట్లు ప్రకటనతో వైఎస్సార్సీ నేతలు సమాలోచనలోపడి తాము అధికారంలోనికి వస్తే నవరత్నాల అమలు అని జగన్ అంటుండగానే తాజాగా బాబు ప్రకటించిన పెన్షన్లు, 9గంటల ఉచిత విద్యుత్‌తో బాబుపాలనపై ప్రజలకు నమ్మకాలు పెరిగాయని ఇక బాబు ఎన్నికలు సమీపించేలోపు మరెన్ని ప్రజారంజక పథకాలను ప్రకటిస్తారోనని వైఎస్సార్సీ శ్రేణులు ఢీలాపడినట్లు తెలుస్తుంది. ఆ రెండు పార్టీలకు ఇవే చివరి ఎన్నికల తరహాలో ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి.

రాష్ట్ర విభజన అనంతరం రాష్ట్రానికి ఆర్థిక కష్టాలతోపాటు కేంద్రం పూర్తిగా సహకరించకపోవడం విభజనచట్టం హామీలమేరకు కేంద్రం హామీలను పట్టించుకోకపోవడం ప్రత్యేకహోదాకు చేతులేత్తేసినవి. ఈనేపథ్యంలో బిజెపి, వైఎస్సార్సీ, జనసేన, వామపక్షాలు బాబుపాలనపై ప్రతినిత్యం అవాకులు చవాకులు అల్లుతూ ఆరోపిస్తున్నారు. ఈ ఆరోపణలను ఎదుర్కొని వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడగాలంటే బాబు ప్రతిపక్షాల ఆరోపణలు తిపి ్ౖకొట్టేందుకు ప్రజాకర్షణ పథకాలపైనే దృష్టి సారించారు. ఎన్నికల్లో ప్రతిపార్టీ అన్నదాత, బడుగుబలహీన వర్గాలకు చెందిన పెన్షన్లపైనే హామీలు గుప్పించేవారు. అయితే బాబు అధికారంలోనికి వచ్చినప్పటినుంచి రైతులకు ఉచితంగా 7గంటల విద్యుత్ సరఫరా చేస్తుండగా ఇప్పుడు ఏకంగా 9గంటలు నాణ్యమైన విద్యుత్ ఉచితంగా సరఫరాతోపాటు లక్ష రూపాయలు పంపుసెట్లకు, సబ్సిడీతో రైతులందరికి ఇవ్వనున్నారు. ప్రస్తుతం బాబు ప్రకటించిన మేరకు సబ్సిడీ రూ.7,230కోట్లు, 9గంటల విద్యుత్ ఉచిత సరఫరాకు రూ.1,200కోట్లు ఆర్థిక భారం పడడం 17లక్షలమంది రైతులు ≫2

# కర్ణాటకలో మళ్లీ 'రిసార్ట్' రాజకీయం

## అధికార కాంగ్రెస్, జెడిఎస్ సంకీర్ణంలో కుమ్ములాటలు

## బిజెపి ఎమ్మెల్యేలు 100 మంది గుర్‌గావ్‌లో మకాం!

## ఆచూకీ దొరకని ఐదుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు

**బెంగళూరు, జనవరి 14:** కర్ణాటక రాజకీయాల్లో కొత్త వివాదం చెలరేగుతోంది. అటు బిజెపి, ఇటు కాంగ్రెస్ జెడిఎస్ సంకీర్ణ భాగస్వాముల్లో అంతర్గతంగా కుమ్ములాటలు ప్రారంభం అయ్యాయి. ఎవరికివారే ఒకరిపై ఒకరు ఎమ్మెల్యేలను ప్రలోభాలకు గురిచేస్తున్నారని, కొనుగోళ్లు చేస్తున్నారని విమర్శలుచేస్తున్నారు. బిజెపికి చెందిన 100 మంది ఎమ్మెల్యేలు గురుగావ్‌లో మకాం వేసి ఉంటే ఐదుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఆచూకీ తెలియడంలేదన్న వార్తలు గుప్పుమన్నాయి. ఐదుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కనిపించకపోవడంతోనే ≫2

## ఉభయ గోదావరి జిల్లాల్లో ఒక్క రోజునే

# రూ.150 'కోడి కోట్లు'



నిబంధనలు ఉల్లంఘించి బరితెగించిన 'ఘనులు'

69 చోట్ల పోలీసు దాడులు, 200 మంది అరెస్టు

**వడ్డాది మధుసూర్యప్రకాష్/ఏలూరు**

ఎప్పటిలాగే అధికార పందెం కోడి బరితెగించింది. రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఉత్తర్వులను అనుసరించి కోడిపందాలను నిలుపుదల చేసేందుకు పోలీసులు ఎన్ని హెచ్చరికలు, ప్రయత్నాలు చేసినప్పటికీ వాటిని బేఖాతరు చేస్తూ సాంప్రదాయం ముసుగులో భారీ ఎత్తున జూదక్రీడకు తెరలేపారు. వందల కోట్లు ఈ జూద క్రీడలో చేతులు మారాయి. కోడి కాళ్ళకు కత్తులు కట్టి నెత్తురోడుతూ జరిగే పోరాటాన్ని చూసి రాక్షస ఆనందాన్ని ఆస్వాదించారు. ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా 14,15,16 తేదీల వరకు పశ్చిమగోదావరి జిల్లాలో వందల సంఖ్యలో బరులు సిద్ధం చేసి కోడిపందాలు నిర్వహించడానికి నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కోడిపందాలు నిర్వహించకూడదని గత వారం రోజులుగా వివిధ రూపాల్లో ప్రచారం చేసి పందాల నిర్వహణకు సిద్ధం చేసిన బరులు తొలగించి, కోడి కత్తులు కట్టేవారిపై, తయారు చేసే వారిపై బైండోవర్ కేసులు నమోదు చేసిన పోలీసులు సోమవారం కూడా జిల్లాలో 69 చోట్ల దాడులు చేసి 200 మందిని అరెస్ట్ చేశారు. అదే విధంగా 120 కోళ్ళను, 110 కోడి కత్తులు స్వాధీనం చేసుకుని ఒక లక్షా 20 వేలు నగదును సీజ్ చేశారు. అలాగే జిల్లాలో 12 చోట్ల పేకాట శిబిరాలపై రైడింగ్ చేసి 68 మందిని అరెస్ట్ చేసి 42,470 సొమ్ము స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా సోమవారం ఉదయం ≫2

## ఇరాన్‌లో కూలిన కార్గో విమానం 3లో

# 15 మంది దుర్మరణం

## నేటినుండే అర్ధ కుంభ్‌మేళా 2లో



## శాటిలైట్ ద్వారా

# ఇంటింటికి గ్యాస్

## దక్షిణభారతంలోనే తొలిసారి డోకిపర్రులో ప్రారంభం

**విజయవాడ, జనవరి 13 ప్రభాతవార్త ప్రతినిధి:** శాటిలైట్ విధానంద్వారా దక్షిణ భారత దేశంలోనే తొలిసారిగా ఇంటింటికి పైపుల ద్వారా గ్యాస్ సరఫరాను పీపీ రెడ్డి, పీవీ కృష్ణారెడ్డి దంపతులు సోమవారం ప్రారంభించారు. అనంతరం పీపీ రెడ్డి మాట్లాడుతూ డోకిపర్రు పరిధిలో 1500 గృహాలకు గ్యాస్ సరఫరా చేసేలా 20కిలోమీటర్ల మీడియం డెన్సిటీ పాలిథలీన్ పైప్‌తో గ్యాస్ లైన్లు ఏర్పాటు చేశామన్నారు. శాటిలైట్ విధానంద్వారా రాష్ట్రంలో వంటగ్యాస్ సరఫరా అవుతున్న ≫2

# కన్హయ్యపై దేశద్రోహం కేసు



## 36మందిపై 1200 పేజీల ఛార్జిసీటు

**న్యూఢిల్లీ, జనవరి 14:** జెఎన్‌యు క్యాంపస్‌లో పార్లమెంటుపై దాడి నిందితుడు అఫ్జల్‌గురు సంస్మరణ సభ నిర్వహించి భారత్ వ్యతిరేక నినాదాలు చేసారని అభియోగాలు నమోదుచేసిన ఢిల్లీపోలీసులు సోమవారం 1200 పేజీల ఛార్జిషీటును దాఖలుసారు. కన్హయ్యకుమార్, ఉమర్ ఖలిద్‌లపై దేశద్రోహ నేరం కింద కేసులు నమోదుచేసి విచారణజరిపి ఛార్జిషీటును దాఖలుచేసారు. పార్లమెంటుపై దాడిసంఘటనకు కుట్రదారుడు అఫ్జల్‌గురును ఉరితీయడంపై నిరసన తెలుపుతూ ఢిల్లీ జవహర్‌లాల్ నెహ్రూ వర్సిటీలో నిర్వహించిన సభకు సంబంధించి పాటియాలా హౌస్ కోర్టుల్లో ఛార్జిషీటును దాఖలుచేసారు. అభ్యంతర ≫2



అమెరికాలోని జార్జియాలోగల ఇఎంఒఆర్‌వై వర్సిటీ ప్రొఫెసర్ డా. జగదీష్ ఎన్ సేఠ్ నుండి సోమవారం న్యూఢిల్లీలో ఫిలిప్ కోట్లెర్ ప్రెసిడెన్షియల్ అవార్డు స్వీకరిస్తున్న ప్రధాని మోడీ

## దేశద్రోహం కేసు

≫ కరమైన, భారత వ్యతిరేక నినాదాలు ఈ కార్యక్రమంలో చేసారని పోలీసులు పేర్కొన్నారు. మొత్తం 1200 పేజీల ఛార్జిషీటులో వీడియో సహిత ఆధారాలు, ప్రత్యక్షసాక్షుల వివరణ వంటి వాటితో మొత్తం సమగ్ర నివేదికను ఒక ట్రంకుపెట్టెలో కోర్టుకు నివేదించారు. కన్హయ్య కుమార్, సయ్యద్ ఉమర్ ఖలిద్ అనిర్బన్ భట్టాచార్యలను ఛార్జిషీటులో పొందుపరిచారు. వారిపై ఐపిసి సెక్షన్లు 124(ఎ) దేశద్రోహం, 323 (కావాలనే భౌతికను అవమానించడం, 465 ఫోర్జరీ, 471 ఫోర్జరీ దస్త్రాలను అసలైన వాటిగా వినియోగించడం, 143 చట్టవ్యతిరేకంగా గుమికూడటం, సెక్షన్ 149ప్రకారం ఒకే అంశంపై సామూహికంగా గుమికూడటం, 147 దాడులకు పాల్పడే కుట్రలుచేయడం, 120బి నేరపూరిత కుట్రకు పాల్పడటం వంటి అభియోగాలను నమోదుచేసారు. అంతేకాకుండా మొత్తం 36 మందిపై ఛార్జిషీటు నమోదుచేస్తే వీరిలో ఏడుగురు కాశ్మీరీ విద్యార్థులు కూడా ఉన్నారు. కాశ్మీరీ విద్యార్థులు వారి ముఖాలకు మాస్కులు ధరించి వెనకనే నిలిచారని, ఇదే వీరి భాగస్వామ్యం కూడా ఉన్నట్లు వీడియోక్లిప్పింగులలో కనిపించిందన్నారు. అంతేకాకుండా భారత వ్యతిరేక నినాదాలు చేసారని, చట్టవ్యతిరేకంగా గుమికూడి అఫ్జల్‌గురు సంతాపసమావేశం నిర్వహించారని ఆరోపించారు. ఛార్జిషీటులో పోలీసులు 36మంది విద్యార్థులను నమోదుచేస్తే వారిలో విద్యార్థి నాయకులు షేహ్లా రషీద్, అప్రాజితా రాజాలు కూడా ఉన్నారు.

# సర్కార్ దృష్టి!

≫ లబ్ధిపొందడం జరుగుతోంది.అలాగే ఇక పింఛన్ల విషయానికొస్తే 54,14,000మంది పెన్షన్లు పొందుతుండగా జన్మభూమిలో మరో 3లక్షల మంది పెన్షన్‌దారులను ఎంపిక చేశారు.ఈ పింఛన్ల విషయంలో ఇప్పటికే బాబు అధికారంలోనికి వచ్చిన అనంతరం రూ.1000లు కొంతమందికి,రూ.1500లు కొంతమందికి చొప్పున పెన్షన్లను బాబు అధికారంలోనికి వచ్చిన అనంతరమే పెన్షన్లు పెంచారు.అయితే ప్రస్తుతం వైసీపీ జగన్ తనపాదయాత్రలో ప్రకటించిన ప్రకటనకు ఎత్తుగడను ఎదుర్కోవడానికి సంక్రాంతి బోనంజా పేరుతో రూ.1000ల పింఛన్ తీసుకుంటున్న వృద్ధులు,వితంతువులకు రూ.1000ల నుంచి రూ.2000,దివ్యాంగులు,గీత,చేనేత కార్మికులు,హెచ్‌ఐవి రోగులు,గంగపుత్రులు,ఒంటరి మహిళలు,హిజ్రాలకు (ట్రాన్స్‌జెండర్),డయాలసిస్ పేషెంట్లకు రూ.1500నుంచి రూ.3వేలు పింఛన్ ప్రకటించడం వెంటనే పంపిణీకి అమల్లోనికి తీసుకురావాలని బాబు ఆదేశించారు.దీంతో వైసీపీ పార్టీకే కాక మిగిలిన ప్రతిపక్షాలకు కూడా మింగుడు పడడం లేదు రానున్న ఎన్నికల్లో వారి హామీలు,పాలసీలు పారిపోస్థితులు కన్పించడంలేదని నేతలు అంటున్నారు. జగన్ తనకు మైలేజ్ తెస్తాయనుకొని ప్రకటించిన హామీలను యథాతధంగా ముఖ్యమంత్రి అమలు చేసేస్తున్నారనేది జగమెరిగిన సత్యం.రానున్న ఎన్నికల్లో తనకు ఓట్లు తెచ్చి పెడతాయని భావించిన వైసీపీ నేతలకు ఇప్పుడు తాజాగా బాబు ప్రకటనతో జగన్ ఇచ్చిన హామీలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లోలేరనేది జగమెరిగిన సత్యం.తాజాగా బాబు ప్రకటన్నే ప్రజలు విశ్వసించి ప్రజాదారణ లభించగలదని రాజకీయపరిశీలకులు భావిస్తున్నారు.

జగన్ ఎలాగైనా అధికారంలోకి రావాలనే లక్ష్యంతో నవరతా ్నలకు పదునుపెట్టి ఎన్నికలకు ముందస్తుగానే తన ఎన్నికల ప్రణాళికను ప్రకటించారు.ఆ ప్రకటనలో సామాజిక పెన్షన్లు పెంపు రెండువేలకు పెంచుతామని వెల్లడించినవే.ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెన్షన్ల పెంచడంతో వైసీపీ శ్రేణులు అంతర్మథనంలో పడ్డారు.ముందుగా పెన్షన్లు పెంపు విషయంలో జగన్ తన నవరత్నాల ద్వారా రూ.2వేలుపెంచుతానని తమకు ఓటర్లనుంచి సంపూర్ణ ఆదరణ లభిస్తుందని జగన్ ఇచ్చిన హామీలు వ్యూహాత్మం కావడం బాబు ఏకంగా అమలు చేయడంతో ప్రజల్లో బాబుపై ఉన్న అరాకొర వ్యతిరేకత పూర్తిస్థాయిలో తగ్గుతుందని వైసీపీ నేతలే అంటున్నారు.

అలాగే జగన్ తన నవరత్నాల్లో తొమ్మిది గంటల విద్యుత్ అందిస్తానని హామీ ఇచ్చి రైతులను ఆకట్టుకునేందుకు ఎత్తుగడలు వేస్తుండగా బాబు 9గంటల నాణ్యమైన విద్యుత్ ఇస్తానని ప్రకటించి ఉచిత పంపుసెట్లు కూడా అమలుచేసేందుకు ప్రకటించారు.సంబంధిత అధికారులకు వెంటనే విధివిధానాలు రూపొందించి తక్షణమే అమల్లోకి తీసుకురావాలని ఆదేశించారు.ఇకపోతే జగన్ తనహామీల్లో 9గంటల ఉచిత విద్యుత్ పగటిపూట ఇచ్చేలా తనపాదయాత్రల్లోను, నవరత్నాల ప్రకటనల్లో పేర్కొన్నారు. చంద్రబాబు మాత్రం పగటి పూట అని చెప్పకుండా తొమ్మిది గంటల ఉచిత విద్యుత్ వల్ల 17లక్షల మంది రైతులు లబ్ధిపొందుతారని మరో 1లక్షమందికి నూతన కనెక్షన్లు ఇస్తామని ప్రకటించారు.

జగన్ మాత్రం తాను ఇస్తున్న హామీలను అధికారంలో ఉన్న చంద్రబాబు నాయుడు అమలు చేసే అవకాశం లేకపోలేదని ఊహించినట్లు తెలిసింది.జగన్ హామీలను సీఎం చంద్రబాబు అమలు చేస్తే ఆ క్రెడిట్ తనకే దక్కుతుందని జగన్‌తోపాటు ఆపార్టీ శ్రేణులు కూడా భావిస్తున్నారు.ఎన్నికల ముందు వరకు అమలు చేయకుండా తాను ప్రకటించిన తరువాత మాత్రమే వాటిని అమలు చేస్తే ప్రజలు విశ్వాసంలోనికి తీసుకోరన్నది కొంతమంది వైసీపీ నేతలు భావిస్తున్నారు.మొత్తంమీద నవరత్నాల్లో ప్రధానమైన పిన్షన్లు,అన్నదాతలపైనే వైసీపీ శ్రేణులు ఆశలుపెట్టుకొని తాము అధికారంలోనికి వచ్చిన తర్వాత అమలుచేస్తామని ప్రకటించడం బాబు అనూహ్యంగా ఆ రెండు హామీలను అమలుకు ఆదేశాలివ్వడంతో వైసీపీ ఖంగుతినింది.మరికొన్ని రోజుల్లో బాబు నవరత్నాలన్నింటిని అమలు చేసినా ఆశ్చర్యపడాల్సిన పనిలేదు.దీంతో వైసీపీతోపాటు రాష్ట్రంలోని అన్ని రాజకీయపార్టీలకు చెందిన నేతలు తాము జరగనున్న ఎన్నికల్లో ఇవ్వాల్సిన హామీలు ఏమిలేవని ఇక ప్రజల ముందుకెళ్ళి ఓట్లు ఏమి అడగాలని తలలు పట్టుకుంటున్నారు.

# నేటినుండే అర్ధ కుంభ్‌మేళా

## ప్రయాగరాజ్‌లో భారీ ఏర్పాట్లతో సర్వం సిద్ధం

**లక్నో, జనవరి 14:** రాష్ట్రంలోని ప్రయాగరాజ్‌లో జరిగే కుంభ్‌మేళాకు సంబంధించి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ప్రభుత్వం అన్ని ఏర్పాట్లుపూర్తిచేసింది. ఈనెల 15నుంచి ప్రారంభం అవుతున్న కుంభ్‌మేళా మార్చి 4వరకూ జరుగుతుంది. 3600 కోట్ల వ్యయంతో చేపట్టిన నిర్మాణ పనులన్నీ పూర్తిచేసారు. అత్యాధునిక వ్యవస్థతో 3డి కియోస్క్‌లనుసైతం ఏర్పాటుచేస్తున్నారు. అలాగే విఆర్‌హెడ్‌సెట్‌లద్వారా యాప్‌ను డౌన్‌లోడ్‌చేసుకుని కీలక ఘట్టాలనుసైతం వీక్షించే సదుపాయం ఉంది. సుమారు 20లక్షలమందికి అనువైన టెంట్‌సిటీని ఏర్పాటుచేసారు.వీటిలో స్యూట్లు, డబుల్ బెడ్‌రూమ్, కామన్ టెంట్‌లను కూడా ఏర్పాటుచేసారు. యాత్రీకులకు ఎలాంటి కష్టం లేకుండా మొత్తం ఏర్పాట్లుచేసినట్లు ప్రభుత్వంప్రకటించింది. షహీస్నాన్‌తో ప్రారంభం అవుతున్న కుంభ్‌మేళాలో అత్యంత కీలక ఘట్టాలుగా మకర సంక్రాంతి, పౌష్ పూర్ణిమ,మౌని అమావాశ్య, బసంత్ పంచమి, మాఘిపూర్ణిమా, మహాశివరాత్రిలలో భక్తులు లక్షలాదిగా తరలివస్తారని అంచనా. సుమారు 12కోట్ల మందికిపైగా దేశవిదేశాలనుంచి యాత్రీకులు ప్రముఖులు, వివిఐపిలు సందర్శింస్తారని ప్రభుత్వం ముందుగానే అంచనావేసి భారీ స్థాయిలో ఏర్పాట్లుచేసింది. గతంలో ఏడు కోట్లమంది యాత్రీకులు కుంభ్ మేళాను సందర్శించినట్లు అధికారిక గణాంకాలే చెపుతున్నాయి. దూరదర్శన్, ఆలిండియా రేడియోలుసైతం ప్రత్యక్షప్రసారాలకు ఏర్పాట్లుచేసుకున్నాయి. మొత్తం 45 కిలోమీటర్ల వైశాల్యంలో 20 కిలోమీటర్ల పరిధిలోఏర్పాట్లు భారీగాజరిగాయి. ఈసారి కుంభ్‌మేళాకోసం అక్షయ్‌వట్, సరస్వతి కూప్‌లను సైతం భక్తుల దర్శనానికి మిలిటరీ అనుమతించింది. ప్రపంచంలోనే అతిపెద్ద తాత్కాలిక నగరంగా టెంట్‌సిటీని ఏర్పాటుచేసింది. 40వేలకుపైగా ఎల్ఇడి బల్బులు ఏర్పాటుచేసారు. కుంభ్ మేళా ప్రాంతంలో ఎలాంటిసంఘటనలు చోటుచేసుకోకుండా సమీకృత నియంత్రణ నిర్వహణ కేంద్రాన్ని ఏర్పాటుచేసారు. మొత్తం వెయ్యికిపైగా సిసిటివికేమేరాలను ఏర్పాటుచేసారు. కుంభ్‌మేళా మొత్తంగా ఏర్పాట్లు 3200హెక్టార్లపరిధిలో ఏర్పాట్లుపూర్తిచేసినట్లు ప్రభుత్వంప్రకటించింది. ప్రయాగ రాజ్‌కోసం 800కిపైగా ప్రత్యేకరైళ్లను నిర్వహిస్తున్నారు. అలాగే కొన్ని కొత్త విమానాలను కూడా నడుపుతున్నట్లు ఎయిర్ ఇండియా ప్రకటించింది. యుపి ప్రభుత్వం హెలికాప్టర్ సేవలను సైతం ప్రారంభించింది. వర్చువల్ రియాల్టీ దృశ్యఅనుభవంకోసం యాత్రీకులకు పదిస్టాల్స్ ఏర్పాటుచేసింది. పౌరులకు సమాచారం కోసం సుమారు 10 కోట్లకుపైగా ఎస్ఎంఎస్‌లు ఇచ్చినట్లు తెలిపింది.

మంగళవారం 15-1-2019 వార్తాఫలం

**వార్తాఫలం** మంగళవారం 15-1-19

**మేషం:** ధనాభివృద్ధికి మంచిరోజులు. వస్తువుల నాణ్యత పాటించండి. సమయ స్ఫూర్తి అవసరం.

**వృషభం:** ధనయోగత తగ్గును. నిలకడగా పనులు పూర్తి చేస్తారు. సామాన్య సంతోషములు.

**మిథునం:** మీ అభిలాష నెరవేరుతుంది. ప్రయత్నం ఫలిస్తుంది. కొన్ని సాహసోపేత కార్యములు చేస్తారు.

**కర్కాటకం:** ధనాభివృద్ధికి మంచిరోజులు వస్తాయి. సమయస్ఫూర్తి అవసరము.

**సింహం:** భూ సంబంధ వ్యవహారాలందు నష్టములు. ఊహించిన కష్టములు కలుగుతాయి.

**కన్య:** ధనాభివృద్ధికి మంచిరోజులు. వస్తువుల నాణ్యత పాటించండి. సమయస్ఫూర్తి అవసరం.

**తుల:** కొన్ని సాహసోపేతమైన కార్యాలు చేస్తారు. నిందారోపణలు అనుభవిస్తారు. మనోచింతన.

**వృశ్చిక:** ధనాభావృద్ధికి మంచి రోజులు. వస్తువుల నాణ్యత పాటించండి. సమయస్ఫూర్తి అవసరం.

**ధనస్సు:** కొన్ని సాహసోపేతమైన కార్యాలు చేస్తారు. నిందారోపణలు అనుభవిస్తారు. మనోచింతన.

**మకరం:** ధనాభివృద్ధికి మంచిరోజులు. వస్తువుల నాణ్యత పాటించండి. సమయస్ఫూర్తి అవసరం.

**కుంభం:** సాహసోపేతమైన కార్యాలు చేస్తారు. నిందారోపణలు అనుభవిస్తారు. మనోచింతన.

**మీనం:** మీరు చేపట్టిన కార్యాలు విజయవంత మౌతాయి. ధనలాభము అన్నింటా పొందుతారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

బుధవారం 16-1-2019 వార్తాఫలం

**వార్తాఫలం** బుధవారం 16-1-19

**మేషం:** అభిలాష నెరవేరుతుంది. ప్రయత్నం ఫలిస్తుంది సాహసోపేత కార్యములు చేస్తారు.

**వృషభం:** నూతన గృహనిర్మాణములు ప్రారంభించుటకు మంచిరోజులు. జాగ్రత్త అవసరం.

**మిథునం:** వ్యాపారపరమైన ధనలాభాలు పొందుతారు. సమయస్ఫూర్తి, మెలకువ అత్యవసరం.

**కర్కాటకం:** మీ అభిలాష నెరవేరుతుంది. ప్రయత్నం ఫలిస్తుంది. కొన్ని సాహసోపేత కార్యములు చేస్తారు.

**సింహం:** వ్యవహారములందు జయం. సోదరులు సఖ్యత కల్గి సంతోషాన్ని అనుభవిస్తారు.

**కన్య:** మీ అభిలాష నెరవేరుతుంది. ప్రయత్నం ఫలిస్తుంది. సాహసోపేత కార్యములు చేస్తారు.

**తుల:** గతంలో నిలిచియున్న పనులకు శాశ్వత పరిష్కారములు. స్థల మార్పులుండవచ్చు.

**వృశ్చిక:** మీ అభిలాష నెరవేరుతుంది. ప్రయత్నం ఫలిస్తుంది. సాహసోపేత కార్యములు చేస్తారు.

**ధనస్సు:** గతంలో నిలిచియున్న పనులకు శాశ్వత పరిష్కారములు లభిస్తాయి. స్థల మార్పులుండవచ్చు.

**మకరం:** మీ అభిలాష నెరవేరుతుంది. ప్రయత్నం ఫలిస్తుంది. సాహసోపేత కార్యములు చేస్తారు.

**కుంభం:** గతంలో నిలిచియున్న పనులకు శాశ్వత పరిష్కారములు. స్థల మార్పులుండవచ్చు.

**మీనం:** ఆర్థిక వ్యయములు తగ్గుటకు ప్రణాళిక ఏర్పాటు చేసుకొనుట మంచిది. భగవత్ చింతన.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

**వారం - వర్జ్యం**

**15-1-2019 మంగళవారం**
శ్రీ విళంబినామ సంవత్సరం, దక్షిణాయణం,
పుష్యమాసం, శుక్లపక్షం, కార్తి పూర్వాషాఢ
శు.నవమి రా.12.45
అశ్విని మ. 01.57
వ.ఉ. 9.46-11.26వ.
పునఃవ.రా.11.39-1.16వ.
రా.కా.మ.3.00-4.30
యమ ఉ.9.00-10.30

**వారం - వర్జ్యం**

**16-1-2019 బుధవారం**
శ్రీ విళంబినామ సంవత్సరం, దక్షిణాయణం,
పుష్యమాసం, శుక్లపక్షం, కార్తి పూర్వాషాఢ
శు౹దశమి రా.12.03
భరణి మ.02-13
వ.రా.1-57-3.31వ
రా.కా మ.12.00-1.30
యమ ఉ.7.30-9.00

# 'రిసార్ట్' రాజకీయం

≫ బిజెపి ఆపరేషన్ కమలం ప్రారంభించిందని కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తోంది. ఇపుడు కర్ణాటక రాజకీయాలు ఢిల్లీపరిసరాలకు పాకిపోయాయి. గురుగావ్ సమీపంలోని రిసార్టులో ఉంచిన ఎమ్మెల్యేలను కర్ణాటక ముఖ్యమంత్రి కుమారస్వామి కొనుగోలుకు కుట్రలుచేస్తున్నారని ఆరోపించింది. జనతాదళ్ ఎస్‌పార్టీ తమ ఎమ్మెల్యేలను చీల్చాలని చూస్తోందని, మేం అంతా సమైక్యంగా ఉన్నామని, ఒకటిరెండురోజులపాటు ఢిల్లీలోనే ఉంటామని మాజీముఖ్యమంత్రి బిఎస్ యెడ్యూరప్ప వెల్లడించారు. మేం ఎప్పుడూ ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పాటుకు కృషిచేయడంలేదని, కాంగ్రెస్ పార్టీయే బిజెపి ఎమ్మెల్యేలను కొనుగోలుచేయాలని ఆకర్షిస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ కూడా తమ ఎమ్మెల్యేల్లో ఒక గ్రూప్ అద1శ్యం అయిందని, బిజెపి ఆపరేషన్ లోటస్ ప్రారంభించినందనే తెలుస్తోందని, 2008లో కూడా ఒకపర్యాయం బిజెపి ఇదే విధానం అనుసరించిందని అనేకమంతి ప్రతిపక్ష నాయకులను కొనుగోలుచేసే కుట్రలుచేసిందని ఆరోపనలు చేసింది. 224 మంది కర్ణాటకశాసనసభలో జెడిఎస్ కాంగ్రెస్ కలిపి 118 మంది ఎమ్మెల్యేలున్నారు. మెజార్టీ మార్కు 113 కంటే ఎక్కువమందే ఉన్నారు. బిజెపికి 104 మంది ఎమ్మెల్యేలున్నారు. మెజార్టీకి సంఖ్యాపరంగా తగ్గింది. ఐదుగురు ఎమ్మెల్యేలు కనిపించకపోవడంతోనే కాంగ్రెస్ బిజెపి ప్రలోభాలకు గురిచేస్తోందన్న విమర్శలు లేవదీసింది. కుమారస్వామి మాత్రం వారంతా ముంబయి హోటల్‌లోఉన్నారని, వ్యక్తిగత కారణాలపై వెళ్లారని, వారు నిరంతరం తనతోటచ్‌లోనే ఉన్నారని వెల్లడించారు. తనకు తెలిపిన తర్వాతనే ముంబయికి వెళ్లారని, తమ ప్రభుత్వం ఎలాంటి ప్రమాదంలో లేదని ముఖ్యమంత్రి వెల్లడించారు.

# 'కోడి కోట్లు'

≫ వరకు వివిధ ప్రాంతాల్లో జరిగే కోడి పందాల శిబిరాలను ధ్వంసం చేసిన పోలీసులు మధ్యాహ్నం నుండి చూసిచూడనట్లు వదిలేశారనే ప్రచారం జోరుగానే సాగుతుంది. దీనికి ముఖ్య కారణం అధికార ప్రజాప్రతినిధుల నుండి వచ్చిన వత్తిడేనని తెలుస్తుంది. పోలీసులు ఎన్ని విధాలుగా కోడిపందాలను అడ్డుకుందామని చూసినప్పటికీ అధికార అండదండలతో యధేశ్చగా నిర్వాహకులు కోడిపందాలు ప్రారంభించారు. రాత్రి వేళ ఫ్లడ్‌లైట్ల కాంతిలో కోడిపందాలు అడ్డు అదుపు లేకుండా కొనసాగాయి. కోడిపందాల నిర్వహణలో పశ్చిమగోదావరి, తూర్పు గోదావరి జిల్లాలదే పైచేయి. ఈ రెండు జిల్లాల్లో జరిగే కోడి పందాలను తిలకించడానికి దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన భారీ పారిశ్రామిక వేత్తలతో పాటు చలనచిత్ర రంగం, ప్రముఖులు హాజరవుతున్నారంటే ఇక్కడ జరిగే కోడిపందాలకు ఎంతటి క్రేజ్ వుందో అర్ధం చేసుకోవచ్చు. కోడిపందాలు నిర్వహించే శిబిరాల్లో మూడు రోజుల పాటు హాజరయ్యే ప్రముఖులకు సకల సౌకర్యాలను నిర్వాహకులు ఏర్పాటు చేస్తారు. అంతేకాకుండా ఆయా శిబిరాల్లోకి వెళ్ళాలంటే ప్రైవేటు సెక్యూరిటీని ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన భద్రతలు చేపడుతున్నారంటే కోడిపందాలకు ఎంతటి ప్రాధాన్యత ఇస్తున్నారనే స్పష్టమవుతుంది. మూడు రోజుల పాటు జరిగే ఈ కోడిపందాలపై పార్కింగ్ ఫీజు, వివిధ వ్యాపారాల ద్వారా వచ్చే సొమ్ముతో పాటు, బెల్టు షాపుల తదితరాల ద్వారా నిర్వాహకులకు కోట్లతో సొమ్ము మిగులుతుందంటే ఆయా శిబిరాల్లో పందాలు ఏ స్థాయిలో జరుగుతున్నాయో అర్ధం చేసుకోవచ్చు. ముఖ్యంగా పశ్చిమ గోదావరి జిల్లాలో వెంప, సీసలి, ఐ.భీమవరం, పెదవేగి, జంగారెడ్డిగూడెం, లింగపాలెం, భీమడోలు, చింతలపూడి, నిడదవోలు, తదితర ప్రాంతాల్లో జరిగే కోడిపందాలు లక్షల్లో జరుగుతున్నాయి. ఈ ప్రాంతాల్లో ఏర్పాటు చేసే శిబిరాల్లో కోడిపందాలు రూ.5 లక్షల నుండి ప్రారంభమై రూ.50 లక్షల వరకు పందాలు జరుగుతున్నాయంటే అతిశయోక్తికాదేమో. మిగిలిన అన్ని ప్రాంతాల్లో అయితే వందల సంఖ్యలో కోడిపందాల శిబిరాలు వెలిశాయి. మండలానికి సుమారు 10 నుండి 15 వరకు కోడిపందాల శిబిరాలు ఏర్పడ్డాయి. ఆయా శిబిరాల్లో విచ్చలవిడిగా మద్యం ఏరులై పారింది. బెల్టు షాపులను నిర్వహించకూడదని చెబుతూ వచ్చిన ఎక్సైజ్ శాఖకు మాత్రం ఈ మూడు రోజుల పాటు కోడిపందాల శిబిరాల్లో వెలిసిన బెల్టు షాపులు మాత్రం కానరావడం లేదనే చెప్పారు. ఈ శిబిరాల్లో ఏర్పాటు చేసిన బెల్టు దుకాణాల్లో మద్యం బాటిల్‌పై వున్న ఎమ్మార్పీ ధరకంటే రూ.30 నుండి ,రూ.50లు వరకు అధిక ధరలకు విక్రయించడం గమనార్హం. వీటికి తోడు పదుల సంఖ్యలో పేకాట, గుండాట శిబిరాలు వెలిశాయి. సోమవారం జిల్లాలో ఒక్క రోజే సుమారు రూ.150 కోట్ల వరకు సొమ్ము చేతులు మారినట్లు ప్రచారం జోరుగానే సాగింది.

లింగపాలెం మండలం కలరాయనగూడెం, ములగలంపాడు, మల్లేశ్వరం ప్రాంతాల్లో భారీ బరులు సిద్దం చేసి కోడిపందాలు నిర్వహించారు. అదే విధంగా చింతలపూడి మండలంలో సీతానగరం, చింతపల్లిలో భారీ బరి వేశారు. ఏలూరు రూరల్ మండలంలో కొమడవోలు, భీమడోలు మండలంలో గుండుగొలను, భీమడోలు, దెందులూరు మండలంలో కొవ్వలి, పెదవేగి మండలంలో కొప్పాక, ఉంగుటూరు మండలంలో నారాయణపురం, ఉంగుటూరు, పెనుమంట్ర మండలంలో పెనుమంట్ర, ఆకివీడు మండలంలో ఆకివీడు ప్రాంతాల్లో భారీ బరులు వేశారు. అదే విధంగా ఐ.భీమవరం, సీసలి, వెంపతో పాటు డెల్టాలోని పాలకొల్లు, నరసాపురం, భీమవరం రూరల్ ప్రాంతాలతో పాటు జంగారెడ్డిగూడెం, ఏలూరు రూరల్, పెదపాడు, పెదవేగి, దెందులూరు తదితర ప్రాంతాల్లో భారీగానే కోడిపందాలు జరిగియి. సంక్రాంతి, కనుక పండుగలను పురస్కరించుకుని ఈ కోడిపందాల మరింత భారీగానే నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు నిర్వాహకులు పూర్తి చేశారు. ఏది ఏమైనప్పటికీ అధికార ప్రజాప్రతినిధులతో పోలీసులు, జిల్లాఉన్నతాధికారుల ఆదేశాలు బేఖాతరు చేస్తూ కోడిపందాలు యధావిధిగా ప్రారంభించేశారని చెప్పవచ్చు.

# ఇంటింటికి గ్యాస్

≫ తొలి గ్రామం డోకిపర్రు అన్నారు. సాధారణంగా మదర్ స్టేషన్ ద్వారా గ్యాస్‌ను ఇంటింటికి సరఫరా చేస్తారు. అయితే డోకిపర్రులో శాటిలైట్ విధానంలొ సరఫరా చేయనున్నారు. గ్యాస్‌ను పైపుల ద్వారా తరలించి ఒక ప్రాంతంలో ఏర్పాటు చేసిన ట్యాంక్‌లో నిల్వ ఉంచి ఆ ప్రాంతంలోని ప్రతి ఇంటికి గ్యాస్‌ను సరఫరా చేయటం ఒక పద్ధతి. ఇలా నిల్వ చేయటాన్ని మదర్ స్టేషన్ అంటారు. డోకిపర్రుకు మాత్రం ఆగిరిపల్లిలో ఉన్న మేఘా గ్యాస్ మదర్ స్టేషన్ నుంచి ప్రత్యేకంగా వాహనానికి అమర్చిన ప్రత్యేక సిలిండర్ల ద్వారా గ్యాస్‌ను తీసుకొచ్చి డోకిపర్రు మహాక్షేత్రం పక్కన అమర్చిన గ్యాస్ క్యాస్‌కేడ్‌లో నింపి అక్కడి నుండి ఇంటింటికి సరఫరా చేస్తారు. డోకిపర్రులో ఇప్పటికే 250 గృహాలకు చెందిన వారు తమకు పైప్‌లైన్ల ద్వారా గ్యాస్ సరఫరా కావాలని రిజిస్ట్రేషన్ చేసుకోగా, అందేలో 125 గృహాలకు ఇప్పటికే గ్యాస్ సరఫరాకు కనెక్షన్లు ఇచ్చారు. గ్యాస్ యాజమాన్యం ప్రతి 100 గృహాలకు ఒక రెగ్యులేటర్‌ను అమర్చింది. ఒకవేళ గ్యాస్ లీక్‌అయిన ఎలాంటి నష్టం సంభవించకుండా నియంత్రించేందుకు పగలురాత్రి సిబ్బంది ని అందుబాటులో వుంచుతారు. పైపుల నుండి సరఫరా అయ్యే వంటగ్యాస్ వల్ల అంత ప్రమాదం ఉండదని పైపుల ద్వారా సరఫరా అయ్యే గ్యాస్ గాలి కన్నా బరువు తక్కువగా ఉంటుంది కాబట్టి తేలిగ్గా అందులో కలిసి పోతుందని, ప్రమాదాలు జరిగే అవకాశం చాలా తక్కువన్నారు. గృహ వినియోగదారులు తమకు అవసరం లేనప్పుడు గ్యాస్ సరఫరాను నిలుపుదల చేసేందుకు వీలుగా స్టవ్‌వద్ద, ఇంటి ఆవరణలో పైప్‌లోని మొదలైన చోట ప్రత్యేకంగా రెగ్యులేటర్లను ఏర్పాటే చేసినట్లు తెలిపారు. ఇటీవల కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడ పైప్‌ల ద్వారా గ్యాస్ సరఫరాకు చర్యలు తీసుకుంటున్నాయి. ఇప్పటికే ఈ సంస్థ కృష్ణాజిల్లాలోని నూజివీడు, ఆగిరిపల్లి, నున్న, గన్నవరం ప్రాంతాల్లోని పలు వాణిజ్య సంస్థలు, పరిశ్రమలు, ఇళ్లకు పైప్‌ల ద్వారా గ్యాస్‌ను సరఫరా చేస్తోంది. పైపుల ద్వారా సరఫరా అయ్యే గ్యాస్ ధర సాధారణ గ్యాస్ ధర కంటే 40శాతం తక్కువగా ఉంటుంది. ఈ కార్యక్రమంలో సంస్థ సీఈవో పీవీ సుబ్బారెడ్డి, గ్రామ ప్రముఖులు రామిరెడ్డి, శివబాబు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



గ్యాస్‌పైప్‌లైన్ ప్రారంభిస్తున్న దృశ్యం

**SINGAM KUIL YELLOW MONDAY : Draw No:188 DrawDate on:14/01/19**

SINGAM SERIES
1st Prize Rs.50,000/- 983200
2nd Prize Rs.7,000/- 08871
3rd Prize Rs.3,500/-
05282 06007 09460 11131 39654
63829 70360 80896 95817 97709
4th Prize Rs.200/-
1717 1752 2272 3563 3701 3930 4934
6309 6772 7224
5th Prize Rs.100/-
0469 1414 1781 2748 2751 3292 5929
6728 9034 9289
6th Prize Rs.50/-
0040 1436 2681 4659 5732 7621 8952
0082 1558 2734 4786 6146 7643 8971
0101 1899 2829 4918 6206 7791 9015
0410 2138 3103 4970 6315 7924 9077
0428 2146 3431 5160 6403 7938 9225
0596 2154 3479 5197 6461 7959 9536
0660 2168 3640 5323 6821 8088 9619
0705 2213 3765 5332 6989 8200 9632
0863 2375 3813 5366 7104 8397 9819
1112 2513 3989 5373 7123 8414 9859
1137 2544 4180 5421 7319 8596
1193 2607 4263 5561 7380 8635
1243 2610 4268 5565 7402 8854
1315 2615 4391 5583 7405 8874
1382 2667 4484 5619 7516 8903

KUIL SERIES
1st Prize Rs.50,000/- 733795
2nd Prize Rs.7,000/- 50749
3rd Prize Rs.3,500/-
10032 14116 23332 27493 60958
61777 62800 72894 73106 96618
4th Prize Rs.200/-
0165 0772 2399 2593 4697 6396 6531
8255 8610 9840
5th Prize Rs.100/-
1632 2815 3791 4122 4506 5446 7170
7191 8625 8754
6th Prize Rs.50/-
0046 1455 2694 3850 5527 8171 9415
0060 1533 2954 3885 5551 8175 9582
0146 1545 3031 3936 5698 8237 9595
0368 1683 3091 4057 6134 8242 9600
0525 1712 3195 4267 6242 8310 9751
0556 1769 3215 4285 6478 8687 9756
0636 1818 3243 4355 6543 8706 9897
0920 1907 3268 4436 6869 8891 9944
1068 1946 3371 4555 7128 9041 9964
1085 1981 3377 4802 7391 9047 9985
1123 2000 3442 5033 7562 9075
1136 2128 3502 5340 7587 9167
1212 2179 3518 5342 7746 9271
1317 2452 3529 5424 7773 9316
1383 2608 3639 5515 7923 9327

**ROSA DEER ROYAL MONDAY : Draw No:188 DrawDate on:14/01/19**

ROSA SERIES
1st Prize Rs.50,000/- 274754
2nd Prize Rs.7,000/- 09842
3rd Prize Rs.3,500/-
08804 18093 26233 28872 29573
43528 57212 65038 77551 81226
4th Prize Rs.200/-
0727 1982 2529 3054 4283 4434 4652
5029 6786 7086
5th Prize Rs.100/-
0690 0905 0909 1988 3581 4380 4763
5432 9145 9704
6th Prize Rs.50/-
0106 2232 3828 5334 6717 7893 8803
0200 2243 3868 5360 6925 7904 9142
0204 2298 3870 5367 6928 7991 9499
0643 2381 3872 5431 7013 8012 9597
0745 2487 3964 5569 7171 8208 9666
1143 2550 4190 5689 7235 8211 9709
1202 2632 4559 5813 7237 8252 9785
1389 2956 4591 5884 7414 8292 9811
1399 3029 4599 5898 7518 8297 9953
1462 3034 4859 5901 7530 8334 9956
1559 3232 4862 5951 7638 8381
1877 3454 4916 6332 7659 8460
2077 3696 4962 6375 7728 8602
2098 3754 5019 6392 7751 8741
2151 3761 5142 6651 7814 8779

DEER SERIES
1st Prize Rs.50,000/- 316648
2nd Prize Rs.7,000/- 77212
3rd Prize Rs.3,500/-
07244 22080 24159 34343 39349
53113 74042 74434 91201 93393
4th Prize Rs.200/-
0228 0443 1702 3177 3493 3554 5892
6508 6703 9017
5th Prize Rs.100/-
0137 0321 0980 1194 3242 3769 4561
5917 7754 8267
6th Prize Rs.50/-
0108 1574 2998 4361 5646 7429 9170
0193 1721 3042 4377 5715 7504 9172
0692 1744 3098 4714 5961 7547 9173
0767 1762 3154 4720 6108 7561 9324
0794 1895 3211 4752 6254 7705 9420
0799 1937 3270 4771 6496 7839 9509
0822 2222 3276 5034 6662 7894 9592
0955 2383 3560 5037 6664 7955 9656
1151 2396 3571 5083 6784 8648 9686
1153 2479 3855 5123 7042 8843 9796
1348 2563 3891 5130 7048 8889
1398 2636 3894 5177 7094 8983
1464 2653 4094 5331 7119 8989
1506 2793 4302 5348 7223 9105
1515 2855 4327 5370 7379 9112

**THANGAM NALLANERAM LUCK MONDAY**
Draw No:188 DrawDate on:14/01/19

THANGAM SERIES
1st Prize Rs.50,000/- 525515
2nd Prize Rs.7,000/- 40590
3rd Prize Rs.3,500/-
11280 23329 26009 44615 53951
57140 61085 90737 95079 97003
4th Prize Rs.200/-
1192 4119 4817 5567 6043 6093 7050
7614 9366 9822
5th Prize Rs.100/-
0891 1016 1791 4766 5462 6345 6927
8543 8793 9164
6th Prize Rs.50/-
0117 1236 2673 4040 5900 7521 9276
0119 1349 2738 4059 5918 7626 9391
0166 1356 2764 4095 6049 7699 9557
0181 1520 2902 4113 6203 7961 9567
0185 1596 3027 4173 6287 7962 9633
0558 1690 3040 4386 6355 8086 9648
0627 1693 3048 4501 6390 8111 9705
0640 1824 3074 4567 6669 8205 9783
0803 1987 3439 4822 6684 8311 9826
0946 2054 3549 4992 6980 8564 9934
0949 2085 3623 5210 6995 8604
1026 2306 3624 5536 7038 8634
1051 2590 3681 5592 7339 8774
1168 2595 3722 5605 7403 9056
1228 2671 3919 5858 7491 9156

NALLANERAM SERIES
1st Prize Rs.50,000/- 855107
2nd Prize Rs.7,000/- 35619
3rd Prize Rs.3,500/-
25382 31069 37436 42749 52988
58079 65523 71822 78706 92960
4th Prize Rs.200/-
0461 0697 0979 1266 2549 4202 5438
6053 6054 7873
5th Prize Rs.100/-
1265 1580 2095 2467 2548 2835 7249
7533 7933 9706
6th Prize Rs.50/-
0027 1448 2875 4166 6448 8029 9436
0029 1652 2877 4651 6826 8149 9441
0132 1739 3094 4908 6854 8263 9444
0372 1765 3110 5119 6867 8594 9494
0401 1790 3166 5141 6877 8629 9503
0532 2265 3380 5337 6902 8640 9669
0550 2424 3408 5394 6905 8887 9693
0783 2438 3574 5506 6976 8940 9727
0880 2463 3617 5704 6978 8955 9776
0914 2551 3777 5737 7018 8978 9794
0956 2566 3785 5940 7087 9048
1036 2695 3954 6107 7329 9138
1145 2716 3967 6130 7710 9195
1378 2758 4075 6335 7715 9274
1385 2797 4164 6424 7946 9425

**KUMARAN VISHNU SUN MONDAY**
Draw No:188 DrawDate on:14/01/19

KUMARAN SERIES
1st Prize Rs.50,000/- 742167
2nd Prize Rs.7,000/- 55518
3rd Prize Rs.3,500/-
26714 35795 52350 63109 63738
68207 70760 72179 86884 98071
4th Prize Rs.200/-
4701 5740 6100 6257 7172 7714 8039
8337 9434 9575
5th Prize Rs.100/-
0059 2718 5075 6599 6752 6759 6914
6940 7509 8365
6th Prize Rs.50/-
0001 1049 2465 4021 5722 7401 9108
0024 1067 2546 4107 5753 7419 9265
0088 1072 2670 4545 5866 7707 9305
0164 1321 2739 4568 6035 7777 9443
0170 1485 2818 4678 6083 7935 9473
0226 1606 2834 4777 6101 8045 9718
0281 1725 2851 4787 6207 8062 9726
0467 1844 2880 4857 6380 8110 9728
0480 1925 2929 4917 6463 8333 9791
0567 1930 3236 4978 6559 8354 9824
0806 2083 3359 5057 6579 8380
0808 2115 3499 5188 6848 8560
0821 2264 3556 5339 7035 8682
0983 2397 3796 5650 7045 8721
1024 2418 3900 5668 7290 9027

VISHNU SERIES
1st Prize Rs.50,000/- 738865
2nd Prize Rs.7,000/- 24016
3rd Prize Rs.3,500/-
11864 16300 37444 40119 44172
48320 56388 61315 70267 81189
4th Prize Rs.200/-
0285 1532 2210 5296 6124 6454 6541
8758 9182 9775
5th Prize Rs.100/-
0751 1830 2073 5631 7040 7267 7982
8427 9684 9755
6th Prize Rs.50/-
0265 1275 2899 3879 5290 7200 9192
0388 1526 2933 3886 5391 7220 9381
0413 1546 2961 4006 5483 7473 9463
0511 1663 3229 4025 5487 7501 9480
0535 1672 3295 4026 5510 7741 9545
0543 1761 3336 4126 5610 7874 9591
0724 1805 3383 4309 5786 8013 9613
0869 2055 3440 4385 6074 8055 9915
0894 2274 3599 4444 6075 8516 9978
0906 2308 3653 4557 6411 8621 9998
0931 2333 3734 4592 6615 8651
1056 2362 3766 4664 6743 8733
1074 2417 3779 4750 6937 8935
1126 2729 3806 4815 7195 8959
1165 2780 3857 4981 7197 9176

**SWARNALAXMI PEARL MONDAY**
Draw No:188 DrawDate on:14/01/19

SWARNALAXMI SERIES
1st Prize Rs.50,000/- 579260
2nd Prize Rs.7,000/- 53048
3rd Prize Rs.3,500/-
04238 28883 33120 35343 37265
66434 71213 77289 77926 91479
4th Prize Rs.200/-
0836 1354 1366 2114 3247
3861 4325 6545 7481 9583
5th Prize Rs.100/-
0303 0813 2538 3488 4479
4843 5874 6796 8705 9520
6th Prize Rs.50/-
0240 1118 1696 2347 3001 3637 4111 4721 5198 6383 6782 7757 8213 8552 9753
0306 1175 1828 2387 3225 3784 4114 4797 5207 6419 6996 7760 8235 8822 9951
0434 1179 1962 2604 3303 3849 4141 4939 5542 6629 7055 7979 8286 8996
0554 1195 1996 2624 3308 3962 4226 4940 5895 6688 7334 7990 8308 9152
0672 1271 2002 2628 3324 3984 4457 4950 5999 6746 7454 8003 8338 9296
0923 1562 2110 2703 3543 4048 4645 5183 6102 6757 7604 8043 8377 9325
1028 1588 2287 2746 3564 4089 4689 5196 6313 6760 7641 8075 8466 9355

# కొత్త ప్రభుత్వం ఏర్పాటులో యుపి, బీహార్‌లే కీలకం

## ● ఆర్‌జెడి నేత తేజస్వియాదవ్

**లక్నో, జనవరి 14:** సార్వత్రిక ఎన్నికల్లో ఏపార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందనేది ఉత్తరప్రదేశ్, బీహార్ పార్లమెంటు స్థానాలే స్పష్టంచేస్తాయని రాష్ట్రీయ జనతాదళ్ నాయకుడు తేజస్వి యాదవ్ వెల్లడించారు. ఎస్‌పి బిఎస్‌పి పొత్తులతో ఉత్తరప్రదేశ్‌లో కొత్త రాజకీయ సమీకరణలు ప్రారంభం అయ్యాయని, బిజెపికి వణుకు పుడుతున్నదని పేర్కొన్నారు. లక్నో పర్యటనలో భాగంగా తేజస్వి సమాజ్‌వాదిపార్టీ అధినేత అఖిలేష్ యాదవ్‌తో సుదీర్ఘ మంతనాలు జరిపారు. అలాగే బిఎస్‌పి అధినేత్రి మాయావతిని కూడా కలిసి చర్చలు జరిపారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ ఢిల్లీనుంచి కోల్‌కత్తా వరకూ ఎస్‌పిబిఎస్‌పి కూటమిపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతున్నదని, బిజెపి సమాజంలోని ప్రతి ఒక్కరిని మోసం చేసిందని, గడచిన ఐదేళ్లలో సాధించిందేమీ లేకపోగా ప్రజలను వంచించి హామీలు ఒక్కటి కూడా అమలుచేయలేదని అఖిలేష్ యాదవ్‌పేర్కొన్నారు. తేజస్వి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఎస్‌పి బిఎస్‌పి కూటమి ప్రభావం పనిచేస్తుం దని, జాతీయ ప్రయోజనాల దృష్ట్యా రాజ్యాంగ పరిరక్షణ కోసం, సామాజిక న్యాయం, లౌకికవాద పరిరక్షణ కోసం ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాలు రెండూ కలిసి పనిచేస్తాయని, 2019 ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో ఈ రెండు రాష్ట్రాలే కీలకమవుతాయని అన్నారు. రెండురాష్ట్రాలు మొత్తంగాచూస్తే



ఎస్‌పి అధినేత అఖిలేష్ యాదవ్‌తో ఆర్జేడీనేత తేజస్వియాదవ్

లోక్‌సభలో 120 స్థానాలున్నాయి. ప్రధానమంత్రి ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ భర్తీ చేయలేదని, మేకిన్ ఇండియా, స్మార్ట్ సిటీస్, క్లీన్‌గంగా ప్రాజెక్టులు, యువతకు రెండకోట్ల ఉద్యోగాలు వంటివాటిపై హామీ ఇచ్చారని ఆచరణలో ఎక్కడా అమలు కాలేదన్నారు. మూకహత్యలు పేట్రేగిపోయాయని, దేశం మొత్తం మతతత్వంతో నిండిపోయిందని, మతంపేరిట విషం చిమ్ము తున్నారని బీహార్ మాజీ ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్‌పేర్కొన్నారు. అంతకుముందు మాయావతిని మర్యాదపూర్వకంగా కలిసిన తేజస్వి రెండు పార్టీల మద్దతును ప్రశంసించారు. చర్చల అనంతరం మాయావతి మాట్లాడుతూ లాల్లూప్రసాద్‌ను జైలుకు పంపించడం బిజెపి కుట్రలో భాగమేనన్నారు. ఉత్తరప్రదేశ్‌లో రెండుపార్టీల కూటమి ఆ కుటుంబానికి ఊపిరి పోస్తుందని, లాల్లూ ప్రసాద్ బిజెపి కక్షపూరిత రాజకీయాలకు బలైపోయారని, ఇపుడు మేం ఆయనకు అండగా ఉంటామని అన్నారు. తన తండ్రినుంచి ప్రధానిమోడీకి ఎప్పటికైనా ప్రమాదం ఉన్నందువల్లనే కావాలని జైలుకు పంపించారని, ఇపుడు సిబిఐ, ఇడిలు రెండూ కూడా బిజెపి కూటమి భాగస్వాములుగా పనిచేస్తున్నాయని విమర్శించారు. హ్రస్వదృష్టితోను, మతతత్వ రాజకీయాలు, కులతత్వాన్ని ప్రేరేపిస్తే ఎంతమాత్రం సహించబోమని అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్‌పై విమర్శల దాడిచేసిన తేజస్వి మాట్లాడుతూ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని తొలగించడంద్వారా నాగ్‌పూరియా చట్టాన్ని అమలుచేయాలని చూస్తోందని విమర్శించారు. ఎస్‌పిబి ఎస్‌పి కూటమి తన తండ్రి ఆకాంక్షలను భర్తీచేస్తోందని, 2017 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇలాంటి అవగాహనకోసమే తన తండ్రి తపించారని అన్నారు. దేశంలో ఒక విధమైన అప్రకటిత అత్యవసర పరిస్థితి కొనసాగుతున్నదని, మొత్తం రిజర్వేషన్లనే రద్దు చేసేందుకు కుట్రలు జరుగుతున్నా యని తేజస్వి ఆరోపించారు. లక్నోకు వచ్చీరావడంతోనే తేజస్వి నేరుగా మాయావతి నివాసానికి వెళ్లి ఆమె ఆశీర్వాదం తీసుకున్నారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు: పవన్‌కల్యాణ్

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త :** సంక్రాంతి సందర్భంగా ప్రజలకు జనసేన చీఫ్ కొణిదల పవన్‌కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు సోమవారం హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయం ఒక ప్రకటనలో భోగి మంటలతో జీవితాల్లో కొత్త వెలుగు నిండాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. సంక్రాంతి లక్ష్మి తెలుగు లోగిళ్లలో సిరులు కురిపించాలన్నారు. కనుమ కోలాహలం రైతన్నల్లో సంతోషాన్ని ఇనుమడింప చేయాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. తనతోపాటు, జనసేన పార్టీ తరఫున తెలుగు ప్రజలందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు సంప్రదాయాలకు అద్దంపట్టే సంక్రాంతి అందరికి ఆనందానిన పంచాలని కోరుకుంటున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.


## పదిశాతం రిజర్వేషన్‌ను రాష్ట్రంలో అమలుచేస్తున్నట్లు ప్రకటించిన గుజరాత్

**గుజరాత్, జనవరి 14:** అగ్రకులాలలో ఆర్థికంగా వెనుకబడిన వారి కోసం విద్య, ప్రభుత్వ ఉద్యోగాల్లో 10 శాతం కోటా ఉండేలా రాష్ట్రపతి ఆమోదం పొందిన రిజర్వేషన్‌ను జనవరి 14 నుండి గుజరాత్ ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి విజయ్ రూపాని ప్రకటించారు. కొత్తగా ప్రవేశపెట్టిన ఈ రిజర్వేషన్‌ను దేశంలో మొట్టమొదటగా ప్రవేశపెట్టిన రాష్ట్రంగా చరిత్రలో గుజరాత్ నిలిచిపోతుందన్నారు. 2019, జనవరి 14 మకరసంక్రాంతి రోజు నుండే అగ్రకులాల్లో ఆర్థికంగా వెనుకబడిన వారికి విద్యా, ఉద్యోగాల్లో పదిశాతం రిజర్వేషన్ అమలవుతుందని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ కోటావల్ల ఉన్నతవిద్యలు చదివేందుకు అవకాశం పొందు తారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఎస్ఇబిసి లకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వే షన్లు ఉన్నాయి. కొత్తగా ప్రవేశపెట్టిన ఈ రిజర్వేషన్ ఆర్థికంగా వెనుకబడిన వారు ప్రయోజనం పొందేలా ఉంటుందని గుజరాత్ ఈ అవకాశాన్ని దేశంలో మొదటగా అమలు చేస్తున్నదన్నారు. కేంద్రం కొత్తగా ప్రవేశపెట్టిన 10 శాతం రిజర్వేషన్ మొదటి దశలోనే ఉన్నప్పటికీ తమ రాష్ట్రం ఇప్పటి నుండే అమలు చేస్తుందన్నారు. ప్రతిపక్ష కాంగ్రెస్ ఈ విషయంపై వివిధ రకాల ప్రశ్నలు వేస్తూ ఆరోపణలు చేస్తున్నది. రాజ్యాంగంలోని 368 ఆర్టికల్ ప్రకారం కొత్త రిజర్వేషన్ చట్టం అవసరం లేదని ప్రభుత్వ సీనియర్ అధికారి చెప్పారు. 10 శాతం కోటా విధానం పూర్తికాకముందే రాష్ట్రంలో అమలు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందన్నారు.

# సిబిఐ తాత్కాలిక డైరెక్టర్ నియామకం రద్దు చేయండి

◆సుప్రీంకోర్టులో పిటిషన్

**న్యూఢిల్లీ, జనవరి 14:** సిబిఐ తాత్కాలిక డైరెక్టర్‌గా ఎం నాగేశ్వరరావును నియమించడాన్ని సవాల్‌చేస్తూ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైంది. అంతేకాకుండా ఆయన్ను నియమిస్తూ ప్రభుత్వం గడచిన జనవరి 10వ తేదీ ఇచ్చిన ఉత్తర్వులను రద్దుచేయాలని ఎన్‌జిఒ కామన్‌కాజ్ సంస్థ పిటిషన్ దాఖలుచేసింది. ఆర్టిఐ కార్యకర్త అంజలి భరద్వాజ్ పిటిషన్ దాఖలు చేస్తూ డైరెక్టర్ నియామకానికి సంబంధించిన విధివిధానాలు స్పష్టంచేయాలని కోరారు. సిబిఐ అదనపు డైరెక్టర్‌గా ఉన్న రావు నియామకం తాత్కాలిక డైరెక్టర్‌గా నియమిస్తూ కొత్త డైరెక్టర్ వచ్చేంతవరకూ కొనసాగుతారని వెల్లడించింది. అయితే ఎన్‌జిఒ సంస్థ రావు నియామకం హైపవర్ సెలక్షన్ కమిటీ



ఎంఎన్‌రావు

నిర్ణయానుసారం జరగలేదని, అందువల్ల ఆయన నియామకం అక్రమమని నియామక విధానాన్ని ఉల్లంఘించినట్లే అవుతుందని పేర్కొన్నారు. సిబిఐ ఢిల్లీ స్పెషల్‌పోలీస్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టంపరిదిలో ఏర్పడిందని, అందువల్ల ఆయన నియామకాన్ని హైపవర్ కమిటీ నిర్ధారించనందున రద్దుచేయాలని న్యాయవాదిప్రశాంత్‌భూషణ్ వాదించారు. గత ఏడాది అక్టోబరు 23వ తేదీ రావ్‌ను సిబిఐ తాత్కాలిక డైరెక్టర్‌గా నియమించారు. టాప్‌కోర్టు ఈనెల 8వ తేదీ ఆయన నియామకాన్ని రద్దుచేసింది. దీనితో ప్రభుత్వం ఏకపక్షంగాను, అక్రమ విధానాలతో వ్యవహరించి రావును నియమించిందని పిటిషనర్ తరపు న్యాయవాది వాదించారు. అంతేకాకుండా సిబిఐకి రెగ్యులర్ డైరెక్టర్‌ను నియమించాలని, డిఎస్‌పిఇ చట్టంప్రకారం నిర్దేశించిన విధానంలో అమలు చేయాలని, లోక్‌పాల్, లోకాయుక్త చట్టం 2013ప్రకారం సిబిఐ డైరెక్టర్ నియామకం జరగాలని కోరారు. సిబిఐ డైరెక్టర్ ఎంపికకు అనుసరించిన మొత్తం విధానం బహిరంగపరచాలని, అంతేకాకుండా ఆర్‌టిఐ చట్టపరిధిలో దాఖలుచేసిన వారికి పూర్తిసమాచారం ఇచ్చేవిధంగా ఆదేశించాలనికోరారు. జనవరి పదవ తేదీ హైపవర్ కమిటీ వర్మను సిబిఐ డైరెక్టర్‌గా తొలగిస్తూ అదేరోజు తిరిగి ఎంఎన్‌రావును తాత్కాలిక డైరెక్టర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసిన సంగతి తెలిసిందే.

# నమోయాప్‌పై దేశవ్యాప్త సర్వే!

**న్యూఢిల్లీ, జనవరి 14:** సార్వత్రిక ఎన్నికలకోసం ముందు నుంచే భారతీయ జనతాపార్టీ పార్టీప రమైన కసరత్తులుచేస్తుంటే ప్రధాని నరేంద్రమోడీ వినియోగిస్తున్న నమోయాప్‌ద్వారా ఇపుడు సర్వేలు సైతం ప్రారంభించారు. స్థానికంగా ఉన్న బిజెపినేతల పనితీరు, ప్రస్తుత సిట్టింగ్ ఎంపిల పనితీరుతోపాటు మహాఘటబంధన్‌ప్రభావం ఎలా ఉంటుందన్న అంశంపై కూడా అభిప్రాయ సేకరణ జరుపుతున్నారు. మొత్తం తొమ్మిది అంశాలపై ఈ సర్వేజరుగుతున్నది. ప్రభుత్వ పని తీరుకు రేటింగ్ కోరడంతోపాటుస ్థానిక బిజెపి నేతలు, మహాఘటబంధన్ అంశాలు వీటిలో కీలకంగా ఉన్నాయి. ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో ప్రధాని మోడీ మాట్లాడుతూ ప్రజలనుంచి నేరుగా అభిప్రాయ సేకరణ కోరుతున్నామని, నమో యాప్‌పై సర్వే ఉన్నప్పటికీ ఇతర విధానాల్లో కూడా తమ ఫీడ్‌బ్యాక్ ఇవ్వాలని దీనివల్ల కీలకమైన నిర్ణయాలు తీసుకునేందుకు మార్గం ఏర్పడుతుందని అన్నారు.



ప్రధాని మోడీ ప్రతి ఒక్కరూ ఈ సర్వేను పూర్తిచేయాలని, ఇతరులను కూడా ప్రోత్స హించాలనికోరారు. అందుబాటులో హెల్త్‌కేర్, రైతు సంక్షేమం, అవినీతి రహిత పాలన, స్వచ్ఛ్‌భారత్, జాతీయ భద్రత, ఆర్థిక వ్యవస్థ, మౌలిక వనరుల సృష్టి, పేదరికనిరూ ్మలన తగ్గింపు, ఉపాధి అవకాశాలు, గ్రామీణ విద్యుదీకరణ వంటి అంశాలపైనే ఎక్కువగా సర్వే నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా తమతమ నియోజకవర్గాల్లోని ముగ్గురు ప్రముఖ బిజెపి నేతలపేర్లను వివరించాలని కోరారు. ప్రభుత్వ పనితీరు మెరుగుపడిందా అన్నది కూడా ఒకప్రశ్నగా ఉంది. భారత్ భవిష్యత్ అభివృద్ధి ఆశాజనకంగా ఉంటుందా అన్నది కూడ ఆమరోప్రశ్నగా ఉంది.

మీ నియోజకవర్గంలో మహాఘట బంధన్ ప్రభావం ఎలా ఉంది. బిజెపికి పనిచేసేందుకు మీకు ఇష్టమేనా, మీరు ఎప్పుడైనా బిజెపికి విరాళం ఇచ్చారా? మీకు నమో యాప్ ఉందా అన్నది కూడా ప్రశ్నల్లో ఒకటిగా చేర్చారు. వచ్చే మే నెలలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో విజయం పట్ల వ్యూహాలువేస్తూ ఇప్పటినుంచే కసరత్తులు చేస్తోంది. అంతేకాకుండా మోడీ నమో సందేశంతో ఉన్న టిషర్టులు, మగ్గులను కూడా ప్రవేశపెడుతూ వలంటీర్ల నుంచి విరాళాలను సైతం అభ్యర్థిస్తుం డటంతో నమోయాప్‌కు ఇపుడు దేశవ్యాప్తంగా ప్రాధాన్యత పెరిగింది.

# కూల్చివేతపై స్టే ఎందుకు ఇవ్వాలి?

◆ నీరవ్‌మోడీ భవనంపై ప్రశ్నించిన బాంబే హైకోర్టు



**న్యూఢిల్లీ, జనవరి 14:** పరారీలో ఉన్న ఆభరణాల వ్యాపారి నీరవ్‌మోడీకి చెందిన అక్రమ కట్టడాన్ని కూల్చివేయడంపై ఎందుకు స్టే ఇవ్వాలో వివరణ ఇవ్వాలని బాంబే హైకోర్టు సోమవారం ఇడి అధికారులను వివరణకోరింది. నీరవ్‌మోడీ కి నగరంలోని రాయ్‌గడ్ జిల్లాకు ఆనుకుని ఉన్న ఆలిబాగ్‌లో బంగ్లాను కూల్చివేసేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీచేసారు. మొత్తం 58 అక్రమ కట్టడాలను కూల్చివేతకు ఇచ్చిన ఉత్తర్వుల్లో నీరవ్‌మోడీభవనం కూడా ఉంది. ఆలిబాగ్‌వద్ద బీచ్‌వెంబడి ఈ భవనాన్ని నిర్మించారు. వారాంతపు పర్యాటకులకు ఈ బీచ్ అత్యంత ప్రముఖ ప్రాంతంగా కొనసాగు తోంది. ఢిల్లీ హైకోర్టు అక్రమకట్టడాలపై అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తంచేయడంతో మొత్తం 58 భవనాలను కూల్చివేయాలని ఉత్తర్వులుజారీచేసారు. అయితే ఇప్పటికే ఆభరణాల వ్యాపారిపై సిబిఐ, ఇడి కేసులు నమెదయి దర్యాప్తుచేస్తున్నాయి.సిబిఐ, ఇడి అధికారులు ఈ భవనాన్ని జప్తుచేయడంతో ఇపుడు ఈ భవనం వారి పరిధిలోనే ఉంది. దీనిపై ఇడి అధికారులు కూల్చివేతపై స్టే మంజూరు చేయాలని పిటిషన్ దాఖలుచేయడంతో ఎందుకు స్టే ఇవ్వాలో వివరణ ఇవ్వాలని కోర్టు కోరింది. ముందు దర్యాప్తులోభాగంగా సిబిఐ ఈ భవనాన్ని సీల్ చేసింది. కూల్చివేతను తాత్కాలిక నిలుపుదలచేసి దర్యాప్తుసంస్థ వాదనకు అవకాశం ఇవ్వాలన ఇడికోరింది. చీఫ్‌జస్టిస్ పాటిల్ ఇడి అధి కారుల పిటిషన్‌పై స్పందిస్తూ కట్టడాలే అక్రమంగా ఉన్నపుడు వాటిని కూల్చివేతపై మీకు అభ్యంతరం దేనికని ప్రశ్నించారు. సోమవారం రాయ్‌గడ్ జిల్లా కలెక్టర్ సోమవారం ఒక అఫిడవిట్‌ను దాఖలుచేసారు. గతనెలలో జారీచేసిన ఉత్తర్వులపై ఆలిబాగ్ సబ్‌డివిజనల్ అదికారి ఇడికి లేఖరాసి సీల్‌ను తొలగిస్తే కూల్చివేస్తామని చెపుతున్నారు. ఇడి అధికారులు ఈమేరకు సిబిఐకి ఒక ఇ-మెయిల్ పంపించారు. ఈనెల 2వ తేదీ పంపిం చిన ఇమెయిల్‌లోసిబిఐ ఒక అధికారిని పంపించి ఆస్థికి వేసిన సీల్‌ను తొల గించాలని, లేదా ఇడికి ఎన్‌ఒసి ఇవ్వాలని కోరింది. ఇందుకు సంబం ధించి సమాధానం రావాల్సి ఉందని వెల్లడించారు.

# లయన్ ఎయిర్ నుంచి కాక్‌పిట్ వాయిస్ రికార్డరు లభ్యం

● ప్రమాదానికి గల అసలు కారణాలపై అన్వేషణ

**జకార్తా, జనవరి 14:** గత ఏడాది అక్టోబరులో జావా సముద్రంలోకూలిపోయిన లయన్ ఎయిర్ జెట్ విమానంకు సంబందించి కాక్‌పిట్ వాయిస్ రికార్డర్లను గాలింపుబృందాలు సేకరించాయని ఇండోనేసియా అధికారులు సోమవారం ప్రకటించారు. జలవనరుల డిప్యూటి మంత్రి రిద్వాన్ డిజామలుద్దీన్ మీడియాతో మాట్లాడుతూ ఆనాడు మృతిచెందిన 189 మందిలో కొందరి శరీరభాగాలుసైతం లభించాయని సముద్ర గర్భంలో వీటిని గుర్తించామని వెల్లడించారు. ఇండోనేసియా నావికాదళ పశ్చిమవిభాగం ప్రతినిది లెఫ్టినెంట్ కలోనల్ ఆగంగ్ నౌగ్రోహో మాట్లాడుతూ తమ హైటెక్ పింగ్ లోకేటర్ సాయంతో శుక్రవారం వాయిస్‌రికార్డరును ఎనిమిది మీటర్ల లోతులో సముద్ర గర్భంలోని బురదలో వెలికితీసినట్లు తెలిపారు. విమానం సముద్రంలోని 30 మీటర్లలోతుకు పడిపోయిందని వెల్లడించారు. జకార్తాలోని నేవి రేవుకు సామగ్రిని మొత్తం తరలించామని అన్నారు. అంతేకాకుండా అక్కడ రవాణాభద్రత కమిటీకి ఈ సామగ్రిని మొత్తం అప్పగించామని, వీటిపై విశ్లేషించి అసలు కారణాలు తెలుసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. లయన్ ఎయిర్‌జెట్ నుంచి బ్లాక్‌బాక్స్‌ను గుర్తించి బైటికి తీసామని, కొత్త విమానం సముద్రంలోనికి ఎలా కూలిపోయిందీ తెలుసుకునేందుకు ఈ ఉపకరణం వీలు కలుగుతుందని చెపుతున్నారు. కొనుగోలుచేసిన తర్వాత రెండు నెలలకే బోయింగ్ 737 మాక్స్ 8 జెట్ జావా సముద్రంలోనికి కూలి పోయింది. జకార్తానుంచి టేకాఫ్ అయిన కొద్దినిమిషాలకే ప్రమాదం జరిగింది. ప్రమాదం జరిగిన మూడు రోజులకు కాక్‌పిట్ డేటా రికార్డరును స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. అలాగే జెట్‌ఎయిర్‌స్పీడ్ సూచీ పని చేయలేదని తేలింది. నేవిఛీఫ్‌రేర్ అడ్మిరల్ హాజ్రో సుస్మోరో మాట్లాడూత 50 మీటర్ల లోతులో వాయిస్ రికార్డరును గుర్తించామని, విమానం కూలిపోయిన 90



లభ్యమైన విడిభాగాలను పరిశీలిస్తున్న లయన్ ఎయిర్ సిబ్బంది

రోజులతర్వాత కూడా వాయిస్ రికార్డరు సంకేతాలు వస్తున్నందున గుర్తించ గలిగామని, అయితే ఈ సంకేతాలు 15రోజుల క్రితమే ఆగిపోయాయని అన్నారు. 1997 తర్వాత లయన్ ఎయిర్ ప్రమాదం అత్యంత ఘోరమైన ప్రమాదంగా రికార్డు అయింది. 1997లో ఒక విమానం 234 మంది చనిపోయారు. మెడాన్‌వద్ద గరుడా విమానం కూలిపోయిన ఘటన తర్వాత లయన్ ఎయిర్‌ప్రమాదమే ఎక్కువగా ఉంది. ఎయిర్‌ఏసియా విమానం తర్వాత సురబయా నుంచి సింగపూర్‌కు వస్తుండగా సముద్రంలో కూలిపోయి 162 మంది మృత్యువాతపడ్డారు. కొత్తసంస్థ అయిన లయన్ ఎయిర్ స్వల్పకాలంలోనే వృద్ధిని సాధించింది. దేశీయ, అంతర్జాతీయ రూట్లలో సర్వీసులు తిప్పుతోంది. ఆగ్నేయాసియాలో శరవేగంగా వృద్ధిచెందుతున్న సంస్థగా నిలిచింది. ఈ ప్రాంతంలోసుమారు 60 కోట్లమంది విమానాల్లో రాకపోకలు నిర్వహిస్తున్నారు.

# దుష్ప్రచారంపై కమిషనర్‌కు వైఎస్ షర్మిల ఫిర్యాదు

◆ తెలుగుదేశం పార్టీ దీనికి కారణమని ఆరోపణ

◆ అదనపు డిసిపి నేతృత్వంలో విచారణ బృందం ఏర్పాటు

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** తనపైనా, తన కుటుంబం పైనా సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న దుష్ప్రచారంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వైకాపా నేత వై.ఎస్ షర్మిల సోమవారం నాడు నగర పోలీసు కమిషనర్ అంజనీ కుమార్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. ఐదేళ్ల క్రితం ఎన్నికల వేళ ఇలాగే తనపైనా తన కుటుంబంపైనా ఇలాంటి దుష్ప్రచారమే జరిగిందని, అయితే అప్పట్లో పోలీసులు చర్యలు తీసుకోవడంతో ఇది ఆగిపోయిందని, ఇప్పుడు మళ్లీ ఏపిలో ఎన్ని కల వేళ మరోసారి దుండగులు రెచ్చి పోతున్నారని ఆమె అన్నారు. దీని వెనుక తెలుగుదేశం పార్టీ హస్తం వుందని, ఏపి సిఎం చంద్రబాబు నాయుడు ఇదంతా చేయిస్తు న్నారని ఆమె ఆరోపించారు. కమిషనర్‌ను కలిసిన తరు వాత షర్మిల మీడియాతో మాట్లాడుతూ తనకు ఓ సినీ నటుడితో సంబంధం వుందంటూ సాగుతున్న అసత్య ప్రచారం వెనుక తెలుగుదేశం నాయకులు వున్నారని, వారంతా కావాలనే ఇదంతా చేస్తున్నారని, దీనిని అడ్డు పెట్టుకుని ఎన్నికల్లో లబ్ది పొందాలని ప్రయత్నిస్తున్నారని



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్ షర్మిల

ఆమె పేర్కొన్నారు. వాస్తవానికి తాను ఆ నటుడిని ఏనాడుచూడలేదని, కనీసం పలకరించలేదని, ఈ క్రమం లో అతనికి, తనకు సంబంధాలు అంటగట్టడం ఎంత వరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు. ఈ సమస్య తన ఒక్కరిదేకాదని, సాటి మహిళలందరిదని ఆమె తెలిపారు. ఒక మహిళపై ఇలాంటి అసత్య ప్రచారాలు సాగించడం ఎంత మాత్రం సరైందని ఆమె ప్రశ్నించారు. గతంలో తన తండ్రి వై.ఎస్ రాజశేఖర్ రెడ్డిపైనా ఇలాం టి అసత్య ప్రచారం చేశారని, తాజాగా తన సోదరుడు జగన్‌పైనా ఇటువంటి ఆరోపణలు చేస్తున్నారని, ఇదంతా టిడిపి నాయకులు చేస్తున్నారని ఆమె ఆరోపించారు. తనను కించపరిచే వ్యాఖ్యలు చేయడం వల్ల తెలుగుదేశం నాయకులకు ఎలాంటి మేలు జరుగుతుందో తనకు తెలియడం లేదని ఆమె ఆవేదన చెందారు. ఇటువంటి దుష్ప్రచారంవల్ల తనతో పాటు తన కుటుంబం, పిల్లలు ఎంతో మానసిక క్షోభకు గురవుతున్నారని ఆమె వెల్లడిం చారు. ఇటువంటి పుకార్లు పుట్టించడం తెలుగు దేశం నాయకులకు మాత్రమే చెల్లుతుందని షర్మిల తెలిపారు. ఇలాంటి పుకార్లను తాము కూడా వ్యాపింప చేయగల మని, కానీ తమకు విలువల పట్ల నమ్మకం వున్నందున ఇటువంటి నీచమైన పనులకు పాల్పడడంలేదని ఆమె తెలిపారు. దీనిపై విచారణచేసి దోషులను కఠినంగా శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు. ఏపి పోలీసులపై నమ్మకం లేకపోవడంవల్లే తాను తెలంగాణ పోలీసులకు ఫిర్యాదు చేశానని ఆమె తెలిపారు. షర్మిల వెంట ఆమె భర్త బ్రదర్ అనిల్ కుమార్, వైకాపా నాయకులు వై.వి సుబ్బారెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, వాసిరెడ్డి పద్మ తదితరులున్నారు.

**షర్మిల ఫిర్యాదుపై కేసు నమోదు, అదనపు డిసిపి నేతృత్వంలో విచారణ బృందం :** కాగా వైకాపా నాయకురాలు షర్మిల ఇచ్చిన ఫిర్యాదు మేరకు నగర సైబర్ క్రైం పోలీసులు కేసు నమోదు చేశారు. సైబర్ క్రైం అదనపు డిసిపి రఘువీర్ నేతృత్వంలో ఈ కేసు విచారణ కోసం ప్రత్యేక బృందం ఏర్పాటు చేస్తూ కమిషనర్ అంజనీ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. షర్మిల ఫిర్యాదుపై కేసు నమోదు తరు వాత విచారణ చేబట్టిన సైబర్ క్రైం పోలీసులు షర్మిలతో పాటు ఆమె కుటుంబంపై సామాజిక మాధ్యమాల్లో వచ్చిన ప్రచారం తాలుకూ క్లిప్పింగులను సేకరించి పరిశీలించసాగారు. వీటిని ఎఫ్ఎస్ఎల్‌కు పంపేందుకు సిద్ధమవుతున్నారు. వారం రోజుల్లో ఈ కేసుకు సంబంధించిన దోషులు అరెస్టయ్యే వీలుందని అధికారు లు తెలిపారు.

# కనువిందు చేసిన మకరజ్యోతి దర్శనం

▶ స్వామియే శరణమయ్యప్ప నినాదాలతో మార్మోగిన శబరిగిరులు



**శబరిమల:** కేరళ రాష్ట్రం శబరిమలలో అయ్యప్ప స్వామి వారు మకరజ్యోతి రూపంలో దర్శనం ఇచ్చారు. అయ్యప్ప భక్తులు మకరజ్యోతిని దర్శించుకున్నారు. పొన్నంబలయేడు నుంచి మకరజ్యోతిని లక్షలాది మంది భక్తులు దర్శించుకున్నారు. మకరజ్యోతి దర్శనంతో భక్తులు తన్మయత్వం చెందారు. మకరజ్యోతి దర్శనం కోసం అయ్యప్ప మాలధారణ వేసినవారు, ఇతర భక్తులు పోటెత్తారు. పంబానది, సన్నిధానం, హిల్‌టాప్, టోల్ ప్లాజా వద్ద మకరజ్యోతి దర్శనం కోసం ట్రావెన్‌కోర్ దేవస్థానం అన్ని ఏర్పాట్లు చేసింది. శబరిగిరులు స్వామియే శరణం అయ్యప్ప స్వామి అనే నినాదాలతో మారుమోగాయి. మకర జ్యోతి దర్శనం కోసం అయ్యప్ప భక్తులు పెద్దసం ఖ్యలో శబరిమల చేరుకున్నారు. సుమారు 18లక్షల మంది శబరిమలకు వచ్చినట్లు సమాచారం. మకరజ్యోతి దర్శణం అనంతరం అయ్యప్పస్వామిని దర్శించుకునేందుకు భక్తులు తరలివెళ్లారు. భక్తులు ఈనెల 19వ తేదీవరకు అయ్యప్ప సా ్వమివారిని దర్శించుకునే వీలు ఉంది. 20వ తేదీన పందళ రాజవంశీకులు స్వామి దర్శనం అనంతరం ఆలయాన్ని మూసివేస్తారు.

# సిబిఐ ప్యానెల్‌లో ఉండలేను

▶ ప్రధానికి లేఖరాసిన జస్టిస్ సిక్రీ



**న్యూఢిల్లీ, జనవరి 14:** పదవీ విరమణ చేసిన తర్వాత వచ్చే ఉద్యోగ ఆఫర్‌పై జస్టిస్ సిక్రీ తన తిరస్కారం తెలిపిన తర్వాత రాజకీయ వివాదాల నేపథ్యంలో సుప్రీంకోర్టు న్యాయ మూర్తి సిబిఐ డైరెక్టర్ ఎంపిక ప్యానెల్‌లో కొనసాగేందుకు ఇష్టంలేదని ప్రధాని మోడీకి లేఖరాసారు. సిబిఐ డైరెక్టర్ ఎంపికకు ప్రధాని నరేంద్రమోడీతోపాటు, ప్రతిపక్ష నేత మల్లిఖార్జున్‌ఖర్గేతో పాటు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి లేదా ఆయన నామినేట్‌చేసిన సీనియర్ న్యాయమూర్తి సభ్యులుగా ఉంటారు. అయితే సిబిఐ డైరెక్టర్ వర్మను తొలగించాలన్న అభిప్రాయం వ్యక్తంచేసిన సిక్రీ తదుపరి ఆ కమిటీలో కొనసాగేందుకు ఎంతమాత్రం సుముఖంగా లేరు. ఇది ఒక కార్యనిర్వాహక పాలనాపరమైన నిర్ణయమని, ప్రతిపక్ష నేతలు మాట్లాడుతూ ఆయన ఎందుకు ప్యానెల్‌లో ఉంటానని అంగీకరించారని, వివాదాలు ఎదురవుతాయని భావించినపుడు ఆయన ఉండకూడదన్న విమర్శలు కూడా ప్రతిపక్ష నేతలు చేసారు. భవిష్యత్తులో కూడా ఈ నియామక ప్రక్రియలో భాగస్వామి కాలేకపోతే అందరు జడ్జిలు కూడా ఈ నియామకానికి విముఖంగా ఉంటారని కొందరు జస్టిస్ సిక్రి సన్నిహితులు చెపుతున్నారు. 65 ఏళ్ల జస్టిస్ సిక్రీ లండన్ కేంద్రంగ ఆపని చేస్తున్న కామన్‌వెల్త్ సచివాలయ మధ్యవర్తిత్వ ట్రిబ్యునల్ నియామకాన్ని వ్యతిరేకిం చారు. ఈ ట్రిబ్యునల్ 53 దేశాల కామన్‌వెల్త్ పరిధిలో పనిచేస్తుంది. వచ్చే మార్చి 6వ తేదీ ఈ ప్రక్రియను చేపట్టాల్సి ఉంది. లండన్ ఆఫర్ తీసుకునే ముందు రాజకీయంగా వెల్లువెత్తిన విమర్శలకు ఆయన ఆఫర్‌ను తిరస్కరిం చారు. ఈ ఆఫర్‌నుముందు అంగీకరించినా తర్వాత ఏడాదికి రెండుమూడు విచారణలు ఉంటాయని, ఎలాంటి పరిహారం ఉండదని న్యాయవ్యవస్థలో నిపుణులుచెపుతున్నారు. పైగా అలోక్‌వర్మను తొలగించేందుకు తీసుకున్న నిర్ణయంలో సిక్రీ కూడా తన నిర్ణయాన్ని తెలిపారు. అంతేకాకుండా జస్టిస్ వర్మపై ఉత్తర్వులు పాస్‌చేసిన బెంచ్‌లో ఉండేందుకుసైతం సిక్రీ అంగీకరించలేదు.

# కార్గో విమానం కూలి 15 మంది మృతి

▶ ఇరాన్‌లో ఘోరప్రమాదం



**టెహ్రాన్, జనవరి 14:** మిలిటరీ రవాణాకు చెందిన బోయింగ్ 707 విమానం వాతావరణ సమస్యల కారణంగా సోమవారం ఇరాన్ రాజధాని టెహ్రాన్‌కు పశ్చిమంగా ఒక భవనంపై కూలిపోయింది. మొత్తం 16 మంది విమానంలో ప్రయాణిస్తున్న వారిలో 15 మంది అక్కడక్కడే చనిపోయినట్లు ఇరాన్ సైనిక శాఖ వెల్లడించింది. విమానంలో ఇంజనీరు మాత్రం తీవ్ర గాయాలతో కొట్టుమిట్టాడుతుండగా ఆసుపత్రికి తరలించారు. మధ్య ఇరాన్ ప్రాంతంలోని అల్‌బర్జ్‌కు సమీపంలోని కరజ్ పక్కనే ఉన్న ఫాత్ ఎయిర్‌పోర్టుస మీపంలోనే కూలిపోయింది. కిర్గిజిస్తాన్‌నుంచి బోయింగ్ కార్గో విమానం మాంసాన్ని తీసుకుని వెళుతున్నది. వాతావరణంలో ఏర్పడిన ఆకస్మికమార్పులు కారణంగా ఫాత్ ఎయిర్‌పోర్టులో ల్యాండింగ్ అయ్యేందుకు ప్రయత్నించగా కూలిపోయిందని వెల్లడిఅయింది. కిందికి దిగే సమయంలో రన్‌వేనుంచి అదుపుతప్పి అగ్నిప్రమాదానికి లోనయింది. అంతేకాకుండా రన్‌వే చివరిలో ఉన్న గోడను గుద్దుకున్నట్లు సైనిక సిబ్బంది తెలిపారు. అంతకుముందు ఈ విమానం కిర్గిజ్‌స్థాన్‌కు చెందినదని ప్రచారంజరిగింది. అయితే మనాస్ ఎయిర్‌పోర్టు కిర్గిజ్ ప్రతినిది ఇరాన్‌లోని పానమ్ ఎయిర్‌కు చెందిన విమానంగా ప్రకటించారు. రక్షణ బృందాలను ఆ ప్రాంతానికి పంపించామని, ఫాత్, పాయమ్ విమానాశ్రయాలమధ్యలో విమానశకలాలను సేకరించి విధ్వంసానికి సంబంధించిన పూర్తి వివరాలను సేకరిస్తున్నట్లు వెల్లడించారు. కూలిన ప్రాంతం నుంచి పొగలు ఉవ్వెత్తున ఎగిసిపడు తున్నాయి.

# హక్కుల కార్యకర్త నవలఖా కేసు

**ముంబై, జనవరి 14:** భీమా కోరేగావ్ కేసులో హక్కుల కార్యకర్త గౌతమ్ నవలఖాకు సోమవారం ముంబై హైకోర్టు వచ్చే నెల 18 వరకు అరెస్టు నుంచి మినహాయింపు ఇచ్చింది. పుణె పోలీసులు తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను కొట్టేయాలని కోరుతూ దాఖలైన వ్యాజ్యంపై జస్టిస్‌లు బిపి ధర్మాధికారి, రేవతి మోహితేదేరెలతో కూడిన డివిజన్ బెంచ్ విచారణ జరిపింది. ఈ కేసులో మహారాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌పై వచ్చే నెల 8న కోర్టు వాదనలు వింటుందని నవలఖా తరఫున కోర్టుకు హాజరైన అడ్వొకేట్ యుగ్‌చౌదరీ తెలిపారు. 'ఈ పరిస్థితుల్లో ఏ విషయం చెప్పే స్థితిలో లేము' అని కోర్టు అంటూ కేసు విచారణను వచ్చే నెల 18కి వాయిదా వేసింది.

# వికారాబాద్‌లో భారీ చోరీ

**వికారాబాద్, జనవరి 14:** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని సింగారపు కాలనీలో భారీ చోరీ జరిగింది. దొంగలు నాలుగు ఇండ్లలో చోరీకి పాల్పడ్డారు. నాలుగు నివాసాల్లో 12 తులాల బంగారం, అరకేజీ వెండి, రూ.20వేలు చోరీకి గురైనట్లు పోలీసులు తెలిపారు. బాధిత కుటుంబాలు సంక్రాంతి పండుగకు తమ సొంత ఊర్లకు వెళ్లిన తర్వాత దొంగలు ఈచోరీకి పాల్పడ్డారు. ఈచోరీ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. దొంగల కోసం పోలీసులు గాలిపంపు చర్యలు ముమ్మరం చేశారు.

వార్త

రంగం ఏదైనా
గెలుపునకు కావలసింది
విశ్వాసం.

-ఫణిక్కర్

# అన్నదాతకిది కాంతిలేని సంక్రాంతే!

'క్షేమంగా ఉన్నాం, మీరు క్షేమంగా ఉన్నారని తలుస్తాం' అంటూ ఉత్తరం రాయడం ఆరంభిస్తాం. కానీ ఇంటిల్లిపాది రోగాలబారినపడి సకల అవస్థలు పడుతున్నా లేవలేని స్థితిలో కుటుంబ సభ్యులు మంచానికి అతుక్కుపోయి ఉన్నా ఉత్తరం మాత్రం క్షేమంగా ఉన్నామని ప్రారంభించడం ఆనవాయితీ. ఆ ఉత్తరం ఆసాంతం చదివితే ఆ ఇంట్లో ఎవ్వరూ ఆరోగ్యంగా లేరని స్పష్టంగా రాస్తున్నా క్షేమం అనే మాటలతోనే ప్రారంభిస్తాం. మన పండుగలు, శుభాకాంక్షలు, అలాంటి పరిస్థితికి అద్దంపడుతున్నాయేమోననిపిస్తున్నది. ముఖ్యంగా రైతుల విషయంలో మాత్రం మరోవాదనకు తావులేకుండాపోతున్నది. సకల సౌకర్యాలతో అష్టలక్ష్ములతో తులతూగాలని శుభాకాంక్షలు అందచేసుకుంటూ పండుగలు చేసుకుంటున్నాం. చేసుకోవాలి కూడా. కానీ మనసులో గంపెడు దుఃఖాన్ని దిగమింగుకుంటూ కష్టాల ఊబి నుండి బయటపడలేక సకల అవస్థలుపడుతూ ఆనందంగా గడపడం అందరివల్ల సాధ్యమయ్యే పనేనా అనేది ప్రశ్న? వాస్తవానికి పండుగలు సమాజానికి జీవాధారం వంటివి. అవి నూతన ఉత్తేజాన్ని ఇస్తాయన్న విషయాన్ని కూడా కాదనలేం. కొన్ని పండగలు మన ఆచారవ్యవహారాలు, సంస్కృతి లాంటి వాటికి అద్దంపడుతుంటాయి. అందులో సంక్రాంతి దేశమంతా వేర్వేరు పేర్లతో చేసుకుంటున్నా తెలుగువారికి పెద్దపండగే కాదు. పెద్దల పండుగ కూడా. తమ పెద్దలను స్మరించుకొని గత స్మృతులు గుర్తుతెచ్చుకొని బంధుమిత్రులతో ఆనందంగా గడపాల్సిన పండుగ ఇది. మరేతర పండుగలకు లేని విశిష్టత ఈ పండుగకు ఉంది. అన్నింటికంటే మించి పల్లెసీమలకు, ముఖ్యంగా రైతుల జీవనంతో ఈ పండుగ ముడిపడి ఉందనేది వాస్తవం. అందుకే పట్టణాలు, నగరాల్లో ఉన్నవారు సైతం ఈ పండుగకు ఎక్కువ సంఖ్యలో గ్రామాలకు తరలివెళ్తుంటారు. గత రెండుమూడు రోజులుగా హైదరాబాద్ నగరం నుంచే కాక తెలుగు రాష్ట్రాల్లోని వివిధ పట్టణాల నుంచి పెద్దఎత్తున ప్రజలు వారి వారి గ్రామాలకు తరలివెళ్లారు. బస్సులు, రైళ్ల ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి. దీనిని ఆసరాగా తీసుకొని ఆదాయం పెంచుకునేందుకు ప్రభుత్వరంగ సంస్థలతోపాటు ప్రైవేట్‌రవాణా సంస్థలు కూడా పోటీపడ్డాయి. గ్రామీణ వాతావరణంలో మునిగితేలి ఆనందంతో గడపాలని అభిలషిస్తూ తరలివెళ్లారు. ఈ పండుగను ఎంత బాగా జరుపుకుంటున్నారనే దానిని బట్టి వ్యవసాయరంగం, అదే జీవనాధారంగా ఉన్న పల్లెసీమలోని రైతుల పరిస్థితి అంచనా వేసుకోవచ్చు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని చర్యల కారణంగా గతంలో కంటే రైతుల పరిస్థితి కొంతలో కొంత మెరుగైనా అంత ఆనందకరంగా లేదనేది వాస్తవం. కొన్నేళ్లుగా సాంకేతికంగా అభివృద్ధిచెందుతున్నా హరితవిప్లవమని పాలకులు ప్రకటనలు చేస్తున్నా కోట్లాది రూపాయలు వ్యవసాయరంగానికి కేటాయిస్తున్నామని రైతుల సంక్షేమమే తమ ధ్యేయమని పాలకులు చెప్తున్నా రైతుల పరిస్థితి అంత ఆశాజనకంగా లేదు. ఇప్పటికీ ఆత్మహత్యల పరంపర కొనసాగుతూనే ఉంది. అతివృష్టి, అనావృష్టితో తెలుగు రైతు విలవిలలాడిపోతున్నారు. చీడపీడలు పంటలను నాశనం చేస్తున్నాయి. ఏ క్రిమిసంహారక మందులు నాసిరకమైనవో? నకిలీవో? నాణ్యమైనవో? తెలియని విచిత్ర పరిస్థితి. వ్యవస్థాగతమై వర్ధిల్లుతున్న దారుణ అలసత్వం, అవినీతి, అన్నదాత భవిష్యత్‌ను సమాధి కడుతున్నాయి. మరోపక్క గిట్టుబాటు ధరలేక అమ్మబోతే అడవి, కొనబోతే కొరివి అన్నట్లుగా తయారైంది. స్వాతంత్ర్యంనతరం రైతుల గురించి మాట్లాడని ప్రభుత్వం లేదు. వారి సమస్యలు మాత్రం ఎప్పుడూ అపరిష్కృతంగానే ఉంటున్నాయి. అన్నదాత దుస్థితికి కారణమవుతున్న మూల సమస్యలు తెలుసుకొని పరిష్కరించేవైపు అడుగులు పడటం లేదనే చెప్పొచ్చు. 2022 నాటికి అన్నదాతల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే లక్ష్యమని మోడీ సర్కార్ ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వాలు రుణమాఫీలు, తెలంగాణ ప్రభుత్వం ఏకంగా రైతుకు పెట్టుబడి సహాయం అందించేందుకు రైతుబంధు పథకం పేరుతో ఏటా రాబోయే ఏడాది నుంచి పదివేల రూపాయలు నగదును అందించబోతున్నారు. వీటన్నింటితో పాటు గిట్టుబాటు ధర ఇప్పించేందుకు త్రికరణశుద్ధిగా ప్రయత్నాలు జరగాలి. అందుకు ప్రభుత్వమే చొరవ తీసుకొని రైతుల వద్ద నుండి నేరుగా ఉత్పత్తులను గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసి ఆ తర్వాత వినియోగదారులకు సబ్సిడీపై ఇచ్చే స్పష్టమైన నిర్దిష్టమైన విధానానికి రూపకల్పన జరగాలి. మధ్యదళారుల ప్రమేయాన్ని రాజకీయాలకు అతీతంగా అరికట్టేందుకు నడుం కట్టాలి. అలాంటి కార్యాచరణ లేకుండా మాటలతో కాలం గడిపితే రానురాను వ్యవసాయాన్ని వదిలిపెట్టేవారి సంఖ్య మరింత పెరిగిపోతుంది. వ్యవసాయమే ఆగిపోయే రోజు వస్తే అంతకంటే ప్రమాదకర పరిస్థితి మరొకటి ఉందా అనిపిస్తుంది. ఇంతటి దుస్థితిలో వ్యవసాయరంగం ఉంటే రైతులు రకరకాల ఊబిలో కూరుకుపోతుంటే వారి ముఖాల్లో సంక్రాంతి కాంతి ఎలా వెల్లువిరుస్తుంది. రైతులకు సంబంధించినంతవరకు ఇది కాంతిలేని సంక్రాంతి. వారి మనస్సుల్లో నుండి ఆనందోత్సవాలు వెల్లివిరిసిన నాడే నిజమైన సంక్రాంతి. ఆనాడే వారు ఆడుతూపాడుతూ ఆనందిస్తారు. వారి పాదాలు ఆనందనృత్యాలు చేస్తాయి. అంతవరకు ఉత్తరంలోని క్షేమంలాగానే గ్రామీణ ప్రాంతంలో ఈ శుభాకాంక్షలు ఇలాగే కొనసాగుతాయి. భారతీయ ఆత్మ గ్రామసీమల్లో ఉందన్న మహాత్ముని మాటల్లోని సత్యాన్ని పాలకులు ఇప్పటికీ గుర్తించకపోవడం దురదృష్టం. అవి గుర్తించిన నాడు రైతుల సమస్యలు పరిష్కారం అవుతాయి. ఆనాడే పల్లెసీమల్లో సంక్రాంతి కాంతులు వెల్లివిరుస్తాయి.

సంక్రాంతి రైతు పండగ.పండుగలు భారతీయ సంస్కృతికి ప్రతీక.



ఎం.వెంకయ్యనాయుడు
ఉపరాష్ట్రపతి

ప్రతిపక్షాలవి వారసత్వ, అవకాశవాద రాజకీయాలు. అవన్నీ కుటుంబ సామ్రాజ్యాలను విస్తరింపచేసుకోవాలని ప్రయత్నిస్తున్నాయి.



నరేంద్రమోడీ
ప్రధాన మంత్రి

# ప్రజావాక్కు



## ఫ్లెక్సీలతో ఇబ్బందులు

రెండు తెలుగు రాష్ట్రాలలో ఇటీవలి కాలంలో వివిధ సంస్థలు, వ్యక్తులు ఏర్పాటు చేస్తున్న స్వాగతద్వారాలు, తోరణాలు, ఫ్లెక్సీల కారణంగా ప్రజలకు తీవ్ర అసౌకర్యం ఎదురవుతోంది. సభలు,సమావేశాలు రోడ్లపై నిర్వహించడం, ట్రాఫిక్‌ను ఇందు కోసం మళ్లించడం,లౌడ్‌స్పీకర్లతో హోరెత్తించడం తరచుగా జరుగుతోంది. ఇందువలన వాహనచోదకులు, పాదచారులు తీవ్రఅసౌకర్యానికి గురవడమేకాకుండా ప్రమాదాలుకూడా జరుగుతున్నాయి.సభలు అనంతరం ఆస్థలాన్ని శుభ్రం చేయకుండా వ్యర్థాలను అలాగే వదిలేసి వెళ్లిపోతున్నారు. మత సంస్థలు, రాజకీయపార్టీలు, వ్యక్తిగత సంస్థలు పోటీపడి ఫ్లెక్సీలు తగిలించడం, రోజులు గడిచినా వాటిని తొలగించకపోయినా అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరం.

-ఎం.కనకదుర్గ,తెనాలి,గుంటూరుజిల్లా

## నోటిఫికేషన్‌ను విడుదల చేయాలి

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ఐదుసంవత్సరాలు గడిచినా ప్రభుత్వం ఇంకాను గ్రూప్-1 నోటిఫికేషన్ ప్రకటించలేదు. ఎందరో నిరుద్యోగులు ఉన్నత అధికారులు ప్రజాసేవ చేయాలని కలలు కంటారు.కానీ వారి కలలు పగటి కలలుగా మిగిలిపోతున్నాయి. 2011 సంవత్సరం నుంచి తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్-1 ఉద్యోగాల నోటిఫికేసన్ ఇవ్వలేదు. కొత్త జోనల్ వ్యవస్థ కారణంగా ఇవ్వాలని పరిస్థితులు ఉన్నాయని ఎలక్షన్ ముందు చెప్పారు.కానీ ఎలక్షన్స్ పూర్తి అయి ఒక నెల కావస్తుంది. కానీ ఇంతవరకు తెలంగాణ ప్రభుత్వం గ్రూప్-1 ఉద్యోగాల ప్రకటన విడుదల చేయలేదు. గత ఐదు సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెండు సార్లు గ్రూప్-1, గ్రూప్-2 ప్రకటనలు జారీ చేసింది. కానీ మన తెలంగాణ రాష్ట్రంలో ఒక్క గ్రూప్-1 ప్రకటన వెలువడలేదు. దాదాపు ఎనిమిది సంవత్సరాలు గడిచిపోయాయి.

-కె.శేఖర్‌బాబు,హైదరాబాద్

## మూగజీవాలను కాపాడుకుందాం

మాంసం వినియోగంలో మనమే టాప్‌లో ఉన్నట్టు తేలింది. ఉత్తరాది రాష్ట్రాలలో శాఖాహారులే అధికంగా ఉంటారు.మనలో చైతన్యం రావటానికి ఇంకా కాలం పడుతుంది. దీనిపై ఎంతో ప్రచారం జరగాల్సి ఉంది. మూగజీవాలను ప్రేమించే దిశగా మనంఎదగాల్సిన అవసరం ఎంతైనాఉంది.ప్రకృతిని ఆరాధించడంలోమనమే ముందుండాలి.అదే మనరాష్ట్రానికి గర్వకారణం.

-ఎన్.సత్యానంద్,అబ్దుల్లాపూర్, హైదరాబాద్

## ఆర్టీసీ బస్సులను శుభ్రంగా ఉంచరా!

తెలంగాణ రాష్ట్రరోడ్డు రవాణా సంస్థ పరిధిలో వివిధ డిపోల నుండి వివిధ రూట్లకు వెళ్లే ఆర్టీసీ బస్సులు తరచూ మొరాయిస్తూ నిర్ణీత సమయంలో ప్రయాణీకులను గమ్యస్థానాలకు చేర్చడంలో విఫలం అవుతున్నాయి.ముఖ్యంగా వరంగల్, కరీంనగర్ జిల్లాల పరిధిలో వివిధ డిపోల నుండి బయటకు వచ్చే బస్సులు అపరిశుభ్రతకు నిలయాలుగా నిలుస్తున్నాయి. బస్సులలో చెత్తచెదారం, పాన్, గుట్కాల మరకలతో నిండి ఉండి ప్రయాణీకులు అసౌకర్యానికి గురయ్యేలా అపరిశుభ్రత నెలకొని ఉంటుంది. ఇకనైనా రవాణాశాఖా మంత్రి ఉన్నతాధికారులు ఆర్టీసీబస్సులు పరిశుభ్రంగాఉండేలాసరైన సామర్థ్యం కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, పరకాల, వరంగల్‌జిల్లా

## పార్టీ ఫిరాయింపును నిరోధించాలి

పార్టీ ఫిరాయించే ఏ రాజకీయపార్టీ అభ్యర్థి ఎంపికను అయినా ఇక నుంచి రద్దు చేయాల్సిన అవసరం ఉంది. లేదా ఇది ప్రజాద్రోహమే. ప్రజాస్వామ్యానికి ముప్పే. పార్టీ ఫిరాయింపు చేసినప్పుడు ఎన్నికల ప్రక్రియకు ఏమైనా అర్థం ఉందా? ఇది రాజకీయ వ్యాపారానికి పరాకాష్ఠ! ప్రజల మనోభావాలను బతుకుదెరువును నిలువున కృంగ దీసే అత్యంత స్వార్థపూరిత నీచ చర్య. ఆత్మవంచనతో కూడిన చర్య. తక్షణమే పార్టీ ఫిరాయింపు వ్యతిరేక చట్టం అమలులోకి రావాలి. ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడాలి. మేధావులు ఈ విషయాన్ని చాలా సీరియస్‌గా తీసుకొని పార్టీఫిరాయింపు వ్యతిరేక చట్టం కోసం కృషి చేయాలి. వ్యాపార రాజకీయాలకు గుణపాఠం చెప్తూ ప్రజాపక్ష పాలనకుదారితీసే ప్రయత్నం చేయాలి. ఎంతవరకైతే అంతవరకు రాజకీయాలలో గెలవడం కోసంపెట్టుబడి తగ్గించే సంస్కృతి రాదోఅంతవరకూ ప్రజాశ్రేయస్సు శూన్యమని గుర్తించాలి.

-గడీల సుధాకర్ రెడ్డి, సిద్దిపేట

## వేగ నియంత్రణ అవసరం

వేగ నియంత్రణ లేక రహదారులు చావుకు మార్గాలై కడుపు కోతమిగిలిస్తున్నాయి. సీటుబెల్టు,హెల్మెట్,గీత దాటితే రుసుం, నెంబర్ ప్లేట్ లాంటి నిబంధనలకన్నా అతి ముఖ్యమైనది అతివేగం. ట్రాఫిక్ సంబంధించిన ఎన్ని నియమాలు ఉన్నా వాటిని పాటించే పరిస్థితి లేదు. అందుకే వాహనాలకు వేగం 80 నుండి 100 కి.మీ మధ్య హద్దు నియమించాలి. ఏ వాహనానికైనా ఒకే విధమైన వేగం బిగిస్తే నష్టం ఏమీ లేదు. దానివల్ల ఎన్నో ప్రమాదాలను అరికట్టవచ్చు.

-పుట్టి గిరిధర్, మహబూబ్‌నగర్

# సైన్స్ ద్వారానే మెరుగైన జీవనం

**మనదేశంలోని విజ్ఞాన సమాజానికి, సామాన్య పౌరులకు ఏమాత్రం సంబంధాలు లేవు. మనదేశంలోని పరిశోధనా సంస్థలు ఏనాడు 125 కోట్ల భారతీయుల అవసరాలకు అనుగుణంగా తమ ప్రయాణం సాగించలేదు. మనదేశంలోని సామాన్య ప్రజల సమ స్యలు అత్యంత క్లిష్టమైనవి. వాటికి పరిష్కారమార్గాలు ఏ ఒక్క శాస్త్రీయ విభాగం సూచించలేదు. రెండుమూడు విభాగాలను అనుసంధానిస్తేనే సమస్యకు పరిష్కారం సాధ్యమవుతుంది. గతనాలుగైదేళ్లుగా వివిధ శాస్త్రీయ విభాగాల మధ్యసహకారాన్ని పెంచి, పరి శోధనా ఫలాలను ప్రజలకు చేరువ చేయాలనే ప్రయత్నం జరుగుతోంది. శాస్త్రీయ విజ్ఞానాన్ని సులభంగా అందుబాటులోకి తీసుకు రావడానికి ప్రభుత్వం విధానాలను, అనుమతులను అంతర్జాలం ద్వారా ఆన్‌లైన్‌లోనే ఆమోదముద్రలు వేస్తోంది.**

ఈదర శ్రీనివాసరెడ్డి

విజ్ఞాన శాస్త్రం ఒక జీవనది లాంటిది. అది నిరంతరం ఒకతరం నుండి మరో తరానికి ప్రవహించే జ్ఞానవాహిని. నేడు మనం నాలుగో పారిశ్రామిక విప్లవాన్ని చూస్తున్నాం. మొదటి పారిశ్రామిక విప్లవం మనిషికి బట్ట కట్టుకోవడం, ఆవిరి యంత్రాల ద్వారా ప్రయాణాన్ని నేర్పిస్తే, రెండో పారిశ్రామిక విప్లవం విద్యుత్‌తో ప్రతి ఇంటిలో వెలుగులు నింపగా, పెట్రోలు, డీజిల్ వాహనాలతో ప్రయాణం మరింత సులభతరమైంది. అంతర్జాల ఆవిర్భావంతో మూడోసారి శ్రామికవిప్లవానికి నాంది పలకగా, నేడు కృత్రిమ మేధస్సు, ఐఓటి, మెషిన్‌లర్నింగ్, రాబోటిక్స్‌వంటి నూతన ఆవిష్కరణలతో నాలుగో పారిశ్రామిక విప్లవం మానవ జీవనాన్ని మరింత సుఖమయం చేయబోతోంది. నిజానికి మనదేశంలోని విజ్ఞాన సమాజానికి, సామాన్య పౌరులకు ఏమాత్రం సంబంధాలు లేవు. మనదేశంలోని పరిశోధనా సంస్థలు ఏనాడు 125 కోట్ల భారతీయుల అవసరాలకు అనుగుణంగా తమ ప్రయాణం సాగించలేదు. మనదేశంలోని సామాన్య ప్రజల సమస్యలు అత్యంత క్లిష్టమైనవి. వాటికి పరిష్కారమార్గాలు ఏ ఒక్క శాస్త్రీయ విభాగం సూచించలేదు. రెండుమూడు విభాగాలను అనుసంధానిస్తేనే సమస్యకు పరిష్కారం సాధ్యమవుతుంది. గతనాలుగైదేళ్లుగా వివిధ శాస్త్రీయ విభాగాల మధ్యసహకారాన్ని పెంచి, పరిశోధనా ఫలాలను ప్రజలకు చేరువ చేయాలనే ప్రయత్నం జరుగుతోంది. శాస్త్రీయ విజ్ఞానాన్ని సులభంగా అందుబాటులోకి తీసుకు రావడానికి ప్రభుత్వం విధానాలను, అనుమతులను అంతర్జాలం ద్వారా ఆన్‌లైన్‌లోనే ఆమోదముద్రలు వేస్తోంది.అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు పోటీపడి పరిశ్రమలను ఆహ్వానించడానికి 'సులభతర వాణిజ్యం' అంటూ ఎన్నో ప్రోత్సాహకాలిస్తున్నాయి. అదేవిధంగా నేడు రోజురోజుకి దిగజారిపోతున్న వ్యవసాయరంగాన్ని నిలబెట్టాలంటే సులభతర వ్యవసాయం (ఈజ్ ఆఫ్ అగ్రికల్చర్)ను ప్రారంభించాల్సిన అవసరం ఉంది. అదే విధంగా నానాటికీ సామాన్యుడికి జీవనం కష్టపోతున్న తరుణంలో సులభతర జీవనం కోసం నడుంకట్టాల్సిన అవసరం ఉంది. శాస్త్రవేత్తలు పరిశోధకులు తమ దృష్టిని సామాన్య పౌరుల జీవనాన్ని చిన్నాభిన్నం చేస్తున్న సమస్య వైపు సారించి, వాటికి పరిష్కారమార్గాలు కొనుగొనే దిశగా ప్రయత్నించాలి. ఉదాహరణకు క్షణాల్లో నచ్చిన రెస్టారెంట్ల నుండి నచ్చిన ఆహారాన్ని తెప్పించుకోవటానికి 'యాప్'లు రూపొందుతున్నాయి. కాని రైతులకవసరమైన వ్యవసాయంలో వచ్చే పంటల చీడపీడలు, వాటి నివారణకు ఉపయోగపడే పురుగుమందులు వంటి వాటి గురించి ఏ 'యాప్'లు లేకపోవడం బాధాకరం. విద్యుత్ బిల్లులు వసూలు చేసుకోవడానికి పోర్టళ్లు, యాప్‌లు తయారవుతున్నాయి కాని విద్యుత్‌సరఫరాలో వచ్చే ఇబ్బందులు, సమస్యల పరిష్కారానికి ఏ యాప్‌లు లేవు. ఒక రకంగా చెప్పాలంటే పోర్టళ్ల వెబ్‌సైట్లు, యాప్‌ల వంటి సాఫ్ట్‌వేర్ సేవలన్నీ ప్రజల దగ్గర నుండి పన్నులు, ఫీజులు, రుసుములు వంటి వాటిని వసూలు చేసేవే ఎక్కువగా ఉన్నాయి.కాని ప్రజలకు ప్రభుత్వ సేవలను దగ్గరకు చేసేవి మాత్రం చాలా అరుదుగా కనిపిస్తాయి. ఇప్పుడిప్పుడే ఈ దిశగా మనదేశీయ విజ్ఞానశాస్త్రం ప్రయాణం మొదలు పెట్టిందని చెప్పవచ్చు. గత నాలుగైదేళ్లుగా విజ్ఞానశాస్త్రాల ప్రాముఖ్యతను దేశవ్యాప్తంగా గుర్తించడం మొదలయింది.దేశవ్యాప్తంగా పాఠశాలల్లో 'అతలేటికరింగ్' ప్రయోగ శాలలను స్థాపించడం ద్వారా విద్యార్థులకు నూతన ఆలోచనలు పెంపొందించుకోవడానికి, వినూత్నమైన ప్రయోగాలకు అవకాశం ఏర్పడుతోంది. దీనివల్ల భవిష్యత్తరాల నూతన ఆవిష్కరణలతో మనదేశం పురోగతి చెందే అవకాశం ఉంది.విజ్ఞాన శాస్త్రంలో మన దేశానికి చివరి నోబుల్ ప్రైజ్ 1930 సి.వి రామన్‌కు వచ్చింది. ఆ తరువాత విజ్ఞానశాస్త్రంలో ఒకటి, అరా వచ్చినా అవి భారతీయ మూలాలున్న విదేశీ పౌరులవే. ఈ దిశగా మన విద్యార్థులను ప్రోత్సహించడానికి నోబుల్ సిరీస్' అనే కార్యక్రమం రూపొందించడం జరిగింది. ఈ కార్యక్రమంలోభాగంగా నోబుల్ మ్యూజియం ద్వారా పాఠశాలల్లో ప్రదర్శనశాలలనుఏర్పాటు చేయడం, నోబుల్ బహుమతి పొందిన మేధావులతో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులను చర్చలలో పాల్గొనే అవకాశం కల్పించడం వంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులలోసైన్స్ పట్ల ఉత్సాకతను రేపుతున్నారు. నోబుల్ లారెట్లను మన విజ్ఞానశాస్త్ర సమాజాన్ని మరింత పదునుబెట్టటమేకాక యువ మేధావులను పోటీల్లో పాల్గొనేటట్లు వారి ద్వారా ఉత్తేజాన్ని అందిస్తున్నారు. స్టార్టప్ నిర్మాతలను, నూతన ఆవిష్కర్తలను యువత ముందుకు తీసుకురావడం వల్ల సైన్స్ పరిశోధనల పట్ల ఆసక్తి పెరిగి నూతన భారతావనికి నాంది పలుకుతారు. అంతర్జాతీయ నూతన ఆవిష్కరణల సూచికలో మనస్థానం (126 దేశాలలో) 51. గతంలో కన్నా 21 స్థానాలు ఎగబాకి అంతర్జాతీ య శాస్త్ర సమాజ దృష్టిని ఆకర్షిస్తోంది. నెదర్లాండ్స్, స్వీడన్, సింగపూర్ వంటి చిన్న చిన్నదేశాలు ఎంతోముందున్నాయి. మొత్తం 80 రకాల అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ ర్యాంకులు ఇవ్వడం జరిగింది. రాజకీయ వాతావరణ రాజకీయ అనిశ్చితి, ప్రభుత్వాల పనితీరు, ప్రభుత్వ నిబంధనలు, మానవ వనరులు, పరిశోధనా ప్రమాణాలు, విద్యారంగంపై పెడుతున్న ఖర్చు,విద్యార్థి, ఉపాధ్యాయనిష్పత్తి,సమాచార సాంకేతిక వినియోగం, తదితర 80 రకాల అంశాలను పరిగణలోకి తీసుకొని ఈ సూచికలను లెక్కకట్టారు. కృత్రిమ మేధ, బిగ్ డాటా, మెషిన్ లర్నింగ్ వంటి నూతన అంశాల ద్వారా సామాన్యులకు మేలు జరగాలంటే 'సులభవిజ్ఞానం(ఈజ్ ఆఫ్‌సైన్స్)' సాధ్యపడాలి తద్వారా 'సులభజీవనం (ఈజ్ ఆఫ్ లీవింగ్)' సాధ్యపడుతుంది. వ్యవసాయంలో కూడా ఇటువంటి నూతన ఆవిష్కరణలు సాధ్యమైతే రైతుల జీవితాలు ఆనందమ యమవుతాయి.అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, స్నాప్‌డీల్ వంటి సంస్థలు పిన్నీసు దగ్గర్నుంచి మోటారు కార్ల వరకు ఆన్‌లైన్‌లో అమ్ముతు న్నాయి కాని, రైతులకు కావలసిన విత్తనాలు కాని, ఎరువులు కాని ఎందుకు అమ్మవు. ప్రతిపల్లెలో ఏటిఎమ్‌ల వంటి 'రైతు మిత్రయంత్రాల'ను స్థాపించలేమా వాటి ద్వారా రైతులకు కావ లసిన విత్తన పాకెట్లు, ఎరువుల పాకెట్లు బ్యాంకు డెబిట్‌కార్డుల ద్వారా పొందే ఏర్పాటు చేయలేమా. ఇటువంటి యంత్రాల ద్వారా కూల్‌డ్రింకులు, తినుబండారాల ప్యాకెట్లు అమ్ముతున్నప్పుడు, వీటిని రైతుల కోసం ఎందుకు ఉపయోగించకూడదు. బయోమెట్రిక్స్ ఉపయోగించడం వల్ల వీటి సరఫరాలో కొంత అవినీతి తగ్గినా పూర్తిగా మాత్రంకాదు. ఇటువంటి ఎటిఎమ్ వంటి యంత్రాలను రేషన్ సరుకులను కూడా అందించేప్రయత్నం చేస్తే పూర్తిగా అవినీతిని అరికట్టవచ్చు. ఇప్పటికీ రైతులు తమ సరుకును అమ్ముకోవడానికి మార్కెట్ యార్డులకు వచ్చినప్పుడు, సరుకు నాణ్యమైనదైనా దళారీలు తక్కువ రేటుకట్టడం వల్ల రైతులు నష్టపోతున్నారు. రైతు సరుకును మార్కెట్‌కు తీసుకురాగానే, ఎవరి ప్రమేయం లేకుండా కంప్యూటర్ ద్వారా సరుకు నాణ్యతను పరీక్షించి రేటు నిర్ణయించే సాఫ్ట్‌వేరును రూపొందించాలి. ఇలాచెప్పుకుంటూపోతే సమాజంలో ఎన్నో సమస్యలున్నాయి. వీటి పరిష్కారానికి నేటి యువ ఆవిష్కర్తలు, స్టార్టప్‌రూపకర్తలు, పరిశోధకులు తమ మేధస్సును ఈ దిశగా సంధిస్తే తప్పకుండా సామాన్యుల జీవనం ఆనందమయవుతుంది. ●

(రచయిత: డీన్ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం)

# దేశంలోని ఉగ్రవాద బీజాలను అంతం చేయాలి

సి.ప్రతాప్

ఎంతో సున్నిత రాష్ట్రమైన పంజాబ్‌లో మరొక్కసారి ఉగ్రవాద పంజా విచ్చుకోవడం ఆందోళన కలిగించే విషయం. గతంలో మత సంబంధమైన వైష్యమ్యాలు, రాజకీయ లబ్ధికోసం పార్టీలు ఒక మతాన్ని మరొకమతం మీదకు ఉసిగొల్పడం వంటి అసంబద్ధ చర్యల కారణంగా ఆ రాష్ట్రం రక్తసిక్తమై అట్టుడికింది. అయితే తదుపరి ప్రభుత్వాల చొరవ, ప్రజల సహకారం, పరస్పర సంఘీభావం కారణంగా ఈ రాష్ట్రంలో శాంతిభద్రతలు సాధారణ స్థితికి వచ్చి తిరిగి ఆ రాష్ట్రం అభివృద్ధి దిశగా పరుగులు తీస్తోంది. ఈ నేపథ్యంలో మరొక్కసారి అక్కడ ఉగ్రవాద సంఘటనలు చోటుచేసుకోవడం వల్ల పంజాబ్ రాష్ట్ర ప్రజలే కాకుండా యావత్ దేశం భయకంపితులవుతోంది. ఇక్కడ మళ్లీ ఉగ్రవాదం తలెత్తే ప్రమాదం ఉందని సైనిక దళాల ప్రధానాధికారి జనరల్ హెచ్చరికను నిజం చేస్తూ అమృత్‌సర్ శివారులోని సంత్ నిరంకారీ భవన్‌పై ఉగ్రవాద దాడి జరిగింది ముగ్గురు మరణించగా 33 మంది క్షతగాత్రులయ్యారు. ఈ దాడితో యావత్ దేశం దిగ్భ్రాంతికి గురైంది. అంతేకాదు. పాకిస్థాన్ నుండి పది మంది ఉగ్రవాదులు పంజాబ్‌లోకి ప్రవేశించారని, దేశ రాజధానిలో ఉగ్రవాదదాడులు జరిపేందుకు ఒక పటిష్టమైన కార్యాచరణతో ఉన్నారని, వారికి అవసరమైన సహాయం అందించేందుకు ఇప్పటికే నలభై మంది కిపైగా స్లీపర్లు ఆ రాష్ట్రంలో వివిధ ప్రదేశాలలో ఆశ్రయం పొందుతున్నారన్న సమాచారాన్ని తాజాగా నిఘా వర్గాలు ప్రకటించాయి. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలోని అమృత్‌సర్ శివారు గ్రామంలోనే ఈ దాడి చోటు చేసుకోవడం నిఘా,భద్రత వైఫల్యాలను వెల్లడిస్తోంది. ఈ పరిస్థితుల్లో పంజాబ్‌లో నిఘా, భద్రత చర్యలపై ప్రత్యేక కార్యాచరణతో వ్యవహరించాల్సిన ప్రభుత్వం సమయం ఆసన్నమయింది. సిక్కులకూ, నిరంకారీలకూ మధ్య అక్కడుండే వైరుధ్యాల వలన ఇది మతపరమైన దాడులు కూడా కావచ్చునన్న కొన్ని మేధావి వర్గాల వాదన పట్ల కూడా ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరించాలి. పంజాబ్‌లో 1929లో సంత్‌నిరంకారీ మిషన్ ప్రారంభమైన నాటి నుండి దీన్ని కొందరు సిక్కులు నిరసిస్తున్నారు. తమ మత గ్రంథం గురుగ్రంథ సాహిబ్‌కు నిరంకారీలు అపచారం చేస్తున్నారనేది సిక్కుల ప్రధాన ఆరోపణ. ఇది క్రమం గా ఆధిపత్యపోరుగా మారింది. ఆ తర్వాత ఈ రెండు వర్గాల మధ్య తరచూ ఘర్షణలు, దాడులు, హింస చెలరేగి రెండువైపు లా అనేక మంది ప్రాణాలు తీసింది. ఈ వైషమ్యం జాతివైరంగా మారి, చివరకు రాష్ట్రంలో ఉగ్రవాదం జడలు విప్పింది. ఖలిస్థాన్ వేర్పాటువాద డిమాండుతో సాయుధపోరు కారణంగా దశాబ్దకాలం పాటు ఉగ్రవాద చర్యలతో పంజాబ్ అట్టుడికింది. ఉగ్రవాదులు, పోలీసుల చర్యల్లో వేలాదిమంది ప్రాణాలు కోల్పోయారు. పాకిస్థాన్ నుంచి ఉగ్రవాదులు ప్రవేశించారన్న నిఘావర్గాల హెచ్చరికలు అందిన తర్వాత మరింత అప్రమత్తతతో ఉండాలి. కానీ పోలీసులు, అధికార యంత్రాంగం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరించింది. ఇది ఎంత మాత్రం క్షమార్హం కాదు. తాజా ఉదంతం సిక్కులకూ, నిరంకారీలకూ వివాదం కానేకాదని ముఖ్యమంత్రి వివరిస్తున్నా ప్రభుత్వం అధికారికంగా వివరణ ఇస్తున్నా భవిష్యత్తులో ఈ వైషమ్యాలు మరొకపంజాబ్ ఉద్యమానికి దారి తీయకుండా ప్రభుత్వం కట్టుదిట్టంగా వ్యవహరించాలి. ●

# డ్రగ్స్ మాఫియా గుప్పిట్లో 'చట్టాల'లొసుగులు



ఎం.నారాయణస్వామి
సీనియర్ జర్నలిస్టు

రెండు తెలుగు రాష్ట్రాలలో రెక్కవిప్పిన మాదకద్రవ్యాల రాకెట్ విస్తుగొలుపుతోంది. మాదకద్రవ్యాల క్షుద్రవ్యాపారం నలుదిక్కులా వేగంగా విస్తరిస్తోంది. డ్రగ్స్ రాకెట్ కాలేజీలను, స్కూళ్లను కూడా టార్గెట్ చేస్తున్నారు. మాదకద్రవ్యాల మత్తు ఊబిలో యువతరం కూరుకుపోతుంది. ఢిల్లీ, ముంబాయి మాఫియా వాళ్లు తెలంగాణా, ఆంధ్రారాష్ట్రాలలో తమ కార్యక్రమాలు విస్తృతపరిచినట్లుగా సమాచారం ఉన్నా పోలీసు, ఎక్సైజ్ యంత్రాంగాలు అడ్డుతెర వేయలేకపోతున్నారు. స్మగ్లర్లు కోట్ల రూపాయలు విలువ చేసే బ్రౌన్ షుగర్, భంగ్, గంజాయి, హెరాయిన్, మార్జువానా, హాషిష్, మాండ్రెక్స్‌ను ఆంధ్రాలోని విజయవాడ, గుంటూరు, విశాఖపట్నం నగరాలు, తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌నగరంలో భద్రపర్చి ఇక్కడ నుంచి చెన్నై ద్వారా దక్షిణాఫ్రికా, అమెరికా, యూరోపియన్ దేశాలకు, గోల్డెన్ ట్రయాంగిల్‌కు రవాణా చేస్తున్నారు. నార్కొటిక్ డ్రగ్ అండ్ సైకోట్రోఫిక్ సబ్‌స్టాన్సెస్ యాక్ట్ కింద కఠినమైన నియమ నిబంధనలున్నప్పటికీ కూడా మాదకద్రవ్యాల వ్యాపారం తీవ్రస్థాయిలో పెరిగిపోవడం గమనార్హం. ప్రపంచంలో అత్యధికంగా నల్లమందును ఉత్పత్తి చేస్తున్నది భారతదేశమే అని అంతర్జాతీయ డ్రగ్స్ కంట్రోల్ సమీక్షలో తేలింది. గంజాయి సాగులో ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలతో సమానంగా పేరుతెచ్చుకుంది. తెలంగాణ రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో గంజాయి క్షేత్రాలను పసిగట్టి కోటి రూపాయలు విలువ చేసే గంజాయిని ధ్వంసం చేసినా, సాగు మాత్రం ఆగటం లేదు. మాదకద్రవ్యాల వ్యాపారం ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయడమే కాకుండా ఉగ్రవాదాన్ని పెంచి ప్రోత్సహిస్తుంది. ఈ మాదకద్రవ్యాలకు బానిసైన యువతీ యువకుల సంఖ్య ప్రతిఏటా వేలసంఖ్యలో పెరుగుతుంది. మాదకద్రవ్యాల పుణ్యమా అంటూ నేరాలు హెచ్చరిల్లుతున్నాయి. మాదకద్రవ్యాలు పెరిగిపోవడంపైన ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగం ధర్మాసనం ఆందోళన వ్యక్తపరిచినా ఫలితం కనపడటం లేదు. నిషిద్ధ మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలు బహు రూపాల్లో మార్కెట్టును ముంచెతున్నాయి. వాటి స్మగ్లింగుకు అక్రమ నిల్వలకు తెలుగు రాష్ట్రాలు వేదికగా మారాయి. ఆధునాతన సౌకర్యాలను ఉపయోగించుకొని స్మగ్లర్లు చెలరేగుతున్నారు. పాకిస్థాన్, ఇరాన్, అప్ఘనిస్థాన్, బర్మా, లారోస్, థాయ్‌లాండ్ దేశాలలో మాదకద్రవ్యాల ఉత్పత్తి కేంద్రాలుగా విశ్వ విఖ్యాతినార్జించాయి. మాదకద్రవ్యాల ఉత్పత్తి ఎగుమతులే తమ దేశాల ఆర్థిక వ్యవస్థల మనుగడకు మూలాధారమని పాకిస్థాన్, అప్ఘనిస్థాన్ దేశాలు భావిస్తున్నాయి. నేపాల్, ఫిలిప్పీన్స్‌లూ నల్ల మందు ఉత్పాదనలో పైస్థానంలో ఉన్నాయి. ఈనేపథ్యంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు భారతదేశం కేంద్ర బిందువుగా మారింది. మానసిక బలహీనతలను అవకాశంగా చేసుకొని మత్తు మందుల్ని విక్రయించి కోట్ల రూపాయలను గడించాలన్న దురుద్దేశంతో డబ్బున్న ఆసాములు, మాఫీయాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణాను చేపట్టడంతో వాతావరణం కలుషితమైపోయింది.అంతర్జాతీయ మార్కెట్‌లో మాండ్రెక్స్ మాదకద్రవ్యం డిమాండ్ ఎక్కువగా ఉంది. ముంబాయి నుంచి మాండ్రెక్స్‌ను ట్రాన్స్‌పోర్టు ద్వారా హైదరాబాద్‌నగరానికి చేరవేసి, ఇక్కడ నుంచి చెన్నైకు రవాణా చేసి అక్కడ నుంచి దక్షిణాఫ్రికాలోని జోహనెస్‌బర్గ్‌కు రవాణా చేస్తున్నారు. గతంలో సికింద్రాబాద్ ప్రాంతంలోని ఒక ట్రాన్స్‌పోర్టుసంస్థపై పోలీసులు దాడి జరిపి 2.14 టన్నుల మాండ్రెక్స్ మాదకద్రవ్యాన్ని స్వాధీనపర్చుకున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో దీని విలువ దాదాపు ముప్పైకోట్ల రూపాయలు. మాండ్రెక్స్ (చిన్నమాత్రలాగా ఉంటుంది) ఈ మాండ్రెక్స్ అలవాటుపడిన వారు మెల్లమెల్లగా అనారోగ్యానికి గురవుతారు. మాండ్రెక్స్ మాత్రలపై నిషేధం అమలులో ఉన్నా స్మగ్లర్ల ఉరవడి ఏమాత్రం తగ్గుముఖంపట్టలేదు. ఇతర దేశాలతో పోలిస్తే భారతదేశంలో మాండ్రెక్స్‌ను ఎక్కువగా వాడుతున్నారు. భారతదేశంలో 55 శాతం మాండ్రెక్స్ మాత్రలను స్మగ్లర్లు రవాణా చేస్తుండగా దక్షిణాఫ్రికా దేశంలోకి 20 శాతం, కెన్యా దేశంలోకి 5శాతం, ఇతరదేశాలలోకి ఐదు శాతానికి తక్కువగా మాండ్రెక్స్ మాత్రలను రవాణా చేస్తున్నారు. పాకిస్థాన్ దేశం నుంచి పెద్దఎత్తున మత్తుపదార్థాలు జమ్మూ-కాశ్మీర్, రాజస్థాన్, పంజాబ్, గుజరాత్ రాష్ట్రాలకు రవాణా అవుతున్నాయి. గుజరాత్, కాశ్మీర్, రాజస్థాన్ రాష్ట్రాల సరిహద్దులో గట్టి చర్యలు తీసుకోకపోవడం వలన పరిస్థితి దారుణంగా ఉంది. భారతదేశంలోనే పశ్చిమ ప్రాంతం రేవులకు పాకిస్థాన్ నుంచి మత్తుపదార్థాలు చేరుతుంటాయి. ఇక్కడ నుంచి ఈ పదార్థాలను అరబ్బుదేశాలకు రవాణా చేస్తున్నారు. ఈశాన్య సరిహద్దుల్లో ఉన్న మోరె గ్రామం పేరు చెప్పగానే మాదకద్రవ్యాల పుట్టినిల్లుకదా అంటారు. దేశసరిహద్దులో ఉన్న ఆ గ్రామం పేరు మారుమోగిపోతుంది. డ్రగ్స్ ఉత్పత్తిలో అగ్రగాములైన 'గోల్డెన్ ట్రయాంగిల్' (మయన్మార్, లావోస్, థాయిలాండ్) దేశాల నుంచి మాదకద్రవ్యాలు నేరుగా మోరె గ్రామానికి చేరుతున్నాయి. గోల్డెన్ ట్రయాంగిల్ ప్రాంతం మణిపూర్ 150 కి.మీ దూరంలో ఉండటంతో పరిస్థితి మరింత క్లిష్టంగా తయారైంది. ఈశాన్య రాష్ట్రాలు మాదకద్రవ్యాల దొంగరవాణా వల్ల తీవ్రంగా బలపుతున్నాయి. ఈశాన్య రాష్ట్రాల ప్రజలు, సరిహద్దు దేశ ప్రజల భాష, సంస్కృతులతో సామీప్యం కలిగి ఉండటంతో మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరింత సులభ సాధ్యమవుతోంది. భారతదేశం నుంచి బంగ్లాదేశ్, శ్రీలంక, మాల్దీవులకు బ్రౌన్‌షుగర్ రవాణా అవుతోంది. భారతదేశంలోని ఈశాన్య రాష్ట్రాల సరిహద్దుల్లోని దట్టమైన అడవుల గుండా మత్తుపదార్థాల రవాణా జోరుగా సాగుతోంది. మాదకద్రవ్యాల మహమ్మారిని అదుపు చేయాలంటూ అంతర్జాతీయ వేదికలపై గర్జించిన ఇండియా 1985లో నార్కొటిక్ డ్రగ్ అండ్ సైకోట్రోఫిక్ సబ్‌స్టాన్సెస్ (ఎన్.డి.పి.ఎస్) చట్టాన్ని ఎక్కుపెట్టింది. మాదకద్రవ్యాల రవాణా చేసే నేరగాళ్లకు కనీసం పదేళ్ల కారాగార శిక్షతోపాటు లక్ష రూపాయల జరిమానా విధించేటట్టుగా చట్టాన్ని రూపొందించింది. ఈ కఠిన చట్టం కింద అమాయకులు ఎలాంటి వేధింపులకు గురికాకుండా ఉండేందుకు నిందితుల్ని సోదా చేయడం, నిర్బంధించడం వంటి వాటికి నిర్దిష్ట విధి నిషేధాలు సృష్టీకరించారు. చట్టంలోని చిన్న చిన్న లొసుగులు కారణంగా ఏటా వేలాది మంది నిందితులు శిక్షలు పడకుండా తప్పించుకోగలుగుతున్నారు. చట్టం తాలూకు కరకుతనం కాగితాలపైనే కనపడటం వలన కరుడుకట్టిన స్మగ్లర్లు స్వేచ్ఛగా సంచరిస్తూ వారి కార్యకలాపాలను సాగించుకుంటున్నారు. ప్రతి ఏటా ఎస్.డి.పి.ఎస్ చట్టం కింద కొంత మంది విదేశీయులు అరెస్టు కావడం, మరికొంత మంది శిక్షలు పడకుండా తప్పించుకోవడం జరుగుతుంది. వందల కోట్లు టర్నోవర్‌తో డ్రగ్ రాకెట్లు నడిపే మాదకద్రవ్య రారాజులపై ఇప్పటి వరకు కఠిన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ●

**చట్టం కరకుతనం కాగితాలపైన కనపడటం వలన కరుడుగట్టిన మాదకద్రవ్యాలు రవాణా చేసే ఆసాములు స్వేచ్ఛగా సంచరిస్తూ, వారి కార్యకలాపాలను సాగించుకొంటున్నారు. ఆడపా,దడపా మాదకద్రవ్యాలను తీసుకెళ్లే, ఒకరిద్దరని అధికారులు అదుపులోకి తీసుకొని 'ఢంకా' మోగిస్తున్నారు. డ్రగ్స్ రాకెట్లు నడుపుతూ కోట్లాది రూపాయలు సంపాదిస్తూ రారాజులుగా తిరుగుతున్నా వారిపై కఠిన చర్యలు తీసుకున్న దాఖాలు మాత్రం లేవు. చట్టంలోని చిన్న చిన్న లొసుగులు కారణంగా ఏటా వేలాది మంది నిందితులు శిక్షలు పడకుండా తప్పించుకోగలుగుతున్నారు. ఢిల్లీ, ముంబాయి మాఫియా వాళ్లు తెలుగు రాష్ట్రాలలో తమ కార్యకలాపాలు విస్తృతపరుస్తున్నా ఆయా ప్రభుత్వాలు చర్యలు తీసుకోకుండా చేతులు ముడుచుకొని ఉన్నారు. మనిషిని నిర్వీర్యుణ్ణి చేసే మాదకద్రవ్యాలను అంతం చేయలేకపోతున్నారు. మత్తుమందుల విషవలయంలో చిక్కుకున్న వారు బయటపడలేకనికృష్ట జీవితాలను గడుపుతున్నారు. మాదకద్రవ్యాలకు బానిసయిన లక్షలాదిమంది సాధారణ జీవితంలోకి తిరిగిరాలేక నరకం అనుభవిస్తున్నారు.**

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఊరంతా సంబరాల సంక్రాంతి



**హిందూ** పండగలన్ని లూనార్ క్యాలెండర్ ప్రకారం, చంద్రుడి స్థానాన్ని అనుసరించి జరుపుకుంటారు. అందువల్ల, ప్రతి సంవత్సరం దాదాపు అన్ని పండగల తారీకులు మారతాయి. కానీ కేవలం సంక్రాంతి పండగ ప్రతి ఏటా ఒకేరోజు వస్తుంది. ఇది సోలార్ క్యాలెండర్ అనుసరించి జరుపుకుంటారు. హిందువుల పండగలలో సంక్రాంతి మాత్రమే సౌరగమనాన్ని అనుసరించి వస్తుంది. సంక్రాంతి అనగా సూర్యుడు రాశిలో ప్రవేశించడం. సూర్యుడు రాశిలో ప్రవేశించడాన్ని సంక్రమణం అంటారు. అయితే ఈ సంక్రమణాన్నే సంక్రాంతి అంటారు. అయితే మనకు పన్నెండు రాశులు ఉన్నాయి. ఆ పన్నెండు రాశులలోకి సూర్యుడు ప్రవేశించే క్రమంలో మనకు పన్నెండు సంక్రాంతులు వస్తాయి. సూర్య సంక్రమణం జరిగేటప్పుడు సూర్యుడు ఏ రాశిలో ఉంటే ఆ సంక్రాంతి అంటారు. ఇలా ప్రతి మాసం ఒక సంక్రాంతి ఉంటుంది. సూర్యుడి చుట్టూ భూమి పరిభ్రమిస్తే మార్పు క్రమంలో తన చుట్టూ తాను కూడా తిరుగుతుంది. అందువలన సూర్యుడు ఆరు నెలలు ఉత్తరం వైపు, ఆరు నెలలు దక్షిణం వైపు కనిపిస్తాడు. ఇలా ఉత్తరం వైపు కనిపించే క్రమమే ఉత్తరాయణం అంటారు. దక్షిణంవైపు కనిపించే క్రమం దక్షిణాయనం. మకర సంక్రాంతి పురాతన కాలం నాటి పండగలలో ఒకటి. ఇది కాంతిపాతం పడిపోవడం వల్ల, ఆ రోజు పగలురాత్రి రెండూ అంతే ఎక్కవగా ఉంటాయి. ఈ పండగకు కొత్త శోభ తీసుకురావడానికి వారం పది రోజుల ముందే ఇళ్లకు సున్నాలు, రంగులు వేయడం ఆనవాయితీ. అసలు సంక్రాంతి అంటే చల్లని గాలుల నడుమ, పచ్చని పైరుల నడుమ, ప్రతి గ్రామంలో ప్రతి ఇల్లు ధాన్యపు రాశులతో, డూ..డూ..బసవన్నల నృత్యాలు గంగిరెద్దుల ఆటలు, ఉదయాన్నే ఇంటి ముందుకు వచ్చే హరిదాసులు చేసే గజ్జెల చప్పుళ్ళు, భం..భోలే.. అనే జంగర దేవరలు, తమ వేషభాషలతో హాస్యాన్ని పండించే పగటి వేషగాళ్ళు, ఆవుపేడతో చేసే గొబ్బెమ్మలు, మా ఇంటికి రండి అని స్వాగతించే గొబ్బెమ్మల చుట్టూ నృత్యం చేస్తున్న అమ్మాయిలు, రంగురంగుల పతంగులతో సందడి చేసే గొబ్బెమ్మలు, మా ఇంటికి రండి అని స్వాగతించే గొబ్బెమ్మల చుట్టూ నృత్యం చేస్తూ సందడి చేసే పిల్లలు, ముంగిట్లో ఇంద్ర ధనస్సును నిలిపే రంగవల్లులు, పందెం రాయుళ్ళ పౌరుషానికి పదును పెడుతూ వేసే కోడి పందాలు, చిట్టి పొట్టి పాపల బుడిబుడి అడుగులు, కొత్తగా పెళ్లైన జంటలు, ఇలా అందరి సమక్షంలో బొమ్మల కొలువులతో, భోగి మంటల చాటున చల్లని ఉదయాన్ని ఆస్వాదిస్తూ, పాత వస్తువులను, కష్టాలను, భోగి మంటలకు సమార్పిస్తూ, చిన్నారులకు భోగి పళ్లు పోస్తూ, గాలిపటాలు ఎగురవేస్తూ, బంధువులందరూ కలసి మెలసి సుఖసంతోషాలతో చేసుకునేది. ప్రతి ఇల్లు ఒక హరివిల్లులా మారాలి అని తెలియజేసేదే సంక్రాంతి. ఆనందమైన, ఆహ్లాదమైన జీవితాలలో తొలి కాంతి ఈ పండగ తరువాత, వసంత కాలం అధికారికంగా వస్తుంది. లేదా భారతీయ వేసవి ప్రారంభమవుతుంది.

**పంచుకునే గుణం:** మన దగ్గర ఉన్నదాన్ని నలుగురితో పంచుకోవడమే అసలైన పండగ అని చెబుతోంది సంక్రాంతి. కానీ ఒకరికి ఇచ్చేందుకు ముందు మన దగ్గర ఉండాలికదా! పంటలు పండి ధాన్యం ఇళ్లకి చేరుకునే సంక్రాంతి సయమం, దానం చేసేందుకు సరైన సందర్భంగా నిలుస్తుంది. హరిదాసులు, బుడబుక్కలవారు, పగటివేశగాళ్లు గంగిరెద్దులవారు... ఇలా రకరకాల వాళ్లు తమ విన్యాసాలతో పండుగ శోభను పెంచుతారు. తమ స్తోమతని అనుసరించి వచ్చిన వారికి ఇచ్చినట్టు బియ్యాన్ని కొలిచి పోయడం రైతు కుటుంబాలకి అంత భారంగా ఉండదు.

**మొదటి రోజు భోగి**

భోగ భాగ్యాలను ఇచ్చే భోగి. ఈ అందమైన పండగలో మొదటి రోజును భోగి అని పిలుస్తారు. ఈ రోజు అందరూ భోగి మంటలతో ఉల్లాసంగా గడుపుతారు. ఈ రోజు అందరూ ఉదయాన్నే లేచి ఎముకలు కొరికే చలిని తరిమేయడానికి పాతవస్తువులు అన్నీ సమకూర్చి కొత్తవాటితో నిత్య నూతన జీవితం ఆరంభించడానికి గుర్తుగా వాటిని వీధులలో వేసిన భోగి మంటల్లో మంట పెడుతూ చల్లని ఆ చలిలో వెచ్చదనాన్ని ఆశ్వాదిస్తారు.. అంతేకాక ఆ మంటలో కాచుకున్న వేడి నీటితో చక్కగా తల స్నానమాచరించి 'సంక్రాంతి లక్ష్మి' ని పూజించి కొత్త బట్టలు తొడుక్కుంటారు. దానివల్ల అన్ని కీడులు తొలగిపోయి శుభం జరుగుతుందని ఒక నమ్మకం. ఇక సాయంత్రం వేల, బొమ్మల కొలువును ఏర్పరచడం కూడ వుంటుంది. బొమ్మలకు హారతి ఇచ్చి పేరంటం చేస్తారు. సోదరులు లేదా, తల్లితండ్రులు, వివాహం అయిన తమ ఇంటి ఆడ పిల్లలని పండుగకు పిలిచి వారికి బట్టలు, ఇతర బహుమానాలు పంచి వారి ప్రేమాప్యాయతలను చాటుకుంటారు.

**రెండవ రోజు మకర సంక్రాంతి:**

దక్షిణ భారతంలో మకర సంక్రాంతి అత్యంత ప్రసిద్ధి చెందితే, ఉత్తర భారతదేశంలో ఈ పండగను పొంగల్ అని పిలుస్తారు. సంక్రాంతి రోజున పాలు పొంగించి, దానితో స్వీట్స్ తయారు చేస్తారు. దాదాపుగా అందరి ఇళ్లలో ఈ పండగ వస్తుందంటే పిండి వంటలతో అందరి ఇళ్లు ఘుమఘుమ లాడుతూ ఉంటాయి నువ్వులముద్దులు, బియ్యం పిండి అరిసెలు, సకినాలు, చేగోడిలు, నేతి పాయసం, బెల్లం పరమాన్నం, నిమ్మకాయ పులిహోర, మినప గారెలు మొదలైన పిండి వంటకాలు చేసుకుని కొత్తబట్టలు ధరించి ఈ పండుగను ఆస్వాదిస్తారు. గంగిరెద్దులవారు చక్కగా రకరకాల రంగురంగుల చీరలతో వాటిని అలకరించి చూడ ముచ్చటగా తయారు జేసి ఇంటింటికి తిప్పుతూ, డోలు, సన్నాయి రాగాలకు అనుగుణంగా వాటిచేత చేయించే నృత్యాలు చూడటానికి చాలా రమణీయంగా ఉంటాయి. ఆ గంగిరెద్దులు మనము ఇచ్చే కానుకలను స్వీకరిస్తున్నట్లుగా తలలు ఉపుతే ధన్యవాదాలు తెలుపుతున్నట్లు మోకాళ్ళ మీద వంగటం వంటి విద్యలు వాటికి నేర్పిస్తారు. ఇక హరిదాసులు హరిలో రంగ హరీ అంటూ నడినెత్తిపై నుంచి ముక్కువరకు తిరుమణి నామంతో కంచు గజ్జెలు ఘల్లుఘల్లుమనగా చిందులు తొక్కుతూ, చేతుల్లో చిరుతలు కొడుతూ తలపై రాగి అక్షయపాత్ర కదలకుండా హరిదాసు ప్రత్యక్షమవుతాడు. జగద్గురువు ఆది శంకరాచార్యుడు ఈ రోజునే సన్యాసం స్వీకరించాడు. పూర్వము గోదాదేవి పూర్వ ఫల్గుణ నక్షత్రంలో కర్కాటక లగ్నంలో తులసి వనంలో జన్మించినది. ఆమె గోపికలతో కలిసి శ్రీకృష్ణుడిని ఆరాధించినది ధనుర్మాసం మొత్తం ఒక నెల రోజులు నిష్టతో వ్రతమాచరించి చివరి రోజైన మకర సంక్రాంతి నాడు విష్ణుమూర్తిని పెళ్ళి చేసుకుంది. ఈ విధంగా మకర సంక్రాంతికి ఎన్నో ప్రత్యేకతలను చోటు చేసుకుంది. మకర సంక్రాంతి రోజున చనిపోతే, మీకు మరల పుట్టుక ఉండదు, నేరుగా స్వర్గానికే వెళ్తారని నమ్మకం కూడా ఉంది.

**మూడవ రోజు 'కనుమ పండగ':**

సంక్రాంతి పండగ మూడవ రోజు, చివరిదైన కనుమరోజు, ఇళ్లన్నీ అందమైన ముగ్గులతో శోభిస్తూ, అందరికి ఆనందాన్ని పంచే పండుగను ఘనంగా సాగనం పేందుకు రథం ముగ్గ తాడును మరొక ఇంటి వారి ముగ్గుతో కలుపుతూ అందరూ ఒకరికి ఒకరు తోడుంటూ కలసి సహజీవనం సాగించాలని అందరు కోరుకుంటారు. ఈరోజు ఆడపిల్లలకు ప్రత్యేకమైన రోజు, ఈ రోజు ఆడపిల్లలందరు, గొబ్బెమ్మలు పెడతారు, గొబ్బెమ్మ లంటే గోపి+బొమ్మ, అంటే కృష్ణుని భక్తురాళ్ళు అని అర్ధం, వీటి చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ నృత్యం చేస్తూ కృష్ణ భక్తి తమకూ కలగాలని ప్రార్ధిస్తుంటారు." కనుమ " రోజు మినుము" తినాలని 'గారెలు' చేసుకొని తింటారు కొన్ని ప్రాంతాలలో పశువుల ఊరేగింపు, కోడి పందాలు, గొర్రె పొట్టేళ్ళ పందాలు కనుమ నాటి సాయంత్రం జరుపుతారు. కనుమ రోజున ప్రయాణమవ్వరు. కనుమ నాడు కాకి కూడ కదలదని సామెత. బొమ్మల కొలువు ఎత్తటం అని పేరంటం చేస్తారు. బొమ్మలకు హారతి పట్టి ఒక బొమ్మను శాస్త్రార్ధం ఎత్తి పెడతారు. దక్షిణ భారత దేశంలో ఇది పెద్ద పండగలలో ఒకటి. ఇండ్లను పూవులతో, రంగు రంగుల ముగ్గులతో అలంకరిస్తారు. కుటుంబంలో ప్రతి ఒక్కరూ కొత్త దుస్తులు ధరించి ఆనందిస్తారు. మకర సంక్రాంతి పండుగను ఉత్తర భారత దేశం మరియు, మరికొన్ని ఇతర భాగాలలో లోరీ, బిహు, హడగా, పొకి మొదలైన పేర్లతో పంట కోతల పండుగా చేస్తారు. మన సంస్కృతీ సాంప్రదాయాలను తర్వాతి తరానికి అందజేసి వాటిని సజీవంగా నిలపడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి. అప్పుడే నిజమైన సంక్రాంతి. **- కాళంరాజు వేణుగోపాల్**



# చలిరోజుల్లో పొడారకుండా...

చలికాలంలో చాలామంది ఎదుర్కొనే సమస్య చర్మం పొడిబారడం, దురదలు, పగుళ్ల పొడిబారిపోవడం అనేది ఎక్కువగా చేతులు, కాళ్లు, తొడలు, తుంటివాటిపైన, అరచేతులు, అరికాళ్ల పెళుసుబారి తీవ్రమైన పగుళ్ల వస్తుంటాయి. విపరీతమైన నొప్పి, రక్తం కూడా కారుతుంది. నిత్యం కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకుంటే ఈ సమస్యలన్నింటినీ తేలికగా అధిగమించవచ్చు. చలి వాతావరణాన్ని చక్కగా ఆనందించవచ్చు.

❂ చలికాలంలో రోజూ ఒంటికి ఆలివ్ ఆయిల్, కొబ్బరినూనె, పొద్దుతిరుగుడు నూనె వంటి వెజిటబుల్ ఆయిల్స్ రాసుకోవాలి. అవి వద్దనుకుంటే మార్కెట్లో లభ్యమయ్యే మాయిశ్చరైజర్లు రాసుకోవచ్చు. వీటిలో కూడా ఫాస్ఫోలిఫిట్స్ కలిపిన క్రీములు మరీ మంచివి. వీటిని స్నానం చెయ్యగానే ఒళ్లు ఇంకా కొద్దిగా తడిగా ఉన్నప్పుడే రాసుకోవాలి.




❂ చలికి పెదాలు పొడిబారి, బాధాకరంగా పగిలిపోతుంటాయి. పెదాలకు తరచూ వేజలైన్ రాసుకోవటం మంచిది.

❂ చలికాలం చేతి పగుళ్ళు, కాళ్ల పగుళ్ల పెరుగుతాయి. తరచూ సబ్బులు, డిటర్జెంట్లు వాడే వారికి ఈ సమస్య మరీ ఎక్కువ. కాబట్టి సబ్బులు, డిటర్జెంట్లు వాడకం తగ్గించుకోవాలి. పగుళ్ల వస్తే కాళ్లను కొద్దిసేపు చన్నీటిలో నానబెట్టి, అప్పుడు వేజ్‌లైన్ రాసుకోవాలి. చుండ్రు ఉన్నవాళ్లకు చలికాలం తలమీద పొట్టు పెరుగుతుంది. వీరు తరచూ తలస్నానం చెయ్యాలి. కీటోకొనజోల్ ఉన్న షాంపూలు వాడుకోవాలి. తలకు నూనె ఎక్కువగా రాయకూడదు.

❂ ఒకసారి చర్మం పొడిబారిదంటే దురద ఆరంభమవుతుంది. గోకటంతో చర్మం పగుళ్లిచ్చి, పుండ్లు పడతాయి. లోపలికి బ్యాక్టీరియా చేరి పుండ్లు చికాకుగా తయారవుతాయి. ముందుగా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. స్నానానికి ముందూ, రాత్రి పూట ఒంటికి వెన్నపూసగానీ, వేజ్‌లైన్ గానీ రాసుకోవటం మంచిది. చర్మం పొడిబారటమన్నది చిన్నపిల్లల్లోనూ, వృద్ధుల్లోనూ మరీ ఎక్కువ. అలాగే తరచూ చేతులు కడుక్కునే స్త్రీలకూ, తరచూ డిటర్జెంట్లతో బట్టలు ఉడుకుతుండటం, నిమ్మ కలిసిన సబ్బులతో పాత్రలు తోమటం వంటివి చేసే స్త్రీలకు కూడా చర్మం వేళ్ల చివర్లు పగిలే అవకాశం ఉంటుంది. వీరు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. పాదాలు పగలకుండా ముందు నుంచే జాగ్రత్తలు తీసుకోవాలి.

❂ చలికాలంలో ఎక్కువసార్లు స్నానం చెయ్యటం, ఎక్కువసేపు స్నానం చెయ్యటం రెండూ మంచిది కాదు. నాలుగైదునిమిషాల కంటే ఎక్కువసేపు స్నానం చెయ్య కూడదు. స్నానానికి చన్నీళ్లు లేదా గోరువెచ్చటి నీళ్లు మంచిది. వేడివేడి ఉడుకునీళ్లు మంచిది కాదు. స్నానానికి ముఖం కడుక్కోవటానికి, సబ్బుల కంటే సున్నిపిండి మంచిది. సబ్బులు చర్మం మీద ఉండే తైలపు పొరను తొలగించి చర్మం త్వరగా పొడిబారేలా చేస్తాయి. ఈ సీజన్లో జాగింగ్, ఏరోబిక్ వ్యాయామాల వంటివి చెయ్యటం వల్ల చర్మం ఆరోగ్యంగానూ, కాంతివంతంగానూ ఉంటుంది.

❂ చర్మం బాగా పొడిబారే వారు స్నానమైన వెంటనే గాఢమైన మాయిశ్చరైజింగ్ క్రీములు, కొద్దిగా పొడిబారే వారు మామూలు మాయిశ్చరైజింగ్ క్రీములు రాసుకోవాలి.



❂ కాళ్ల పగుళ్లున్నవారు ప్రతిరోజూ స్నానం చేసినపుడు మృతచర్మాన్ని శాండ్‌స్టోన్‌తో తొలగించి, తడారకుండానే మాయిశ్చరైజింగ్ క్రీము రాసుకోవాలి.

❂ దుస్తులు మెత్తగా, మందంగా వదులుగా ఉన్నవి ధరించాలి. శరీర భాగాలన్నీ పూర్తిగా కప్పేలా ఉండేవి ధరించడం మంచిది. దానివల్ల చలితో పాటు చర్మం నుండి తేమ కాపాడుకోవచ్చు.

❂ ఆహారంలో ప్రొటీన్లు విటమిన్‌సి, ఇ, బి-కాంప్లెక్స్ ఉన్న తాజాపండ్లు ఆకుకూరలు, పప్పుదినుసులు తీసుకుంటే మంచిది. చాలామంది చలికాలంలో స్వెటర్లు, మఫ్లర్లు కంబళ్ల వంటివి బయటకు తీసి వాడేస్తుంటారు. కానీ అది మంచి పద్ధతి కాదు. ముందు వాటిని ఒకసారి తడిపి, ఎండలో వెచ్చగా ఆరబెట్టి అప్పుడు వాడుకోవాలి. తద్వారా అప్పుడప్పుడు ఎండలో వేస్తుండాలి.

❂ పడుకునేటప్పుడు రగ్గుల వంటివి సరాసరి కప్పుకోకుండా ముందు పల్చటి కాటన్ దుప్పటి కప్పుకుని దానిపైన రగ్గుల వంటివి కప్పుకోవటం మంచిది. ❑

# 'సర్వమంగళ -సంక్రాంతి లక్ష్మి'

బంగరు తెలుగు తల్లి పచ్చని గుమ్మం
మమతల తోరణాలు రెపరెపలాడ,
సమతల రంగవల్లులు కలకలలాడ
స్వర్ణరథంలో వస్తోంది "పౌష్యలక్ష్మి"

'శాంతి' చిరుగంటలు గలగలమనగ
'కాంతి' ద్వార బంధాలు తెరచుకోనగ
గంగిరెద్దు కాలిమువ్వల మధుర రవళితో-
సకల శుభాలీయవస్తోంది- "సంక్రాంతి కళ్యాణి"!!

బుడబుక్కల వాని ఢమరుక స్వరాళి
హరిదాసుల భక్తి కీర్తనసుధల భువిరంజిల్ల-
విశ్వకళ్యాణ కాంతిపథంలో -పూల తేరులో
తెలుగు వెలుగు బాటలో - వస్తోంది "సకల శుభరాత్రి"!!

"హరిలో రంగ హరి!" అంటూ నాట్యమాడుతూ
భక్తిగీతాలు పాడే హరిదాసు - అక్షయపాత్రను
"అత్తా- కోడళ్ళు" -కలిసి- దోసిళ్ళ ధాన్యాలతోనింప
"శుభమస్తు" అని దీవించుమో! "సౌభాగ్యలక్ష్మి"!!

"సర్వమంగళ- సంక్రాంతి లక్ష్మి"
గోబ్బెమ్మల కోల్చు - కన్నెలకోర్కెల తీర్చి
భోగిపళ్ళు పోసు కొను బాలల దీవించి,
సంక్రాంతి బోమ్మలను -ముచ్చటతీర్చిన
ముద్దు పాపల - నాశీర్వదించుమో -"సంక్రాంతి శ్రీదేవి"!!

విశ్వానికి అహింసాసుధ పంచిన- 'బుద్ధుడు'
పుట్టిన పుణ్యభూమిలో -"కోళ్ళ పందేల హింసలు"
కూడదని -"కరుణయే - జీవితపరమార్థమని"
నవ్య సందేశ మీయుమా! "విశ్వశాంతి లక్ష్మి"!!

బసవన్న కోమ్ముల కుచ్చుల రెపరెపలాడ,
పంటసిరుల రైతన్నలలోగిళ్లు తళతళలాడ,
కవుల కళాలు-నవ్య క్రాంతుల విరాజిల్లగ-
తెలుగునాట వేగరావమ్మా ! "అష్టైశ్వర్య లక్ష్మి"!!

"శ్రీరస్తు -జయోస్తు - కళ్యాణమస్తు"- అనే
ముక్కోటిదేవతల దివ్యాశీస్సు కాంతులు-
నీ చల్లని చూపుల - ప్రసరిల్లగ - తెలుగు తోటలో-
పసిడి పీఠంపై కోలు వ్తీరుమో"- సర్వమంగళ సంక్రాంతి

**- 'కళ్యాణశ్రీ' జంధ్యాల వేంకటరామశాస్త్రీ**

# ముత్యాల ముగ్గులు

**శాంతి,**
పి.అండ్ టి కాలనీ, హైదరాబాద్




18 చుక్కలు
5 వరకు
ఇటు అటు
వదిలి
6 వరకు, సరిచుక్కలు

22 చుక్కలు
4 వరుసలు
ఇటు అటు
వదిలి 2 వరకు

**శాంతి,**
హైదరాబాద్





**సుహాసిని,**

**చూడూరు తన్మయి,**
ఎ.ఎస్.రావ్‌నగర్,
హైదరాబాద్



**తన్మయి, హైదరాబాద్**





19 చుక్కల నుంచి
1 వరకు

**ముద్దుల పద్మావతి,**
కొత్తపేట, తెనాలి




# పండగ పకపకలు





## యుఎస్‌లో ప్రారంభం కానున్న మూవీ

నటుడు మాధవన్, అనుష్కశెట్టి ., షాలినీ పాండే ప్రధాన తారాగణంగా మార్చి నెలలో అమెరికాలో కొత్త చిత్రం ప్రారంభం కానుంది..పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, కోన ఫిలిం కార్పొరేషన్ సంయుక్తంగా ఈచిత్రాన్ని నిర్మస్తున్నాయి.. ఈచిత్రాన్నిపలుభాషల్లో నిర్మించటానికి సన్నాహాలు చేస్తున్నారు.. తెలుగు, తమిళం, హాలీవుడ్ నటీనటులు, సాంకేతి నిపుణులతో నిర్మితం కానున్న తొలి క్రాస్ ఓవర్ చిత్రం ఇదే కావటం అభినంద నీయం.. హారర్ థ్రిల్లర్‌గా రూపొందుతునన ఈచిత్రంలో బహుభాషా నటుడు మాధవన్, అనుష్కశెట్టి, షాలినీపాండే, అవసరాల శ్రీనివాస్ , సుబ్బరాజు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.. హేమంత్ మధుకర్ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.. కోన వెంకట్, గోపీసుందర్, షనీల్ డియో, గోపిమోహన్ , నీరజ కోన ఈచిత్రానికి సాంకేతిక నిపుణులు.. ఇతర తారాగణం వివలను త్వరలో తెలియజేసా మన్నారు.. మార్చి నెలలో చిత్రం షూటింగ్ అమెరికాలో ప్రారంభం కానుందని , 2019 ద్వితీయార్థంలో చిత్రం విడుదల అవుతుందని చెబుతూ,, చిత్రం నిర్మాణ సంస్థల అధినేతలు టిజి విశ్వప్రసాద్, కోన వెంకట్ లు సినీ ప్రేక్షకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.













## తియ్యని మజిలి



పెళ్లి తర్వాత అక్కినేని నాగచైతన్య, సమంత కలిసి నటిస్తున్న తొలి చిత్రం మజిలి.,.న్యూ ఇయర్ సందర్భంగా విడుదలైన ఫస్ట్‌లుక్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది.. ఇప్పుడు రెండోలుక్ సంక్రాంతి సందర్భంగా విడుదల చేశారు. చిత్రయూనిట్. నాగచైతన్యతోపాటు ఈచిత్రంలో రెండో హీరోయిన్‌గా నటిస్తున్న దివ్యాంశ కౌశిక్ ఈలుక్‌లో ఉన్నారు.. అది ప్రేక్షషులను విశేషంగా ఆకట్టుకుంటుంది.. ఫస్ట్‌లుక్‌లో గడ్డంతో కన్పించిన నాగచైతన్య, ఈసారి మాత్రం క్లీన్‌షేవ్‌తో ఉన్నారు.. పైగా చేతిలోక్రికెట్ బ్యాట్ పట్టుకుని చాలాస్టైలిష్‌గా ఉన్నారు.. నాగచైతన్య దివ్యాంశ కౌశిక్ కూడ చాలా అందంగా కన్పిస్తున్నారు. ఈ లుక్‌కు కూడ అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది.. దేర్ ఈజ్ లవ్., దేవ్ ఈజ్ సెయిన్ అనే ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈచిత్రం వైజాగ్ నేపథ్యంలో తెరకెక్కిస్తున్నారు దర్శకుడు శివ నిర్వాన, నిన్నుకోరి తర్వాత ఆయన తెరకెక్కిస్తున్న రొమాంటిక్ ఎంటర్‌టైనర్ ఈ మజిలి.. 80శాతం షూటింగ్ ఇప్పటికే పూర్తయింది.. రావు రమేష్ , పోసాని, సుబ్బరాజ్ ఈచిత్రంలో కీలకపాత్రల్లో నటిస్తున్నారు. .గోపీసుందర్ సంగీతం అందిస్తున్నారు.. షైన్ స్క్రీన్ బ్యానర్‌పై సాహు గరాపటి, హరీష్ పెద్ది ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈచిత్రం ఏప్రిల్ 5న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కాబోతోంది





## సమాజాన్ని మార్చే ఆయుధం

నందితా శ్వేత ప్రధాన పాత్రలోరూపొందుతున్న అక్షర మూవీ మోషన్ పోస్టర్‌ను భోగి పండుగ సందర్భంగా సోమవారం విడుదల చేశారు. సమాజం లో విద్యకు మించిన వ్యాపారం లేదనే మాట ఎక్కువగా ఉంది.. కానీ సమాజాన్ని మార్చే అయుధం విద్య అనే అందరూ ఒప్పుకుంటారు. అక్షర ప్రయాణం ఎలా ఉండబోతోంది.. అనే ఆలోచనలకు ఈ మోషన్ పోస్టర్ అద్దం పడుతుంది.. బలమైన కంటెంట్ ను ఎఫెక్టివ్‌గా ప్రెజెట్ చేయటంలో చిత్రం యూనిట్ సక్సెస్ అయ్యింది.. మోషన్ పోస్టర్ సోషల్ మీడియాలో ప్రశంసలు అందుకుంటోంది. అహితేజ బెల్లంకొండ, సురేష్ వర్మలు నిర్మాతలుగా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. బి.చిన్నికృష్ణ దర్శకుడు.. నందితా శ్వేత, అభినవ్‌శ్రీ, తేజ్,. అజయ్ ఘోష్, సంజయ్ స్వరూప్, శ్రీకాంత్ అయ్యర్ ప్రధాన పాత్రధారులు


## యమ్6 సెన్సార్ కంప్లీట్

విశ్వనాధ్ ఫిల్మ్ ఫ్యాక్టరీ, శ్రీలక్ష్మి వెంకటారది బ్యానర్లపై విశ్వనాధ్ తన్నీరు నిర్మించినచిత్రం యమ్6.. ఈచిత్రం సెన్సార్ పూర్తిచేసుకుని యుబైఎ సర్టిఫ కెట్ అందుకుంది.. ఈసందర్భంగా నిర్మాత తన్నీరు మాట్లాడారు. .ఈచిత్రం సెన్సార్ పూర్తిచేసుకుని యుబైఎ సర్ఫి ఫికెట్ పొందింది.. సస్పెన్స్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈచిత్రాన్ని ఎక్కడా రాజీపడకుండా చాలా క్వాలిటీగా నిర్మించామన్నారు.. ప్రేక్షకులను థ్రిల ్ చేసే ఒక అద్భుతమైన కథను దర్శకుడు జైరామ్ అంతే అద్భుతంగా తెరకెక్కిం చారన్నారు.. ఈచిత్రం ప్రతిఒక్కరినీ అలరిస్తుందని తెలి పారు. ఫిబ్రవరి మొదటి వారంలో చిత్రాన్ని విడుదల చేయనున్నామని తెలిపారు. ఈచిత్రాన్ని క్వాటిటీలో ఎక్కడా రాజీపడకుండా నిర్మించా మన్నారు.. దర్శకుడు జైరామ్ వర్మ హీరో ధ్రువ తదితరులు మాట్లాడారు



న్యూ ఫొటో షూట్: రాశీఖన్నా

## నిఖిల్ 'ముద్ర' చివరి షెడ్యూల్



యంగ్‌హీరో నిఖిల్ సిద్ధార్థ్, లావణ్యత్రిపాఠి జంటగా తెరకెక్కుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ముద్ర'.. ఈచిత్రాన్ని టిఎన్ సంతోష్ తెరకెక్కిస్తున్నారు.. వాస్తవిక సంఘటనల ఆధారంగా జర్నలిజం నేపథ్యంలో తెరకెక్కుతున్న సినిమాఇది.. ముద్ర షూటింగ్ చివరి దశలో ఉంది.. అయిదు రోజుల టాకీ, ఒపాట ఈనెలలో పూర్తిచేయనున్నారు.. ఈచిత్రంలో గ్రాఫిక్స్ వర్క్.. కూడ ఉందన్నారు.. దీంతోపాటు భారీ యాక్షన్ సీక్వెన్సులు ఉన్నాయన్నారు.. ఇందులో నిఖిల్ జర్నలిస్తుగా నటిస్తున్నానని తెలిపారు. నిఖిల్ ఫస్ట్‌లుక్‌కు అద్భుతమైన స్పందన వచ్చిందన్నారు..టీజర్‌ను త్వరలోనే విడుదల చేయనున్నట్టు తెలిపారు.. శ్యామ్ సిఎస్ సంగీతం అందిస్తున్నారని, వెన్నెల కిషోర్,పోసాని, నాగివీడు,, ప్రగతి, ప్రణతి, సత్య తరుణ్ అరోరా, రాజీ రవీంద్ర తదితరులుసహాయ పాత్రల్లోనటిస్తున్నారు..

## సుబ్రహ్మణ్యపురం దర్శకునితో





యువ హీరో సందీప్ కిషన్ సుబ్రహ్మణ్యపురం చిత్రం దర్శకుడు సంతోష్ జాగర్లపూడి దర్శకత్వంలో క్రీడా నేపథ్యంలోఒక సినిమాచేయ బోతున్నాడు. భారతంలో తన బొమ్మను గురువుగా భావించి విద్య నేర్చుకున్న ఏకలవ్యుడి నుంచి బొటనవేలు గురుదక్షిణిగా తీసుకున్నాడు ద్రోణాచార్యులు.. ఈ ఆధునిక కాలంలో అలాంటి ఒక గురువు ఎలాటి గురుదక్షిణ అడిగాడు అనే ఉత్సుకత రేకెత్తించే కథాంశంతో రూపొందించే ఈచిత్రానికి నిర్మాత కార్తికేయ వంటి విజయవంతమైన చిత్రాన్ని నిర్మించిన వెంకట శ్రీనివాస్ బొగ్గరమ్. ఇతరనటీనటుల వివరాలనుత్వరలో వెల్లడించనున్నారు.



## 'మహాచంద్ర' డబ్బింగ్ పూర్తి



నైనా ఫిలిమ్స్ పతాకంపై యశ్ ప్రేమ్‌కుమార్, శ్రీయ నటీనటులుగా రూప అయ్యర్ దర్శకత్వంలో షాన్వాజ్ నిర్మించిన చిత్రం మహాచంద్ర.. ఈచిత్రం ప్రస్తుతం డబ్బింగ్ పూర్తిచేసుకుంది.. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత షాన్వాజ్ మాట్లా డారు.. కన్నడలో సూపర్‌హిట్ అయిన చంద్ర చిత్రాన్ని మహా చంద్ర పేరుతో తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకురా నున్నా మని తెలిపారు. యశ్ ఈచిత్రంలో ఒక ప్రముఖ పాత్ర పోషిస్తున్నా రన్నారు. అలాగే శ్రియ తన అద్భుతమైన నటనతో ఆకట్టు కుంటుందని తెలిపారు. ప్రస్తుతం డబ్బింగ్ పూర్తి చేసుకున్న ఈచిత్రాన్ని ఫిబ్రవరి రెండో వారంలో ప్రేక్షకులముందుకు తీసుకురానున్నామని తెలిపారు.. దామోదర వనాచర్య సమర్పణలో తెరకెక్కుతున్న చిత్రానికి గౌతమ్ శ్రీవాస్తవ సంగీతం అందిస్తున్నారని తెలిపారు..

## దర్శకుడు కట్టా రంగారావు మృతి



ప్రముఖ దర్శకుడు కట్టా రంగారావు హైదరాబాద్‌లో మృతిచెందారు. కొంత కాలంగా ఆయన అస్వస్థతకు గురయ్యారు. 1957 మే 5న జన్మించిన ఆయన 'ఇంధ్రదనుస్సు' చిత్రంతో దర్శకునిగా మారారు.. 'ఉద్యమం', 'అలెగ్జాండర్', 'నమస్తే అన్నా', 'బొబ్బిలి బుల్లోడు' వంటి చిత్రాలను రూపొందించారు.. దర్శకుల సంఘంలో పలు కీలక బాధ్యతలు నిర్వహించిన రంగారావు మృతికి పలువురు సినీప్రముఖులు నివాళుల ర్పించారు. .సూర్యాపేట జిల్లా మేడారంలో సోమవారం సాయంత్రం అంత్యక్రియలు నిర్వహించారు.

## 'అదృశ్యం'

వైష్ణవి ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రవిప్రకాష్ కృష్ణంశెట్టి నిరి ్మంచిన చిత్రం అదృశ్యం.. హారర్, థ్రిల్లర్ ప్రధానాంశంగా రూపొందిన ఈచిత్రం సెన్సార్ పూర్తిచేసుకునిఫిబ్రవరిలో విడుదలకు సిద్ధంగా ఉంది.. ఈసందర్భంగా ఈచిత్రం ట్రైలర్‌ను ఫిల్మ్‌ఛాంబర్‌లో హీరో జాన్ చేతులమీదుగా ఆవిష్కరించారు.. సంగీత దర్శకుడు ఆల్‌డ్రీన్ మాట్లాడుతూ, తెలుగులో ఇది తనకు తొలిచిత్ర మన్నారు.బేసిక్‌గా తాను తెలుగువాడిని కాకపోతే చెన్నైలో సెటిల్ అయ్యా నన్నారు. హీరో జాన్ మాట్లాడుతూ, తెలుగులో ఇది తనకుమూడవ చిత్రమన్నారు. తనకు ఈ అవకాశం ఇచ్చిన రవిగారికి కృతజ్ఞతలు అని తెలిపారు.. ఇండస్ట్రీ చాలాపెద్దదని, చాలా బాగుందన్నారు.. దర్శకుడు రవిప్రకాష్ మాట్లాడుతూ, తన కెరీర్ మొదలైంది లెజండరీ డైరెక్టర్ కె.విశ్వనాధ్‌గారి వద్దనే అని అన్నారు. ఈచిత్రంలో నలుగురు హీరోయిన్లు నటిస్తున్నారని తెలిపారు. జయవాణి మాంత్రికురాలిగా నటిస్తోందని అన్నారు.











# యాత్ర

వార్త, విజయవాడ, మంగళవారం జనవరి 15 2019

# మున్నార్ 'కన్నన్ దేవన్ హిల్స్'

కన్నన్ దేవన్ హిల్స్ పేరు కాస్త వింతగా ఉన్నా, ఈ ప్రదేశం చూడటానికి మాత్రం ఉత్కంఠభరితంగా ఉంటుంది. మున్నార్ ఇక్కడ ఉన్న ప్రకృతి సౌందర్యం పర్యాటకులను అధికంగా ఆకర్షించడం వలన ఇది ప్రముఖ పర్యాటక ఆకర్షణగా గుర్తింపు పొందింది. కేరళ రాష్ట్రంలోని మున్నార్ నుండి 15 కిలోమీటర్ల దూరంలో కన్నన్ దేవన్ హిల్స్ ఉన్నాయి. ఈ హిల్స్ వద్దే దాదాపు 97 చదరపు కిలోమీటర్లలో విస్తరించి ఉన్న వన్యప్రాణి సంరక్షణ ప్రాంతం మరో ఆకర్షణ. సముద్రమట్టానికి 1700 మీటర్ల ఎత్తున ఉన్న ఈ ప్రదేశం, కన్నన్ దేవన్ హిల్స్‌లో ఉన్న లోయలు, 12 ఏళ్లకొకసారి పూసే అరుదైన నీలకురింజి పూల మొక్కలను టాప్ స్టేషన్ నుండి చూడవచ్చు. పడమర నుండి చూస్తే ఉత్కంఠభరితమైన దృశ్యాలు కనబడతాయి. కన్నన్ దేవన్ ప్రాంతంలో విశ్రాంతి పొందడం ఆదర్శవంతమైనది. టూరిస్ట్‌లకు ఇక్కడ ట్రెక్కింగ్, నేచర్‌వాక్‌కు ఆహ్లాదంగా ఉంటాయి. ఒక కథనం ప్రకారం బ్రిటీష్ వారు మొదటిసారి మున్నార్‌ను సందర్శించినప్పుడు ఇద్దరు ముదువన్ గిరిజనులు వారికి ఆ చుట్టుపక్కల ప్రదేశాలను చూపించడానికి సహాయపడినారు. వారు కొండలలో నివసించే వారు, అందువల్ల బ్రిటిష్ వారికి కన్నన్ దేవన్ చుట్టు ప్రక్కల కొంత ప్రాంతాలను కూడా చూపించేవారట. తర్వాత వచ్చేపర్యాటలకులకు కూడా వీరు టూరిస్ట్ గైడ్లుగా ప్రదేశాలను చక్కగా చూపించే వారట. అందువల్ల ఈ కొండలకు వారి పేర్లైన కన్నన్, దేవన్ అని పెట్టారు. భారత్‌లోని కేరళ రాష్ట్రంలో ఇడుక్కి జిల్లాలో ఈ కన్నన్ దేవన్ హిల్స్ ఉన్నాయి. తర్వాత వీటిని లండన్, పెర్మెడులు టీ తోటల పెంపకానికి జాన్ డేనియల్ మన్రోకు అద్దెకు ఇచ్చారు. కన్నన్ దేవన్ హిల్స్ ప్లానిటేషన్‌లో గర్వించదగ్గ విషయమేమిటంటే ఈ మొదటి టీ తోటల పెంపక కంపెనీలో పనిచేసే ఉద్యోగులందరూ ఇందులో వాటాదారులే. ఇది టాటా టీ కంపెనీని అధిగమించింది. 24000హెక్టార్ల విస్తీర్ణంతో ఏడు తేయాకు తోటలను కలిగి ఉంది. కన్నన్ దేవన్ హిల్స్‌కు లోకల్ బస్‌స్టాప్ నుండి ఫ్రీక్వెంట్ బస్సులు అందుబాటులో ఉన్నాయి. దీనికి దగ్గరలో ఉన్న ఎర్నాకులంలో కెఎస్‌ఆర్టీసి బస్‌స్టేషన్ ఉంది. రోడ్డుమార్గంలో కొచ్చి నుండి కన్నన్ దేవన్ హిల్స్ చేరడానికి 4 గంటల సమయం పడుతుంది. అదే విధంగా కోయంబత్తూర్ నుండి 148 కిలోమీటర్ల దూరం మధురై నుండి 5 గంటల సమయం పడుతుంది.







రైలుమార్గంలో ప్రయాణించాలంటే పాలక్కాడ్ జంక్షన్ రైల్వే స్టేషన్ చాలా దగ్గరి ప్రదేశం. మరో దగ్గర థేనీ రైల్వే స్టేషన్ ఉంది. కొచ్చి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ నుండి విమానాలు వెళతాయి.

కన్నన్ దేవన్ హిల్స్ చుట్టుపక్కల మరికొన్ని చూడాల్సిన ప్రదేశాలు:

రాజమలై నేషనల్ పార్క్

గడ్డిమైదానాలకు ఆవాసం అయిన ఎర్నాకులం నేషనల్ పార్కు మూడు ప్రాంతాలుగా కోర్ ఏరియా, బఫర్ ఏరియా, టూరిస్ట్ ఏరియాలుగా విభజించబడింది. పర్యాటకులను రాజమలలోని టూరిస్ట్ ఏరియా వరకు మాత్రమే అనుమతిస్తారు. ఫారెస్టు డిపార్ట్‌మెంట్ వాళ్లు తమ వాహనాల్లో రాజమలై వరకు తీసుకెళ్లి గ్రాస్‌లాండ్ ఎకో సిస్టమ్స్‌ను పరిచయం చేస్తారు.

మట్టుపట్టి డ్యాం:

మున్నార్ నుండి 13 కిలోమీటర్ల దూరంలో మట్టుపట్టి డ్యాం ఉంది. ఇక్కడికెళితే ఒక మ్యాజికల్ ఫీలింగ్ కలుగుతుంది. మట్టుపట్టి నదిపైకట్టిన ఆనకట్ట, దాని వల్ల ఏర్పడిన జలాశయం ఉన్నాయి. ఈ డ్యాంను సందర్శించినప్పుడు వ్యూపాయింట్ చాలా బాగుంటుంది. డ్యాం చుట్టూ ఉన్న గ్రీన్ వాలీ, మట్టుపట్టి లేక్‌ను చూడటానికి చాలా మంది ఇష్టపడతారు.

# బెలూన్ ఫెస్టివల్

శీతాకాలంలో అరకు అందాలు చూడాల్సిందే. ముఖ్యంగా జనవరిలో మూడు రోజుల సంక్రాంతి పండుగ తర్వాత మరో మూడు రోజుల పండుగ అరకులో జరుగుతుంది. ఆ పండుగే బెలూన్‌ఫెస్టివల్. హాట్ బెలూన్ లేదా ప్యారచూట్‌గా పిలువబడే బెలూన్ ఫెస్టివల్ అరకులో అట్టహాసంగా జరుపుతారు. ఈ ఫెస్టివల్‌లో పాల్గొనేందుకు వచ్చే పర్యాటకులతో అరకు వ్యాలీ సందడిగా ఉంటుంది. ఇక్కడికి అమెరికా, ఇంగ్లాండ్, దక్షిణ కొరియా, మలేషియా నుండి కూడా ఔత్సాహికులు వస్తారు.



అరకులోయలో ప్రతి సంవత్సరం ఈ బెలూన్ ఫెస్టివల్ నిర్వహిస్తారు. కన్నులపండుగగా సాగే ఈ ఫెస్టివల్‌లో పలు కార్యక్రమాలు కూడా నిర్వహిస్తారు. జనవరి 18న ప్రారంభమయ్యే ఈ వేడుకలో పర్యాటకులు 13 దేశాల నుండి వచ్చి పాల్గొంటారు. ఈ పోటీలో కొన్ని బెలూన్లు ఐదువేల ఎత్తువరకు తీసుకెళతారు.

బెలూన్లలో విహరించేందుకు ఔత్సాహికులు రిజిస్టర్ చేసుకోవాల్సి ఉంటుంది. హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టిల్ మాత్రమే కాదు, ప్యారా మోటరింగ్, మ్యూజిక్, గేమ్స్ వంటి కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేస్తారు. హాట్ ఎయిర్ బెలూన్ పైలట్ కంట్రోల్ చేసేంత ప్యారా మీటర్ ఎత్తులో ఉంటుంది. ఈ ఎయిర్ బెలూన్ రైడ్ పర్యాటకులకు ఒక మంచి అనుభూతిని కలిగిస్తుంది. పారామోటరింగ్ ప్రదర్శనలు చాలా అద్భుతంగా ఉంటాయి. కొన్ని ప్రత్యేకంగా వివిధ ఆకారాల్లో రూపొందించిన బెలూన్స్ జోడించిన కలర్స్ బెలూన్ ఫెస్టివల్‌ను మరింత ఉత్సాహభరితంగా చేస్తుంది. అరకు ఏడాది పొడవునా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కలిగి ఉంటుంది. ఈ బెలూన్ ఉత్సవం జరిగే సమయం వ్యాలీకి అదనపు ఆకర్షణ. విశాఖపట్టణానికి 114 కిలోమీటర్ల దూరంలో ఉన్న అరకు ఒడిశా బార్డర్‌కు దగ్గరలో ఉంటుంది. ఇక్కడ ట్రైబల్ మ్యూజియం, అనంతగిరి కాఫీతోటలు, పురాతన బొర్రాగుహలు, సంగ్ద జలపాతం, మత్స్యగుండం, పాడేరు పద్మపురం బొటానికల్ గార్డెన్, సుంకరమెట్ట రిజర్వ్ ఫారెస్ట్ వ్యాలీలో ఒక భాగం. పర్యాటకులను మంత్రముగ్ధులను చేసే అరకు చుట్టు పక్కల గాలికొండ, రక్తకొండ, సుంకురమెట్ట, చిత్తమగిండి వంటి చూడదగ్గ ప్రదేశాలు ఉన్నాయి. విశాఖ పట్నం నుండి రోడ్డుమార్గంలో బస్సులు అందుబాటులో ఉన్నాయి. విశాఖ ఎయిర్‌పోర్టు నుండి విమానంలోను వెళ్లవచ్చు.



# విచిత్ర వాతావరణాల అలస్కా




చిత్రవిచిత్రమైన వాతావరణానికి సుందర ప్రకృతి వింతలకు పెట్టింది పేరు అమెరికా దేశానికి చెందిన అలస్కా. అలస్కాలోని స్టీవార్డ్‌లో దారంతా ఎత్తైన పచ్చని చెట్లూ, కొండలూ, సెలయేళ్లు కనువిందుచేస్తాయి. సాగరజలాలూ వాటి మధ్యలోంచి పైకి లేచే మంచుచరియలు, దూరంగా మంచు పర్వతాలు ఆ సౌందర్యాన్ని చూసేందుకు రెండు కళ్లూ సరిపోవు. ఇక అలస్కాలోని డెనాలి జాతీయ పార్కులో అందమైన గార్డెన్లు ఆనందాన్ని పంచుతాయి. దీని వైశాల్యం 60 లక్షల ఎకరాలు. డెనాలి అంటే ఎత్తైన పర్వతం అని అర్థం. ఇక్కడ ఉన్న ఒక వ్యూ పాయింట్ నుంచి మొత్తంగా పార్కులోని పర్వతాలనీ లోయల్ని, సరస్సుల్నీ చూడవచ్చు. ఆ నిశ్శబ్ద ప్రకృతి దివ్య జ్ఞానాన్ని ప్రసాదిస్తున్నట్లు అనిపిస్తుంది.

ఇక మజిలీ టాల్కీత్ను. ఇదో చిన్న పట్టణం. జనాభా 876. ఒక చదరపు కిలోమీటరుకి 11 నుంచి 12 మంది ఉంటారు. అడవిలో ఉన్నట్లున్న ఈ ఊళ్లో ఇళ్లూ , దుకాణాలు పాతకాలం వాటి వలె ఉంటాయి. అలస్కాలోని అతి పెద్ద నగరాల్లో ఫెయిర్‌బ్యాంక్స్ నగరం ఒకటి. ఈ నగరంలోని ఎత్తైన కొండమీద సువిశాలమైన స్థలంలో నిర్మించిన విశ్వవిద్యాలయం పక్కనే ఒక మ్యూజియం కూడా ఉంది.


ఎత్తైన ఆ ప్రాంతం నుంచి చూస్తే మొత్తం నగరమంతా కనిపిస్తుంది. దూరంగా ఉన్న దెనాలి పర్వతశ్రేణుల్ని వాటి మధ్యలో అన్నింటికన్న ఎత్తైన మెకిన్లీ పర్వత శిఖరం మబ్బుల్లో దాగినట్లుంటుంది. అప్పుడప్పుడు మాత్రమే కనిపిస్తుంది. ఫెయిర్‌బ్యాంక్స్ బంగారుగనులకు ప్రసిద్ధి. ఇక్కడి నుంచే అమెరికాలో ఎక్కువ భాగం బంగారం ఉత్పత్తి అవుతుంది. ఇక్కడే ఐస్ మ్యూజియంలో రంగురంగుల మంచు శిల్పాలు చెక్కి ఉంటాయి. ఫెయిర్‌బ్యాంక్స్ మరో ప్రత్యేకత నార్తర్న్ లైట్స్. 200 రోజులపాటు అర్ధరాత్రివేళ ఆకాశంలో రంగురంగుల కాంతి వలయాలు నృత్యం చేస్తున్నట్లు ఒకదాంతో ఒకటి ఆడుకుంటున్నట్లుగా కనిపిస్తుంటాయి. అమెరికాలో నార్తర్న్ లైట్స్ ఏడాదిలో ఎక్కువరోజులు కనిపించే ప్రదేశం అలస్కా మాత్రమే. అలస్కా సంస్కృతి సంప్రదాయాలతో జీవించే స్థానికులైన ఇనుపియాట్ ఎస్కిమోలనీ ఇక్కడ ప్రత్యక్షంగా చూడవచ్చు.


భూమి తన చుట్టు తాను తిరిగేటప్పుడు భూమి అక్షం 23.5 డిగ్రీలు వంగడంతో ధ్రువప్రాంతాల్లోనొ కొన్ని ప్రాంతాల్లో దీర్ఘరాత్రులూ దీర్ఘపగళ్లు ఏర్పడుతుంటాయి. ఇలాంటి ప్రకృతి వింతలకు నిలయం అలస్కా. మీకు చూడాలని ఉందా, అయితే మరి! మీ టూరిస్టు లిస్టులో ఈ ప్రాంతాన్ని తప్పక చేర్చుకోండి.



# గుట్టపై పులిగుండు

చుట్టూ పచ్చని పొలాలు మధ్యలో గుట్ట. గుట్ట మధ్య నుండి నిటారుగా నిలిచిన రెండు గుండ్లు. వెయ్యి అడుగుల ఎత్తు. పర్వతాలను మరిపించే భారీ గుండ్లు. ఔత్సాహికులు ప్రకృతి వింత అంటారు. భక్తులు ఆదిదంపతులే ఇలపై వెలిసారని నమ్ముతారు. అక్కడి ప్రజలు ఎంత కష్టమైనా కొండపైకి ఎక్కుతారు. కొండ బొరియల్లోని మెట్లు ఎక్కుతూ, కొన్నిచోట్ల పాకుతూ పైకి చేరుకుంటారు. రెండు గుండ్లను కలుపుతూ ఉక్కు వంతెన ఏర్పాటు చేశారు. ఈ పులిగుండు ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుపతి నుండి 50 కిలోమీటర్లు, కాణిపాకం నుండి 28 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. పెనుమూరు మీదుగా పులిగుండు చేరుకోవచ్చు.





గుండుపైకి చేరుకున్న తర్వాత కొండగాలి మనసుకు ఆహ్లాదాన్నిస్తుంది. కనుచూపుమేరలో చిక్కటి పచ్చదనం అలసటను మరిచిపోయేలా చేస్తుంది. గుండుపై ఉన్న శివాలయంలో భక్తులు మొక్కులు చెల్లిస్తారు. పైకి వెళ్లేటప్పుడు కొండ మధ్యలో వెంకటేశ్వర స్వామి, వినాయకుడు, ఆంజనేయుడు కొలువై ఉన్న ఆలయాన్ని సందర్శిస్తారు. పులిగుండు దిగువన స్వయంభూ పులిగుండేశ్వరస్వామి, ఆంజనేయస్వామి ఆలయాలు ఉన్నాయి. ఒకప్పుడు ఈ గుండు కింద పులులు సేదతీరేవట. అందుకే ఈ ప్రాంతానికి పులిగుండు అనే పేరువచ్చిందని చెబుతారు. గుండు సమీపంలో ఒక కోనేరు ఉంది. దీనికో ప్రత్యేకత ఉంది. ఈ కోనేరు ఎండిపోయే దశకు వచ్చిందంటే తప్పకుండా వర్షం పడుతుందట. ఇన్ని విశేషాలున్న పులిగుండు క్షేత్రానికి చిత్తూరు, చుట్టుపక్కల జిల్లాల నుంచి యాత్రికులు వస్తుంటారు.

సంక్రాంతి సమయంలో వేలమంది భక్తులతో ఈ ప్రాంతం కిటకిటలాడుతుంది. ఇక్కడ వసతులు పరిమితంగా ఉంటాయి.



# 8నెలల కనిష్టానికి టోకుధరల సూచి

## ద్రవ్యోల్బణం

**న్యూఢిల్లీ, జనవరి 14:** భారత్ టోకుధరల సూచి ద్రవ్యోల్బణం ఎనిమిదినెలల కనిష్టానికి చేరింది. డిసెంబరు నెలలో 3.8శాతంగా ఉన్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. వార్షికపద్ధతిలో చూస్తే 0.07శాతం తగ్గిందని, అంతకుముందు నెలతో పోలిస్తే రెండుశాతం తగ్గిందని ప్రభుత్వ గణాంకాలు చెపుతున్నాయి. సోమవారం ప్రభుత్వం విడుదలచేసిన గణాంకాలను చూస్తే వార్షిక ద్రవ్యోల్బణం టోకుధరలసూచీ ఆధారంగా గణిస్తున్నారు. డిసెంబరులో రిజర్వుబ్యాంకు వేసిన అంచనాలతో సమాంతరంగా నడుస్తున్నది. నవంబరులో 4.64శాతంగా ఉంది. ఆర్థికవేత్తలు డిసెంబరులో మాత్రం 4.42వాతంగా ఉంటుందని అంచనాలు వేసారు. అయితే డిసెంబరులో ఆహార ఉత్పత్తులధరలు మొత్తంగా చూస్తే నిలకడగానే కనిపించాయి. ఏటికేడాది చొప్పున చూస్తే 0.07శాతంగా ఉంది. డిసెంబరునెలలో ఆహార ద్రవ్యోల్బణం 0.07శాతంగా ఉంది. అంతకుముందు నెలలో చూస్తే మైనస్ 1.96శాతంగా నమోదయింది. అదే గత ఏడాది డిసెంబరునెల ద్రవ్యోల్బణాన్ని చూస్తే 3.58శాతంగా నమోదయింది. ఆహార ఉత్పత్తులపరంగా చూస్తే డిసెంబరులో 0.07శాతంగా ఉన్నాయి. నవంబరునెలలో 3.31శాతం నుంచి మెరుగుపడింది. కూరగాయలపరంగా చూస్తే 17.55శాతంగా ఉన్నాయి. అంతకుముందు నెలలో 26.98శాతంగా నిలిచాయి. ఇక ఇంధనం, విద్యుత్‌రంగ బాస్కెట్‌పరంగా చూస్తే 8.38 శాతంగా ఉంది. ముందునెలలో చూసిన 16.28శాతంతో పోలిస్తే సగానికిసగం తగ్గాయి.

పెట్రోలు, డీజిల్‌ధరలు డిసెంబరులో కొంతమేర తగ్గడం వల్లనలే టోకుధరల ద్రవ్యోల్బణంపై ప్రభావం చూపించిందని అంచనా. వ్యక్తిగతంగాచూస్తే పెట్రోలుడీజిల్ ద్రవ్యోల్బణం 1.57శాతం, 8.61శాతంగా ఉంది. ఇక ఎన్‌పిజి గ్యాస్‌పై ద్రవ్యోల్బణం డిసెంబరులో 6.87శాతంగా ఉంది. ఇక ఆహార ఉత్పత్తులపరంగా ఆలుగడ్డలధరలు చౌకగా మారాయి. 48.68శాతంగా ఉంది. అంతకుముందు నవంబరునెలలో 86.45శాతంగా ఉంది. ఇక పప్పు దినుసులపరంగా చూస్తే 2.11శాతంగా ఉంది. గుడ్లు, మాంసం చేపలు వంటి వాటిపరంగా 4.55శాతంగా నిలిచింది. ఉల్లిగడ్డలపరంగాచూస్తే ధరలు డిసెంబరులో 63.83శాతానికి పెరిగాయి. అంతకుముందు నవంబరునెల 47.60శాతంతో పోలిస్తే భారీ వృద్ధి కనిపించింది. ఎనిమిదినెలల కనిష్టానికి నమోదుకావడం గడచిన ఏప్రిల్ నెలలో మాత్రమే చూసాం. ఏప్రిల్‌లో 3.62శాతంగా నమోదయింది. భారతీయ రిజర్వుబ్యాంకు తన రెపోరేట్ల నిర్ణయానికి రిటైల్‌ద్రవ్యోల్బణ గణాంకాలను ప్రామాణికంగా తీసుకుంటుంది. వాటి వివరాలను సైతం మార్కెట్ల అనంతరం ప్రకటిస్తుందని అంచనా. ఐదో మానిటరీ పాలసీ సమీక్షలో గతనెలలో రిజర్వుబ్యాంకు వడ్డీరేట్లను స్థిరంగానే కొనసాగించింది. కేంద్ర బ్యాంకు రిటైల్‌ద్రవ్యోల్బణ అంచనాలు 2.7 నుంచి 3.2శాతంగా ఉండవచ్చని అంచనావేసింది. ప్రత్యేకించి సాధారణ వర్షపాతం, ఆహారోత్పత్తుల్లో స్వల్పధరలకారణంగా ప్రస్తుత ఆర్థికసంవత్సరం మధ్యస్తంలో గరిష్ఠంగా 3.2శాతానికి మాత్రమే చేరుతుందని అంచనా వేసింది.

# భారత్ మార్కెట్‌కోసం ఎంసిరీస్ స్మార్ట్‌ఫోన్లు

**న్యూఢిల్లీ, జనవరి 14:** దక్షిణకొరియా కంపెనీ శాంసంగ్ భారత్ మార్కెట్‌పై దృష్టిసారించింది. ఇప్పటివరకూ రూ.10 నుంచి రూ.20వేల ఫోన్ల మార్కెట్‌లో లీడర్‌గా వ్యవహరించిన శాంసంగ్ ఇక అందుబాటుధరల్లో మరింత చౌకధరల స్మార్ట్‌ఫోన్లు తీసుకువచ్చేందుకు లక్ష్యంగా నిర్ణయించింది. బడ్జెట్ స్మార్ట్‌ఫోన్లను కొన్ని సిరీస్‌గా భారత్ మార్కెట్‌కు పరిచయం చేయాలని చూస్తోంది. ఇప్పటివరకూ ప్రపంచ వ్యాప్తంగా వివిధ మార్కెట్లలో చైనా కంపెనీల హవాయే ఎక్కువ సాగుతోంది. హువేయి, ఒప్పొ, షావోమి,వివో, వన్‌ప్లస్‌టి వంటి కంపెనీలు భారత్ మార్కెట్‌ను చుట్టుముడుతున్నాయి. ఇపుడు శాంసంగ్ ఎం సిరీస్ ఫోన్లు మూడు కేటగిరీల్లో విడుదలచేస్తోంది. అమెజాన్ వెబ్‌సైట్‌ద్వారా ఆన్‌లైన్‌లోనే వీటిని విక్రయిస్తోంది. ఆన్‌లైన్ విక్రయాలు రెట్టింపు చేసుకునేదిశగా శాంసంగ్ మూడు ఎంసిరీస్ ఫోన్లు విడుదలచేస్తోంది. భారత్‌లో ఇప్పటికి 37.35 కోట్లరూపాయలమేర శాంసంగ్ విక్రయాలు జరుగుతున్నాయి. మార్చినాటికి ఈ విక్రయాలు మరింతగా వృద్ధిని సాధించినట్లు చెపుతోంది. మార్కెట్‌కు వెల్లువలా వస్తున్న చైనా కంపెనీలను తట్టుకునేందుకు శాంసంగ్ భారత్ వంటి డిమాండ్ ఉన్న మార్కెట్లపై ఎక్కువ ఫోకస్ పెట్టింది. యాపిల్‌సైతం చైనాలో విక్రయాలు పడిపోయిన తర్వాత, క్వాల్‌కామ్‌తో వివాదం తలెత్తిన తర్వాత ఇపుడు భారత్ మార్కెట్‌పైనే ఎక్కువ గురిపెట్టింది. భారత్‌లోనే కొన్ని మోడళ్లను ఉత్పత్తిచేసేందుకు సైతం యోచిస్తోంది. అన్నింటి కంటే షావోమి మాత్రం భారత్ లోనే ఉత్పత్తిని ప్రారంభించి మార్కెట్ లీడర్‌గా ఎదుగుతూ వస్తోంది. ఈమార్కెట్‌ను కట్టడిచేయాలంటే అందుబాటు ధరల్లో స్మార్ట్‌ఫోన్లను రూపొందించేందుకు శాంసంగ్ ముందుగా నిర్ణయించింది.



## లాభాలు / నష్టాలు

రూ.లలో రూ.లలో

| కంపెనీ పేరు | ప్రస్తుత ధర రూ.లలో | మార్పు శాతం |
|---|---|---|
| ఎస్‌బ్యాంకు | 195.35 | 6.02 |
| వక్రాంగీ | 41.65 | 4.91 |
| ఇన్ఫోసిస్ | 701.90 | 2.69 |
| డాబర్‌ఇండియా | 433.50 | 2.81 |
| పిఎన్‌బి | 82.50 | 2.29 |
| బయోకాన్ | 645.50 | 0.47 |
| బాటాఇండియా | 162.50 | 0.75 |
| అంబుజాసిమెంట్స్ | 214.85 | 0.94 |
| టాటామోటార్స్ | 182.40 | 1.16 |
| ఎసిసి | 1459.20 | 0.07 |
| హిండాల్కో | 206.15 | 0.15 |

## మార్కెట్ నష్టాలు (బిఎస్‌ఇ)

| | | |
|---|---|---|
| విప్రో | 312.55 | -4.91 |
| గెయిల్‌ఇండియా | 324.90 | -4.05 |
| జిందాల్‌స్టీల్ | 144.00 | -3.23 |
| టెక్‌మహీంద్రా | 679.85 | -2.77 |
| వేదాంతా | 193.05 | -1.81 |
| అదానీపవర్ | 49.55 | -1.39 |
| టిసిఎస్ | 1813.25 | -1.59 |
| ఎన్‌టిపిసి | 145.55 | -1.66 |
| టాటాపవర్ | 74.30 | -0.93 |
| భెల్ | 67.80 | -1.09 |
| యాక్సిస్ బ్యాంకు | 659.20 | -1.10 |

# ఫెడ్‌బ్యాంకు డీలా..మహాస్కూటర్స్ ర్యాలీ

**న్యూఢిల్లీ, జనవరి 14:** ఫిబ్రవరి 15 నుంచీ అమల్లోకి వచ్చే విధంగా బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గణేశ్ శంకరన్ రాజీనామా చేసినట్లు వెల్లడించడంతో ఫెడరల్ బ్యాంకు షేరులో ఇన్వెస్టర్లు అమ్మకాలు దృష్టిసారించారు. దీంతో ఈ షేరు ప్రస్తుతం ఎన్‌ఎస్‌ఇలో 6శాతం క్షీణించి రూ.90 వద్ద ట్రేడవుతోంది. అదేవిధంగా ఆటో రంగ సంస్థ మహారాష్ట్ర స్కూటర్స్ కౌంటరు నష్టాల మార్కెట్లోను లాభాల్లో సాగుతోంది. ప్రస్తుతం ఎన్‌ఎస్‌ఇలో ఈ షేరు 2.4శాతం పెరిగి రూ.3561వద్ద ట్రేడవుతోంది. మరోవైపు రూ.3486 వద్ద ఇంట్రాడే కనిష్టానికి చేరింది. గత 20 రోజుల సగటుతో పోలిస్తే ఇప్పటివరకూ ఈ షేరు 11రెట్లు పెరిగింది. అదేవిధంగా జెఅండ్‌కె బ్యాంకు ఈ ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికంలో జెఅండ్‌కె బ్యాంకు నికర లాభం 43శాతం పెరిగి రూ.104కోట్లకు చేరింది. నికరవడ్డీ ఆదాయం 13శాతం పెరిగి రూ.882కోట్లకు చేరింది. అయితే ప్రొవిజన్లు 52శాతం పెరిగి రూ.263కోట్లకు చేరగా, నికర మొండిబకాయిలు 3.91శాతం నుంచి 4.69శాతానికి పెరిగింది. దీనివల్ల ప్రస్తుతం ఈ షేరు ఎన్‌ఎస్‌ఇలో 2 శాతం పెరిగి రూ.37వద్ద ట్రేడవుతోంది.




## బులియన్ ధరలు

| | 14 న ముగింపు | క్రితం ముగింపు |
|---|---|---|
| **ఢిల్లీ** | | |
| 24 క్యారెట్లు (10గ్రా)99.9 | 32000 | 32320 |
| 22 క్యారెట్లు (10గ్రా)99.5 | 30120 | 30440 |
| వెండి .999 (కేజి) | 39570 | 41528 |
| **ముంబయి** | | |
| 24 క్యారెట్లు (10గ్రా)99.9 | 31990 | 32300 |
| 22 క్యారెట్లు (10గ్రా)99.5 | 30110 | 30420 |
| వెండి .999 (కేజి) | 39568 | 41534 |
| **చెన్నయ్** | | |
| 24 క్యారెట్లు10(గ్రా) | 31980 | 32330 |
| 22 క్యారెట్లు | 30100 | 30450 |
| వెండి బార్ (కేజి) | 39572 | 41522 |
| **హైదరాబాద్** | | |
| 24 క్యారెట్లు (10గ్రా) | 32010 | 32340 |
| 22 క్యారెట్లు (10గ్రా) | 30130 | 30460 |
| వెండి (కేజి) | 39567 | 41537 |
| **విజయవాడ** | | |
| 24 క్యారెట్లు (10గ్రా)99.9 | 31980 | 32330 |
| 22 క్యారెట్లు (10గ్రా)99.5 | 30100 | 30450 |
| వెండి .999 (కేజి) | 39570 | 41528 |
| **విశాఖపట్నం** | | |
| 24 క్యారెట్లు10(గ్రా) | 31560 | 32330 |
| 22 క్యారెట్లు | 30100 | 30450 |
| వెండి బార్ (కేజి) | 39570 | 41528 |

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 14:** గత సంవత్సరం డిసెంబరులో చైనా ఎగుమతులు 4.4శాతం తగ్గినట్లు తెలిసింది. విశ్లేషకులు 3శాతం వృద్ధిని సాధించింది. ఇక దిగుమతులు కూడా 7.6శాతం నీరసించింది. మరోవైపు మంగళవారం బ్రెక్సిట్ డీల్‌పై యూకే ఓటింగ్‌ను చేపట్టనుంది. దీనివల్ల ఆసియా మార్కెట్లు బలహీనపడగా, యూరోపియన్ స్టాక్ మార్కెట్లు కూడా నష్టాలతో ప్రారంభమయ్యాయి. ఇక దేశీయంగానూ ఇన్వెస్టర్లు మొదటి నుంచీ అమ్మకాలకే మొగ్గుచూపడంతో మార్కెట్లు నష్టాల్లోనే నడిచాయి. సెన్సెక్స్ ఒకదశలో 300పాయింట్ల వరకూ క్షీణించినప్పటికీ చివరికి కొంతమేర కోలుకుంది. ట్రేడింగ్ ముగిసేసరికి 156పాయింట్లు తగ్గి 35,854వద్ద స్థిరపడింది. నిఫ్టీ 57పాయింట్లు తగ్గి 10,738వద్ద నిలిచింది. ఎన్‌ఎస్‌ఇలో అన్ని రంగాలూ నష్టపోగా, ఫార్మా 0.5శాతం పెరిగింది. మెటల్, రియల్టీ, బ్యాంకు నిఫ్టీ, ఐటి 1.3శాతం నుంచి 0.6శాతం మధ్య క్షీణించాయి. నిఫ్టీ దిగ్గజాలలో విప్రో, గెయిల్ ఇండియా, ఐబి హౌసింగ్, టెక్ మహీంద్రా, ఎల్అండ్‌టి, ఇండస్ ఇండ్ బ్యాంకు, యూపిఎల్, వేదాంతా, జెఎస్‌డబ్ల్యు స్టీల్, ఎన్‌టిపిసి 5నుంచి 1.6శాతం మధ్య క్షీణించాయి. బ్లూచిప్స్‌లో ఎస్‌బ్యాంకు 6శాతం పెరగ్గా, ఇన్ఫోసిస్, సన్‌ఫార్మా, బజాజ్ ఫైనాన్స్, మారుతిసుజుకి, టాటామోటార్స్, ఇన్‌ఫ్రాటెల్, ఐఒసి, సిప్లా 2.7శాతం నుంచి 0.6శాతం మధ్య పెరిగాయి. మార్కెట్లు నష్టాలతో ముగియడంతో చిన్న షేర్లలోనూ అమ్మకాలదే పైచేయిగా నిలిచింది. బిఎస్‌ఇలో మిడ్, స్మాల్‌క్యాప్, 0.5శాతం చొప్పున తిరోగమించాయి. ట్రేడైన మొత్తం షేర్లలో 1488 నష్టపోగా, 1032 మాత్రమే లాభాలతో ముగిశాయి. వారాంతాన నగదు విభాగంలో విదేశీయ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు రూ.687కోట్ల పెట్టుబడులను వెనక్కి తీసుకోగా, దేశీయ ఫండ్స్ రూ.123కోట్లను ఇన్వెస్ట్ చేశాయి. గురువారం ఎఫ్‌పిఐలు రూ.344 కోట్లకుపైగా విలువైన షేర్లను విక్రయించగా, డిఐఐలు రూ.11 కోట్లను మాత్రమే ఇన్వెస్ట్ చేశాయి.



# ఎస్‌బ్యాంకు పైపైకి

**ముంబై, జనవరి 14:** నాన్ ఎగ్జిక్యూటివ్ పార్ట్‌టైమ్ చైర్మన్‌గా బ్రహ్మదత్‌ను ఎంపిక చేసుకున్నట్లు తెలియడంతో ఈ షేరు లాభాల్లో నడుస్తోంది. బ్రహ్మదత్‌ను నామినేషన్, రెమ్యునరేషన్ కమిటీకి కూడా చైర్మన్‌గా నియమించినట్లు ఎస్‌బ్యాంకు తెలిపింది. బ్రహ్మదత్ ఎస్‌బ్యాంకు బోర్డులో 2013 జులై నుంచి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కాగా, విదేశీ ఆటో సంస్థ కియా మోటార్స్‌తో అవగాహనా ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు తెలిపింది. దీనివల్ల కియా మోటార్స్ కార్ల డీలర్లకు బ్యాంకింగ్, ఫైనాన్స్ సొల్యూషన్స్ అందించనున్నట్లు తెలియచేసింది. కాలపరిమితి రుణాలు, క్యాష్ క్రెడిట్, ఇనెంటరీ ఫండింగ్ తదితర సేవలు సమకూర్చనున్నట్లు వివరించింది. ఎస్‌యువీ మోడల్ ద్వారా మార్కెట్లో ప్రవేశం చనున్నట్లు పరిశ్రమవర్గాలు పేర్కొంటున్నాయి. కియా మోటార్స్ ఎంఒయు, తాత్కాలిక చైర్మన్‌గా బ్రహ్మదత్ ఎంపిక తదితర వార్తల కారణంగా ఎస్‌బ్యాంకు షేరుకు డిమాండ్ పెరిగింది. ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు ఆసక్తి చూపడంతో నష్టాల మార్కెట్లోనూ ఈ షేరు ప్రస్తుతం ఎన్‌ఎస్‌ఇలో 4.2శాతం పెరిగి రూ.192వద్ద ట్రేడవుతోంది. అయితే మొదట ఒకదశలో రూ.182వరకూ క్షీణించింది. ఎస్‌బ్యాంకులో ప్రస్తుతం ప్రమోటర్లకు 19.91శాతం వాటా ఉంది.




## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 84 |
| డ్రెస్డ్ | (Dressed) | 106 |
| విత్ స్కిన్ | (with skin) | 154 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 175 |

## గుడ్ల ధరలు

Ph:040-23234068

వందకు, రూ.లలో Rs.per 100 eggs

| | | |
|---|---|---|
| హైదరాబాద్ | 433 | Hyderabad |
| నెక్ రేట్లు (15 - 1 - 2019) | | NECC RATES |
| (రిటైల్ ధర రూ.5.00 | | (Retail Price Rs.5.00 ) |
| విజయవాడ | 443 | Vijayawada |
| గోదావరి | 443 | Godavari |
| విశాఖపట్నం | 445 | Visakha |
| వరంగల్ | 435 | Warangal |
| చిత్తూరు | 443 | Chittoor |
| చెన్నై | 450 | Chennai |
| ముంబయి | 495 | Mumbai |
| న్యూఢిల్లీ | 465 | New Delhi |
| కోల్‌కతా | 480 | Kolkata |
| బెంగళూరు | 445 | Bangalore |
| నమక్కల్ | 435 | Namakkal |

# వ్యాగన్ ఆర్ కొత్త మోడల్


**న్యూఢిల్లీ, జనవరి 14:** మారుతిసుజుకి వ్యాగన్ ఆర్ బుకింగ్స్‌ను ప్రారంభించింది. ముందుగా రూ.11వేలు ధరావతు చెల్లించాలని ప్రకటించింది. అధికారికంగా కంపెనీ కొత్త వ్యాగన్‌ఆర్ టీజర్‌నుసైతం విడుదలచేసింది. 2019లో 3జి మారుతిసుజుకి వాగన్‌ఆర్ ఇపుడు యువతను సైతం ఆకర్షించేవిధంగా తీర్చిదిద్దారు. 3655 ఎంఎం పొడవు, 1620 ఎంఎం వెడలుపు, 1675 ఎంఎం ఎత్తు, వీల్‌బేస్ 2435గా ఉంది. కొత్త డైమన్షన్స్ కొత్త జనరేషన్ వ్యాగన్ ఆర్ 19 ఎంఎం పొడవుతో ఉంది. ఇక ఇంజన్ బేస్ కూడా ఎల్‌ఎక్స్ఐ వేరియంట్ 998సిసితో మూడు సిలిండర్ పెట్రోల్ ఇంజన్‌తో వస్తోంది. 67 హెచ్‌పి, 90 ఎన్ఎంతో ఉంది. జెడ్ ఎక్స్ఐ, జెడ్‌ఎక్స్ఐ ఎజిఎస్ వంటివి 1197 సిసి నాలుగు సిలిండర్‌పెట్రోల్ ఇంజన్ 82 బిహెచ్‌పి, 113 ఎన్ఎం టార్క్ వేరియంట్‌ను సైతం తెచ్చింది. ఎబిస్, ఇబిడి వ్యవస్థలు సైతం పటిష్టంగా ఉన్నాయి. వాగన్‌ఆర్ విడుదలయితే హుండై శాంత్రో, టాటా టియాగోకు పోటీ ఇస్తుందని, రూ.3.7 లక్షల ఎక్స్‌షోరూం ధరలతో ప్రారంభం అవుతుందని అంచనా.



# క్షీణిస్తున్న రూపాయి

*డాలర్ వర్సెస్ రూపాయి 71*

**న్యూఢిల్లీ, జనవరి 14:** డాలరుతో మారకంలో రూపాయి వెనకడుగు వేస్తోంది. ఒకవైపు స్టాక్ మార్కెట్లు పతనబాట పట్టడం, మరోవైపు విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు గత వారం చివరి రెండు రోజుల్లోనూ రూ.1000కోట్ల విలువైన షేర్లను అమ్మడం వల్ల దాని ప్రభావం చూపుతోంది. దీంతో ఇంటర్ బ్యాంకు ఫోరెక్స్ మార్కెట్లో రూపాయి నష్టాలు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం 33పైసలు క్షీణించి 70.82 వద్ద ట్రేడవుతోంది. ఇది నెల రోజుల కనిష్టం కాగా, శుక్రవారం కూడా డాలరుతో మారకంలో రూపాయి 8పైసలు నీరసించి 70.49వద్ద ముగిసింది. ఇటీవల తిరిగి ముడిచమురు ధరలు పెరుగుతుండటం, దిగుమతిదారుల నుంచి డాలర్లకు డిమాండ్ పెరగడం వంటి అంశాలు రూపాయిని దెబ్బతీస్తున్నట్లు ఆర్థికవేత్తలు చెబుతున్నారు. కాగా, జనవరి నెలలో ఇప్పటివరకూ ఎఫ్‌పిఐలు దేశీయ మార్కెట్ల నుంచి రూ.3600కోట్ల పెట్టుబడులను వెనక్కి తీసుకోవడంతో సెంటిమెంటు బలహీనపడినట్లు ఫోరెక్స్ వర్గాలు భావిస్తున్నాయి.



# రాబడులు పెరిగిన డీమార్ట్..

**ముంబై, జనవరి 14:** ఈ ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసిక ంలో ఎవెన్యూ సూపర్ మార్ట్స్ నికరలాభం రెండు శాతం పెరిగి రూ.257కోట్లకు చేరింది. మొత్తం ఆదాయం మాత్రం 33 శాతం పెరిగి రూ.5451కోట్లకు చేరింది. ఇబిటా 7శాతం పెరిగి రూ.453 కోట్లయింది. దీనివల్ల క్రెడిట్ స్వీస్ డీమార్ట్ షేరుకి అండర్‌పెర్ఫార్మ్ రేటింగ్‌ను ప్రకటించింది. రూ.1150టార్గెట్ ధరను ఇచ్చింది. ఈ దారిలోనే ఎడిల్వీజ్, ప్రభుదాస్ లీలాధర్ తదితర బ్రోకింగ్ సంస్థలు షేరు రేటింగ్‌ను డౌన్‌గ్రేడ్ చేస్తూ, రూ.1300స్థాయిలో టార్గెట్ ధరను ప్రకటించాయి. దీంతో ప్రస్తుతం ఎన్‌ఎస్‌ఇలో డీమార్ట్ షేరు 9శాతం క్షీణించి రూ.1436వద్ద ట్రేడవుతోంది. ఇంట్రాడేలో రూ.1473-1422మధ్య ఊగిసలాడింది. అదేవిధంగా ఐటి సేవల దిగ్గజం ఇన్ఫోసిస్ మూడవ త్రైమాసికంలో 30శాతం తక్కువగా రూ.3610కోట్ల నికరలాభం ఆర్జించింది. త్రైమాసిక ప్రాతిపదికన ఇది 12శాతం తగ్గగా, ఇందుకు రూ.1522కోట్ల మేర కేటాయించిన పన్ను ఖర్చులు కారణమయ్యాయి. దీనికితోడు పనాయా, స్కావా కారణంగా మరో రూ.539 కోట్లకు చేరింది. త్రైమాసిక ప్రాతిపదికన ఇది దాదాపు 3 శాతం వృద్ధి. డాలర్లలో చూస్తే అధికంగా 8.4శాతం పెరిగి దాదాపు 3 బిలియన్ డాలర్లకు చేరింది. కన్సాలిడేటెడ్ ఫలితాలివి. ఈ త్రైమాసికంలో 1.57బిలియన్ డాలర్ల భారీ డీల్స్‌ను సాధించడం ద్వారా వచ్చే ఏడాది పనితీరుపై విశ్వాసం పెరిగినట్లు వివరించారు. కాగా, ఇన్ఫోసిస్ ఈ ఆర్థిక సంవత్సరం ఆదాయంలో 8.5 శాతం నుంచి 9 శాతం వృద్ధిని సాధించనున్నట్లు ఫలితాల విడుదల సందర్భంగా అంచనా వేసింది. నిర్వహణ లాభ మార్జిన్లు 22నుంచి 24శాతం స్థాయిలో నమోదు కాగలదని అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో ఎన్‌ఎస్‌ఇలో ఇన్ఫోసిస్ షేరు ప్రస్తుతం 3శాతం పెరిగి రూ.701వద్ద ట్రేడవుతోంది. వాటాదారులకు షేరుకి రూ.4చొప్పున డివిడెంట్ చెల్లింపునకు ఇన్ఫోసిస్ బోర్డు ఆమోదించింది. ఇందుకు ఈ నెల 25 రికార్డ్ డేట్‌గా నిర్ణయించింది. అంతేకాకుండా సొంత ఈక్విటీ షేర్ల కొనుగోలుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బైబ్యాక్‌లో భాగంగా షేరుకి రూ.100ధర మించకుండా 2.36శాతం వాటాను కొనుగోలు చేయనుంది.



# బుల్లెట్ 350 ఎబిఎస్ కొత్త మోడల్!

**న్యూఢిల్లీ, జనవరి 14:** బుల్లెట్‌గా ప్రముఖ ప్రచారంలోకి వచ్చిన రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ 350 ఎబిఎస్ (యాంటీలాక్‌బ్రేకింగ్) వెర్షన్‌ను ఫిబ్రవరిలో విడుదల చేసేందుకు సిద్ధంచేస్తోంది. ధరలు కూడా పెరుగుతాయని అంచనా. బుల్లెట్500 తరహాలోనే ఎబిఎస్‌ను ఇటీవలే విడుదల చేసింది. ఇపుడు బుల్లెట్ 350 ఎబిఎస్‌నుసైతం విడుదలకు సన్నాహాలు పూర్తిచేసింది. 350, 350 ఇఎస్ స్టాండర్డ్ క్లాసిక్350 వంటి మోడళ్లు ఇపుడు దేశంలో హల్‌చల్ చేస్తున్నాయి. వచ్చేనెలలోనే ఎబిఎస్ అప్‌డేట్‌తో వస్తోందని డీలర్లు చెపుతున్నారు. బుకింగ్స్ కూడా ప్రారంభించారు. మార్చి మొదటి వారంనుంచి డెలివరీలు ప్రారంభం కావచ్చని అంచనా.



346 సిసి, ఎయిర్‌కూల్డ్ సింగిల్ సిలిండర్ ఇంజన్, ఐదు స్పీడ్ ట్రాన్స్‌మిషన్ వ్యవస్థతో ఉంది. 280ఎంఎం డిస్క్‌బ్రేక్ 2400 ఎంఎం డిస్క్‌బ్రేక్ వెనుకభాగంలోను ఉన్నాయి. గతనెలలోనే బుల్లెట్ మోటార్ సైకిల్‌కు వెనుక డిస్క్ బ్రేక్ వ్యవస్థను ఏర్పాటుచేసాయి. ఇపుడు 500 ఎబిఎస్ బుల్లెట్‌ను రూ.14వేల అధికధరకు విక్రయిస్తోంది. ఇపుడు బుల్లెట్ 350 ఎబిఎస్ కూడా అదేస్థాయిలో ధరలపెంపు ఉంటుందని అంచనా. ఢిల్లీ ఎక్స్‌షోరూం ప్రకారం చూస్తే బుల్లెట్ 350 1.28 లక్షలుగా ఉంది. 350 ఇఎస్ మాత్రం 1.32 లక్షలుగా విక్రయిస్తోంది.

# ఐటి, ఫార్మా రంగాలకే మేలు



**ముంబయి, జనవరి 14:** పండగసీజన్ మందగమనం, వ్యవసాయ రంగంలో సంక్షోభం వంటివి మూడో త్రైమాసిక ఫలితాలపై చూపించినట్లు స్పష్టం అవుతోంది. ఐటి, ఫార్మా, బ్యాంకులు రూపాయి క్షీణతతో కొంత లాభపడే అవకాశం ఉందని అంచనా. రూపాయి క్షీణిస్తే ఐటి, ఫార్మారంగాలకు మేలు జరుగుతుంది. బ్యాంకులుసైతం కొంత కోలుకుంటాయి. అయితే పండగసీజన్, వ్యవసాయ సంక్షోభం కొన్ని రంగాలను దెబ్బతీసిందనే చెప్పాలి. 12-13శాతం ఏటికేడాది చొప్పున రబడులు కొంతమేర మాత్రమే పెరుగుతున్నాయి. సమిష్టి విక్రయాలు ఎగుమతి ఆధారిత వ్యాపారాలకు మాత్రమే పెరుగుతున్నాయి. అది కూడా రూపాయి మారకం విలువల ఆధారంగా ఐటి, ఫార్మారంగాలు సాలీనా పదిశాతం చొప్పున రాబడులు పెంచుకుంటున్నట్లు సమాచారం. 2018 మూడో త్రైమాసికం ఒకవిధంగా చెప్పాలంటే మంచి త్రైమాసికమనే చెప్పాలి. కొన్ని రంగాలను ప్రభావితం చేసింది. మార్జిన్లు కొంతమేర కొన్నింటికి ఒత్తిడి పెరిగింది. కోటక్ ఇన్‌స్టిట్యూషనల్ ఈక్విటీస్ అంచనాలనుచూస్తే ఈ స్టాక్స్ రాబడులు కొంతస్థిరంగానే ఉంటాయని అంచనా. మొత్తం 50 కంపెనీల నిఫ్టీ 50సూచీలో నికర ఆదాయం మూడు శాతం క్షీణించింది. ఇక బ్యాంకుల లాభాలు స్వల్ప రికవరీ ఉంది. కేపి టల్‌గూడ్స్ బ్యాంకులు మాత్రమే కొంతమే లబ్దిపొందినట్లు తెలుస్తోంది. పండగ సీజన్‌లో కొన్ని రంగాలకు డల్‌సీజన్‌గానే నడిచింది. ఆటోమొబైల్ రంగానికి ప్రత్యేకించి పెద్ద ఎత్తున మార్కెట్ దిగజారింది. అలాగే బీమా కంపెనీల నిబందనలు మార్పులు ఎక్కువ వడ్డీరేట్లు వంటివి కొంతమేర దెబ్బతీసాయి. ఆటోసంస్థల ఆదాయవనరుల్లో పెరుగుదల వార్షిక పద్ధతిలోచూస్తే కేవలం 4-5శాతం మాత్రమే ఉంటుందని అంచనా. అన్నింటికంటే టెలికాం రంగంలో అంతంతమాత్రమే ఆదాయవనరులు వచ్చాయి. రిలయన్స్ జియో పోటీదరల ట్యారిఫ్‌తో భారతి ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా సంస్థలు నష్టపోయాయనే చెప్పాలి. అక్టోబరు డిసెంబరు కాలంలో కూడా ఇదేవిధంగా ఉంది. పెట్రోకెమికల్స్, ఉక్కురంగాలు మంచి ఫలితాలు సాధించాయి. సిమెంట్, స్టీల్‌కంపెనీలు ప్రభుత్వ ప్రాయోజిత మౌలికవనరుల రంగం నుంచి ఆర్డర్లు రావడం, ప్రాజెక్టుల ప్రకటనతో కొంతమేర రాబడులు పెంచుకోగలిగాయి.

# రూ.70 దాటిన పెట్రోలు

**న్యూఢిల్లీ, జనవరి 14:** పెట్రోలు, డీజిల్ ధరలు మరోసారి పెరిగాయి. దేశంలోని ప్రధాన మెట్రో నగరాల్లో లీటరు 70కి అధిగమించాయని అంచనా. న్యూఢిల్లీలో లీటరు పెట్రోలు రూ.70.13గా నమోదయింది. అంతకుముందు రోజు కంటే 38 పైసలు పెరిగింది. డీజిల్ ధరలు సైతం 49 పైసలు పెరిగింది. 2019లో మొదటిసారిగా పెట్రోలు ధరలు 37-40 పైసల మధ్య పెరిగితే డీజిల్ ధరలు 49-53పైసల మధ్య పెరిగాయి. ముంబయిలో పెట్రోలు, డీజిల్‌ధరలు రూ.75.77గాను, 65.73గాను పెరిగాయి. పెట్రోలును కోల్‌కతాలో రూ.72.24గా అమ్ముతున్నారు. చెన్నైలో 72.79గా అమ్ముతుంటే డీజిల్ ధరలు ఈ రెండు నగరాల్లో 65.95గాను, 67.78గాను విక్రయిస్తున్నారు. ఈనెల ఏడవ తేదీ నుంచి పెట్రోలు ధరలు పెరిగాయి. తిరిగి ఈ నెల 10 నుంచి 13వ తేదీ వరకూ పెరుగుతూ వచ్చాయి. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు సోమవారం కొంతమేర పెరిగాయి. అంతర్జాతీయ మార్కెట్లలో బ్రెంట్ ముడిచమురు ఫ్యూచర్స్ బ్యారెల్‌కు 60.75 డాలర్లుగా ఉన్నాయి. అమెరికా వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియేట్ ముడిచమురు ఫ్యూచర్స్ 22 సెంట్లు పెరిగి బ్యారెల్‌కు 51.81 డాలర్లుగా నిలిచాయి. ఒపెక్ దేశాలకూటమి ఉత్పత్తిని తగ్గించేందుకు నిర్ణయించడమే ధరలు పెరుగుదలకు కారణమని చెప్పవచ్చు. ప్రస్తుతం సరఫరా ఆంక్షలకు తోడు ఒపెక్, రష్యా దేశాల్లో ఉత్పత్తిని తగ్గించడం,



అమెరికా డ్రిల్లింగ్ కార్యకలాపాల్లో తగ్గుదల వంటివి ధరలు పెరుగుదలకు కారణం అయ్యాయని చెప్పాలి. ఆర్థికపరిశోధనా సంస్థ టిఎస్ లాంబార్డ్ తన నివేదికలో ముడిచమురు ధరలు ప్రస్తుత స్థాయిల్లో స్థిరంగానే ఉంటాయని, రానున్న రోజుల్లో కొంతపెరగవచ్చని వెల్లడించింది. పెట్రోలు ఎగుమతిదేశాల కూటమి, నాన్ ఒపెక్‌దేశాలు రష్యాతోపాటు కూడా ఉత్పత్తి తగ్గింపునకు రావడం ఇందుకు కీలకంగా మారిందని అంచనా.

# అమెజాన్ ఇండియాలో 1300ల ఖాళీలు


**ముంబై,జనవరి 14:** ఇ-కామర్స్ సంస్థలపై విధించిన నియమనిబంధనలో మార్పులు చేసిన అమెజాన్ మాత్రం తన వ్యాపార ధోరణిని మార్చుకోవలసిన అవసరం రాలేదు. ఇక్కడ అవకాశాలు పెరుగుతూనే వున్నాయి. ముఖ్యంగా ఉపాధి కల్పన విషయంలో అమెజాన్ ఇదివరకటి కంటే ఏమాత్రం తగ్గలేదు కదా అవకాశాలను పెంపొందించింది. అమెజాన్‌లో ఇండియా శాఖలో 1300ల ఖాళీలు వున్నట్లుగా అ సంస్థ తన వైబ్‌సైట్‌లో ప్రకటించింది. అమోజాన్‌కు చైనాలోనూ, జపాన్‌లోనూ, సింగపూర్‌లోనూ, అమెరికాలోనూ, జర్మనీలోనూ ఖాళీలు వున్నాయి. అయితే అన్ని దేశాల కంటే ఇండియాలోనే ఎక్కువ ఉద్యోగాలు ఖాళీలు ఉన్నట్లు అమోజాన్ ప్రకటించింది. చైనాలో 467ఉద్యోగాలు, జపాన్‌లో 381 ఉద్యోగాలు, సింగపూర్ 174ఉద్యోగాలు, అమెరికా, జర్మనీలో మరికొన్ని ఉద్యోగాలు ఖాళీలు వున్నాయి. వీటి అన్నింటి కంటే కూడా ఇండియా శాఖలో ఎక్కువ ఖాళీలు వున్నాయి. ఇక




ఇండియాలో బెంగళూరు, హైదరాబాద్, చెన్నైలో ఖాళీలు వున్నట్లు అమోజాన్ ప్రకటించింది. అయితే ఈ ఖాళీలు అమెజాన్ డాట్‌కామ్‌లో వున్నాయా? లేదా అమెజాన్ ప్రైమ్‌వీడియో సంస్థలో వున్నాయా స్పష్టంగా పేర్కొనలేదు. ఇక అమెజాన్‌లోని వాయిస్ అసిస్టూంట్స్ సంస్థ అలెగ్జాలో కూడా కొన్ని ఖాళీలు వున్నాయి. ఇటీవల భారత ప్రభుత్వం నియమ నిబంధనలు మార్చడం వల్ల ఇ-కామర్స్ సంస్థలకు స్వల్పంగా ఇబ్బంది కలిగి వ్యాపారం తగ్గింది. అయితే అమెజాన్ ఇపుడు తన దృష్టిని గ్రామీణ మార్కెట్లపై పెట్టింది. ఒక అధికార సంస్థ ప్రకటించిన సమాచారం ప్రకారం నూరు శాతం విదేశీ పెట్టుబడులు వున్న సంస్థలు ఇ-కామర్స్ కార్యకలాపాలలో నిర్వహించుకోవచ్చు. అయితే తమ ఉత్పత్తులను నిల్వ చేసుకొని వాటిని విక్రయించేందుకు ఈ వెబ్‌సైట్లకు అనుమతిలేదు. అనగా ఇన్వెంటరీ బెస్డ్ మోడల్‌కు అనుమతి లేదు.

# "యాప్స్"కంపెనీలు ఎంత వరకు నిలదొక్కుకుంటాయ్..

**వాషింగ్టన్, జనవరి 14:** 2000 సంవత్సరం ప్రారంభంలో ప్రపంచం టెక్నాలజీ రంగంలో ఒక పెద్ద మార్పును చవిచూసింది. అదే డాట్‌కామ్ వ్యాపారాల భారీ పతనం. ఈ డాట్‌కామ్‌ల వ్యాపారం ఎంత వేగంగా దూసుకోచ్చిందో అంత వేగంగా తిరోగమించి ఇన్వేస్టర్లకు నష్టాలు మిగిల్చింది. ఆ సమయంలో లెక్కకు మించిన కంపెనీలు ఐపిఓలు చేసి పెద్ద ఎత్తున నిధులను సేకరించగలిగాయి. ఇన్వేస్టర్లు కూడా తమ పెట్టుబడులకు బ్రాహ్మాండమైన లాభాలు వస్తాయని దురాశ పడి ఉన్నదంతా ఊడ్చి ఈ కంపెనీల్లో పెట్టుబడులుగా పెట్టారు. అయితే దూసుకొచ్చిన ఈ కంపెనీలు అన్నీ స్వల్పకాలంలోనే మాయమై మూత పడ్డాయి. ప్రతీ చిన్న విషయానికి వెబ్‌సైట్లు తెరవడం, డాట్‌కామ్‌లు కొకోల్లలుగా పుట్టుక రావడం బందైపోయింది. మఖలో పుట్టి పుబ్బలో మాయమైనట్లు ఈ కంపెనీలు అన్నీ గాలి బుడగల్లా పేలిపోయాయి. అప్పుడు నష్టపోయిన ఇన్వెస్టర్లు కొంత మంది ఇప్పటి దాకా కోలుకోలేదు. స్టాక్ ఎక్స్ఛేంజీలో లిస్ట్అయిన షేర్లు కొనేనాథుడులేక సున్నా విలువకు చేరిపోయాయి, ఆ తరువాత మాయమై పోయాయి. ఇప్పుదు 2019- 2020లో అలాంటి ప్రమాదం పొంచి వుందని పరిశీలకులు హెచ్చరిస్తున్నారు. ప్లాట్‌ఫాం బిజినెస్ అనేది ఒక మాయ అని, చిరకాలం నిలువబోదని అయా కార్యకలాపాలు చేపట్టే కంపెనీలు సాంకేతిక పరిజ్ఞానం మారితే మూలపడుతాయని హెచ్చరికలు చేస్తుంది. ఇప్పుడు "యాప్‌భూం" ఈ తరహా వ్యాపారమేనని పరిశీలకులు చెబుతున్నారు. ఈ యాప్‌బూమ్‌లో పెట్టుబడులు విపరీతంగా పెట్టినా ఇన్వెస్టర్లు నష్టపోతారని హెచ్చరికలు చేస్తున్నారు. ఊబర్, స్నాప్ ఇన్‌కార్పోరేషన్ వంటి సంస్థలు యాప్ తయారీల కోసం పెద్ద ఎత్తున నిధులు సేకరించి ఖర్చు చేస్తుండం పట్ల పరిశీలకులు హెచ్చరికలు చేస్తున్నారు. ముఖ్యంగా అమెరికాలో ఈ రకమైన కంపెనీలు రోజుకొకటి




పుటుకొస్తున్నాయి. ఈ ధోరణి ఇండియాకు కూడా విస్తరిస్తున్నాయి. వీటి పట్ల అప్రమత్తంగా వుండాలని హెచ్చరికలు చేస్తున్నారు. ఈ యాప్‌లు తయారు చేసే సంస్థలు ప్రధానంగా రెండు రకాల యాప్స్ తయారుచేస్తున్నాయి. "కంటెంట్" ప్రాతిపదికగా రూపొందించే యాప్స్ కొన్నైతే, వస్తువుల ఉత్పత్తి, సరఫరా సక్రమంగా జరిపేందుకు కొన్ని రకాల యాప్స్ మరొక రకం. వీటిని తయారు చేసి మార్కెట్టు చేసేందుకు పెద్ద ఎత్తున నిధులు ఖర్చు అవుతున్నాయి. ట్విట్టర్, స్నాప్‌చార్ట్, ఫెస్‌బుక్, లింకెడిన్ వంటి సంస్థలు కంటెంట్ రూపొందించి మార్కెట్టు చేస్తున్నాయి. అయితే వీటి తయారీకి భారీగా నిధులు ఖర్చు అవుతున్నాయి. ఈ సైట్లలో అడ్వమెంట్లు చోప్పించి ఆదాయాన్ని కొంత మేరకు సమకూర్చుకుంటున్నాయి. అయితే ఖర్చుకి, ఆదాయానికి మధ్య వ్యత్యాసం బాగా పెరిగింది. ఇక కొన్ని సైట్లు తమ సర్వీసుల కోసం యాప్స్ తయారుచేస్తున్నది. ఊబర్, లిఫ్ట్, డేలీవరో, అమోజాన్ వంటి సంస్థలు తమ కార్యకలాపాలకు యాప్స్ తయారు చేస్తున్నది. వస్తువులను, ఉత్పత్తులను విక్రయించేందుకు మరికొన్ని సంస్థలు యాప్స్ రూపొందిస్తున్నాయి. గత కొన్ని నెలల నుంచి భారీ సాంకేతిక కంపెనీలైన యాపిల్, ఫెస్‌బుక్ వంటి సంస్థల పేర్లు అమెరికా మార్కెట్లలో 40శాతం వరకు పతనమయ్యాయి. ఈ కంపెనీలలో ఏవీ ఎంతవరకు నిలుస్తాయి, ఏవీ ఎంత వరకు పనిచేస్తాయి? ఏవీ లాభాలు మూటకట్టుకుంటాయి, ఏవీ మూతపడుతాయి అన్నదీ కాలమే తెలుస్తుంది. ఏదిఏమైనా ఈ కొత్త భూం చిరకాలం నిలవబోదని నిపుణుల అంచనా.

# బిహెచ్ఇఎల్‌కు రూ.565కోట్ల విలువచేసే ఆర్డర్

**న్యూఢిల్లీ, జనవరి 14:** ప్రభుత్వ అధీనంలోని బిహెచ్ఇఎల్ సంస్థకు కొత్తగా 565కోట్ల విలువ చేసే ఆర్డర్ ఒకటి లభించింది. విద్యుత్ రంగానికి సంబందించిన సాధన సామాగ్రిని బిహెచ్ఇఎల్ ఉత్పత్తి చేస్తుంది. ఈ సంస్థకు తెలంగాణలో వున్న సింగరేణి కాలరీస్ కంపెనీ తాను ప్రారంభించబోయే నాలుగు సౌరశక్తి విద్యుత్ కార్మాగారాలు అవసరమైన ఎక్విప్‌మెంట్ సరఫరాకు ఉత్తర్వులు జారీచేసింది. ఈ కాంట్రాక్ట్ మొత్తం విలువ 565 కోట్లు. సింగరేణి కాలరీస్ తెలంగాణలో 4చోట్ల విద్యుత్ కర్మాగారాలు నిర్మించనుంది. 50మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం గల ఒక ప్లాంట్ రామగుండంలోనూ, 39మెగావాట్ల



సామర్థ్యం వున్న మరొక ప్లాంట్‌ను, ఇల్లేందులోనూ 30మెగా వాట్ల సామర్థ్యంతో మనుగూర్‌లోనూ, 10మెగా వాట్ల సామర్థ్యం కలిగిన విద్యుత్ కార్మగారాన్ని పెద్దపల్లి లోనూ నిర్మించనున్నారు. అందుకు అవసరమైనా సాధన సామాగ్రిని నిర్మాణపనులను సింగరేణి కాలరీస్ బిహెచ్ఇఎల్‌కు అప్పగించింది. దీని మొత్తం వ్యయం 565కోట్లు. ఈ కోత్త ఆర్డర్‌తో బిహెచ్ఇఎల్ వద్ద సౌరవిద్యుత్ ఉత్పత్తికి సంబంధించిన ఆర్డర్లు 710మేగా వాట్లకు పెరిగింది. ఇప్పుడు స్టాక్ మారెట్లో బిహెచ్ఇఎల్ షేర్ 67.95రూపాయలు కోట్ అవుతున్నది. ఈ కొత్త ఆర్డర్ల వల్ల ఈ షేర్ పెరుగుతుందో లేదో వేచిచూడాలి. సింగరేణి కాలరీస్ ఆర్డర్ కాకుండా బిహెచ్ఇఎల్ వద్ద పశ్చిమబెంగాల్ థర్మల్ యూనిట్ కోసం నిర్మించేందుకు 3500కోట్లు విలువ చేసే ఒక ఆర్డర్ రెడీగా వుంది.

# నష్టపోతున్న సోలార్ ప్యానల్ ఉత్పత్తి దారులు

**న్యూఢిల్లీ, జనవరి 14:** వస్తు ఉత్పత్తుల్లో మన దేశంతో చైనా అన్ని రంగాల్లోనూ పోటీ పడుతున్నది. ముఖ్యంగా వివిధ పరిశ్రమలకు అవసరమైన సాధన సామాగ్రీ, విడిభాగాల తయారీలో చైనా కంపెనీలు తక్కువ ధరలకు ఇండియాలోని డిస్టిబ్యూటర్లకు తమ వస్తువులకు సరఫరా చేస్తున్నాయి. పలు రంగాలో వున్న ఈ పోటీని తట్టుకునేందుకు భారత ప్రభుత్వం చైనా ఉత్పత్తులపై కొన్ని ఆంక్షలు విధిస్తున్నది. ముఖ్యంగా దిగుమతి సుంకాన్ని బాగా పెంచి దేశంలో లభ్యమయ్యే ధరకు అక్కడి దిగుమతి ధరకు సమానంగా వుండే చర్యలు గైకొంటున్నది. ఇప్పుడు సోలార్ ప్యానల్ ఉత్పత్తిరంగం కూడా తమకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాని కోరుతున్నది. చైనా నుండి దిగుమతి అయ్యే సోలార్ ప్యానల్స్ ధర తక్కువగా వుంటున్నదని తాము పోటీని తట్టుకోలేక పోతున్నామని సోలార్‌ప్యానల్ ఉత్పత్తి సంస్థ ప్రభుత్వానికి ఫిర్యాదు చేసింది. చైనాయే కాకుండా, మలేషియా,తైవాన్ నుండి గట్టి పోటీ ఎదురవుతుందని అందుకనే వాటిపై దిగుమతి సుంకం పెంచాలని ప్రభుత్వానికి మొరపెట్టుకున్నది.

# కొత్త నాణేలు వచ్చేస్తున్నాయ్...!

## 16న నమూనాల ఖరారు

**న్యూఢిల్లీ, జనవరి 14:** రూ.1, రూ.2, రూ.5, రూ.10, రూ.20 కొత్త నాణేలు వస్తున్నాయంటూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇందుకోసం జనవరి 16న ఢిల్లీ జన్‌పథ్‌లోని జవహర్ వ్యాపార్ భవన్‌లో కీలక సమావేశం జరగనుంది. కొత్త సిరీస్ నాణేల నమూనాల్ని ఈ సమావేశంలో ప్రదర్శిస్తారు. నాణేల్లో ఏమైనా మార్పులూ చేర్పులూ ఉంటే అధికారులు అభిప్రాయాలు చెప్పవచ్చని కేంద్ర ఆర్థిక శాఖ తెలిపింది. ఇటీవల బిజెపి దివంగత నేత, మాజీ ప్రధాని వాజ్‌పేయ్ గుర్తుగా వెయ్యి రూపాయల నాణేన్ని విడుదల చేసిన కేంద్రం, ఎన్నికలు దగ్గరపడుతున్న సమయంలో అనూహ్యంగా ఈ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఉన్న నాణేలను చెలామణీలో ఉంచుతూనే, కొత్త నాణేలను కూడా తేబోతున్నారు. అయితే అవి ఎలా ఉంటాయి? వాటి తయారీకి వాడుతున్న మూల పదార్థాలేంటీ? వంటి వవరాలేవీ కేంద్రం ఇంకా బయటపెట్టలేదు. 16న మీటింగ్ తర్వాత పూర్తిస్థాయి ప్రకటన వస్తుందని తెలిసింది. ప్రస్తుం వాడుతున్న స్టీల్ నాణేల్లో చాలా వాటిని




బంగ్లాదేశ్‌లో అక్రమార్కులు కరిగించేస్తున్నారు. వాటితో బ్లేడ్లు తయారుచేస్తున్నారు. ఒక రూపాయి నాణెంతో మూడు బ్లేడ్లు తయారవుతున్నాయి. అందువల్ల నాణేల కొరత ఏర్పడుతోంది. ఈ పరిస్థితికి చెక్ పెట్టేందుకు కేంద్రం కొత్త నాణేలను తెస్తున్నట్లు తెలిసింది.

# వ్యవసాయంపై పన్నురాయితీలు పెంచాలి CII


**న్యూఢిల్లీ, జనవరి 14:** వ్యవసాయ రంగానికి వచ్చే కొత్త బడ్జెట్‌లో కొన్ని ప్రోత్సాహకాలు కల్పించాలని, వ్యవసాయ రంగ సంక్షోభ నివారణకు ఇవే కీలకం అవుతాయని పారిశ్రామిక సంఘాల మండలి సిఐఐ ప్రభుత్వానికి సూచించింది. పన్ను మినహాయింపులు ఎక్కువ కల్పించాలి. జిఎస్‌టి పరంగా కూడా సేంద్రియ ఇన్‌పుట్స్ పై రాయితీ ఉండాలని, పంటరక్షణ ఉత్పత్తులు, వ్యవసాయ యంత్రసామగ్రిపై సబ్సిడీలు పెంచాలని, మౌలికవనరుల సంబంధిత సామగ్రికి గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయాన్ని మరింత ప్రోత్సహించేందుకు వీలుగా వీటిని ఏర్పాటు చేయాలని సూచించింది. సిఐఐ తన సిఫారసుల్లో లావాదేవీల పన్నును మినహాయించాలని, ఫ్యూచర్స్ మార్కెట్ ట్రేడింగ్‌పై సిటిటిని రద్దుచేయాలని కోరింది. చక్కెర, సోయా నూనె, ఆర్‌బిడి పామ్ ఆయిల్, పత్తి విత్తన కేక్‌లు, గోరుచిక్కుడు వంటి వాటిపై సిటిటిని మినహాయించాలని కోరింది. దీనివల్ల రైతులకు వ్యయం పెరుగుతుందని సూచించింది. జిఎస్‌టి ఎరువులపై ఐదు శాతం ఉన్నప్పటికీ ముడివనరులు అమ్మోనియా, నాఫ్తా వంటి వాటిపై 18శాతం పన్నువిధించింది. దీనివల్ల ఎరువులరంగంలోనే భిన్న టాక్స్‌లు పడుతున్నాయి. అలాగే పంటరక్షణ ఉత్పత్తులు పై కూడా ప్రస్తుతం 18శాతం విధిస్తున్నారు. దీనివల్ల రైతులకు వ్యయం పెరుగుతున్నదని, ఐదుశాతానికి తగ్గించాలని సూచించింది. పంట రక్షణ మందులు, సేంద్రీయ ఉత్పత్తులపై పన్నులను కూడా ప్రస్తావించింది. బ్రాండెడ్‌లేని మందులపై పన్నులు లేకపోయినా బ్రాండెడ్ ఇన్‌పుట్స్ పై 12శాతం పన్ను విధిస్తున్నారు. వ్యవసాయ కార్యకలాపాలద్వారా వచ్చే ఆదాయాన్ని కార్పొరేట్‌ట్యాక్స్ చట్టం సెక్షన్ 10(1) కింద మినహాయింపు జరపాలి. ఆదాయపు పన్ను చట్టంలోకూడా మినహాయింపులు కల్పించాలని సూచించింది.విత్తన కంపెనీలు కార్యకలాపాలు కూడా రైతుల తరహాలోనే ఉంటాయని అంచనా వేస్తున్నందున వాటికి సైతం మినహాయింపు ఇవ్వాలని విత్తన కంపెనీల లాభాల్లో 90శాతానికి ఆదాయపు పన్ను మినహాయింపు కూడా ఉండాలని సూచించింది. ఇకవ్యవసాయ యంత్ర సామగ్రిపై జిఎస్‌టిని అమలుచేయడం వల్ల ఖర్చుపెరుగుతున్నది. వ్యాట్ 5-6శాతంగా ఉంది. తమిళనాడు వంటి రాష్ట్రాలె పూర్తిగా వ్యాట్‌ను మినహాయించాయి. ఇపుడు జిఎస్‌టి వాటిపై 12శాతంగా ఉంది. ఆధునిక వ్యవసాయ ఉత్పత్తులపై ఐదుశాతంగా జిఎస్‌టి ఉండాలని సూచించింది. ఇక పంట నూర్పిడి యంత్రాలపై 28శాతం నుంచి 18శాతానికి తీసుకురావాలని కోరింది. ఈ పన్నును మరింతగా ఐదుశాతానికి తెస్తే రైతులకు ఎంతో మేలు జరుగుతుందని వెల్లడించింది.

## కూతుర్ని కిడ్నాప్ చేస్తాం: కేజ్రీవాల్‌కు బెదిరింపు మెయిల్

**న్యూఢిల్లీ,జనవరి 14:** ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కూతురుకు సెక్యూరిటీని కల్పించారు. ఈ- మెయిల్ ద్వారా ఆమెను కిడ్నాప్ చేస్తామని బెదిరింపులు వచ్చాయి. దీంతో ఆమెకు భద్రతను పెంచారు.అరవింద్ కేజ్రీవాల్ కూతురును అపహరిస్తామని ఈ-మెయిల్ ద్వారా బెది రింపులు వచ్చాయని అధికారులు శనివారం తెలిపారు. జనవరి తొమ్మిదో తేదీన ముఖ్య మంత్రి కార్యాలయానికి వచ్చిన ఈ ఈ- మెయిల్ గురించి ఢిల్లీ పోలీస్ కమి షనర్ అమూల్యా పట్నాయక్‌కు సమాచారం ఇచ్చి నట్టు తెలిపారు.వెంటనే స్పందించిన అమూల్యా పట్నాయక్.. కేజ్రీవాల్ కూతురు రక్షణకు ప్రత్యేకంగా ఓ పోలీస్ అధికారిని నియమించారని చెప్పారు. ఈ- మెయిల్ ఎక్కడి నుంచి వచ్చిందో తెలుసు కోవాలని సైబర్ సెల్ పోలీసులను ఆదేశించినట్టు తెలిపారు.'మీ కూతురును కిడ్నాప్ చేస్తాం. ఆమెను కాపాడు కునేందుకు ఏం చేస్తావో చూస్తాం' అని ఆ బెదిరింపు ఈ మెయిల్‌లో ఉన్నట్టుగా అధికారులు తెలిపారు. దీనిపై సైబర్ సెల్ అధికారులు విచారణ జరుపు తున్నారు.కేజ్రీవాల్ సతీమణి సునిత,వీరికి ఇద్దరు పిల్లలు. హర్షిత కేజ్రీ వాల్ పెద్ద అమ్మాయి, పులకిత్ అబ్బాయి. సాధారణంగా కేజ్రీవాల్ కుటుంబ సభ్యులు రాజకీయాలకు, అన్నింటికి దూరంగా ఉంటారు. 2014లో హర్షిత కేజ్రీవాల్ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి) ఎంట్రెన్స్ టెస్ట్‌లో పాసైనప్పుడు ఆమె పేరు మీడియాలోకి వచ్చింది. ఇక్కడి నుంచి ఆమె ఇంజినీరింగ్ చేశారు.



## మమ్మల్ని ఓడించేవారు ఇంకా పుట్టలేదు: ఉద్ధవ్‌ఠాక్రే



**ముంబయి, జనవరి 14:** తమను ఓడించే వారు ఇప్పటివరకు ఎవరూ పుట్ట లేదని శివసేన అధినేత ఉద్ధవ్ ఠా క్రే వ్యాఖ్యానించారు. ఇటీవల భార తీయ జనతాపార్టీ జాతీయాధ్య క్షుడు అమిత్ షా ఓ సమావేశంలో మాట్లాడు తూ తమ కూటమిలో ఉండే మిత్ర పక్షాలను గెలిపిస్తామని, లేదంటే వచ్చే లోక్ సభ ఎన్నికల్లో తమ పాత మిత్ర పక్షాలను పూర్తిగా ఓడి పోయేలా చేస్తా మని అన్నారు. మహా రాష్ట్రలోని వర్లీలో నిర్వహించిన ఓ ర్యాలీలో ఉద్ధవ్ ఠాక్రే మాట్లాడుతూ 'మమ్మల్ని పూర్తిగా ఓడిపో యేలా చేస్తామని ఒకరు అన్నారు. మమ్మల్ని ఓడించే వారు ఎవరూ పుట్టలేదు. మా ప్రయాణంలో ఎన్నో గొప్ప విజయాలను అందుకున్నాం' అని అన్నారు. అగ్రవర్ణ పేదలకు విద్య, ఉద్యోగాల్లో 10 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై కూడా ఆయన విమర్శలు గుప్పించారు. 'ఆర్థికంగా వెనక బడిన వారికి మీరు నిజంగా సాయం చేయాలని భావిస్తే ఏడాదికి రూ.8 లక్షల లోపు ఆదాయం ఉన్నవారిని పన్నుల నుంచి ఎందుకు తప్పి ంచరు? ఒకవేళ కనీసం ఈ 10 శాతం రిజర్వేషన్లనైనా అమలు చేయక పోతే ఇది మరో జుమ్లా (తప్పుడు హామీ)గా మారి పోతుంది. మరోవైపు, మరాఠా రిజర్వేషన్ల అంశం ఇప్పటికీ కోర్టులోనే ఉంది. మరి దీనిగురించి ఏం చెబుతారు? ఓ వర్గానికి రిజర్వేషన్లు ఇచ్చామని చెప్పుకుంటున్నారు. మరి ఇతర వర్గాల పరిస్థితి ఏంటి?' అని ఉద్ధవ్‌ఠాక్రే విమర్శించారు. బిజె పిపై ప్రజలు విశ్వాసాన్ని కోల్పోతే, ఇక ఆ పార్టీని గద్దె దించుతారని విమ ర్శించారు. 2014లోఇచ్చి హామీలను బిజెపి నెరవేర్చలేదని ఆరోపించారు.


## మాయావతితో తేజస్వియాదవ్ భేటీ

**లక్నో, జనవరి 14:** లాలుప్రసాద్‌యాదవ్ కుమారుడు, రాష్ట్రీయ జనతాదల్ (ఆర్ జెడి) నాయకుడు తేజస్వీ బిఎస్‌పి అధ్యక్షురాలు, మాజీ ముఖ్యమంత్రి మాయావ తిని కలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్‌లో మాయ వతి పార్టీ బిజెపిని ఓడిస్తుందని తేజస్వీ పేర్కొన్నారు. మాయావతి గృహంలో తేజస్వీ భేటీ అయ్యారు. ఇటీవలనే మాయావతి, అఖిలేష్ యాదవ్‌లు ఏక మైన సంగతి తెలిసిందే. లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని



ఓడించడమే లక్ష్యంగా అఖిలేష్‌యాదవ్, మాయవతి మిత్ర పక్షంగా ఏకమ య్యారు. వీరికి ఇప్పుడు తేజస్వీ మద్దతు ఇవ్వనున్నారు. సోమవారం తేజస్వీ అఖిలేష్ యాదవ్‌తో కూడా భేటీ అయ్యారు. బీహార్‌లో జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో ఆర్‌జెడి చిన్న పార్టీలతో జతకట్టి పోటీ చేస్తుందని ఈ సందర్భం గా తేజస్వీ తెలిపారు. అనంతరం తేజస్వీ మీడియాతో మాట్లాడుతూ నేడు (జనవరి 15) మాయా వతి జన్మదిన సందర్భంగా ఆమెకు ముందుగా శుభాకాంక్షలను తెలిపేందుకు వచ్చానన్నారు. మాయ వతి తన పాలనలో ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టారని ఈ సంద ర్భంగా తేజస్వి మాయ వతిని పొగిడారు. ఉత్తరప్రదేశ్, బీహార్‌లలో బిజెపి ఏ స్థానంలో కూడా గెలవకుండా ప్రయత్నిస్తామని అన్నారు. లాలూ ప్రసాద్ ప్రస్తుతం జైల్లో ఉన్న విషయం తెలిసిందే. క్లిష్ట సమయంలో మాయావతి లాలుకుటుం బానికిఅండగా నిలబడ్డారని తేజస్వీ పేర్కొన్నారు.

## మైఖేల్ కుటుంబ సభ్యులతో మాట్లాడవచ్చు: సిబిఐ కోర్టు



**న్యూఢిల్లీ, జనవరి 14:** అగస్టా వెస్ట్‌ల్యాండ్ వివిపిఐ చాపర్ల కుంభకోణంలో మధ్యవర్తిగా వ్యవ హరించిన క్రిస్టిన్ మైఖల్ తన కుటుం బసభ్యులతో మా ట్లాడుకు నేందుకు సిబిఐ కోర్టు అనుమతిని చ్చింది. వారానికి 15 నిమిషాలు తన కుటుంబ సభ్యు లు, న్యాయ వాదులతో మైఖల్ మాట్లాడుకో వచ్చని న్యాయస్థానం తెలిపింది. అగస్టా వెస్ట్‌ల్యాండ్ వివిఐపి కుంభకోణంలో మధ్యవర్తిగా ఆరోపణలు ఎదుర్కొం టున్న మైఖల్‌కు ఢిల్లీ కోర్టు జ్యూడిషియల్ కస్టడీకి అప్ప గించింది. మైఖలను డిసెంబరు 4న దుబాయ్ నుంచి ప్రత్యేక విమానంలో భారత్‌కు తీసుకొచ్చారు. తొలుత కోర్టు మైఖల్‌ను సిబిఐ కస్టడికి పంపింది. అతడిని తీహార్ జైల్లో ఉంచి విచారణ జరిపారు. ఆ తర్వాత సిబిఐ నుంచి ఈడి తన అధీనంలోకి తీసుకొని విచారణ చేస్తోంది. అయితే కుటుంబ, స్నేహి తులు, తన తరపు న్యాయవాదులతో మాట్లాడేందుకు అంతర్జాతీయ కాల్స్ చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని మైఖల్ కోర్టు లో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై నేడు విచారణ చేపట్టిన న్యాయ స్థానం అందుకు అంగీకరించింది.

## ఇంటి నుంచి పారిపోయి థాయ్ లాండ్ చేరిన సౌదీ బిలియనీర్ కుమార్తె .. ఆశ్రయమిచ్చిన కెనడా!

**సౌదీ:** సౌదీ అరేబియాలో తన ఇంటి నుంచి పారిపోయి, ఆస్ట్రేలియాకు వెళ్లబోయి, మధ్యలో దాయ్ లాండ్‌లో చిక్కుకుపోయిన యువతి రహాఫ్ ముహమ్మద్ అల్ ఖునన్ (18) చివరికి కెనడాకు చేరుకుంది. సౌదీలో తన కుటుంబానికి చాలా పరపతి ఉందని, తిరిగి ఇంటికి వెళితే, తనను చంపేస్తారంటూ ఆమె సోషల్ మీడియాలో వాపోవడంతో, ఐరాస సహా ఎన్నో స్వచ్ఛంద సంస్థలు కదిలాయి. ఇంట్లో వేధింపులు తట్టుకోలేకపోతున్నానని అమె చెప్పగా, కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడ్ ఆశ్రయం ఇస్తామని వెల్లడించడంతో అమె కష్టాలు తొలగాయి. ఇటీవల ఆమె టోరంటోకు చేరుకోగా, స్వాగతం చెప్పేందుకు స్వయంగా వచి ్చన అ దేశ విదేశాంగ మంత్రి క్రిస్టియా ఫ్రీలాండ్, "ధైర్య వంతురాలైన కొత్త కెనడియన్‌కు స్వాగతం" అంటూ అమెను అహ్వాని టం చారు. అమె ఇప్పుడు కెనడియన్ల మధ్యే ఉండనున్నారని, కొత్త ఇంటికి వచ్చారని ఫ్రీలాండ్ అన్నారు. కాగా, తనకు ఆశ్రయం ఇచ్చే విషయంలో అస్ట్రే లియా అలస్యం చేయడం వల్లే తాను కెనడాను ఎంచుకున్నానని విమానంలో వస్తూ, అల్ ఖునన్ తన సోషల్ మీడియా ఖాతాలో వ్యాఖ్యానించారు.

# కేంద్ర దర్యాప్తు సంస్థల అధికారాలను పరిశీలిస్తాం

## ◆ ఆ సంస్థలు కంప్యూటర్లను పర్యవేక్షించడం కరెక్టేనా? ◆ కేంద్రానికి సుప్రీం నోటీసులు



**న్యూఢిల్లీ:** ఎవరి కంప్యూటర్‌నైనా లేదా సోషల్ మీడియానైనా పర్యవేక్షించి సమాచారం తీసుకోవచ్చని ఆ బాధ్యతను కేంద్ర సంస్థలకు అప్పగిస్తూ కంప్యూటర్లపై నిఘా పెట్టడానికి వీలుగా 10 దర్యాప్తు సంస్థలకు మరిన్ని అధికారాలు కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నిబంధనలపై సుప్రీం కోర్టు అడ్డుచెప్పింది.కంప్యూటర్ వ్యవస్థలోని డేటాను పరివీలించేందుకు వీలుగా కేంద్ర దర్యాప్తు సంస్థలకు మరిన్ని అధికారాలు కల్పిస్తూ కేంద్ర తీసుక్ను నిర్ణయాన్ని పరిశీలిస్తామని సోమవారం సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు పంపింది. ఒకరి వ్యక్తిగత విషయాలకు సంబంధించిన సమాచారాన్ని సోషల్ మీడియా ద్వారా కానీ ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలపై కానీ పర్యవేక్షించడం సరికాదని పేర్కొంటూ సుప్రీంకోర్టులో పలువురు పిటిషన్‌లు దాఖలు చేశారు. ప్రస్తుతానికి కేంద్రానికి నోటీసులు పంపిన కేంద్రం...కేసు విచారణ మరో ఆరువారాల పాటు వాయిదా వేసింది.ఏ సాధనాన్నయినా పరిశీలించొచ్చు.... స్మార్ట్‌ఫోన్ నుంచి డేటా నిల్వ చేసే ఏ సాధనాన్నయినా తమ అదీనంలోకి తీసుకుని పరిశీలించే అవకాశాన్ని కల్పించేలా కేంద్ర ప్రభుత్వం ఈ ఉత్తర్వులు జారీ చేసింది. దీని ప్రకారం...కంప్యూటర్ వ్యవస్థలోని ఎలాంటి డేటానైనా ఇంటర్‌సెప్ట్ చేసేందుకు, పర్యవేక్షించేందుకు డీక్రిప్ట్ చేసేందుకు సదరు కేంద్ర సంస్థలకు వీలు కలుగుతుంది నాడు ఈనిర్ణయంపై భగ్గుమన్న రాజ్యసభ.... ఏ కంప్యూటర్ అయినా, ఎలక్ట్రానిక్ పరికరం అయినా పర్యవేక్షించేందుకు పలు సంస్థలకు అప్పజెప్తూ డిసెంబర్ 20న కేంద్రం ఇచ్చిన ఆదేశాలపై రాజ్యసభ భగుమంది. ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో మండిపడ్డాయి. అయితే ఈ ఉత్తర్వులను ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ప్రభుత్వ చర్య వ్యక్తిగత గోపత్య హక్కును భంగం కలిగించడమేనని ఆరోపించాయి. ఒకరి వ్యక్తిగత విషయాలలోకి తొంగి చూసే అధికారం ఎవరికీ లేదని రాజ్యసభలో విపక్షాల మండిపడ్డాయి. ఐబి,సిబిఐ,ఆదాయపన్నుల శాఖతో పాటు ఇతర ఏజెన్సీలకు కూడా బాధ్యతలు అప్పజెప్పడాన్ని తప్పుబడుతూ విపక్షాలు పెద్దఎత్తున విమర్శలు గుప్పించాయి.ఇప్పటికే ఐటి చట్టం కింద ఏజెన్సీలకు అనుమతులు ఉన్నాయి. కాబట్టి కొత్తగా బాధ్యతలు అప్పజెప్పడం ఎందుకని విపక్షాలు ప్రశ్నించాయి. ఐటి చట్టంను కాదని ఏజెన్సీలు సొంతంగా కేంద్రం తీసుకొచ్చిన నిబంధనలను అమలు చేస్తే వ్యక్తిగత సమాచారంపై సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను ఉల్లంఘించినట్లు అవుతుందని విపక్షాలు పేర్కొన్నాయి. దీనిపై నాడు రాహుల్ గాంధీ కూడా తీవ్రంగా స్పందించారు. దేశాన్ని పోలీసుల దేశంగా మార్చేందుకు మోడీ ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. సమస్యలు వస్తే పోలీసులే పరిష్కారం చూపుతారంటే మీరెంత అభద్రతా భావం ఉన్న నియంతనో దేశ ప్రజలకు మరోసారి రుజువు అయ్యిందని రాహుల్ నాడు ట్విట్టర్‌లో పోస్టు చేశారు.
సుప్రీంకోర్టులో పలువురు పిటిషన్.... గతేడాది డిసెంబర్ 20న పది దర్యాప్తు సంస్థలకు కంప్యూటర్లపై నిఘాకు అనుమతిస్తూ కేంద్రహోంశాఖ ఉత్తర్వులు జారీచేయడాన్ని సవాల్ చేస్తూ న్యాయవాది శ్రేయా సింఘాల్,తృణమూల్ కాంగ్రెస్ ఎంఎల్‌ఏ మహువా మోయిత్రా సుప్రీంకోర్టు న్యాయవాది ఎమ్‌ఎల్ శర్మ మరికొంతమంది సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రభుత్వ ఆర్డర్ వ్యక్తిగత గోప్యత హక్కును భంగం కలిగించడమేనని, వెంటనే ఆ ఆర్డర్‌ని రద్దుచేయాలంటూ ఆ పిటిషన్‌లోతెలిపారు. ఈ పిటిషన్‌పై సోమవారం విచారణ జరిపిన సుప్రీంకోర్టు ఆరువారాల్లో దీనిపై తమ స్పందన తెలియజేయాలని కేంద్రాన్ని ఆదేశించింది

## ఎన్నికల రోజు మద్యంతో పాటు ధూమపానంపై నిషేధం




### ◆ ఎన్నికల సంఘం

**న్యూఢిల్లీ, జనవరి 14:** ఎన్నికలు జరుగుతున్నాయంటే మద్యం పై నిషేధం తెలిసిన విషయమే. పోలింగ్‌కు ముందు సాయం త్రం ఐదు గంటల నుంచి పోలింగ్ పూర్తయ్యే వరకు దీన్ని ఇప్పటి వరకు అమలు చేస్తున్నారు. అలాగే ఓట్ల లెక్కింపు రోజు మద్యం షాపుపై నిషేదం ఉంటుంది. తాజాగా కేంద్ర ఎన్నికల సంఘం భారత ఎన్నిక చరిత్రలోనే తొలిసారి సరికొత్త నిర్ణయం తీసుకుంది. అది ధూమపానంపై నిషేదం. ఎన్నికల రోజు మద్యం తో పాటు, సిగరెట్లు అమ్మే షాపులు కూడా మూసే యాల్సిందేనంటూ తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను డిసెంబరు చివరి వారంలో అన్ని రాష్ట్రాల,కేంద్రపాలిత ప్రాంతాలకు జారీ చేసింది. పొగాకు ఉత ్పత్తులపై నిషేదం విధించాలని ఢిల్లీ ఆరోగ్య శాఖ చేసిన ప్రతిపాధనకు కేంద్ర ఎన్నికల సంఘం పచ్చ జెండా ఊపింది. జిల్లా ఎన్నికల అధికారి, మేజిస్ట్రేట్‌గా వ్యవ హరించే కలెక్టర్లకు ఈ ఉత్త ర్వులు అందాయి. పోలింగ్ బూత్ వద్ద మద్యం, సిగరెట్ల పై నిషేధం అమల్లో ఉన్నట్లు తెలియజేసే బ్యానర్లు వేలాడదీ యాలని అ ఉత్త ర్వుల్లో పేర్కొంది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో పని చేసే టుబా కో కంట్రోల్ సెల్స్ బ్యానర్ల ఏర్పాటును పర్య వేక్షిస్తాయి. సిగరెట్లతోపాటు పొగాకు ఉత్పత్తులైన బీడి, గుట్కా, నమిలే పొగాకు తదితరాలపై కూడా నిషే దం ఉంటుంది. ప్రతి బూత్ ప్రిసైడింగ్ అధికారులు తమ పరిధిలోని మద్యం, సిగరెట్ అమ్మకాలు దుకాణాలు మూసివేసిందీ, లేనిదీ చెక్ చేసుకోవాలి. 019 లో జరిగే ఎన్నికల నుంచి ఈ విధానం అమల్లోకి వస్తుంది. పొగాకు ఉత్ప త్తుల వల్ల జరిగే నష్టంపై ప్రజల్లో కొంతైనా అవగాహన కలిగి కొందరైనా దూరమైన బాధితులకు మేలు జరుగుతుందన్న ఉద్దే శంతో ఈ నిర్ణయం అమల్లోకి తేవాలని భావించినట్లు ఎన్నికల సంఘం తన ఉత్తర్వుల్లో పేర్కొంది.


## అప్పుడే బిఎస్‌పి, ఎస్పీల మధ్య విభేదాలు!



**లక్నో, జనవరి 14:** రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కలిసి పోటీ చేస్తామని మాయావతి నేతృత్వంలోని బహుజన్ సమాజ్‌పార్టీ, అఖిలేష్ యాదవ్ ఆధ్వర్యంలోని సమాజ్ వాదీపార్టీ రెండు రోజుల క్రితం ప్రకటనచేసిన విషయం తెలిసిందే. అయితే, ఎస్పీ నుంచి ఓ నేత తీవ్ర అసంతృప్తి వ్యక్ ్తం చేస్తున్నారు. ఈ కూటమి కొనసాగాలంటే మాయావతి ముందు అఖిలేష్ ఎల్లప్పుడూ వినమ్రతతో ఉండాల్సిందేనని విమర్శించారు. ఈ కూటమిపై ఆమె ఆధిపత్యం చెలాయించడానికి ప్రయత్నిస్తారని వ్యాఖ్యానించారు. దీంతో అప్పుడే ఇరుపార్టీల మధ్య విభేదాలు ప్రారంభమయ్యాయని విమర్శలు వస్తున్నాయి. ఆ పార్టీ ఎమ్మెల్యే హరిఓం యాదవ్ మీడియాతో మాట్లాడుతూ ఫిరోజాబాద్‌లో ఈ కూటమి పనిచేయదని విమర్శించారు. 'మాయావతి ఏది చెప్పినా అందుకు మా పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ తల ఊపుతూ ఉన్నంతకాలమే ఈ కూటమి కొనసాగుతుంది. లేదంటే విడిపోతుంది' అని ఆయన వ్యాఖ్యానించారు. ఫిరోజాబాద్ లోక్‌సభ స్థానంలోనే ఆ ఎమ్మెల్యే ప్రాతినిధ్యం వహిస్తున్న సిర్సాగంజ్ అసెంబ్లీ నియోజక వర్గం ఉంది. నేతాజీ (యూపి మాజీ ముఖ్యమంత్రి ములాయంసింగ్ యాదవ్) వంటి నేత ఉన్న సమయంలోనే ఇటువంటి కూటమి కొనసాగలేదు. ఇక ఇప్పుడు ఎలా కొనసాగుతుంది? అని హరిఓం యాదవ్ ప్రశ్నించారు. కాగా, ఆ రాష్ట్రంలో మొత్తం 80 లోక్‌సభ స్థానాలుండగా ఎస్పీ, బిఎస్పీ చెరో 38 స్థానాల చొప్పున పోటీ చేయనున్నాయి. మిగతా స్థానాలను మిత్రపక్షాలకు కేటాయించనుంది. కేంద్ర రాజకీయాలను ప్రభావితం చేసే ఉత్తరప్రదేశ్‌లో అధిక స్థానాలను గెలుచుకోవడం కోసం భాజాపా, కాంగ్రెస్‌తో పాటు ఎస్పీ, బిఎస్పీ ప్రణాళికలు వేసుకుంటున్నాయి. కాగా, తన పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం మాయావతి మీడియా సమావేశం నిర్వహించి, తమ కూటమిపై మరిన్ని వివరాలను వెల్లడించనున్నారు.

## సజ్జన్‌కుమార్ పిటిషన్‌ను పరిశీలించండి
### సిబిఐని ఆదేశించిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, జనవరి 14:** సిక్కువ్యతిరేక అల్లర్లు 1984 నాటి కేసులో యావజ్జీవ కారాగార శిక్ష పడిన కాంగ్రెస్ మాజీ నాయకుడు సజ్జన్‌కుమార్ ఢిల్లీ హైకోర్టును సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో వేసిన పిటిషన్‌పై కోర్టు సోమవారం పరిశీలించింది. సజ్జన్‌కుమార్ కోర్టుకు చేసిఉకున్న విజ్ఞప్తితో పాటు అతని బెయిల్ పిటిషన్‌ను కేంద్ర విచారణ సంస్థ పరిశీలించి ఆరో వారాల్లో సమాధానమివ్వాలని ఉన్నత న్యాయస్థానం ఆ సంస్థను ఆదేశించింది. కుమార్ కోర్టు చేసుకున్న విజప్తిపై పరిశీలించి నిర్ధారించేందుకు ఒక నెల రోజుల సమయాన్ని కేటాయించింది. అంతకుముందే డిసెంబర్ 31న సజ్జన్‌కుమార్ కార్‌కార్‌డూమా కోర్టుకు హాజరయినాడు. 1984, నవంబర్ 1,2లలో గురుద్వారాలోని రాజ్‌నగర్ పార్ట్ -2 దహనంలో అయిదుగురు సిక్కులను చంపిన కేసుకు సంబంధించి సజ్జన్ కుమార్ దోషిగా నిరూపించబడ్డాడు. యాజవజ్జీవ శిక్షపడిన 73 ఏళ్ల సజ్జన్ కుమార్ మిగిలిన జీవితాన్ని జైలులో గడపాల్సి ఉంది. అదితి మార్గ్‌లోని మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ముందు హాజరయిన సజ్జన్‌కుమార్‌ను నిబంధనల ప్రకారం మండోలి జైలుకు పంపించారు. కుమార్‌ను కట్టుదిట్టమైన భద్రతతో తీహార్ జైలుకు తరలించిన ఎంఎంగార్గ్ ఆయన పిటిషన్‌ను తిరస్కరించినప్పటికీ ఆయనను ప్రత్యేక వాహనంలో తీసుకు వెళ్లారు. 1984 సిక్కువ్యతిరేక అల్లర్లలో అపరాధిగా కోర్టు నిర్ధా రించిన



సజ్జన్‌కుమార్ 30.4.2013లో విచారణలో నిర్ధోషిగా బయటపడ్డాడు. 17.12.2018లో ఢిల్లీ హైకోర్టు కుమార్‌ను దోషిగా కస్టడీలోకి తీసుకుని నిబంధనల ప్రకారం జైలు పంపించాలని ఆదేశించింది. దోషిగా నిరూపితమైనప్పటి నుండి భద్రత కారణాల వల్ల కుమార్‌ను ప్రత్యేక వాహనంలో కోర్టు నుండి జైలుకు, జైలు నుండి కోర్టుకు తరలించాల్సి వస్తున్నదని కోర్టు చెప్పింది.

## నేను సిఎం స్థానంలో ఉంటే..
### 24 గంటల్లో అన్నీ బయటపెడతా: డికె శివకుమార్

**బెంగళూరు, జనవరి 14:** కర్ణాటకలో జేడీఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు అపరేషన్ లోటస్ (కమలం)ను బీజెపి చేపట్టిందని కాంగ్రెస్ నేత, మంత్రి డికె శివకుమార్ తెలిపారు. ప్రభుత్వాన్ని కూల్చేందుకు బీజెపి కుట్రలకు తెగబడుతోందని మండిపడ్డారు. ముంబైలో ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన క్యాంపులో కర్ణాటక కాంగ్రెస్‌కు చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలు ఉన్నారని తెలిపారు. వారితో పలువురు బీజెపి నేతలు మంతనాలు చెప్పారు. ఎమ్మెల్యేలను కొనుగోలు చేసే పనిలో బీజెపి చాలా బిజీగా ఉందని శివకుమార్ దుయ్యబట్టారు. తమ ముగ్గురు ఎమ్మెల్యేలకు ఎంత మేర ఆఫర్ చేశారనే సమాచారం కూడా తమ వద్ద ఉందని చెప్పారు. ముఖ్యమంత్రి కుమారస్వామి బీజెపి పట్ల కొంత మేర సాను కూలంగా ఉన్నారని అయన సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే, సానుకూలత అంటే మరో విధం టగా అనుకోవద్దని బీజెపి గురించి అయన తెలిపిన విషయాలను కుమారస్వామి బయటకు వెల్లడించడం లేదని. ఈ కోణంలోనే తాను ఈ వ్యాఖ్యలు చేశానని చెప్పారు. బీజెపి చేస్తున్న కుట్రలను కు



మారస్వామి, సిద్దరామయ్యల దృష్టికి కూడా తాము తీసుకెళ్లామని తెలిపారు. వేచి చూసే ధోరణిని కుమారస్వామి అవలంభిస్తున్నారని శివ కూమార్ అన్నారు. ముఖ్యమంత్రి స్థానంలో తాను ఉండి ఉంటే 24 గంటల్లో బీజెపి కుట్రల న్నింటినీ 24 గంటల్లో బయటపెట్టేవాడినని తెలి పారు. సంక్రాంతి తర్వాత పరిస్తితుల్లో మార్పు వస్తుందని సీఎం చెబుతున్నారని ఏ మార్పు వస్తుందో చూడాలని అన్నారు.

# ప్రయాగ్‌రాజ్ కుంభమేళాలో భారీ అగ్నిప్రమాదం



**లక్నో జనవరి 14:** ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళా ఉత్స వాలు మంగళవారం ఘనంగా ప్రారంభం కానున్నాయి. అయితే కుంభమేళా ప్రారం భం కంటే ముందే ఓ అపశృతి చోటు చేసుకుంది. కుంభమేళా జరిగే ప్రదేశంలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. అయితే ఈ ప్రమాదం లో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. దిగంబర్ అఖాడా ప్రాంతంలో వంట గ్యాస్ సిలిండర్ పేలడంతో ఈ ప్రమాదం సంభవించినట్లు అధికారులు తెలిపారు. అయితే ఘటనకు సమీపంలో పెద్ద ఎత్తున టెంట్లు ఉన్నాయి. ఫైర్ సిబ్బంది అప్రమత్తతతో మంటలు వ్యాపించలేదు. శిబిరం పక్కనే నిలిపి ఉన్న కారు, అక్కడి టెంట్లు కొన్నింటికి మంటలు అంటుకోవడంతో కాలి పోయాయి. విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది రంగంలోకి వెం టనే వారు మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.పోలీసులు ఇచ్చిన సమా చారం ప్రకారం దిగంబర్ అకాడ శిబిరంలో గ్యాస్ సిలిండర్ లీకై పేలుడు సంభవించింది. పేలుడు కారణంగా యాత్రికులు భయాందోళనలకు గురై పరుగులు పెట్టారు. పరిస్థితి అదుపులోకి వచ్చిందని భయపడాల్సిన అవస రం లేదని ప్రశాంతంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. ఆ ప్రాంతం మొత్తాన్ని దట్టమైన పొగలు కమ్మేశాయి. ఎగిసి పడుతున్న మంటలను ఫైర్ సిబ్బంది అదుపులోకి తీసుకురావడంతో ఆ ప్రాంతమంతా కాలిపోయిన వస్తు వులు దర్శనమిచ్చాయి. ప్రాంతంలో దుర్వాసన కూడా వస్తున్నట్లు అధికా రులు తెలిపారు. అయితే అగ్ని ప్రమాదంలో తాత్కాలిక నిర్మాణాలు కూలి పోయాయి. ఇదిలా ఉంటే మంటల కారణంగా ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని ప్రయాగరాజ్ కుంభ మేల భద్రతా అధికారి నిర్ధారించారు.
ఆరేళ్లకోసారి కుంభమేళా.... కుంభమేళ ఉత్స వాలు జనవరి 15నుంచి అధికారికంగా ప్రారంభం కానున్నాయి. ప్రయాగ్‌రాజ్‌లో ప్రతి ఆరేళ్లకోసారి కుంభమేళా నిర్వహిస్తారు. ఈ కుంభమేళలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు దేశం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున భక్తులు అలహాబాదుకు తరలి వస్తారు. గంగా యమునా నదుల్లో పవిత్ర స్నానంను భక్తులు ఆచరిస్తారు. మొత్తం 3200 ఎకరాల్లో భక్తుల కోసం ఏర్పాట్లు చేశారు. భక్తులు ఆశ్రయం పొందేందుకు దాదాపు 20వేల శిబిరాలను ఏర్పాటు చేశారు. ఎవరికి ఎటు వంటి అసౌకర్యం కలగకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. మేళా సందర్భంగా ఇప్పటికే వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు, సాధువులు, విదేశాలకు చెందిన భక్తులు పెద్దఎత్తున ప్రయాగ్‌రాజ్ చేరుకున్నారు. భక్తులు స్నానమాచరించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు.

## ఠాక్రే కొడుకు వివాహం: మోడీకి అందని ఆహ్వానం!

**ముంబై, జనవరి 14:** మహారాష్ట్ర నవనిర్మాణ సేన (ఎంఎన్ఎస్) అధ్యక్షుడు రాజ్ ఠాక్రే ఇంట పెళ్లి సందడి మొదలైంది. ఈ నెలాఖరులో అయన కుమారుడి వివాహం జరగనుంది. ఈ శుభకార్యానికి కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ, భాజపా అగ్రనేత ఎల్‌కే అధ్వాని లాంటి ప్రముఖులు హాజరుకానున్నారు. ఇదిలా ఉండగా ప్రధానమంత్రి నరేంద్రమోడీకి ఇంకా వివాహ ఆహ్వానం అందకపోవడం గమనార్హం. కుమారుడి వివాహానికి ఆహ్వానించేందుకు రాజ్ ఠాక్రే గతవారం ఢిల్లీ వెళ్లాల్సి ఉండగా కొన్ని అనివార్య కారణాల వల్ల ఆయన అగిపోయారు. దీంతో తన అత్యంత సన్నిహితులైన హర్షల్ దేశ్ పాండే, మనోజ్ హాతేకు ఆహ్వాన బాధ్యతలు అప్పగించారు. గత వారం వీరిద్దరూ ఢిల్లీ వెళ్లి పలువురు రాజకీయ ప్రముఖులను ఆహ్వానించారు. కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ, కేంద్రమంత్రులు రాజ్‌నాథ్ సింగ్, సుష్మాస్వరాజ్,నితిన్‌గడ్కరీ, ప్రకాశ్ జావడేకర్,ధర్మేంద్ర ప్రధాన్, మేనకాగాంధీ, భాజపా అగ్రనేత ఎల్‌కే అధ్వాని తదితరులను ఆహ్వానించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీని ఆహ్వానించేందుకు హర్షల్, మనోజ్ ఆయన నివాసానికి వెళ్లగా రాహుల్ అందుబాటులో లేరు. అయితే అతిథుల జాబితాలో ప్రధాని మోడీ పేరు లేనట్లు తెలుస్తోంది. రాజ్‌ఠాక్రే కుమారుడి



వివాహానికి మోడీకి ఇంకా ఆహ్వానం అందలేదని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఆ మధ్యనే ఠాక్రే కూడా ఈ విషయంపై మీడియా ఎదుట ప్రస్తావిం చారు. కుమారుడి వివాహానికి ప్రధానిని ఆహ్వానిస్తారా అని అప్పట్లో మీడియా రాజ్‌ఠాక్రేను ప్రశ్నించగా.. 'పెళ్లి అనే బంధాన్ని మోడీ నమ్ము తారా?' అంటూ బదులిచ్చారు. దీంతో ప్రధాని మోడీని రాజ్‌ఠాక్రే అహ్వానిస్తారా లేదా అన్నదానిపై సంది గ్ధత నెలకొంది.ఠాక్రే కుమారుడు అమిత్ వివాహం జనవరి 27న లోవర్ పరేల్‌లోని సెయింట్ రెగిస్ హోటల్‌లో జరగనుంది. ప్రముఖ ఫిజీషియన్ డాక్టర్ సంజయ్ బోరుడే కుమార్తె మిథాలిని అమిత్ పెళ్లి చేసుకోనున్నారు.





# Career
## విద్య-ఉపాధి-వికాసం

# హాట్‌హాట్‌గా హోటల్ మేనేజ్‌మెంట్



గడియారంతో పాటు పరుగులు తీసే బిజీ జీవితాల్లో కాస్త రెండు రోజులు ఖాళీదొరికితే చాలు అలా బయటికి వెళ్లి రావాలనుకుంటారు. రోజువారి ఒత్తిడిని చిత్తు చేసే శక్తి పర్యట నకు ఉంది. కాస్త వీలు దొరికితేచాలు బ్యాగు సర్థుకుని అలా తిరిగి వద్దామని అందరూ అనుకుంటారు.అలా అనుకోవడం వల్లే టూరిజం దేశాల ఆర్థిక వ్యవస్థలను ప్రభావితం చేసేంతగా ఎదిగింది.ఎవర్‌గ్రీన్ కెరీర్. ప్రపంచం కుగ్రామంగా మారినవేళ ఆతిథ్యం అవకాశాలు పెరుగుతున్నాయి. ఏటేటా ప్రపంచ పర్యాటకం వేగంగా అభివృద్ధి చెందుతుంది.కొన్నిప్రాంతాల్లో ప్రజల జీవనాధారం పర్యాటకమే అంటే ఆశ్చర్యపోనక్కర్లేదు. రోజువిహారాలను వీలైనంత మనోహరంగా మారుస్తోంది. కొత్త కొత్త రుచులతో ఆహారాన్ని అందించే మళ్లీ మళ్లీ రమ్మని స్వాగతిస్తోంది. స్వదేశమైన విహారమైన విధినిర్వహణలో భాగమైనా అవసరాలకు అందుబాటులో ఉండి అన్ని వసతులతో అతిథులను ఆహ్వానించి ఆనందింపజేస్తున్నారు. ఈమర్యాద రామన్నలు వీరంతా హోటల్‌మేనేజ్‌మెంట్‌లోని వివిధ విభాగాల్లో శిక్షణ పొందిన నిపుణులు. మనదేశంలో ఐటి తర్వాత ఆతిథ్య రంగంలోనే ఎక్కువమంది ఉపాధి పొందుతున్నారు. ప్రపంచ ట్రావెల్ అండ్ టూరిజం కౌన్సిల్ ప్రకారం బిజినెస్ ట్రావెల్ డెస్టినేషన్‌లోభారత-18వ స్థా నంలో ఉంది. మరికొన్నేళ్లలో అయిదో స్థానానికి చేరుకుంటుందని అంచనా. దేశీయ సంస్థలు మన దేశంలో శాఖల సంఖ్యను పెంచుతున్నాయి. ఫాస్ట్‌ఫుడ్ చైన్‌లో కెఎఫ్‌సి, మెక్ డొనాల్స్, పిజా హట్, డోమినోస్.. సత్తా చాటుతున్నాయి. జొమాటో, స్విగ్గీ, ఫుడ్ పాండా.. తీరిక లేకుండా ఆహారాన్ని అందిస్తూనే ఉన్నాయి. దేశీయ విదేశీ పర్యాటకుల సంఖ్య రోజు రోజుకి పెరుగుతుండటంతో చెఫ్, వెయిటర్, సర్వర్, హౌస్ కీపింగ్, ఫ్రెంట్ ఆఫీస్‌ఫుడ్ అండ్ బేవరేజ్, గెస్ట్ రిలేషన్ ఎక్జిక్యూటివ్.. ఇలా ఎన్నో రకాల నిపుణుల అవసరం పెరుగుతోంది. అందుకే ఆతిథ్య రంగంలో వస్తున్న ఈ ఆవకాశాలను అందుకోవాలంటే కొన్ని రకాల కోర్సులు పూర్తిచేయాల్సి ఉంటుంది....

**చేరిక:** హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సులను జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో ప్రభుత్వ,ప్రైవేట్ వాద్యా సంస్థలు అందిస్తున్నాయి. ఇందుకోసం ప్రవేశ పరీక్షలను ఇర్వహిస్తున్నాయి. జాతీయ స్థాయిలో ఎన్‌సిహెచ్‌ఎం జెఇఇ ప్రధానమైన పరీక్ష దిని ప్రకటన వెలువడింది, ఆలాగ్ ఐటిసి, ఒబెరాయ్ గ్రూప్‌లు ప్రత్యేకంగా కోర్సులు నిర్వహించి ఉద్యోగాలు కల్పిస్తున్నాయి. వీటిలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహానిస్తున్నారు. కొన్ని రాష్ట్రాల్లో ఆతిథ్య కోర్సుల్లో ప్రవేశానికి రాష్ట్ర స్థాయి పరీక్ష రాయాలి. అయితే తెలుగు రాష్ట్రాల్లో చాలావరకు హోటల్ మేనేజ్‌లో సంస్థలు ఎలాంటి పరీక్ష లేకుండా నేరుగా కోర్సుల్లో చేరే ఇవకాశం కల్పిస్తున్నాయి. హోటల్ మేఎజ్‌మెంట్ సంస్థలు ఎలాంట పరీక్ష లేకుంగా నేరుగా కొర్సుల్లో చేరే ఆవకాశం కల్పిస్తున్నాయి. హోటల్ మేనేజ్‌మెంట్‌లో ఆప్లొమా, డిగ్రీ,పిజి,పిజి డిప్లొమా కోర్సులున్నాయి ఇంటర్ పూర్తిచేసుకున్నవారు డిప్లొమా, యూజి కోర్సులకు మూడేళ్లు డిప్లొమాలకు 18 నెలల కాలవ్యవధి ఉంటుంది.

### ఎన్‌సిహెచ్‌ఎం-జెఇఇ

నేషల్ కౌన్సిల్‌ఫర్ హోటల్ మేనేజ్‌మెంట్ అండ క్యాటరింగ టెక్నాలజి (ఎనసిహెచ్‌ఎంసిటి)కేంద్ర పర్యాటక మంత్రిత్వశాఖ ఆధ్యర్యంలో ఏర్పాటైంది. ఈ సంస్థ తరుపున హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సుల్లో ప్రవేశాలకు ఉమ్మడి పరీక్షను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఏ) నిర్వహిస్తోంది. దీని ద్వారా దేశవ్యాప్తంగా 63 హోటల్‌మేనేజ్‌మెంట సంస్థల్లో ప్రవేశం లభిస్తుంది.కొనొ ఫుడ్ క్రాఫ్ట్ ఇన్‌స్టిట్యూట్లలోకి ఈ స్కోర్‌తోనే ప్రవేశం కల్పిస్తున్నాయి. ఈ స్కోర్‌తో తెలుగు రాష్ట్రాల్లో పలు సంస్థలు నేరుగా ప్రవేశం కల్పిస్తున్నాయి. హైదరాబాద్(విద్యానగర్)లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల మేనేజ్‌మెంట కేంద్ర సంస్థ, ఇక్కడ బిఎస్‌సి హాస్పిటాలిటీ అండ్ హోటల్ ఆడ్మినిస్ట్రేషన్ (జనరిక్/ స్పెషలేజన్) పిజి డిప్లొమా ఇన్ ఆకామడేషన్ ఆపరేషన్ అండ మేఎజ్‌మెంట్, ఫుడ్ ప్రొక్షన్ అండ పాటిస్సరీ/ ఫుడ అండ బేవరేజెస్‌లో సర్టిఫికెట్ కోర్సులు ఉన్నాయి. రాష్ట్రస్తాయిలో స్టేట ఇన్‌స్టిట్యూట్ ఆప్ హోటల్ మేనేజ్‌మెంట్, తిరుపతి, డాక్టర్ వైఎన్‌ఆర్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటి మేనేజఖమెంట్, హైదరాబాద్, ప్రైవేటే మాజమాన్యంలో శ్రీశక్తి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్, హైదరాబాద్ (బేగంపేట) జెఇఇ స్కోర్ ప్రిమాణికంగా తీసుకుంటున్నాయి.

**వెబ్‌సైట్:** http://nchm.gov.in

### ఐటిసి హోటల్స్

కార్పొరేట్ హోటళ్లు కొన్ని ప్రత్యేకంగా హోటల్ మేనేజ్‌మెంట్ సంస్థలను నెలకొల్పాయి. ఐటిసి,ఒబెరాయ్ గ్రూప్‌లు యూజి, పిజి డిప్లొమా కోర్సులు ఉచితంగా అందిస్తున్నాయి. ప్రతినెలా స్టయిపెండ్ సైతం చెల్లిస్తున్నాయి. గుడ్‌గావ్లఓని ఐటిసి హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ ట్రెయినింగ్(హెచ్‌ఎంటి) ద్వారా వెల్ కం లీడ్, గ్రాడ్యుయేట్ హాస్పిటాలిలి, మేనేజ్‌మెంట ట్రెయినీ పేర్లతోకోర్సులు నిర్వహిస్తోంది. వెల్ కం లీడ , ఇది మూడేళ్ల డిగ్రీ కోర్సు. ఇంటర్ పూర్తిచేసినవారు అర్హులు, కోర్సులో చేరినవారు ఎలాంటి ఫీజుఆ చెల్తించనవసరం లేదు. స్టయిపెండ్ సైతం ఐటిసి గ్రాప్ చెల్లిస్తుంది. కోర్సు విజయవంతంగా పూర్తిచేసుకుంటే ఇత్నోద్వారా బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్ (టూరిజం స్టడీస్) డిగ్రీని అందుకోవచ్చు. తీంతోపాటు వెల్‌కం లీడ్ సర్టిఫికెట్, అనుభవం పత్రాన్ని ఐటిసి జారీ చేస్తుంది. ఈ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులను ఆహానిస్తున్నారు. గ్రాడ్యుయేట్ హాస్పటాలిటీ ప్రోగ్రాం: పూర్తి రెసిడెన్షియల్ విధానంలో ఐటిసి గ్రాడ్యు యేట్ హాస్పిటాలిటీ ప్రోగ్రాం (జహెచ్‌పి) అందిస్తోంది. ఉచితంగా అందించే ఈకోర్సు వ్యవధి రెండేళ్లు, గ్రాడ్యుయేట్లు దరఖాస్తు చేసుకోవచ్చు. మహిళలూ అర్హులే ఈ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. వివరాలుకు **వెబ్‌సైట్:** https://www.itchotwls.in/hmi/programmes/welcomlead.html....... లింక్‌లో అభిస్తాయి.

మేనేజ్‌మెంట్ ట్రెయినీ ప్రోగ్రాం: హోటల్ మేనేజ్‌మెంట్ గ్రాడ్యుయేట్లకు ఈ సంస్థ పలు విభాగాల్లో (కిచెన్,హౌస్ కిపింగ , సేల్స్ అండ మార్కెటింగ , రెవెన్యూ, ఫైనాన్స్, హెచ్‌ఆర్, ఇంజినీరింగ్) మేనేజ్‌మెంట్ ట్రెయినీ ప్రోగ్రామ్లుఉ అందిస్తోంది. దీనికి హోటల్ మేనేజ్‌మెంట్ బ్యాచిలర్ డిగ్రీలో కనీసం 65 శాతం మార్కులు తప్పనిసరి.



### సంస్థలు, పరీక్షల వివరాలు:

ఇన్‌స్టిట్యూల్ ఆప్ హోటల్ మేనేజ్‌మెంట్(ఐహెచ్‌ఎం), ఔరంగాబాద్ ఆనర్స్ విధానంలో నాలుగేళ్ల బిఎ-హోటల్ మేనేజ్‌మెంట్/ కలినరీ ఆర్ట్స్ కోర్సులు అందిస్తోంది. ఈ సంస్థ హడర్స్ ఫీల్డ్ యూనివర్సిటీ, యూకేతో ఒప్పందం కుదుర్చుకుంది.ఆభ్యర్థులు ఇండియా/ యూకే కోర్సులు ఎంచుకోవచ్చు, భారత్‌లో అందించే కోర్సులను ఎంచుకుంటే నాలుగేళ్లకు రూ.18 లక్షలు వరకు ఖర్చవుతుంది. ఇకొలే హోటలైర్, పుణేలో అంతర్జాతీయ స్తాయిలో హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సులు అందిస్తున్నారు. ఇక్కడ నాలుగేళ్ల హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ ప్రోగ్రాం, ఏడాది వ్యవధితో అడ్వాన్స్‌డ్ కలినరీ ప్రొగ్రామ్ అందుబాటులో ఉన్నాయి. ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ సంస్థకు దేశవ్యాప్తంగా హైదరాబాద్‌తోపాటు 8 క్యాంపస్‌లున్నాయి. వీటిలో ప్రవేశానికి ఐఐహెచ్‌ఎం ఎలక్ట్రానిక్ కామన్ హాస్పిటాలిటీ ఆడ్మిషన్ టెస్టు(ఇచాట్) రాయాలి. యూజి స్థాయి కోర్సులు అందుబాటులో ఉన్నాయి. ఆల్ ఇండియా మేనేజ్‌మెంట్ అసోసియుషన్ బిహెచ్‌ఎంలో అండర్ గ్రాడ్యుయుట్ ఆప్టిట్యూడ టెస్టు (యూగాట్) నిర్వహిస్తోంది, దీనిద్వారా వైఎస్‌ఆర్ నిథమ్ ఎస్‌ఆర్‌ఎంతో పాటు మరికొన్ని సంస్థల్లో ప్రవేశం లభిస్తుంది. ఇతర సమాచారం కోసం wwweenaduprati-bha.net. చూడవచ్చు .

ఉద్యోగావకాశాలు బిఎస్‌సి హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సు చదివినవారిని మేనేజ్‌మెంట్ ట్రెయిని లేదా ఎగ్జిక్యూటివ్ హోదాతో విధుల్లోకి తీసుకుంటారు. హోటళ్లు, రెస్టారెంట్లే, ఫాస్ట్‌ఫుడ్ అవుట్‌లెట్లు రిసార్టులు, రైల్వే, డిఫెన్స్, ఎయిర్ లైన్స్, క్రూయిజ్ ట్రైన్స్, స్టేట్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్లు, బహుళ జాతి కంపెనీలు.. ఇలా ప్రతిచోటా ఉద్యోగాలు లభిస్తాయి. సొంతంగా ఫుడ్ కోర్టులు ప్రారంభించవచ్చు. పిజితో ఉన్నత ఆవకాశాలు సొంతం చేసుకోవచ్చు, నేషనల్ హాస్పిటాలిటీ టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్టులో అర్హత సాధిస్తే బోధన రంగంలో ఆకర్షణీయ వేతనాలు అందుతాయి. ప్రముఖ సంస్థల్లో ఆతిథ్యంలో బిఎస్సీ కోర్సు పూర్తిచేసుకున్నవారు ప్రారంభంలోనే నెలకు రూ. 20,000-25,000 వేతనం పొందవచ్చు. అయిదేళ్ల అనుభవంతో జీతం రూ.యాభైవేల వరుకు చేరుతుంది.

# కరెంట్ అఫైర్స్‌పై దృష్టి సారించండి

ఈ మధ్య కాలంలో పోటీ పరీక్షల్లో ప్రస్తుత పరిస్థితులపై ఎక్కువగా ప్రశ్నలు అడగడం మనం చూస్తున్నాం. వీటిని అడిగే విధానంలో కూడా మార్పు కనిపిస్తుంది. విషయంపై పూర్తి అవగాహన లేకపోతే జవాబును గుర్తించడం కష్టతరంగా మారింది. అభ్యర్థులు కరెంట్ అఫైర్స్ చివరగా చూసుకోవచ్చు నే నిర్లక్ష్య ధోరణిలో ఉంటే దానిని మార్చుకోండి. లేదంటే దానకి మీరు చాలా ఇబ్బంది పడవలసి ఉంటుంది. కరెంట్ అఫైర్స్ అన్న కంటెంట్ పెద్దదైనప్పటికీ దానిని చదివేటప్పుడు అను సంధానం చేసుకుంటూ, విశ్లేషణా త్మకంగా చదువితే బాగుంటుంది. ప్రతీ పోటీ పరీక్షలో కరెంట్ అఫైర్స్ అన్నవి తప్పని సరనే చెప్పాలి. ఇందులో జాతీయ, అంతర్జాతీయ, ప్రాంతీ య అనే మూడు విభాగాలుగా ఉంటాయి. మనం రోజూ వింటున్నవే కరెంట్ అఫైర్స్. ఇందులో మనం రోజు విన్నవి, చూసినవి ప్రాంతీయ, జాతీయ స్థాయిలో ఉంటాయి. కాని అంతర్జాతీయ స్థాయిలోని ముఖ్యమైన సంఘటనలను కొంచెం నిశితంగానే అధ్యయనం చేయాలి. ఎందుకంటే వీటిపై లోతుగా ప్రశ్నలడిగే అవకాశం ఉంటుంది. వీటిపై పట్టు సాధించా లంటే వీటిని పూర్తిగా అధ్యయనం చేయాల్సి ఉంటుంది. కరెంట్ అఫైర్స్‌లో దేశ, విదేశాల మధ్య జరిగిన సదస్సులు, ఒప్పందాలు లేదా ముఖ్యమైన సంఘటనలను పూర్తిగా అధ్యయనం చేయాలి. దీనికి సన్నద్ధమవుతున్న సమయంలో సొంతంగా నోట్స్ తయారు చేసుకోవడం చాలా మం చిది. దీనికోసం రోజూ పేపరు చదువుతూ చదివిన వాటిని వెంటనే నోట్స్ లో నమోదు చేసుకుంటూ ఉండాలి. ఇలా చేస్తే ప్రిపరేషన్ సజావుగా, సులువుగా సాగుతుంది. దీనివల్ల సమయం కూడా ఆదా అవుతుందనే చెప్పాలి. ఇలా ప్రిపేర్ చేసుకున్న నోట్స్‌ను ఒకసారి చూసుకుంటే సరిపోతుంది. దీనితోపాటు శాస్త్ర సాంకేతిక రంగాలు, ఆర్థికరంగం, దేశరాజ కీయ వ్యవస్థ, విపత్తు నిర్వహణ, పర్యావరణ అంశాలు తెలుగు రాష్ట్రాలకు సంబంధించినంత వరకు విభజనకు పూర్వ పరిస్థితులు, తరువాత పరిస్థితులపై కూడా అవగాహన కలిగి ఉండాలి. ఇవే కాకుండా ఆర్థిక రంగం, సైన్స్ అండ్ టెక్నాలజీ, అవార్డులు, క్రీడలు వార్తల్లో వ్యక్తులు, మరణాలు, నియామకాలు,కమిటీలు , గ్రంథాలు, రచయితలు, సదస్సులు సమావేశాలు నివేదికలు, సర్వేలు, దినోత్సవాలు వంటి వాటిపై కూడా శ్రద్ధ వహించాలి. ఇంతకు ముందు ప్రశ్నలు లోతుగా కాకుండా దానిపై ప్రాథమిక పరిజ్ఞానం పరీక్షించేవిగా మాత్రమే ఉండేవి, నేడు వాటి సరళి మారిందనే చెప్పాలి. ఎందుకంటే విషయంపై పూర్తిగా అవగాహన లేకపోతె సమాధానాలను గుర్తించే విధంగా నేటి ప్రశ్నలు ఉండటం లేదు. గతంలో పరీక్షకు ముందు నెల వదిలిపెట్టి ప్రశ్నలు అడిగేవారు. పోటీ పెరుగుతున్న నేపథ్యంలో పరీక్షకు ఒక వారం, పదిరోజుల ముందు జరిగిన సంఘటనల పై కూడా ప్రశ్నలు అడుగుతున్నారు.



# సున్నితభావాలు పెంపొందించుకోండి



మనుషుల పట్ల, చుట్టూ ఉన్న సమాజంపట్ల, సున్నితమైన భావాలు పెంపొందించుకోవటం వల్ల ప్రే, ఆత్మీయత, అభిమానం, సౌహార్థత, స్నేహభావం లాంటివి అభివృద్ధి చెందుతాయి. అదే చుట్టూ ఉన్న సమాజం మీద, మనుషుల మీద పగబట్టిన వాడు ఎప్పటికైనా ఉన్మాదిగా మారతాడు. మానవజన్మ ఎత్తినందుకు తోటి వారికి, ఇతరులకు ఎంతోకొంత సహాయపడాలి. అలాంటి సున్నితభావాలే మనలను విజయానికి చేరువగా తీసుకెళ్తాయి.కాబట్టి సన్నిత భావాలు పెంపొందించుకోవాలంటే ముందుగా చిన్నప్పట్నుంచి సజ్జనులతో స్నేహం చేయాలి. మంచి మంచి పుస్తకాల చదవాలి. దుర్జనులు మీకు ఎదురుపడితే వారి అభిప్రాయాల ప్రభావం మన మీద పడకుండా అక్కడి నుండి తప్పించుకోవడం ఉత్తమం. అంతేకాక ఇతరులలో చెడు ఉన్నా, దానిని పట్టించుకోకుండా మనకు తోచిన సహాయం చేయాలి. చేసిన సహాయం ఎప్పటికీ వృథా కాదు. అది మనకు ఏ నాటికన్నా ప్రతిఫలాన్ని తెస్తుంది. మన మంచితనమే మనకు శ్రీరామరక్ష అన్నట్లుగా శత్రువులు సైతం మనకు చేతులెత్తి నమస్కరిస్తారు. మనం పనిచేసే చోటగాని, నేర్చుకునే చోట గాని మనకంటూ ఒక ప్రత్యేకతను ఏర్పరచుకోవాలి. దీనికిగానే ఇతరులపై ప్రేమ, అభిమానం, లాంటి భావాలు చూపించకపోయినా ఫరవాలేదు. కాని ఇతరులకు హానిచేయాలనే ఆలోచన మాత్రం రాకూడదు.

# వరంగల్ నిట్‌లో జెఆర్‌ఎఫ్

వరంగల్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెకా న్లజీ(నిట్)లో జెఆర్‌ఎఫ్ భర్తీకి ప్రకటన విడుదలైంది.**పోస్టు** : జూనియర్ రిసెర్చ్‌ఫెలో (జెఆర్‌ఎఫ్) **అర్హత**: కనీసం 60% మార్కులతో బిఇ/ ఎలక్ట్రికల్ బిటెక్ లేదా పవర్ ఎలక్ట్రానిక్స్, పవర్ ఎలక్ట్రానిక్స్ డివైజెస్, పవర్ ఎలక్ట్రానిక్స్ అండ్ పవర్ సిస్టమ్స్‌లో ఎంటెక్ తోపాటు గేట్/ గేట్ స్కోర్‌తో ఎంటెక్ చేసినవారు అర్హులు. **కాలవ్యవధి**: సంవత్సరంన్నర, మరో ఆరునెలలు పొడిగించే అవకాశం ఉంది. **గమనిక**: ఎంపికైన అభ్యర్థి నిట్ వరంగల్‌లో పిహెచ్‌డికి రిజిస్ట్రర్ చేసుకోవడానికి అర్హులు. **దరఖాస్తు విధానం**: ఆన్‌లైన్‌లోనే **దరఖాస్తు ఆఖరుతేదీ**: ఫిబ్రవరి 8. **వెబ్‌సైట్** : www.n-tw.ac.-n




# సమస్యల పరిష్కారానికి భిన్నకోణాలు

మన భౌతిక శక్తి ఒక క్రమం ప్రకారం రోజులో కొన్ని గంటలపాటు ఉచ్ఛ స్థితిలో మళ్లీ తగ్గుతూ వస్తుంది. సామాన్యంగా రాత్రి 2, 3 గంటల ప్రాంతంలో భౌతిక శక్తి అత్యధిక అల్ప స్థాయిలో ఉంటుంది. అప్పటినుండి క్రమ క్రమంగా వృద్ధి చెంది మధ్యాహ్నపు భోజన సమయానికి ఉచ్ఛ స్థితిని చేరుకుంటుంది. అప్పటినుండి క్రమక్రమంగా తగ్గుతూ రాత్రి నిద్ర పోయే సమయానికి తక్కువ స్థాయిని చేరుకుంటుంది. అందువల్ల ఉదయం కార్యాలయానికి వెళ్లేటప్పటికి శక్తి ఊర్థ్వ దశలో ఉంటుంది. కార్యాలయాలకు చేరుకోగానే అత్యధిక ప్రాధాన్యంగల కష్టమయిన పనులను చేపడితే కాలాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు. తేలిక పనులను మధ్యాహ్నానికి వాయిదా వేయాలి. కానీ చాలా మంది ఆఫీసు చేరుకునేటప్పటికే అలసిపోతారు. విశ్రాంతి తీసుకోవాలనిపిస్తుంది. అందువల్ల తేలిక పనులను చేపట్టాలనే వాంఛ కలుగుతుంది. కొంత మంది వార్తా పత్రికలను చదువుతూ, ఉత్తరాలను చూస్తూ, ఉత్తరాలను రాస్తూ కాలాన్ని గడిపేస్తారు. ఈలోపు అల్పాహారం తినాలనే వాంఛ కలుగుతుంది. స్నేహితులతో కాలాన్ని వృధా చేస్తారు. తిరిగివచ్చి అవసరమయిన పనులను చేసేలోపు భోజనం వేళ అవుతుంది. భోజన విరామం తరువాత భుక్తాయాసం వలన విశ్రాంతి తీసుకోవాలనే భావం కలుగుతుంది. అటుపిమ్మట టీ తీసుకోవాలనే అభిప్రాయం కలుగుతుంది. టీ సేవించిన తరువాత దీర్ఘంగా ఆలోచించే ఓపిక ఉండదు. ఏవో కొన్ని చిన్న పనులు చేసి సరిపోట్టుకోవాలనిపిస్తుంది. అప్పుడు ప్రాముఖ్యంగల పనులను గురించి జ్ఞాపకం వస్తే వాటిని వాయిదా వేస్తారు. ఈ విధంగా తెలియకుండానే ఒకరోజు గడిచిపోతుంది. ఒక రోజయితే ఫరవాలేదు. రోజూ ఇలాగే ప్రాముఖ్యంగల పనులను వాయిదా వేస్తూ కాలాన్ని వృధా చేస్తే సంస్థలు నష్టపోతాయి.

ఉదయం కార్యాలయం చేరుకోగానే ప్రాముఖ్యంగల, అత్యంత విలువనిచ్చే పనిని చేపట్టాలి. ఆ పని చెయ్యటం కష్టమనిపిస్తుంది. సమస్యను భిన్న కోణాల నుండి పరిశీలించటానికి ఎన్నో అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. అవసరమైన సమాచారాన్ని సేకరించాలి. ప్రతి నిర్ణయంలోను కొన్ని లాభాలు, కొన్ని



నష్టాలు మిళితమై ఉంటాయి. తాము తీసుకొన్న నిర్ణయాలను కొందరు ప్రశంసిస్తే మరికొందరు విమర్శిస్తారు. ప్రశంసలకు, విమర్శలకు అతీతంగా ఆలోచించి లాభ, నష్టాలను వాస్తవాలను దగ్గరగా బేరీజు వేసుకొని బాధ్యతాయుతమైన నిర్ణయాలు చేయవలసి ఉంటుంది. సహజంగా 'ఈ పనిని వాయిదా వేస్తే బాగుంటుంది' అనే భావం కలుగుతుంది. కొంత మందికి ఇంటి దగ్గర తీరుబడిగా నిర్ణ యం తీసుకోవచ్చనే అభిప్రాయం కలుగుతుంది. అందువల్ల ఆఫీసు కాగితాలను ఇంటికి తీసుకు వెళ్లే అలవాటు కొంత మందికి ఉంటుంది. ఇంటికి వెళ్లేటప్పటికి అలసిపోయి వుంటారు. కీలక నిర్ణయాలను తీసుకొనే ఓపిక వుండదు. ఆఫీసులో ఎదురయ్యే అనిశ్చిత భావాలే ఇంట్లో నూ ఆలోచనలుగా వస్తాయి. మళ్లీ వాయిదా వేయాలనే అభిప్రాయం కలుగుతుంది. ముఖ్యమైన పనిని వాయిదా వేస్తున్నామనే అపరాధ భావంతో సుఖ సంతోషాలను దూరం చేసుకొంటారు. దోష మనస్తత్వంతో కుటుంబ సభ్యులతో సహజంగా వ్యవహరించలేకపోతారు. మనసు విప్పి అరమరికలు లేకుండా సమయస్ఫూర్తితో స్పందించలేకపోతారు. తలపై మోయలేని భారం వున్నట్లుగా ఊహించుకొని విసుగుతో స్పందిస్తూ ఉంటారు. పర్యవసానంగా కుటుంబ సభ్యుల సుఖ సంతోషాలను కూడా విచ్ఛిన్నం చేస్తారు. అపరాధ భావంతో మానసిక వ్యథను అనుభవిస్తూ సరిగ్గా నిద్రపోలేరు. నిద్ర పట్టకపోవటం మూలంగా అలసట తీరదు. మరునాడు బద్ధకం వలన పనిని వాయిదా వేయాలనిపిస్తుంది. ముఖ్యమైన పనిని వాయిదా వేస్తున్నామనే భావం భద్రతారాహిత్యం పరిస్థితిని కలుగజేస్తుంది. నిద్ర పోతున్నప్పుడు భయానక దృశ్యాలున్న కలలు వస్తాయి. ప్రమాదం పొంచి వున్నదనే భావంతో అతిగా చలిస్తారు. పై అధికారులు తమ వద్ద చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యను గురించి తరచూ ఒత్తిడి చేస్తారు. ఒక్కవైపు అపరాధ భావం, ఇంకొకవైపు అధికారుల సతాయింపు మానసిక సుస్థిరతను విచ్ఛిన్నతం చేస్తాయి. పర్యవసానంగా కాలాన్నిసద్వినియోగం చేసుకోలేకపోతారు. అప్పుడు యాంత్రికంగా మొక్కుబడి చెల్లించటానికి ఏదో ఒక నిర్ణయం తీసుకొంటారు. అలాంటి నిర్ణయం లోపభూయిష్టమై ఉంటుంది. దానిని అందరూ విమర్శిస్తారు.

---

**పాఠకులకుసూచన :**

ఈ శీర్షికపై మీ అభిప్రాయాలను, సూచనలను తెలియజేయవలసిందిగా కోరుతున్నాం.వివిధ స్థాయిల్లోని కోర్సులు, వృత్తి విద్యలు, ఆయా రంగాలలోని ఉపాధి అవకాశాలు, విద్యార్థుల అధ్యయన ప్రణాళికలు, కొత్త విద్యావిధానాలు, దేశ విదేశాల్లో అందుబాటులో ఉన్న ఉపాధిఅవకాశాలు, వ్యక్తిత్వ వికాసం, సంబంధిత అంశాలపై రచనలు 'కెరీర్' శీర్షికకు పంపండి.

చిరునామా: ఎడిటర్, వార్త దినపత్రిక
396, లోయర్ ట్యాంక్‌బండ్
హైదరాబాద్-500080.
Email:
vaarthacareer@gmail.co

# బరితెగిస్తున్న అధికారపార్టీ నాయకులు



డ్రెడ్జర్లతోఇసుక తవ్వకం

**వెలగపూడి సచివాలయం జనవరి 14, ప్రభాతవార్త :** పార్టీ మాది, అధికారంమాది, ఇసుక మాది.. అంటూ రాజధానిలో అధికారపార్టీ నాయకులు బరితెగిస్తున్నారు. నియోజకవర్గ, జిల్లాలోని ముఖ్యనేతల అండతో దోపిడికి తెగబడుతున్నారు. ఉచిత ఇసుక ముసుగులో లారీలు, ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తూ ఇష్టారాజ్యాంగా వ్యవహారిస్తున్నారు. అందిన కాడికి దోచుకొని లక్షలాది రూపాయలు గడిస్తున్నారు. ఈ దందా అంతా ఎక్కడో కాదు...సీఎం నివాసానికి ఆనుకొని ఉన్న కరకట్ట పొడవునా సాగుతోంది. పేదవాడికి ఉచిత ఇసుక అందించేందుకు రాష్ట్రప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇసుకపై అక్రమ దందా చేస్తే ఏపార్టీకి చెందిన వారినైనా వదిలి పెట్టం. ఇసుక విధానం సక్రమంగా అమలు చేయడానికి డివిజన్, జిల్లాస్థాయిల్లో టాస్క్‌ఫోర్స్ అమలు చేస్తున్నాయని సాక్షాత్తు సీఎం చంద్రబాబు నాయుడు చేసిన ప్రకటనలు మాటలకే పరిమితం తప్పా అమలు కావడం లేదు.

◆ **మామూళ్ళమత్తులో అధికారులు:** గతంలో ప్రొక్లెయిన్ల ద్వారా కృష్ణానదిలో ఇసుకను తవ్వేవారు. ఇప్పుడు ఏకంగా డ్రెడ్జర్ల ద్వారా 10నుంచి 20అడుగులు లోతులో గోతులు తీసి తోడేస్తున్నారు. వాటిల్లో సందర్శకులు, పవడలు బోల్తాపడి పదుల సంఖ్యలో ప్రాణాలుగాల్లో కలసిపోయాయి. మూడు నెలల కిందట జరిగిన ఫెర్రీఘాట్ ప్రమాదంలో 24మంది జలసమాధి అయ్యారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్నా ఇసుక తవ్వకాలను నియంత్రించడంలో జిల్లా మైన్స్, విజిలెన్స్, రెవెన్యూ, పోలీస్ అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టనట్లు ఉన్నారంటే మామూళ్ళమత్తులో ఉన్నారేమోనని ఆరోపణలు వెలువడుతున్నాయి. పర్యావరణం సైతం దెబ్బతిన్న అక్రమార్కులు నిబంధనలు మాత్రం పట్టించుకోవడం లేదు. పగలు, రాత్రి తేడా లేకుండా నదికి నిలువునా గుండెకోత పెడుతున్నారు. ఇష్టారీతిగా వాల్టాచట్టాన్ని అతిక్రమిస్తూ టిడిపి నేతలే ఈ దందాను కొనసాగించడం చర్చనీయాంశంగా మారింది.

◆ **అక్రమంగా డంపింగ్:** ఇసుక రవాణా కోసం ప్రభుత్వం ర్యాంపు మంజూరు చేయకపోయినా అధికార పార్టీకి చెందిన నేతలు స్థానిక నియోజకవర్గ, జిల్లా నాయకుల అండతో ఉచిత ముసుగులో దందాను నిర్వహిస్తున్నారు. తుళ్ళూరు మండల పరిధిలో కొత్తగా ఉద్దండ్రాయునిపాలెం ఇసుకరేవును స్థానిక నేత నడుపుతున్నట్లు గుసగుసలాడుకుం టున్నారు. ఇదే కాదు అన్ని ఇసుక రీచ్‌లను పంచుకొని టిడిపి నాయకులు, కార్యకర్తలు చెలరేగిపోతున్నారు. నది గర్భాన్ని ధ్వంసం చేసి ఇష్టారాజ్యంగా ఇసుక తవ్వకాలు చేస్తూ అక్రమార్జన ద్వారా లక్షలాది రూపాయలు సంపాదిస్తున్నారు.

**--నిత్యం లారీలో రవాణా:** ఉచితం ముసుగులో నిత్యం అక్రమ రవాణా జరుగుతూనే ఉంది. రెవెన్యూ, మైన్స్, పోలీస్ అధికారుల అటువైపు చూడడమే లేదు. ఇదే అదనుగా కొందరు టిడిపి కార్యకర్తలు ట్రాక్టర్ల ద్వారా ఇసుకను పగలంతా రవాణా చేస్తూ రాత్రి సమయాల్లో లారీలకు ఎగుమతులు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇతర జిల్లాల్లో ఇసుకకు మంచి డిమాండ్ ఉన్నందున లారీ రూ. 20వేల నుంచి రూ. 30వేల వరకు అమ్మకాలు జరుపుతున్నారు. ఈ అక్రమ రవాణా గురించి రెవెన్యూ అధికారులకు తెలిసినా అధికారపార్టీనేతల ఒత్తిడితో పట్టించుకోవడం లేదనే విమర్శలు కూడా వెల్లువెత్తుతున్నాయి.

◆ **రాజధాని పేరుతో రోజుకు రూ.30లక్షల పైనే వ్యాపారం:** రాజధాని కరకట్టకు ఆనుకొని ఉన్న గ్రామాల్లో వందల సంఖ్యలో లారీలు అక్రమంగా ఇసుకను తరలిస్తుంటాయి. రాజధాని నిర్మాణాల ముసుగులో వందలాది ఇసుక లారీలను పగలూ, రాత్రి తేడా లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారు. మొత్తంమీద రోజుకు రూ. 30లక్షల పైనే వ్యాపారం జరుగుతోంది. దీనికి తోడు అధికలోడుతో వాహనాలను కోట్లాది రూపాయలు విలువ చేసే రహదారులపై తిప్పడంతో రోడ్లు గుల్లవుతున్నాయి.

# హైకోర్టు 'స్టే'తో అహుడా ఇళ్లకు బ్రేక్!



పట్టాలు ఇవ్వాలని అనుకున్న భూమిలో మొక్కలు వెలిసిన దృశ్యం

**గోరంట్ల, జనవరి 14, ప్రభాతవార్త:** అహుడా పరిధిలో అన్‌లిమిటెడ్ అర్హులందరు ఎన్‌టిఆర్ గృహాలకు దరఖాస్తులు చేసుకోవచ్చని అడిగిన వారందరికి అందమైన విలాసవంతమైన ఇళ్లు కట్టించి మీ చేతికి తాళాలు అందిస్తామని హామి గుప్పించిన అధికారపార్టీ ఎంపి, ఎమ్మెల్యేలకు ఇళ్ల నిర్మాణ స్థలం కేటాయింపులో ఆదిలోనే హంసపాదులా మార్చింది హైకోర్టు స్టే. మేమంతా ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్నాం. జిప్లస్3 అపార్ట్‌మెంట్‌లో డబుల్ బెడ్‌రూం ఇస్తారటా మొదటి విడతగా 25 వేలు కట్టాలటా అందుకోసం ఆ డబ్బు అప్పు చెసి రెడీగా వుంచుకున్నామని పలువురు లబ్దిదారులు చర్చించుకుంటున్నే తరుణంలో పిడుగులాంటి వార్త వారి చెవిన పడినట్లైంది. ప్రభుత్వ భూమిలో గత నాటి పట్టాదారులు భూమి మొత్తం ఉన్నఫలంగా మామిడిమొక్కలు నాటడంతో ఒక్కసారిగా ఈ పట్టాల పంపిణీ భూమి వ్యవహారం చర్చనీయాంశంగా మారింది.

**తహశీల్దార్, విఆర్‌ఓలు తెలిపిన వివరాలు ఇలా :** మండలంలోని మల్లాపల్లి పంచాయతీ పరిధిలోని సర్వేనెంబర్ 307-2,3,4,5,6, 8, సర్వేనెంబర్ 310-2,3 లెటర్లలోని 12.78 ఎకరాల అసైన్డ్ భూమి వుందని అందులో 1976లో గుమ్మయ్యగారిపల్లి గ్రామానికి చెందిన చౌడప్పకు సర్వేనెంబర్ 310-2లో 2.07 ఎకరాలు, ముత్యాలప్పకు సర్వేనెంబర్ 310-3లో 5.01 ఎకరాల భూమితో పాటు, నరసింహప్పకు సర్వేనెంబర్ 307-8లో 0.85 ఎకరాల భూమికి అప్పట్లో ప్రభుత్వం పట్టాలు ఇచ్చినట్లు తెలిపారు.

**రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యమే కారణమా ?** గతంలో ప్రభుత్వ అసైన్డ్ భూమి నుండి పట్టా పొందిన రైతులకు నష్టపరిహారం ఇచ్చేశామని చెబుకుంటున్న రెవెన్యూ అధికారులు ఇంత వరకు ఎందుకు స్వాదీనం చేసుకోలేకపోయారని ఇప్పుడు ఆపరిస్థితి వచ్చి వుండేదికాదని ఇన్నాళ్ల ఇటు రెవెన్యూ అధికారులు గాని పట్టాలు ఇస్తామని హామి ఇస్తున్న ప్రజాప్రతినిధులుగాని ఆ భూమి

# బహుమానం అందేదెప్పుడో?

◆ **మూడు నెలలైనా జాడేలేని బ్రహ్మోత్సవ కానుక**



**తిరుమల జనవరి 14 ప్రభాత వార్త:** కలియుగ వైకుంఠంతిరుమలలో అంగరంగ వైభవంగా బ్రహ్మాం డనాయకుని ఏడుకొండల శ్రీవేంకటేశ్వరుని తొమ్మిదిరోజుల బ్రహ్మోత్సవాలు ముగిసిమూడు నెలలు కోవస్తున్నా ఉద్యోగులకు, సిబ్బందికి బహుమానం ఎప్పుడం దుతుందోనని ఎదురు చూస్తున్నారు. గతనెలలోనే బ్రహ్మోత్సవ బహు మానం మంజూరవుతుందని వేలాదిమంది ఉ ద్యోగులు ఆశతో నిరీక్షించారు. అయితే నూత న సంవత్సర కానుకగా కూడా జనవరి వేతనా ల్లో బ్రహ్మోత్సవ బహుమానం అందుకో లేక పోవడంతో ఉద్యోగులు, సిబ్బంది ఉత్సాహంపై టిటిడి అధికారులు నీళ్ళు చల్లారు. ప్రతిఏడాది బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నా టిటిడి బహు మానాన్ని మంజూరుచేయడంలో ఆలస్యం చేస్తుండటంపై ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్త మవుతోంది. సాక్షాత్తు బ్రహ్మదేవుడే తిరుమల శ్రీవేంకటేశ్వరునికి బ్రహ్మోత్సవాలు నిర్వహిం చారని అప్పట్లోనే ఈ ఉత్సవాల కానుకగా సపరివార దేవతలకు తగిన బహుమానాలు ఇచ్చేవారని కథనం. గత ఏడాది అధికమాసం రావడంతో తిరుమలలో శ్రీనివాసుడికి రెండు దఫాలుగా సాలకట్ల బ్రహ్మోత్సవాలు, నవరా త్రి బ్రహ్మోత్సవాలను సెప్టెంబర్ ,అక్టోబర్ నెలల్లో తొమ్మిదిరోజులు విజయవంతంగా ఆశే షభక్తకోటికి సంపూర్ణంగా స్వామివారి వాహనే సవల వీక్షణ, సేవలు అందించడంలో టిటిడి ఉద్యోగుల పాత్ర అమూల్యమైంది. స్వయంగా ఈ విషయాన్ని టిటిడి ఉన్నతాధికారులు మీడి యా సమావేశంలో ప్రత్యేకంగా వెల్లడించా రు. అయితే ఉద్యోగుల కష్టానికి తగిన ప్రతిఫలాన్నిబ్రహ్మోత్స వబహుమానంగాఅందించడంలో టిటిడి తగిన శ్రద్ధ చూపలేకపోతుంది. టిటిడి ధర్మకర్తల మండలి ఉన్న సమయంలో ఉద్యోగుల బ్రహ్మోత్సవ బహుమానం అందించే విషయం సమావేశంలో ఆమోదించి మరుసటి నెలలో అందించేందుకు చొరవచూ పాలి. అయితే ప్రస్తుతంటిటిడిధర్మకర్తల మండలి పాలన కొనసాగు తోంది. బ్రహ్మోత్స వాలు ముగిసిన మరు సటినెలల్లోనే(నవంబర్‌లో) టిటిడి ధర్మకర్తల మండలి సమావేశమై ఉద్యోగు ల, సిబ్బంది బ్రహ్మోత్సవ బహుమానం అందించే విషయంపై తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపారు. ఈవిషయంగా ప్రభుత్వ ఆర్థిక శాఖ నుంచి టిటిడికి తగినసమాచారంతో జీవో విడుదల కాక పోవడంతోబహు మానంఅందలే దు. బ్రహ్మోత్సవాలు ముగిసిన మరుసటి నెలలోనే ఈ బహుమానాన్ని అందిస్తే ఉద్యోగులు సంతో షించే వారు. అయితే ప్రతి ఏడాది ఈ బహుమానం అందజేయడంలో జాప్యం జరుగు తునే ఉంది. టిటిడిలో శాశ్వత ఉద్యోగులు ఆరువేల మంది ఉండగా, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సి ంగ్ విధానంలో 12వేలమంది ఉద్యోగు లు, సిబ్బంది తిరుమల, తిరుపతిలో సేవలంది స్తున్నారు. ఉద్యోగులకు బ్రహ్మోత్సవ బహు మానంగా ఈ ఏడాది 13,500 రూపాయలు, కాంట్రాక్ట్ ఉద్యోగులకు 6600 రూపాయలు మంజూరు చేయాలని నిర్ణయి ంచారు. ఈ బహుమానం కూడా జాప్యం జరుగుతుండ టంతో టిటిడి శాశ్వత ఉద్యోగులు ,కాంట్రాక్ట్ ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఆ దిశగా టిటిడి అధికారులు చొరవచూపాలని ఉద్యోగులు ఎంతోఆశతో వేచిచూస్తున్నారు.

# ఎన్టీఆర్ కళాపరిషత్ జాతీయ నాటకోత్సవాలు

**ఒంగోలు టౌన్, జనవరి 14, ప్రభాతవార్త:** ఎన్‌టిఆర్ కళాపరిషత్ జాతీయ నాటకోత్సవాలు ఈనెల 14న స్థానిక పివిఆర్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ప్రారంభమవుతాయని భారతీయం కళార్చన కన్వీనర్ ఈదర భరత్ తెలిపారు. శనివారం నాటకోత్సవాల ఆ హ్వానపత్రం ఆవిష్కరించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రతి రోజు సాయంత్రం 5.00 గంటలకు కోలాట జానపద కళారూపాల ప్రదర్శన అనంతరం నాటక ప్రదర్శనలు వుంటాయన్నారు. శ్రీ సాయి సంతోషి నాట్యమండలి(సురభి) హైదరాబాద్ వారిచే 14,15,16 తేదీలలో శ్రీకృష్ణలీలలు, మాయాబజార్, బాలనాగమ్మ పద్యనాటకాలు, 17న శ్రీ నందమూరి తారకరామారావు కల్చరల్ అసోసియేషన్ ఒంగోలు వారి లవకుశ, పౌరాణిక నాటకం ప్రదర్శింపబడుతాయన్నారు. 18న ఎన్‌టిఆర్ వర్ధంతి సభ అనంతరం జెఎంజె నాట్యమండలి విజయవాడ వారి రక్తపాశం బైబిల్ పద్యనాటకం వుంటుందన్నారు. 19న న్యూస్టార్ మోడ్రన్ థియేటర్ ఆర్ట్స్ వెల్‌ఫేర్ అసోసియేషన్ వారి పిపీలికం నాటిక, అభినేత్రి ఆర్ట్స్ అకాడమి వారి శివం సంగీత నృత్య రూపకం, 20న సిద్దార్ధ మహిళా కళాశాల అండ్ ఎంగ్ థియేటర్ ఆర్గనైజేషన్స్ వారి ఊరుభంగం తెలుగు జాతీయ నాటకం, కళారాధన నంద్యాల వారి భలాడింగరి బాలల నాటిక, 21న న్యూస్టార్ మోడ్రన్ థియేటర్ ఆర్ట్స్ వెల్‌ఫేర్ అసోసియేషన్ విజయవాడ వారి అమ్మకింక శెలవా నాటిక, క్రాంతి కూచిపూడి నాట్యాలయ హైదరాబాద్ వారి మోహినీ భస్మాసుర సంగీత నృత్య రూపకం, 22న ది అమెచ్యూర్ డ్రమటిక్ అసోసియేషన్ చిలకలూరిపేట వారి అక్క అలుగుడు-చెల్లిసనుగుడు హాస్య నాటిక, వేదాంతం రామలింగశాస్త్రి కూచిపూడి వారి వినాయక చవితి సంగీత నృత్యరూపకం, 23న ప్రయోగం థియేటర్ గ్రూప్ జైపూర్ వారి బారిస్టర్ పార్వతీశం జాతీయ సాంఘిక నాటకం, 24న విశ్వశాంతి కల్చరల్ అసోసియేషన్ హైదరాబాద్ వారి జీవన వేదం నాటిక, భరత రంగ స్థల అకాడమి ఆఫ్ ఫైనార్ట్స్ వారి బుద్ధం శరణం గచ్ఛామి సంగీత నృత్య రూపకం, 25న అరవిందా ఆర్ట్స్ తాడేపల్లి వారి స్వర్గానికి వంతెన నాటిక, నళిని ప్రియ కూచిపూడి కార్యాలయం ఒంగోలు వారి శ్రీ శిరిడి సాయి దివ్యచరితం సంగీత నృత్యరూపకం, 26న కళాంజలి హైదరాబాద్ వారి పంజరం నాటిక, శ్రీ సాయి ఆర్ట్స్ కొలకలూరు వారి తులుపులు తెరిచేవున్నాయి

నాటిక, 27న ఆంధ్రా నలందా మున్సిపల్ హైస్కూల్ గుడివాడ వారి శ్రీరామరక్ష బాలల నాటిక, కళాంజలి హైదరాబాద్ వారి రక్తసంబంధాలు నాటకం, 28న తెలంగాణ డ్రామాటిక్ అసోసియేషన్ వరంగల్ వారి మహారాణి రుద్రమదేవి పద్యనాటకం, 29న శ్రీ మురళి కళానిలయం హైదరాబాద్ వారి వార్నీ అదా విషయం నాటిక, సాయి మంజీర సంగీత నృత య కళానిలయం హైదరాబాద్ వారి గిరిజా కళ్యాణం సంగీత నృత్య రూపకం, 30న సమాహార హైదరాబాద్ వారి కోర్టు మార్షల్ జాతీయ నాటకం, 31న శార్వాణి గ్రామీణ గిరిజన సాంస్కృతిక సేవా సంఘం బొరివంక వారి మాయపొర నాటిక, చందూ డ్యాన్స్ అకాడమి ఒంగోలు వారి గుండ్లకమ్మ చరిత్ర సంగీత నృత్యరూపకం, ఫిబ్రవరి 1న శ్రీ సాయిబాబా నాట్యమండలి విజ యవాడ వారి కృష్ణరా య బారం పద్యనాట కం, 2,3తే దీలలో పండు క్రియేషన్స్ ఒంగోలు వారి పడ మటి గాలి సాంఘిక నాట కం, 4న శ్రీనాగినేని నరసంహారావు మెమో రియల్ ఆంట్ఒం గోలు టౌన్, ఒంగోలు వారి భీమార్జు న గర్వభంగం, 5న టిజివి కళాక్షేత్రం కర్నూల్ వారి మయూర ధ్వ జవిజయం, 6న శ్రీ కళా ప్రకాశం ఒంగోలు వారి నర్తనశాల పద్యనాటకాలు ప్రదర్శిం చబడతా యన్నారు. 24 రోజులు పాటు థియేటర్ 360లోజరిగే నాటక కళాప్రదర్శనలను ప్రజలంతా తిలకించి నాట కోత్సవాలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.



# వైభవంగా ఐలోని మల్లన్న బ్రహ్మోత్సవాలు ప్రారంభం

❖ కోరిన కోర్కెలను తీర్చే కొంగు బంగారం ఐలోని మల్లన్న
❖ పర్యాటక శోభాయమానంగా రూపుదిద్దుకున్న స్వామివారు
❖ పోలీసులు సిసి కెమెరాలతో ప్రత్యేక నిఘా..
❖ వరంగల్ నుండి ఐనవోలుకు ఆర్టీసీ నిరంతర సేవలు

**ప్రభాతవార్త-ఐనవోలు టౌన్:** వరంగల్ అర్బన్ జిల్లాలోని ఐనవోలు మండల కేంద్రంలో గల శ్రీమల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం వైబోగంగా ప్రారంభమైనాయి. .తెలంగాణ రాష్ట్రంలో శైవక్షేత్రలలో ప్రసిద్ధిగాంచిన దేవాలయంకావడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేవాలయ ఆవరణలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం వలన దేవాలయ పరిసర ప్రాంతం అందంగా రూపుదిద్దుకొవటానికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధచూపటం వలన పనులను అధికారులు వేగవంతంగా పూర్తి చేశారు. కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ నిధులతో దేవాలయం చుట్టూ రాతి ప్రహారీగోడ నిర్మాణంతో పాటు స్వామివారి పడమర వైపు కాకతీయ కీర్తీతోరణం ఏర్పాటు చేయడంతో ఆలయ ప్రాంగణమంత కొత్త శోభ సంతరిం చుకుంది. .మూడు రోజులపాటు జరిగే స్వామివారి బ్రహ్మోత్సవాలకు లక్షాలదిగా తరలిరానున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండ ఏర్పాట్లు ఉండాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటీల్ ఆదేశాల మేరకు వర్ధన్నపేట ఎంపిపి మార్నేని రవిందర్ రావు, దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావులు వివిధ శాఖల అధికారుల సమన్వయ సహకారంతో స్వామివారి బ్రహ్మోత్సవాలకు దేవాలయ ఆవరణాన్ని సర్వవంగా సుందరంగా తీర్చిదిద్దారు.

**పర్యాటక శోభయమనంగా రూపుదిద్దుకున్న ఐలోని దేవాలయం..**

స్వామివారి బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని ఈ సంవత్సరం స్వామివారి విగ్రహాలు, ఆలయ గోపురంతోపాటు ఆలయ ఆవరణం, పరిసర ప్రాంతలలోని పలు దేవాలయలను విభిన్న రంగులతో అద్ది, సుందరంగా తీర్చిదిద్దారు. నూతన బీటీ, సీసీ రోడ్ల నిర్మాణంతో దేవాలయం ముందు భాగంలో సిఎం కెసిఆర్ ప్రత్యేక నిధులతో 50 ఫీట్ల వెడల్పుతో రెండు బీటీ రోడ్లు 20 ఫీట్ల సీసీ రోడ్లను నాలుగింటిని తారు రోడ్డుకు కలుపుతూ అంతర్గత రోడ్లను నిర్మిం చారు. దీంతో దేవాలయం పరిసర ప్రాంతం పచ్చని చెట్లతోశోభయమానంగాఏర్పడది. ఆలయ పరిసర ప్రాంతలలో భక్తులకు ఎలాంటి ఇబ్బం దులు ఎదురుకొకుండ ఐమస్‌లైట్లు ఏర్పాటు చేయడంతో మినుమిట్లు కొలిపే విధ్యుత్ కాంతులు ఆలయ ప్రాంగణమంత విరజిమ్ముతున్నాయి. దీంతో ఆలయ ప్రాంగణమంత పర్యాటక ప్రాంతంగా కొత్త పుంతలనుఅలుముకుంది.

**శివసత్తు పూనకాలు డమరుకామ్రోతలతో భక్తిపారవశం కానున్న ఐలోని...**

నేటి నుండి ప్రారంభంకానున్న స్వామివారి ఉత్సవాలకులక్షలాదిగాతరలివచ్చేభక్తులు, శివసత్తు పూనకాలు డమరు కామ్రోత లతో భక్తి పారవశం కానున్న ఐలోని జాతర .అంతేకా కుండ ఒగ్గు కళాకారులు స్వామివారి జీవిత చరిత్రను వివరిస్తు చేప్పే కథలు చింధుయక్షగాన కళాకారులువివిధ వేశాదరణతో ప్రదర్శనలు పలువుర్ని అకట్టుకుంటాయి.

**కోరిన కోర్కెలను తీర్చే కొంగు బంగారం ఐలోని మల్లన్న..**

కోరిన కోర్కెలను తీర్చే కొంగు బంగారం ఐలో ని మల్లన్న ఉత్సవాలకు పూర్వకాలంలో నేటికి జానపదుల జాతరగా గొల్లకురుమ యాదవ్‌లు కుల దైవంగా పిల్లపాపలతో తరలివచ్చి కోరిన కోర్కెలను తీర్చే కొంగు బంగారంగా భావించి మొక్కులుతిర్చుకుంటారు. దేవాలయంలోసంక్రాంతి పర్వదినం నుండి ఉగాది వరకు మూడు నెలలపాటు నిర్వహించే ఉత్సవాలకు తెలంగాణలోని అన్ని జిల్లాలతోపాటుగా ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు వస్తారు. జాతరకు భక్తు లు భారీ సంఖ్యలో హాజరుకానున్నారు. ప్రధా నంగా భక్తులు దేవాలయ ఆవరణలో విడిదిచేసి బోగి, సంక్రాంతి రోజుల్లో బోనాలతోదేవాలయం చుట్టూ ప్రదక్షిణ చేస్తారు. బోనాల్లోని నైవేద్యాన్ని ఎల్లమ్మ దేవతకు, స్వామివారికి నివేదించడంతో పాటుగా పట్నాలు వేయడం దేవాలయంలో అత్యంత ప్రధానమైన ఘట్టాలు. ఇందుకోసం దేవాలయంలో అధికారులు ఇప్పటికే ప్రాంగణాన్ని పూర్తిగా శుభ్రం చేయడంతోపాటుస్వామి వారి దర్శనం కోసం ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేశారు. దేవాలయం లోపల ఆవరణపై చలువ పందిళ్లు వేసి భక్తులు చిన్న పట్నాలు వేసుకోవడానికి అనువుగా ఏర్పాట్లు చేశారు .శివసత్తుల పూనకాలు, వరంపట్టే మహిళలు, ఒగ్గు పూజారుల కోసం ప్రత్యేకంగా వసతులను కల్పించారు.



**భక్తులకు ప్రత్యేక క్యూలైన్లు రక్షణగా చలువ పందిళ్లు...**

దేవాలయ ఆవరణంలో స్వామివారి దర శనం కోసం వచ్చే భక్తులకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు. జాతరకు లక్షల సంఖ్యలో హాజరయ్యే భక్తులు స్వామివారి దర్శనం కోస ం క్యూలో గంటల తరబడి ఉండాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో దేవాలయ ఆవర ణతోపాటుగా దేవాలయం లోపల కూడా పంది ళ్లు వేశారు. ప్రధానంగా నృత్య మండప ఆవరణ లో కూడా క్యూ కోసం ప్రత్యేకంగా బ్ల్యూ షీట్ తో పందిరి వేయించారు.

**జాతరలో పారిశుద్ధ్య పనులకు గ్రేటర్ వరంగల్ సిబ్బంది...**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సహకారంతో జాతరలో పారిశుద్ధ్య పనులకు 70 మంది నగరపాలక సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు ఐనవోలు గ్రామ పారిశుద్ధ్య కార్మికులు, టేండర్ ద్వార ఏర్పాటు చేసిన కార్మికులు 50 మందితో మొత్తం 120 మంది ని పను లకు నియమించడం జరిగింది. త్రాగు నీటి కోస ం భక్తులు ఇబ్బందులు కలుగకుండ శాశ్వత నల్లాల ఏర్పాటు చేశామని అన్నారు. జాతరలో మహిళాల కోసం 40 శాశ్వత మరుగుదోడ్ల నిర్మాణం ఏర్పాటు చేశామన్నారు. అంతేకాకుండ తాత్కళిక మరుగుదోడ్ల జాతర పరిసర ప్రాం తలలో ఏర్పాటుచేశారు. జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధ్వర్యంలో ప్రత్యేక వైద్యాశిభిరంను నిర్వహించనునట్లు తెలిపారు. అంతేకాకుండ దేవాలయ ం ముందు, చుట్టు ప్రక్కల వ్యాపా రులు పలురకాల దుకాణలు ఏర్పాటు చేయ డంతో లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు జాత రలో ఇబ్బందులు పడుతున్నరానే విషయన్ని గమనించి, జాతరలో దేవాలయం ముందు భాగ ంలో ఖాళి స్దలంలో శాశ్వత షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్దం చేస్తునట్లు ఆయన తెలిపారు.

**వరంగల్ నుండి ఐనవోలుకు ఆర్టీసీ నిరంతర సేవలు....**

ఐనవోలు మల్లన్న జాతరకు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వివిధ డిపోల నుండి నిరంతరం భక్తులకు సేవలు అందించుటకుగాను ప్రత్యేక బస్సులు నడుపించుటకు ఆర్టీసీ అధికారులు సిద్ధమయ్యారు. సంక్రాంతి పండగ, స్వామి వా రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని రొడ్డు రవాణ శాఖ(ఆర్టీసీ)అధికారులు 3రోజుల పాటు జాతరకు వరంగల్ నుండి ఐనవోలు. ఐనవోలు నుండి కొమురవెల్లి, యాదగిరిగుట్టకు, నిరంతరం ప్రత్యేక బస్సులను నడుపనునట్లు తెలిపారు. జాతరలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకొకుండ శాంతి భద్రతల పరిరక్షణకు పోలిసులు శాఖ వారు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయనునట్లు తెలి పారు. జాతరలో 24గంటల విధ్యుత్‌ను సరఫరా చేయుటకు విధ్యుత్ అధికారులు తగిన చర్యలు చెపడుతునునట్లు ఆయన తెలి పారు. ఈ సంవత్సరం దేవాలయ పాలక వర్గంలేకుండనే ఉత్సవాలను ఇంచార్చీకార్యనిర్వహణాధికారి నాగేశ్వర్ రావు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్, ఎంపిపి మార్నేని రవి ందర్ రావు మొదలగు ప్రజాప్రతినిధులు అన్నిశాఖల అధికారుల పూర్తి సహాయసహకారాలతో జాతరను విజయవంతంగా నిర్వహించుటకు సర్వవ ంగా సుందరంగా ముస్తాబు చేశారు.

**జాతరలో పోలీసుల ప్రత్యేక నిఘా.....భక్తుల సేవలో పోలీసులు**

మూడు రోజులపాటు నిర్వహించనున్న స్వామివారి బ్రహ్మోత్సవాల వేడుకలకు తెలం గాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాలు, రాష్ట్రాల నుండి లక్షాలాదిగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసోకర్యాలకు గురి కాకుండ పర్వతగిరి సిఐ శ్రీధర్ రావు నేతృత్వంలో ఐనవోలు పోలీసులు వరంగల్ ఖమ్మం హైవే రోడ్డు నుండి ఐనవోలు దేవస్దాన ం వరకు నాలుగు కిలోమీటరు పొడువున ములవైపున వద్ద ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. జాతరలో ఎలాంటి, దొంగతానలకు తావులేకుండ ఆలయం పరిసర ప్రాంతల్లో సిసి కెమారలు ఏర్పాటు చేశాం. మామునూర్‌డిఎస్‌పి ప్రతాప్ కుమార్ నేతృత్వంలో జాతరలో భక్తులకు ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు చోటుచేసుకొకుండ శాంతిభద్రతలను పరిరక్షించుటకు పోలీసులు భారీగా విధులు నిర్వహించనున్నారు.

**విధుల నిర్వహణకు తరలివచ్చిన ఉద్యోగులు.....**

మూడు రోజులపాటు భారీగా తరలివచ్చే భక్తులకు సకలసౌకర్యాలను, సేవలను అందించుటకు వివిధ శాఖల అధికారులు సిబ్బంది శనివారంఐనవోలు దేవాలయానికి చేరుకున్నారు. ఆయ శాఖల విధినిర్వహణలో భాగంగా జాతరలో వారికి కేటాయించిన ప్రాంతల్లో భక్తులకు సేవలందించుటకు సర్వ ఉద్యోగులు సిద్దమయ్యారు.

# రైతుబంధుతో సంక్రాంతి ముగ్గు






రైతు బంధును ప్రతిఫలింపచేస్తూ వేసిన ముగ్గులు

**పెద్దపల్లి, జనవరి 14, ప్రభాతవార్త:** ఆరుగాలం శ్రమించిన రైతన్న కష్టించి పండించిన పంట సిరి ఇంటికొచ్చే పండుగ సంక్రాంతి. ఒకరకంగా చెప్పాలంటే సంక్రాంతి రైతుల పండుగనే చెప్పుకోవచ్చు. పంట చేతికొచ్చిన ఆనందంలో రైతన్నల కళ్లలో విరిసే కోటి కాంతులతో, ఆనందాలతో కోలాహలంతో సంక్రాంతి పండుగను జరుపుకుంటారు. రైతన్నల ముఖాల్లో ఆనందం వెల్లివిరియాలని... ముఖ్యమంత్రి కెసిఆర్ రైతుబంధు పథకం ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే.

ఈ రైతుబంధు పథకంతో రైతులు ఎంతో ఆనందంగా ఉన్నారు. పంట పెట్టుబడి సాయం అందించిన సిఎం కెసిఆర్‌ను తెలంగాణ రైతు లంతా ఈ సంక్రాంతి పర్వదినాన యాది చేసు కుంటున్నారు. ఈ పండుగ సందర్భంగా పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండల కేంద్రానికి చెందిన నీతూ రెడ్డి అందరికంటే భిన్నంగా సంక్రాంతి ముగ్గు వేశారు. ముగ్గు మధ్యలో రైతు ఉండేలా...ఆయన చేతిఓల పాస్‌బుక్, చెక్ ఉండేలా తీర్చిదిద్దారు. ఆ విధంగా అందరి దృష్టిని ఆకర్షించేలా నీతూ రెడ్డి ముగ్గు వేసి కెసిఆర్‌పై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. రైతుబంధు పథకం కింద ఇప్పటి వరకు ఎకరాకు సంవత్సరానికి రూ.4వేల పంట పెట్టుబడి సాయాన్ని అందించిన సంగతి తెలిసిదే. వచ్చే ఏడాది నుంచి ఎకరాకు రూ.5వేల చొప్పున అందజేస్తారు.

## అన్నిరంగాల్లో దేశాభివృద్ధి చేయటానికి మోడీ కృషి

### డా. కె.లక్ష్మణ్



**హైదరాబాద్, జనవరి 14 ప్రభాతవార్త** : రైతు సంక్షేమం, పేదల్లోని నిరు పేదల అభివృద్ధి ధ్యేయంగా దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పర చడానికి భారత ప్రధాని నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారని రాష్ట్ర బిజెపి అధ్యక్షులు డా.కె. లక్ష్మన్ తెలిపారు. రైతుల ఆదాయం రెట్టింపు కావాలన్న ఆకాంక్షలతో..ఈ సంక్రాంతి పండుగ ప్రజలందరికీ మంచి జరిగేలా నవకాంతుల్ని తేవాలని, ప్రతి ఒక్కరూ ఇతర క్షేమం కోరుతూ ఒకరి నొకరు సోదరభావంతో జీవించాలన్నారు. అప్పుడే మనకు కూడా ఇతరులు మంచి చేసేలా ఆలోచిస్తారని లక్ష్మన్ ఆకాంక్షించారు. కాగా రాష్ర ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలనీ ఆయన కోరారు.

## డిచ్‌పల్లిలో కోడి పందేలు

### 11 మంది అరెస్టు



**డిచ్‌పల్లి, జనవరి 14 :** నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండలం ధర్మారం గ్రామ శివారులో కోడిపందేల స్థావరాలపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. 11మందిని అరెస్టు చేసిన పోలీసులు..వారి వద్ద నుంచి 8సెల్‌ఫోన్లు, 10కోళ్లు, 49,590 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు. డిచ్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## పెరిగిన రిజిస్ట్రేషన్ల రాబడి

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ల ఆదాయం పెరుగుతోంది. స్థిరమైన ప్రభుత్వం, శాంతి భద్రతలు సజావుగా సాగుతుండడం, ఔటర్ రింగ్ రోడ్లు, టీఎస్ ఐపాస్ వంటి అనుకూల కారణాల వల్ల భూముల క్రయ విక్రయాలు పెరిగాయి. దాంతో రిజిస్ట్రేషన్లు కూడా అదే స్థాయిలో సాగాయి. భూములు, స్థలాలు, అపార్ట్‌మెంట్లలో ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లు పెరగడం వల్ల రాబడి కూడా అదే స్థాయిలో పెరుగుతూ వస్తోంది. ఈ సారి రికార్డు స్థాయిలో 29.03 శాతం మేర రిజిస్ట్రేషన్ల రాబడిలో వృద్ధి నమోదు అయ్యింది. తొలి మూడు త్రైమాసికాల్లోనే 90.37 శాతం లక్ష్యాన్ని సాధించింది మిగిలిన సొమ్ము చివరి త్రైమాసికంలో వస్తుందని స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ అధికారులు చెబుతున్నారు. ఏప్రిల్ నుండి డిసెంబర్ వరకూ రాష్ట్రంలోని 12 రిజిస్ట్రేషన్ జిల్లాలో మొత్తం 10,92,289 డాక్యుమెంట్లు రిజిస్టర్ అయ్యాయి. 2018-19 ఆర్థిక సంవత్సరంలో స్థానిక సంస్థల ట్రాన్స్ ఫర్ డ్యూటీని మినహాయించి 4,700 కోట్ల రూపాయల మేర నికర ఆదాయానిన లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే ఏప్రిల్ నుండి డిసెంబర్ నెలవరకూ పూర్తయిన మొదటి మూడు త్రైమాసికాల్లో మొత్తం 4,247.52 కోట్ల రూపాయల చొప్పున రాబడి వచ్చింది. ఇది లక్షిత రాబడిలో 90.37 శాతం. గత ఏడాది అంటే 2017-18లో ఏప్రిల్ నుండి డిసెంబర్ వరకూ వచ్చిన నికర ఆదాయం కంటే ఈసారి 29.03 శాతం అదనంగా వచ్చింది. 2018 ఏప్రిల్ నుండి డిసెంబర్ నెల వరకూ రాష్ట్రంలో అత్యధికంగా మెదక్ జిల్లాలో 62.97 శాతం రాబడి వృద్ధి నమోదైంది. గత ఏడాది 3,700 కోట్ల రూపాయల మేర నికర రాబడిని నిర్దేశించుకోగా, డిసెంబర్ వరకూ 3,291.93 కోట్ల రూపాయలు వచ్చాయి.

## రూ.17లక్షల గంజాయి పట్టివేత

**గోవా, జనవరి 14:** గోవా విమానాశ్రయంలో భారీ మొత్తంలో గంజాయిని అధికారులు స్వాదీనం చేసుకున్నారు. ఎయిర్‌పోర్టులో సిఐఎస్ఎఫ్ అధికారులు తనిఖీలు నిర్వ హించారు. ఒక వ్యక్తిచి చెందిన బ్యాగులో సుమారు రూ. 17.59లక్షల విలువైన గంజాయిని గుర్తించారు. గంజాయిని తరలిస్తున్న ప్రయాణికుడిని అదుపులోకి తీసుకున్న అధికారులు ఆవ్యక్తిని విచారణ నిమిత్తం నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో అధికారులకు అప్పగించారు.



పట్టుబడిన గంజాయి

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రొఫెసర్ల కొరత

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** వైద్య ఆరోగ్య శాఖలో ప్రొఫెసర్ల పదవీ విరమణ వయస్సును పొడిగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించినప్పటికీ అది అమలుకు నోచుకోకపోవడంతో ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రొఫెసర్ల కొరత ఏర్పడింది. ప్రస్తుతం ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో రిటైర్మెంట్ వయస్సు 58గా ఉంది. అయితే, మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎంసిఐ) నిబంధనల ప్రకారం మెడికల కళాశాలల్లో టీచింగ్ ఫ్యాకల్టీ సేవలను 70 ఏళ్ల దాకా వినియోగించుకోవచ్చు. అయినప్పటికీ ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఈ వయస్సు సడలింపు నిబంధన అమలుకు నోచుకోక పోవడం కార్పొరేట్ వైద్య కళాశాలలకు కాసుల పంట పండిస్తోంది. సొంతంగా ప్రొఫెసర్లను తయారు చేసుకునే శ్రమ అవసరం లేకుండా నోట్ల కట్టలు పడేసి ప్రొఫెసర్లను నియమించుకుంటున్నాయి. రిటైర్మెంట్‌కు దగ్గర పడిన వారిని సైతం అడ్వాన్స్ బుకింగ్ చేసుకుంటున్నాయి. దీంతో ప్రైవేటు మెడికల్ కళాశాలల విద్యార్థులు నిపుణులైన వైద్యులుగా తయారవుతుంటే, గాంధీ, ఉస్మానియా, కాకతీయ తదితర ప్రభుత్వ మెడికల్ కళాశాలల విద్యార్థులు గురువులు లేని వైద్యంతో కుస్తీలు పడుతున్నారు.

ప్రభుత్వ గణాంకాల ప్రకారం 2018లో ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పనిచేస్తున్న 58 మంది ప్రొఫెసర్లు పదవీ విరమణ పొందారు. ఈ ఏడాది మరో 36 మంది పదవీ విరమణ చేయనున్నారు. వీరిలో కీలకమైన యూరాలజీ, గ్యాస్ట్రో ఎంటరాలజీ, పెథాలజీ, గైనకాలజీ, అనాటమీ, ఆర్థోపెడిక్స్ ప్రొఫెసర్లు ఉన్నారు. నిజానికి మనకు వైద్యుల కొరత లేదు. ప్రతీ ఏటా వేలాది మంది వైద్య పట్టాలతో డాక్టర్లు పట్టభద్రులయి బయటికి వస్తున్నారు. మెడికల్ కళాశాలల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేస్తే అసోసియేట్ ప్రొఫెసర్లు, ఆ పోస్టులను భర్తీ చేస్తే ఆ తరువాత నాలుగేళ్లకు ప్రొఫెసర్లుగా తయారవుతారు. కానీ ప్రభుత్వ వైద్య సంస్థలలో అత్యంత కీలకమైన అసిస్టెంట్ ప్రొఫెసర్లు లేకుండా పోయారు.

### అమలుకు నోచుకోని వయసు సడలింపు నిబంధన

2017లో టీఎస్‌పీఎస్సీ 475 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చింది. సర్టిఫికెట్ల వెరిఫికేషన్ సమయంలో కొందరు కోర్టుకు వెళ్లడంతో ఆ ప్రక్రియ ఆగిపోయి ఇప్పటి దాకా ఆ పోస్టుల నియామక ప్రక్రియ పూర్తి కాలేదు. కాగా, రిటైర్ అయిన ప్రొఫెసర్లను ప్రభుత్వమే తిరిగి కాంట్రాక్టు పద్ధతిలో నియమించుకోవచ్చు. ఆ మేరకు గత ఆగస్టులో ప్రభుత్వం జీవో కూడా విడుదల చేసింది. అయితే ప్రభుత్వం ఆఫర్ చేస్తున్న వేతనానికి, ప్రైవేటు కళాశాలలు ఆఫర్ చేస్తున్న వేతనానికీ ఎక్కడా పోలిక లేదనేది నిర్వివాదాంశం.

దీంతో ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో పదవీ విరమణ పొందిన ప్రొఫెసర్లు ప్రైవేటు మెడికల్ కళాశాలల్లో పని చేయడానికే మొగ్గు చూపుతున్నారు. మరోవైపు ప్రైవేటు మెడికల్ కళాశాలల్లో 70 ఏళ్ల వయసు వచ్చే వరకూ పని చేయవచ్చు. ప్రభుత్వ కాంట్రాక్టు పద్ధతిలో ప్రొఫెసర్లుగా చేరితే దానిని ప్రతీ ఏటా రెన్యువల్ చేసుకోవాలి. రిటైర్మెంట్ బెనిఫిట్స్ అదనంగా ఏమీ ఉండవు. దీంతో రిటైర్‌మెంట్ అవుతున్న వాళ్లు నేరుగా ప్రైవేటు మెడికల్ కళాకారులు ఫ్యాకల్టీలుగా చేరిపోతున్నారు. తెలంగాణలో టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతీ ఏటా కొత్తగా ప్రతీ జిల్లాలో మెడికల్ కళాశాలను స్థాపిస్తూ వస్తోంది. అయితే, కొత్తగా ఏర్పడుతున్న మెడికల్ కళాశాలకు కావాల్సిన డిమాండ్‌తో పోలిస్తే ప్రస్తుతం 50 శాతం కూడా టీచింగ్ ఫ్యాకల్టీ అందుబాటులో లేదు. ఎంసిఐ నిబంధనల ప్రకారం ప్రొఫెసర్లు లేకపోతే పీజీ సీట్లను కేటాయించరు. ఈ లెక్కన సమస్యను వెంటనే పరిష్కరించని పక్షంలో వచ్చే ఏడాది పీజీ సీట్లకు తెలంగాణలో భారీగా కోతపడే అవకాశం ఉందని వైద్య శాఖ అధికారులు పేర్కొంటున్నారు.

## మరో రెండు రోజులు పొగ మంచు

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** తెలంగాణ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మరో రెండు రోజుల పాటు పొగ మంచు తప్పదని వాతావరణ శాఖ అధికారులు స్పష్టం చేశారు. రానున్న రెండు రోజుల్లో ఉదయం, రాత్రి సమయాల్లో పొగ మంచు ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. గత మూడు నాలుగు రోజులుగా ఉదయం సమయంలో పొగ మంచుతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో ఉదయంతోపాటు, సాయంత్రం వేళ్లలోనూ పొగ మంచు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. కాగా కోస్తా కర్నాటక రాష్ట్రం నుండి నైరుతి మధ్యప్రదేశ్ వరకూ, ఉత్తర ఇంటీరియల్ కర్నాటక, మరట్వాడ మరియు విదర్భ మీదుగా 0.9 కిలోమీటర్ల ఎత్తు వరకూ ఉపరితల ద్రోణి ఏర్పడడం వల్ల చలిగాలులతోపాటు, పొగ మంచు కూడా ఎక్కువైందని అధికారులు పేర్కొన్నారు. దీనివల్ల రాగల మూడు రోజులు తెలంగాణ రాష్ట్రంలో పొడి వాతావరణం నెలకొంటుందని వివరించారు. కోస్తా, ఆంధ్రా, రాయలసీమల్లో మూడు రోజులు పొడి వాతావరణం ఉంటుందని చెప్పారు. అడవులు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో చలి గాలుల తీవ్రత ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

## చిరుధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో మేలు

### ❑ ఆహార భద్రత నుంచి పౌష్టికాహార భద్రత దిశగా అడుగులు: అకున్ సబర్వాల్

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** పౌష్టికాహార భద్రతను సాధించే క్రమంలో చిరుధాన్యాలు ఎంతో విలువైనవని, తక్కువ నీరు, తక్కువ పెట్టుబడితో పండే చిరు ధాన్యాలతో ఆహార భద్రతతతో పాటు పౌష్టికాహార భద్రతను సాధించవచ్చునని పౌరసరఫరాల శాఖ కమిషనర్ అకున్‌సభర్వాల్ అన్నారు. సోమవారం 20వ పాత పంటల జాతరను సోమవారం డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చిరుధాన్యాల సాగుపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన జీవవైవిద్య ఫెసివల్‌ను కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వ్యవసాయ ప్రధానమైన పంజాబ్ రాష్ట్రంలో పుట్టిన తనకు వ్యవసాయంపై ఉన్న ప్రేమనే ఈ జాతరకు రావడానికి ముఖ్యకారణం అన్నారు. ఈ సంస్థ ద్వారా 5000 మంది పేద, బలహీన వర్గాలకు చెందిన మహిళలు సంఘటితంగా చిరు ధాన్యాలను పండిస్తూ సామాజిక, ఆర్థిక అసమానతలను దాటి, ఆర్థిక స్వాలంబన, సామాజిక భద్రత వైపుగా అడుగులు వేయడం మంచిపరిణామం అన్నారు. రైతుల తమకు ఇష్టమైన పంటను పండించుకునే హక్కును గౌరవిస్తూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతబందు పథకం రైతులకు ఎంతో మేలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరక్టర్ ప్రొ.గబెల్ పాల్గొన్నారు. జీవవైవిద్యం పట్ల ఎంతో కృషి చేసిన బిలాల్‌పూర్ గ్రామానికి చెందిన మేథరి నాగమణి, అలగోల్ గ్రామానికి చెందిన మినసగారి ఇందిరమ్మలను సత్కరించారు.

## మాజీ మంత్రి ఎంఎస్ఆర్‌కు మాజీ స్పీకర్ సురేశ్ రెడ్డి శుభాకాంక్షలు

**హైదరాబాద్, జనవరి 14,పభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎం. సత్యనారాయణ రావుకు మాజీ స్పీకర్ సురేశ్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఎంఎస్ఆర్ నివాసానికి వెళ్లి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయంగా సుదీర్ఘ అనుభవం ఉన్న ఎంఎస్ఆర్ అజాత శత్రువుగా పేరు పొందాడని కొనియాడారు. రాజకీయాలలో ఉన్నంత కాలం పేద ప్రజల సంక్షేమం కోసం అహరహం శ్రమించారని అభినందించారు.



మాజీ మంత్రి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేత ఎం. సత్యనారాయణ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ స్పీకర్ సురేశ్‌రెడ్డి

## బాలికపై సామూహిక అత్యాచార ఘటనపై హోంమంత్రి మహమూద్‌అలీ సీరియస్

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** హైదరాబాద్ పాతబస్తీలోని కామాటిపురాలో మైనర్ బాలికపై జరిగిన సామూహిక అత్యాచార ఘటనపై హోం మంత్రి మహమూద్ అలీ తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనపై స్థానికులు పోలీసు స్టేషన్ ఎదుట నిరసనకు దిగడంతో ఆదివారం నాడు ఉద్రిక్తత పరిస్థితులు నెలకొనడం తెలిసిందే. 16 ఏళ్ల బాలికపై సమీప బంధువుతో పాటు ఇంకొందరు మూడేళ్లుగా ఈ ఘాతుకానికి పాల్పడుతుండడం, దీనిపై సెల్‌ఫోన్‌లో చిత్రీకరించి సామాజిక మాధ్యమాల్లో చిత్రాలను వుంచడం కలకలం రేపింది. ఈ కేసులో దోషుల్లో కొందరు అరెస్టయినా ఇంకొందరు పరారీలో వుండడంతో బాధితురాలి బంధువులు హోం మంత్రి మహమూద్ అలీకి సోమవారం ఫిర్యాదు చేశారు. దీనిపై వెంటనే స్పం దించిన ఆయన ఈ ఘటనపై నగర పోలీసు కమిషనర్ అంజనీ కుమార్‌తో ఫోన్‌లో మాట్లాడారు. కేసు వివరాలను అడిగి తెలుసు కున్నారు. ఈ కిరాతకానికి పాల్పడ్డ వారిని వెంటనే అరెస్టు చేసి కఠిన శిక్షలు పడేలా చూడాలని ఆయన ఆదేశించారు. కేసు విచారణ కూడా వేగంగా జరిగేలా చూడాలని హోం మంత్రి ఆదేశించారు.

## టిఇ-పోల్ యాప్‌లో ఓటర్ల స్లిప్‌లు

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** తెలంగాణలో పంచాయతీ ఎన్నికల్లో తొలగిసారిగా ప్రవేశపెట్టిన టిఈ-పోల్ యాప్ ద్వారా ఓటరు స్లిప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని ఎన్నికల సంగం కార్యదర్శి అశోక్‌కుమార్ వెల్లడించారు. ప్రస్తుతం పంచాయతీ ఎన్నికల ప్రక్రియను మొత్తం ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో నిర్వహిస్తున్నామన్నారు. తొలిసారిగా మన రాష్ట్రం నుంచే కొత్తగా టీఈ-పోల్ సాఫ్ట్‌వేర్‌ను ప్రవేశపెట్టారు. ఇప్పటి వరకు ఏ ఎన్నికల్లో ఇలాంటి ప్రయోగం చేయలేదు. పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల సందర్భంగా టీఈ-పోల్ సాఫ్ట్‌వేర్ పనిచేస్తుందన్నారు. ప్రధానంగా ఓటర్లకు ఇబ్బందులు రాకుండా ఓటరు స్లిప్‌లను పొందే ఏర్పాటు చేసింది.

అండ్రాయిడ్ ఫోన్‌లో ప్లే స్టోర్‌లో నుంచి గిని శిలిలి తిశి ను డౌన్‌ఓడ్ చేసుకోవాలన్నారు. అనంతరం జిల్లా, ఓటరు ఎపిక్ నెంబరు ఎంటర్ చేసి ఓటరు స్లిప్‌లు డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. టీఈ-పోల్ సాఫ్ట్‌వేర్‌ను రాష్ట్రం నుంచి వినియోగిస్తున్నా మన్నారు. మ్యాన్యువల్‌గా ఉండే పద్ధతి కాకుండా గ్రామ మండల, జిల్లా స్థాయిలో ఓటర్ల జాబితా, సప్లిమెంటరీ, జాబితా ఓటు హక్కు ఎప్పుడు కల్పించానే వివరాలను ఈ సాఫ్ట్‌వేర్‌లో అందుబాటులో ఉంచారు. ఈ యాప్‌ను [illegible] లో అందుబాటులో ఉన్నదని రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యదర్శి అశోక్‌కుమార్ తెలిపారు.

## మాకూ ట్రెజరీ వేతనాలు చెల్లించాలి

### వివిపి ఉద్యోగుల డిమాండ్

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే తమకూ ట్రెజరీ ద్వారా వేతనాలు చెల్లించాలని రాష్ట్ర వైద్య విధాన పరిషత్ ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులకు ఆరోగ్య కార్డులు అమలు అవుతున్నాయనీ, ఆరోగ్య శాఖలోనే పని చేస్తున్న ఉద్యోగులకు ఈ విధానం అందుబాటులో లేకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్‌లో పని చేసే ఉద్యోగులు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నారు. వీరిని డైరెక్టర్ ఆఫ్ హెల్త్ పరిధిలోని వైద్యుల కేడర్ స్థాయిని పెంచాలని ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నప్పటికీ ఫలితం లేకపోయింది. అలాగే, ఇన్ సర్వీస్ కోటాను పునరుద్ధరించాలన్న డిమాండ్ ఎప్పటి నుంచో ఉన్నప్పటికీ ప్రభుత్వం ఆ దిశగా ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు.

వైద్య విద్య పరిధిలోని వైద్యులకు టైం బౌండ్ ప్రమోషన్లు, వైద్యులందరికీ అలవెన్సులు పెంచి యూజీసీ వేతనాలను అమలు చేయాలన్న డిమాండ్ సైతం ఉంది. ప్రొఫెషనల్ రిస్క్, అలవెన్సులను పెంచాలనీ, గ్రామీణ ప్రాంతాలలో పని చేస్తున్న వైద్యులకు రూ. 20 వేలు, పట్టణ వైద్యులకు రూ. 30 వేలకు పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే, ఈఎస్ఐ వైద్యులకు అన్ని అలవెన్సులు వర్తింపజేయాలనీ, సివిల్ అసిస్టెంట్ సర్జన్లకు గతంలో ఉన్న ఆర్డీవో హోదాను తిరిగి కలి ్పంచాలని వైద్య సంఘం నేతలు డిమాండ్ చేస్తున్నారు.

హెల్త్ కేర్ ఎమర్జెన్సీని రూ. 4 వేల నుంచి రూ. 10 వేలకు పెంపు, నిర్ణీత కాల వ్యవధిలో వైద్యులకు పదోన్నతుల కల్పన వంటి సహేతుకమైన డిమాండ్లను నెరవేర్చాలని వైద్య సంఘాల నేతలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై త్వరలోనే సీఎం కేసీఆర్‌ను కలసి తమ సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేయనున్నట్లు వెల్లడించారు.

# పంచాయతీ ఎన్నికల్లో జనరల్ సీట్లలో బిసి అభ్యర్థులను గెలిపించాలి

### ❑ 14 బిసి సంఘాలకు ఆర్.కృష్ణయ్య విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త :** గ్రామపంచాయతీ ఎన్నికలలో జనరల్ స్థానాలలో బిసి అభ్యర్థులను నిలబెట్టాలని, వారిని గెలిపించాలని 14 బిసి సంఘాల నేతలు రాష్ట్రంలో బిసి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పార్టీ గుర్తు లేకున్నా ఆయా పార్టీల తరుపున బిసి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని రాజకీయ పార్టీలకు వారు విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా టిఆర్ఎస్, కాంగ్రెస్, టిడిపి, బిజెపి, కమ్యూనిస్టు పార్టీలు బిసి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య పార్టీలకు లేఖలు రాశారు. బిసి రిజర్వేషన్లను తగ్గించినందుకు బిసి అభ్యర్థులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ ఎన్నికలలో బిసి రిజర్వేషన్లను 34 శాతం నుంచి 22%కు తగ్గించి అన్యాయం చేశారన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వానికి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసిన స్పందించలేదని ఆయన మండిపడ్డారు. గత్యంతరం లేక సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేశామన్నారు. రెండు, మూడు రోజుల్ల సుప్రీంకోర్టులో వాదనాలు జరుగుతున్నాయని కృష్ణయ్య వెల్లడించారు. ఇలాగా ప్రభుత్వం ఆదరబాదరగా ఎన్నికలకు పెడుతున్నందున గత్యంతరం లేక ఎన్నికలలో జనరల్ స్థానాలలో బిసి అభ్యర్థులు నిలబడాలని ఆయన పిలుపునిచ్చారు.

#### మద్యం షాపులు బంద్ చేయాలి

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పెద్దఎత్తున డబ్బును, మద్యం పంచిపెడతున్నారని కృష్ణయ్య ధ్వజమెత్తారు. దీనితో గ్రామాల్లో ఉద్రిక్తత వాతావరణం ఏర్పడిం దన్నారు. ఎలక్షన్ వారు జోక్యం చేసుకొని వైన్, బీరు షాపులు, బార్‌షాపులు ఎలక్షన్ ముగిసేవరకు బంద్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి తగు ఆదేశాలు జారీ చేయాలని కృష్ణయ్య కోరారు. అలాగే ఓటుకు వెయ్యి నుంచి 5 వేలు పెట్టి కొనడానికి అభ్యర్థులు సన్నాహాలు చేస్తున్నారన్నారు. దీన్ని అరికట్టడానికి తగుచర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్-ఎన్నికల సంఘం అధికారులు రహస్యంగా మాటువేసి పట్టుకోవాలని కోరారు. ఎన్నికల్లో డబ్బు పంచడాన్ని, డబ్బు తీసుకోవడాన్ని నేరంగా పరిగణించి రెండేళ్ల జైలుశిక్ష విధించేలా చట్టాలు తయారు చేయాలని సూచించారు. ఈదేశంలో కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు బిలను అణచిపెతున్నాయని కృష్ణయ్య విమర్శించారు. ఒకవైపు బిసిలకు రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్లు ఇవ్వడం లేదని, కానీ ఇంకొవైపు రాజ్యాంగ విరుద్ధంగా అగ్రకులాల్లోని పేదలకు 10% రిజర్వేషన్లు పెట్టి రిజర్వేషన్ల సిద్ధాంతానికి గండికొట్టారని ఆయన మండిపడ్డారు.

బిసిలకు చట్టసభల్లో 50% రిజర్వేషన్లు పెట్టాలనీ, ఎస్సీ,ఎస్సీ, బిసిలకు ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు పెట్టాలనీ అందుకోసం రాజా ్యంగాన్ని సవరించాలని కృష్ణయ్య కోరారు. అలాగే హైకోర్టు, సుప్రీంకోర్టు జడ్జీల నియామకాల్లో ఎస్సీ,ఎస్టీ, బిసిలకు రిజర్వేషన్లు పెట్టాలని బిసిలు ఉద్యమాలు చేస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. ఈడిమాం్డ సాధనకై పోరాటం చేయడానికి సిద్ధం కావాలని కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఈదేశంలో బిసిలను అణచి వేస్తున్నారనీ, అవమానిస్తున్నారన్నారు. దోపిడి, పీడన వివక్షతో అణగతొక్కుతున్నారని, బిసిలు తిరుగుబాటు చేయకపోతే భవిష్యత్తు లేదన్నారు.

71 ఏళ్ల గడిస్తే కూడా బిసిలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించడం లేదని కృష్ణయ్య సహా ఇతర 14 సంఘాల రాష్ట్ర అధ్యక్షులు గుజ్జకృష్ణ, దాసు సురేష్, నీల వెంకటేష్, సి. రాజేందర్, గొరిగె మల్లేష్‌యాదవ్, టిఆర్.చందర్, ఉపేందర్‌గౌడ్, జి. అంజి, కె. నర్సింహాగౌడ్, మధుసూదన్, ఎస్. వెంకన్న, కె. నటరాజ్, శ్యాంసుందర్‌లు విమర్శించారు.

# చంద్రబాబుకు రిటర్న్‌గిఫ్ట్ తప్పదు: తలసాని

- ఎపి ప్రజలు కూడా బాబుకు రిటర్న్ గిఫ్ట్ ఇస్తారంటూ ఎద్దేవా
- యాదవులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్



తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు అమ్మవారి క్యాలండర్‌ను అందజేస్తున్న ఇఒ

**విజయవాడ, జనవరి 13, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి సిఎం చంద్రబాబు నాయుడుకు రిటర్న్ గిఫ్ట తప్పనిసరిగా అందజేస్తామని తెలంగాణ మాజీ మంత్రి, ప్రస్తుత తెరాస సనత్‌నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస యాదవ్ స్పష్టం చేశారు. సోమవారం విజయవాడకు వచ్చిన ఆయన దుర్గమ్మను దర్శించుకున్నారు. అనంతరం ఇబ్రహీంపట్నం మండలంలోని మూడపాడులో జరిగిన యాదవుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని ప్రసంగిస్తూ తెలంగాణలో కెసిఆర్ ప్రభుత్వం రు.5వేల కోట్లతో యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేసిందని, ఏపిలో కూడా యాదవులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆయన ఇబ్రహీంపట్నం నుండి పెద్ద ఎత్తున భారీ ర్యాలీగా దుర్గమ్మ ఆలయానికి చేరుకుని అక్కడ దుర్గమ్మను దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఏపి ప్రజలు చంద్రబాబు ప్రభుత్వానికి వ్యతిరేకంగానే వున్నారన్నారు. చంద్రబాబు నాయుడు ప్రచారానికి పరిమితమైన నాయకుడనా న్నరు. ప్రజల సొమ్ముతో ప్రచారం చేసుకున్నంత మాత్రాన వాస్తవాలను దాచలేమన్నారు. టిఆర్ఎస్ కాదు, ఏపి ప్రజలే చంద్రబాబుకు రిటర్న్ గిఫ్ట్ ఇవ్వడానికి సిద్దంగా వున్నారంటూ ఎద్దేవా చేశారు. ఏపిలో కులరాజకీయాలకు కారకుడు చంద్రబాబేనంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. కాపులకు రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చి మోసగించారంటూ చంద్రబాబుపై నిప్పులు చెరిగారు. ఏపి ప్రత్యేక హోదా విషయంలో భిన్నరకాలుగా మాట్లాడారని ఆరోపించారు. ఏపికి హోదా ఇవ్వడం కోసం తమ పార్టీ మద్దతిస్తుందని స్పష్టం చేశారు. బిసిలకు అసెంబ్లీ, పార్లమెంటరీ స్థానాల్లో తగినంత ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు.

### దుర్గమ్మను దర్శించుకున్న తలసాని

**ఇంద్రకీలాద్రి, జనవరి 14, ప్రభాతవార్త:** దుర్గమ్మను హైదరాబాద్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ సోమ వారం దర్శించుకు న్నా రు. ఆయనకు అమ్మ వా రి దర్శనం ఏర్పాటు చేసి, ప్రసాదం, శేష వస్త్రం, మెమొంటో అందజేశారు. వేదపండి తులు వేదా శీర్వచనం పలికారు. వృద్ధాశ్రమాల్లో వుంటున్న వృ ద్ధులకు శ్రీ అమ్మవారి కృపాకటాక్షలు కలిగించే ఉద్దేశ్యంతో 14న బోగి పండుగ నుండి 16 కనుమ పండుగ వరకు ప్రత్యేక దర్శనం, అన్నప్రసాదం ఏర్పాటు చేస్తామని ఇఒ తెలి పారు. సోమవారం దుర్గమ్మను 20 మంది అనాథ్ర శమాలకు చెందినవృద్ధులు దర్శించుకున్నారు.

# పార్లమెంటు ఎన్నికలకు టి కాంగ్రెస్ కసరత్తు

## టిఆర్ఎస్ అభ్యర్థులను దీటుగా ఎదుర్కొనే వ్యూహం

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తుండటంతో టీ కాంగ్రెస్ ఆ దిశగా కసరత్తు ప్రారంభించింది. మరో మూడు నెలల్లో ఎన్నికలు జరుగనుండగా, అధికార టీఆర్ఎస్ ఇప్పటికే పార్టీ పక్షాన పోటీ చేయించే అభ్యర్థుల ఎంపికపై దృష్టి సారించింది. దీంతో అధికార పార్టీ అభ్యర్థులను దీటుగా ఎదుర్కొనే నేతల కోసం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం అన్వేషణ ప్రారంభించింది. దీనికి తోడు గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా జరిగిన పొరబాట్లు మళ్లీ జరగకుండా ఈసారి ముందుగానే అభ్యర్థుల ప్రకటనతో పాటు మిత్ర పక్షాలతో పొత్తులు, సీట్ల పంపిణీ వ్యవహారాన్ని సైతం తొందరగానే ముగించాలన్న భావనలో ఉంది. ఇప్పటికే ఏఐసిసి అధ్యక్షుడు రాహుల్ గాంధీ తెలంగాణలోని అన్ని జిల్లా కమిటీలు, పిసిసి కమిటీలను ఈనెలాఖరులోగా పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఇటీవలే రాష్ట్రంలోని పార్లమెంటు స్థానాల వారీగా సమీక్షా సమావేశాలు ఏర్పాటు చేసి ఆ ప్రక్రియను ప్రారంభించింది. అసెంబ్లీ ఎన్నికలలో ఘోరంగా ఓడిపోయిన టీ కాంగ్రెస్‌కు జవసత్వాలు నింపేందుకు అధిష్టానం వ్యూహాలు సిద్ధం చేస్తోంది. ప్రజా కూటమి పేరిట టీడీపీ, టీజేఎస్, సిపిఐలతో కలసి పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించినప్పటికీ పరాభవం తప్పలేదు. అసెంబ్లీ స్థానాలకు పోటీ చేసిన అభ్యర్థులే త్వరలో జరుగనున్న పంచాయతీ, పార్లమెంటు ఎన్నికలు పూర్తయ్యేవరకు ఆయా నియోజకవర్గాలకు ఇన్‌చార్జిలుగా వ్యవహరించాలని అధిష్టానం ఆదేశించింది. టీ కాంగ్రెస్‌ను పూర్తి స్థాయిలో రానున్న ఎన్నికలకు సమాయత్తం చేయాలని ఆదేశించారు. ప్రస్తుత ప్రదేశ్ ఎన్నికల కమిటీ సైజును తగ్గించి కొత్తగా 15 మందితో ఒక కమిటీని ఏర్పాటు చేయనున్నారు. లోక్‌సభ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను త్వరలోనే ప్రారంభించనున్నామని తెలిపారు.

### పార్లమెంటు స్థానాలపై సమీక్ష

రాబోయే పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలోని 17 నియోజకవర్గాల వారీగా సమీక్షా సమావేశాలను నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశాల్లో టీ పీసీసీ ఇన్‌చార్జి కుంతియా, పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ ఆయా అసెంబ్లీ నియోజకవర్గాలలో పోటీ చేసి ఓడిపోయిన నేతలు పాల్గొన్నారు. వీరందరి నుంచి అసెంబ్లీ ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల ఓటమికి దారితీసిన కారణాలు ఏంటి ? వాటిని ఏ విధంగా సరిదిద్దుకోవాలి ? నియోజకవర్గాల వారీగా పార్టీ కార్యకర్తలను ఏ విధంగా ఉపయోగించుకోవాలి అనే అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు అలాగే, గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ వచ్చినందున వాటిపైనాచర్చ జరుగుతుందని ఉత్తమ్ వివరించారు.

# పులికాట్ సరస్సులో రెక్కలు విప్పిన ఆనందం

- వలస పక్షుల విహారం.. పర్యాటకుల వీక్షణం
- 20 నుంచి పక్షుల పండుగ

**తడ, జనవరి 14, ప్రభాతవార్త :** ఆంధ్రా, తమిళనాడు సరిహద్దుల్లో విస్తరించిన పులికాట్ సరస్సు శీతాకాల సమయంలో ప్రకృతి సోయగాలకు నిదర్శనంగా నిలిచింది. ఈ సారి వేలసంఖ్యలో పక్షులు సరస్సులో విహారం చేస్తున్నాయి. ప్రతి అక్టోబర్, మార్చి నెలల మధ్య పులికాట్ సరస్సులో వలసపక్షుల విహారం సందడిగా ఉంటుంది. ఈ సారి చలి ప్రభావం ఎక్కువ కావడంతో పక్షుల సంఖ్య కూడా పెరిగినట్లు చెప్తున్నారు. ఇతర ప్రాంతాల్లో కన్నా ఈ వాతావరణం పక్షుల విహారానికి అనుకూలంగా ఉండటంతో సరస్సులో ఎక్కడ చూసినా ఫ్లెమింగో విహంగాల విహారం కనిపిస్తోంది. దీనికితోడు వర్షాభావ పరిస్థితుల కారణంగా సరస్సులో ప్రస్తుతం తక్కువ నీళ్లు మాత్రం ఉండటం వలన పక్షులకు ఆహారం విస్తారంగా లభిస్తోంది. నీటి శాతం తక్కువగా ఉన్న చోట చేపలు, రొయ్యలు వంటి జలచరాలు పక్షులకు తేలికగా దొరుకుతున్న కారణంగా వలసపక్షుల కేరింతలతో పులికాట్ పులకరిస్తోంది. రాష్ట్రప్రభుత్వం ప్రతి ఏటా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఫ్లెమింగో ఫెస్టివల్‌ను ఈ సారి జనవరి 20, 21, 22 తేదీలలో నిర్వహిస్తున్నారు. మొదట ఈ పండుగ ఈ నెల 17, 18, 19 తేదీలలో జరపాలని తలపోశారు. అయితే ఈ ఏడాది ప్రారంభంలోనే జన్మభూమి కార్యక్రమాలు, అనంతరం సంక్రాంతి పండుగ సెలవులు కావడంతో పక్షుల పండుగ తేదీలను మార్చారు. రాష్ట్ర పట్టణాభివృద్ధి, పురపాలకశాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆధ్వర్యంలో ఫ్లెమింగో ఫెస్టివల్ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం ఇప్పటికే పూర్తయింది. శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా సూళ్లూరుపేట అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని తడ, సూళ్లూరుపేట, దొరవారిసత్రం మండలాల్లో ఫ్లెమింగో ఫెస్టివల్ 2019 జరుపుతున్నారు. సూళ్లూరుపేట పట్టణం ముఖ్య కేంద్రంగా సాంస్కృతిక కార్యక్రమాలు, బహిరంగ సభలు, జిల్లా అభివృద్ధిపై వివిధ ప్రదర్శనలు ఫ్లెమింగో ఫెస్టివల్‌లో ఏర్పాటు చేస్తున్నారు. తడ మండలం భీములవారిపాళెంలో పడవల విహారం, పులికాట్ సందర్శన పర్యాటకులకు అందుబాటులో ఉంచుతామన్నారు. సూళ్లూరుపేట మండలం శ్రీహరికోట సమీపంలోని అటకానితిప్ప వద్ద బైనాకులర్ల ద్వారా పులికాట్ సరస్సులోని పక్షులను వీక్షించేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

కీలకమైన పక్షుల రక్షిత కేంద్రం ఉన్న దొరవారిసత్రం మండలం నేలపట్టులో పెలికాన్ జాతి పక్షుల వీక్షణ, పలు ప్రదర్శన శాలలు ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్రప్రభుత్వం ఈ సారి ఫ్లెమింగో ఫెస్టివల్‌ను రాష్ట్రపండుగగా గుర్తించడమే కాకుండా వివిధ కార్యక్రమాల కోసం రూ.2 కోట్లు కేటాయించినట్లు మంత్రి ప్రకటించారు. మరో కోటి రూపాయలు నియోజకవర్గం నేతలు రాష్ట్రప్రభుత్వాన్ని అభ్యర్థించారు. ఈ పండుగ నేపథ్యంలో సూళ్లూరుపేట పట్టణం, తడ, దొరవారిసత్రం మండలాల పక్షుల రక్షిత కేంద్రాల అభివృద్ధి కూడా దృష్టిలో ఉంచుకుని రాష్ట్రప్రభుత వ్ం అదనపు నిధులు మంజూరు చేయడానికి ఒప్పుకున్నట్లు చెప్తున్నారు. నేలపట్టులో పెలికాన్, పులికాట్ సరస్సులో ఫ్లెమింగోలు, ఎర్రకాళ్ల కొంగలు వంటి విదేశీ వలస పక్షులే కాకుండా సుమారు 150 రకాలకు చెందిన స్వదేశీ పక్షులు సైతం పులికాట్ సరస్సులో ఆనందంగా విహరిస్తూ ఆహారాన్ని సమకూర్చుకుంటున్నాయి. 1976లో పక్షుల రక్షిత కేంద్రంగా నేలపట్టును ప్రకటించిన తర్వాత గత 17 ఏళ్లుగా ఫ్లెమింగో ఉత్సవాలు జరుపుతున్నారు. ఈ ఉత్సవాలకు తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్ణాటకల నుంచి పెద్దసంఖ్యలో తరలి వస్తారని, ఇందుకు తగ్గట్టుగా రాష్ట్రప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ ఆర్ ముత్యాలరాజు, సూళ్లూరుపేట నియోజకవర్గానికి చెందిన జడ్పీ ఫ్లోర్‌లీడర్ వేనాటి రామచంద్రారెడ్డి, మూడు మండలాల పార్టీ నాయకులు వేనాటి పరంధామిరెడ్డి, ముప్పాళ్ల వెంకటేశ్వర్లురెడ్డి, ముప్పాళ్ల విజేత, వేనాటి సతీష్‌రెడ్డి తదితరులతో పాటు వన్యమృగ సంరక్షణ, రెవెన్యూ, పురపాలక, ఇతర అధికారులు పాల్గొన్నారు.



పులికాట్ సరస్సులో ఫ్లెమింగో పక్షుల విహారం



పులికాట్‌లో రెక్కలు విప్పిన ఆనందం

# శ్రీనివాసరావును విచారించిన ఎన్ఐఎ

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** వైఎస్సార్సీ అధినేత వై.ఎస్ జగన్‌పై విశాఖ విమానాశ్రయంలో కత్తితో దాడిచేసిన శ్రీనివాసరావును జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) అధికారులు హైదరా బాద్‌లో సోమవారం విచారించారు. డిఐజి ప్రవీణ్ కుమార్ నేతృత్వంలోని అధికారులు ఇతన్ని విచారించారు. ఆదివారం నాడు శ్రీనివాసరావును ఎన్ఐఎ అధికారులు విమానంలో వైజాగ్ నుంచి హైదరాబాద్‌కు తరలించడం తెలిసిందే. న్యాయ వాది సలీం సమక్షంలో శ్రీనివాసరావును విచారించిన ఎన్ఐఎ అధికారులు అనేక ప్రశ్నలకు స మాధానాలు రాబట్టారు. నిందితుడిని వారం రోజులపాటు ఎన్ఐఎ కస్టడీకి ఇస్తూ విశాఖ కోర్టు ఆదేశాలు జారీచేసిన దరిమిలా శ్రీనివాసరావును శనివారం నాడు అధికారులు తమ కస్టడీలోకి తీసు కోవడం విదితమే. కాగా శ్రీనివాసరావును మంగళ వారం నాడు తిరిగి విశాఖకు తీసుకువెళ్లనున్నారు.

# విశాఖ జిల్లాలో జోరుగా 'లెఫ్ట్' వ్యాపారం

- బిల్లు అడిగితే ఒక రేటు.. లేదంటే మరో రేటు
- ఆతిధ్య, పారిశ్రామిక, వస్త్ర, బంగారం, ఆటోమొబైల్స్‌లో ఇదే పరిస్థితి
- పట్టించుకోని వాణిజ్య పన్నులశాఖ

**ప్రభాతవార్త, విశాఖపట్నం:** జిల్లాలో జీరో వ్యాపారం జోరుగా సాగవుతోంది. కొనుగోలుదారులు బిల్లులు అడుగుతున్నప్పటికీ వ్యాపారులు ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేయడం లేదు. జీఎస్టీ పడిపోతుందంటూ భయాందోళనలకు గురిచేయడం ద్వారా వాళ్ల నోళ్లు మూయిస్తున్నారు. ఎటిఎం, డెబిట్ కార్డుల ద్వారా బిల్లులు చెల్లించేందుకు వినియోగదారులు ముందుకు వస్తున్నప్పటికీ వ్యాపారులు మాత్రం నగదు ఉంటే చెల్లించేయండి అంటూ నిర్మోహమాటంగా చెబుతున్నారు. దీనంతటికీ కారణం వ్యాపారమంతా వాణిజ్యపన్నుల శాఖ ముందు బట్టబయలు అయిపోతుందనే భయమే. బిల్లులు లేకుండా తెప్పించే సరుకు విషయంలో దానిని తొందరగా వదిలించుకునేందుకు వీలుగా జిల్లాలో ఒక్కోసారి వ్యాపారులు పోటీపడి మరీ వస్తువుల ధరలను తగ్గించేస్తూ కొనుగోలుదారులను ఆకర్షించేందుకు ప్రయత్నిస్తున్నారు. అన్ని రకాల వ్యాపారాల్లోనూ అదే పరిస్థితి నెలకొని ఉంది. దీంతో ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న వ్యాపారులు రెండు చేతులా బాగానే సంపాదిస్తూ కుబేరులవుతున్నారు. వివరాల్లోకి వెళ్తే... విభజిత ఆంధ్రప్రదేశ్‌లో అత్యంత వేగంగా అభివృద్ధి పథాన దూసుకుపోతున్న నగరాల్లో విశాఖ ఒకటి. టూరిజం, హోటల్, పారిశ్రామిక రంగాలతో పాటు వస్త్ర,బంగారం, ఫర్నీచర్, శానిటరీ, ఆటోమొబైల్ రంగాల ద్వారా ప్రతీ ఏడాది కోట్లాది రూపాయల ఆదాయం వాణిజ్యపన్నులశాఖ ద్వారా ప్రభుత వ్ ఖజానాకు జమ అవుతోంది. వ్యాపారులు చేసే వాణిజ్య కార్యక్రమాల ద్వారా ప్రభుత్వానికి ఖచ్చితంగా పన్ను రాబట్టేందుకు వాణిజ్య పన్నుల శాఖ అధికారులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికీ, శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు వ్యాపారులు ఏదో రూపంలో వ్యాపారాల్లో అక్రమ మార్గాలను అవలంబిస్తూ పన్నుల చెల్లింపుల్లో ఎగనామాలకు పాల్పడుతున్నారు. ఉదాహరణకు హోటల్ రంగానికి వస్తే వినియోగదారులు చెల్లించే బిల్లు చెల్లింపుల్లో నగదుకే ఎక్కువ ప్రాధాన్యత ఇసు_న్నారు. రూ.210 చెల్లించే బిర్యానీని ఆఫర్‌తో రూ.150కే ఇస్తున్నారు. నగదు చెల్లిస్తేనే ఈ ఆఫర్ అవకాశం దక్కుతుంది. అదే ఎటిఎం లేదా డెబిట్ లేదా గూగుల్ పే అం టూ వినియోగదారులు కార్డులను తీస్తే ఆఫర్‌ను ఇవ్వలేమనీ, రూ.210 చెల్లించాలంటూ మొగమాటం లేకుండా చెప్పేస్తున్నారు. కొన్ని లాడ్జీల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. నగదు లావాదేవీలకు ఇచ్చే ప్రాధాన్యత నగదు రహిత చెల్లింపులకు లభించకపోవడం గమనార్హం. దీనిబట్టి ఆతిధ్య రంగంలో పన్నుల దోపిడీ ఏవిధంగా జరుగుతుందో ఊహించుకోవచ్చు. పారిశ్రామిక రంగంలో కూడా ఈ పరిస్థితి నెలకొంది. ఎగుమతుల విలువను తక్కువ చూపిస్తూ వే బిల్లులు పొందుతున్నారు. బయలుదేరే స్థానం నుంచి గమ్య స్థానం చేరే లోపు ఉండే అడ్డంకులన్నింటినీ నోట్ల కట్టలతో మూయిస్తున్నారు. ఈ వ్యవహారంలో సంబంధిత ప్రాంత వాణిజ్యపన్నులశాఖ అధికారులకు ప్రతీ ఏడాది లక్షలాది రూపాయలు లంచాల రూపంలో అందుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. జిల్లాలోని పారిశ్రామికవాడల ప్రాంతంలో జరిగే వ్యాపార కార్యకలాపాలపై నిఘా పెడితే అధికారులకు వ్యాపారులు ఆడే నాటకాలు బహిర్గతమవుతాయని పలువురు అంటున్నారు. జిల్లాలో జరిగే సగం బంగారం అమ్మకాలన్నీ తెల్లకాగితాలపైనే జరుగుతాయన్నది బహిరంగ రహస్యం. ముంబాయి, హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై తదితర ప్రాంతాల నుంచి వచ్చే బంగారం బిస్కట్లు, ఆభరణాలన్నీ దొంగ మార్గంలో వ్యాపారుల వద్దకు చేరుతున్నాయి. వాటన్నింటినీ తెల్లకాగితాలపైనే అమ్మకాలు చూపిస్తూ పన్నులను ఎగ్గొడుతున్నారు. విశాఖ నగరానికి వస్తే పెద్దపెద్ద షాపింగ్ మాల్స్‌లో బంగారం ఆభరణాల అమ్మకాలన్నీ బిల్లు ల మీదే జరుగుతున్నట్లు కనిపిస్తున్నా, వాటిల్లో కూడా పన్నులకు ఎగ నామం పెట్టేవిధంగా అమ్మకాలు సాగుతున్నట్టు సమాచారం.

# ప్రాణాంతక హింస-ధ్వని కాలుష్య ఘోష

**గట్టుపల్లి శ్రీనివాసరావు, గుంటూరు:** ధ్వని కాలుష్యం నుంచి రక్షణ....అంశంలోని ప్రతి పౌరుడికీ ఓ ప్రాధమిక హక్కు ఆ విషయం గుర్తించి గౌరవించాల్సి న బాధ్యతను అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకూ దశాబ్దం క్రితం గుర్తుచేశాం. అవి స్పందించిన తీరు తీవ్ర అసంతృప్తి కలిగిస్తోంది.భారత సర్వోన్నత న్యాయస్థానం ఇటీవల చేసి వ్యాఖ్యలివి. సమస్య మూలాల్లోకి తొంగిచూస్తే...శబ్ద కాలుష్యం పర్యావరణానికి పెను ముప్పు తేవడంతోపాటు,కాలక్రమంలో పౌరుల పాలిట ప్రాణంతకంగా మారుతోంది.శీరీరక వ్యాధులు,మానసిక రుగ్మతల రూపంలో జనజీవితాన్ని భయకంపితం చేస్తోంది. నివాస,పారిశ్రామిక,వాణిజ్య ప్రాంతాలనేకాదు. విద్యాసంస్థలు,వైద్యాలయాలు,ఆరాధన మందిరాల వంటి నిశ్శబ్ద ప్రదేశాల(సైలెన్స్ జోన్)నూ వీడకుండా పీడిస్తున్న మహమ్మారిగా తయారైంది.కరా ్మగారాల్లో పెద్ద యంత్రాలు,రోడ్లమీద భారీ వాహనాలు,వీధుల్లో మోతెక్కించే ధ్వని విస్తరణ వాహకాలు (లౌడ్‌స్పీకర్లు),పలు కార్యక్రమాల్లో పండగల్లో మోగించే డప్పులు,అదేపనిగా కాల్చే బాణసంచా, ఇతర రణగొణలు సైతం కోట్లమందిని ఇక్కట్లపాలు చేస్తున్నాయి.వీటికితోడు వ్యక్తిగత సంగీత పరికరాలు,ఫోన్లవంటి సాధనాల ద్వారా చెవుల్ని హోరెత్తిస్తున్న శబ్దతరంగాల స్థాయి దాదాపు 110కోట్లమంది ప్రపంచ యువత వినికిడి శక్తికి విఘాతంలా పరిణమిస్తోందని అంతరా ్జతీయ ఆరోగ్య సంస్థ మొన్న ఆందోళన వ్యక్తపరిచింది.హారన్లు,సైరన్లు,రైళ్ళు,విమానాల శబ్దాలు బోర్లు వేయడం వంటి నిరా ్మణ పనుల్లో వచ్చే విపరీత ధ్వనులు ఇంటా బయటా ఉన్నవారికి ఒక్కోసారి ఏదో ఉపద్రవం ఎదురైనంత అనుభవ తీవ్రత కలిగిస్తున్నాయి.కాలుష్య నియంత్రణ మండలి వెలువరించిన 'అత్యధిక శబ్దకాలుష్య మహా నగరాల' జాబితాలో చెన్నై తరవాత స్థానంలో హైదరాబాద్ ఉండటం ప్రమాద ఘంటికలు మోగిస్తూ ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు కేంద్ర ప్రభుత్వం తక్షణ కర్తవ్యాన్ని తేటతెల్లం చేస్తోంది.

### దేశ విదేశాల్లో ఇదీ పరిస్థితి

భరించగలిగే ధ్వని స్థాయికి రెట్టింపులో ఉండటం వల్లనే,హైదరాబాద్‌లో ఆ కాలుష్యం అనేక వైపరీత్యాలకు దారితోస్తోంది.వివిధ రకాల శబ్దాల ధాటి నానాటికీ పెచ్చుపెరిగి కొంత కాలానికే వినికిడి లోపాలకూ కారణమవుతోంది.గుండె కొట్టుకొనే వేగం పెరగడం, ఒత్తిడి-రక్తపోటు తీవ్రమవడం,నిస్సత్తువ పెరిగి మనిషి కుప్పకూలేలా చేయడం...వంటి ఎన్నో సమస్యలు చుట్టుముడుతున్నాయి.పిల్లల మెదడు,వృద్ధుల ఆరోగ్యం మీద ధ్వనులు అమిత ప్రభావం చూపుతున్నాయి.శ్వాన కోశ ఇబ్బందులు కలిగేలా,నరాల వ్యవస్థ కుంగిపోయేలా చేస్తూ ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయి.అప్పట్లో ఉమ్మడి రా ష్ట్రంతో పాటు దేశంలోని పలు ప్రాంతాల్లో 'హానికారక పరిస్థితులు' గమనించిన సర్వోన్నత న్యాయస్థానం 'శబ్ద కాలుష్య నమోదు కేంద్రాల' ఏర్పాటుకు ఆదేశించింది. అవి వివరాల నమోదునే తప్ప చర్యల గురించి ఏమాత్రం పట్టించుకోవడం పరిస్థితిని మరింత దిగజార్చింది.దీపావళి సందర్భంగా గతేడాది హైదరాబాద్‌లోని విభిన్న ప్రాంతాల్లో ధ్వని తీవ్రతను తెలంగాణా రాష్ట్ర కాలుష్య నివారణ మండలి పరిశీలించింది. అది అంతకుముందు ఏడాదికంటే 3.5శాతం ఎక్కువగా నమోదు కావడం గుర్తించింది. అన్ని విధాల ప్రమాదాలకు దారితీసే రసాయన పదార్థాలను శివకాశి మతాబుల్లో ఇప్పటికీ వాడుతున్నారు.ఉమ్మడి రాష్ట్రంలోని పలు నగరాలు,పట్టణాల్లో ఒకప్పుడు రోడ్డురవాణా సంస్థ బస్సుల్లో ఉపయోగించిన బహుళ శబ్దాల (మల్టీటోన్) హారన్ల మోతలకు అందరి చెవులూ చిల్లులు పడేవి.ఆ రొదను అధికారులు రెండేళ్ళక్రితం అరికట్టగలిగినా,ఇప్పుడు అంతా మళ్ళీ మొదటికే వచ్చింది. విజయవాడ, విశాఖపట్టణం, తిరుపతి,మరికొన్ని నగరాల్లోను వాహనాల మూలంగా వెలువడే ధ్వని కాలుష్యం లక్షలాది ప్రజలకు చేటు తెస్తోంది. దేశ రాజధాని ఢిల్లీ,బెంగళూరు,ముంబాయి,కోల్‌కత్తా,లక్నో నగరాల్లో సైతం పరిస్థితి భరించలేనంతగా ఉందని నియంత్రణ మండలి గతంలోనే హెచ్చరించింది.దాదాపు 34ఏళ్ళ క్రితం వచ్చిన కాలుష్య నిరోధక చట్టం, 28సంవత్సరాలుగా అమల్లో ఉన్న పర్యావరణ పరిరక్షణ చట్ట నిబంధనల కింద బాధితులకు ఒనగూరింది అతి తక్కువ.కేంద్రంతో పాటు రాష్ట్రాల్లో నియంత్రణ మండళ్ళు,పర్యావరణ మంత్రిత్వశాఖ పెద్దగా ఒరగబెట్టిందీ ఏమీ లేదు.ధ్వని కాలుష్యం ఏటా ప్రబలుతుండటాన్ని ముంబాయి కేంద్రంగా పనిచేస్తున్న పర్యావరణ స్థితిగతుల పరిరక్షక వేదిక ఓ నివేదిక రూపంలో తీవ్రంగా నిరసించింది. ప్రపంచ దేశాల్లో విపరీతమైన ధ్వనుల కారణంగానే ఏటా రెండు లక్షల మంది పైగా ప్రాణాలు కోల్పోతున్నారని ఆరోగ్య సంస్థ అంచనా.యూరోపు దేశాల పౌరుల్లో దాదాపు సగంమంది శబ్దకాలుష్యం బారినపడినవారే యునైటెడ్ కింగ్‌డమ్‌లో అనేకమంది వినికిడి సమస్యలతో తల్లడిల్లుతున్నారు.అక్కడ పాతికేళ్ళలో శబ్ద సంబంధ ఫిర్యాదులు పాతిక రెట్లు పెరిగాయి. జర్మనీలో ఉద్యోగం చేస్తున్నవారిలో అరకోటిమందికి ఇటువంటి కష్టనష్టాలే ఎదురవుతున్నాం చైనాలో శబ్దకాలుష్యానికి కారకులైనవారు చట్ట నిబంధనల ప్రకారం బాధితులకు నష్టపరిహారం చెల్లించక తప్పదు.అక్కడినుంచి ఇతరదేశాలకు చేరుతున్న పిల్లల ఆటబొమ్మలు దుర్భరమైన శబ్దాలకు కారణమవుతున్నాయని ఉత్పత్తుల భద్రతా సంస్థ హెచ్చరికలు జారీచేసింది. అమెరికాకు చెందిన ఆ సంస్థ వస్తువాడకందార్లకు ప్రమాదం కలిగే సందర్భాల్ని వెంటవెంటనే పసిగడుతుంటుంది.అవసరమైతే ఆ ఉత్పత్తులను వెనక్కు తీసుకోవాలని సంబంధిత సంస్థలకు తెలియజేస్తుంది. అమెరికా దేశానికే చెందిన మరో భద్రతా ప్రమాణాల సంస్థ, పిల్లలకు హానికారకాలైన కొన్ని చెక్క బొమ్మలను తిరిగి తీసుకోవాల్సిందేనని ఉత్పత్తిదారుల్ని ఆదేశించింది.

> **పెరుగుతున్న ధ్వని కాలుష్య బాధితులు**
> **వినికిడి లోపంతో ఇబ్బందులు**
> **వేధిస్తున్న మానసిక రోగాలు**

### కొన్ని ప్రభుత్వాలతో ఎంతో స్ఫూర్తి

ధ్వని కాలుష్య నియంత్రణకు జపాన్ విస్తృతస్థాయి చట్టాన్ని తెచ్చింది.మోటారు వాహనాల శబ్దాలను వీలైనంత తగ్గించేందుకు నిబంధనల్ని పటిష్టంగా అమలుపరుస్తోంది.పెరు,చిలీ దేశాల్లోని సంస్థలు అధిక శబ్దకారక వస్తువులపై వినియోగదార్లను హెచ్చరించేందుకు సొంత యంత్రాంగాలను ఏర్పాటు చేసుకున్నాయి.నగరాల్లో శబ్దకాలుష్యాన్ని గుర్తించి నమోదుచేసే స్మార్ట్‌ఫోన్ సెన్సార్స్ యాప్‌ను బ్రస్సెల్స్ విశ్వవిద్యాలయ పరిశోధకులు అభివృద్ధి పరచారు. తక్కువ వ్యయంతో ధ్వనికాలుష్యం నివారించే పద్ధతులను స్పెయిన్ నిపుణులు రూపొందించారు.జాతీయ ప్రాంతీయ స్థాయిల్లో ధ్వనుల బెడద అరికట్టేలా దృఢమైన చట్ట నిబంధలను కెనడా తయారుచేసింది.రాత్రిళ్ళు శబ్దతీవ్రత నిషేధిస్తూ చర్యలు తీసుకుంటోంది. ప్రభుత్వంలోని అన్ని స్థాయిల్లోనూ ధ్వని నియంత్రణ చట్టాలు అమలయ్యేలా 'నాయిస్ ఫ్రీ అమెరికా' సంస్థ నిరంతర కృషి సాగిస్తోంది.థాయ్‌లాండ్‌లో పరిశ్రమలు,కర్మాగారాలు,ఇతర సంస్థల వద్ద ధ్వనికాలుష్య నివారణకు దీర్ఘకాలిక చర్యలు చేపట్టారు.ఇవన్నీ ఆయా దేశాల పనితీరుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి.వీటి స్ఫూర్తితో భారత్ వ్యవహరిస్తే తప్ప ధ్వనికాలుష్యం నుంచి ప్రజలకు విముక్తి కలగదు.

# సంక్రాంతి పండుగకు కరవు కాటు

## ● ఉచిత వస్తువుల ప్రభావం

**శ్రీకాళహస్తి, జనవరి 14 ప్రభాతవార్త :** నిరుపేదల కోసం మహోన్నత ఆశయం లక్ష్యంతో ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వ వెసులుబాట్లను అందింపటకు ప్రణాళిక రూపొందించారు. అయితే గ్రామాల్లో రేషన్‌షాపు డీలర్లు ఈ కానుకల ముసుగులో విచ్చల విడిగా ప్రైవేటు వ్యాపారం చేస్తున్నారనే విమర్శలు బాహటంగా ఉన్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది రేషన్ షాపు డీలర్లు కొనుగోలుదారులో బ్లాక్‌మెయిల్ చేస్తూ కానుకలు కావాలంటే మేము అందించే నాసిరకం సరకులన్నీ కొనుగోలు చేయాల్సిందే' అంటూ నిర్బంధ కొనుగోళ్ళకు పాల్పడుతున్నారు. గ్రామాల్లో డీలర్లు రాజ్యాంగేతర శక్తులుగా మారుతున్నారు. అయితే పాలకులు, రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారు. డీలర్ల అమ్మకాలపై రెవెన్యూ దృష్టి సారించకపోవటానికి కారణం డీలర్లు రాజకీయ పార్టీల ముసుగులో ఉన్నారు కాగా ఏ నెల కా నెల రెవెన్యూశాఖ అధికారులకు గుట్టువప్పుడు కాకుండా మామూళ్ళు అందిస్తున్నారు కాబట్టే మాసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఎన్ని విమర్శలు,ఆరోపణలు వచ్చినా మాకేముందిలే అన్నట్లు వ్యవహరిస్తున్నారు. డీలర్లు నాసిరకం సరకులే కాకుండా మార్కెట్‌లో డీలర్లు సరఫరా చేస్తున్న పామోలిన్ ఆయిల్ పాకెట్ రూ. 54 లకు విక్రయిస్తుంటే డీలర్లు రూ.58లకు అందిస్తున్నారు.

**పట్టణంలో వ్యాపారాలు ప్రశార్థకం:** పట్టణంలో వ్యాపారాలు ప్రశ్నార్థకంగా మారాయి.పదేళ్ళ క్రితం సంక్రాంతి పండగ అంటూ పదిరోజుల ముందునుంచే వ్యాపారుల హడావిడి.




శ్రీకాళహస్తిలోని బట్టల దుకాణాల్లో అంతంతమాత్రంగా జనం

అయితే నేడు మారిన కాలానుగుణంగా వ్యాపారాలు గ్రామాలకు విస్తరించటం,జనం వద్ద కానుల కరువు కావటంతో ఈ సారి సంక్రాంతి సందడి బాగా తగ్గింది. ఎప్పుడూ రద్దీగా ఉండే దుకాణాలు వీధులు జనం లేక వ్యాపారాలు లేక వెల వెల బోయాయి.' ఇందుకు కారణం ప్రభుత్వం తెల్లకార్డు దారులకు ఆరు సరకులు ఉచితంగా పంపిణి చేయటంతో కొంత ప్రభావం చూపిందని చెప్పవచ్చు. సాధారణంగా గతంలో పండగ వ్యాపారాలు భారీ ఎత్తున జరిగేవి. కానీ నేడు ఆ వాతావరణం లేదు. ఒకప్పుడు పట్టణంలోని తేరువీధి వ్యాపారాలకు ఎంతో ప్రాముఖ్యత వహించేది. నేడు ఆ పరిస్థితి లేదు. ఆ వీధి తప్ప మిగిలినవీధుల్లో వ్యాపారాలు జరుగుతుండటం కారణం తుంది. ఈ వీధిలో వ్యాపారాలు పూర్తిగా మూతపడటాని కి కారణం పోలీసులహడావిడియే. ఇతర ప్రాంతాల్లో అను మతించే పోలీసులు ఎందుకో తేరువీధిమీద కక్ష కట్టారు.

**మారుతున్న వ్యాపార కేంద్రాలు:** శ్రీకాళహస్తి పట్టణంలో వ్యాపార కేంద్రాలు మారుతున్నాయి.గతంలో తేరువీధి మాత్రమే వ్యాపార కేంద్రంగా ఉండేది. అయితే నేడు కూరగాయల మార్కెట్ పోలీసుస్టేషన్ పక్కనకు వెళ్ళటంతో వ్యాపారాలు కూడా కొన్ని అక్కడకు బదిలి అయ్యాయి. అంతేకాక ఈ ఏడాది మజిలీ దుకాణాలన్నీ పెండ్లిమండపం నుంచి ఆర్‌టిసి బస్టాండు వరకు వెలిసినాయి, వ్యాపార కేంద్రాలు కూడా తూర్పున ఉన్న పల్లెలకు చెందిన వారు స్వర్ణముఖి బస్ స్టాప్ వద్ద పరిమితమౌతున్నారు. ఇక ఉత్తరం వైపు పల్లెలు, దక్షిణం వైపు పల్లెలకు చెందిన జనం ఆర్‌టిసి బస్టాండు వద్ద పరిమితమౌతున్నారు. దాంతో నాలుగుమాడవీధుల్లో పూర్వ వైభవం సన్నగిల్లింది. పట్టణం నిండా జనం ఉంటే తేరువీధి, బజారువీధులు వెల వెల బోయాయి. అయితే ఈ ఏడాది బట్టల దుకాణాలు నెహ్రూవీధి, సినిమా వీధి, ఏరియా ఆసుపత్రికి వెళ్ళే దారిలో కేంద్రీ కృతం కావటంతో మూడురెట్లు అధిక ఎంత జనం అని సంబర పడ్డారు. కానీ కిరణా వ్యాపారాలు_లు మాత్రం ఆ ఇక పండగల వ్యాపారాలు పట్టణాల్లో ఉండవని నిరాశ, నిస్పృహ వ్యక్తం చేస్తున్నారు. బట్టల దుకాణాలు మాత్రం కళ కళ లాడాయి. కొందరు నిరుద్యోగులు ఆటోలు ఏర్పాటు చేసుకొని వాటిలో సకల సరకుల్ని ఏర్పాటు చేసుకొని గ్రామాలకు వెళ్ళి విక్రయించటం వల్ల కూడా పట్టణంలో వ్యాపారం తగ్గిందని చెప్పవచ్చు. అంతేకాక ఈ ప్రాంతాల్లో గత రెండేళ్ళుగా వర్షాలు కురవ లేదు. వరుసని నమ్ముకొని వేసిన పంటల్ని కాపాడుకోవటానికి రైతులు తిప్పలు పడుతున్నారు. దాంతో పండగ కొనుగోలుపై శ్రద్ధ చూపలేదు. బ్యాంకుల్లో రుణాలు లభించక ప్రైవేటు వ్యక్తుల వడ్డీకి ఇవ్వటానికి కాల్‌మని తో భయపడుతుండటంతో వ్యవసాయానికి పెట్టుబడులు కరువయ్యాయి. దాంతో పండగ పంటలు బాగా పండిన తరువాత చేసుకోవచ్చులే అని చంద్రన్న కానుకలతోనే సరిపెట్టుకుంటున్నారు.

## సంక్రాంతి శుభాలు తేవాలి

**తిరుమలలో మంత్రి లోకేశ్**



తిరుమల శ్రీవారి ఆలయంలో మంత్రి లోకేశ్ దంపతులు

**తిరుమల, జనవరి 14 ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలకు పండుగలు ప్రతీకలని, భోగి భాగ్యాలు తేవాలని, మకర సంక్రాంతి శుభాలు, సంతోషాన్ని కలిగించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంత్రి నారాలోకేశ్ ఆకాంక్షించారు. దేశానికి పట్టుగొమ్మలైన గ్రామాల్లో రైతన్నలు కనుమపండుగ రోజు గోపూజ చేసి గోసంరక్షణకు కృషిచేయాలని కోరారు. దేవదేవుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి కృపాకటాక్షాలతో పండుగలను తెలుగుప్రజలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని మంత్రి లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. భోగిపండుగ రోజు సోమవారం ఉదయం మంత్రి నారాలోకేశ్ కుటుంబసభ్యులతో తిరుమలకు చేరుకున్నారు. ఆలయం వైకుంఠం-1వద్ద తిరుమల జెఇవో కెఎస్ శ్రీనివాసరాజు మంత్రి లోకేశ్ దంపతులకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లుచేశారు. ఉదయం విఐపి బ్రేక్‌దర్శనాల సమయంలో వాళ్ళు శ్రీవారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. తిరుమల జెఇవో కెఎస్ శ్రీనివాసరాజు, ఆలయ డిప్యూటీ ఇవో పి.హరీంద్రనాథ్, ఓఎస్‌డి పాలశేషాద్రి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.శ్రీవారి శేషవస్త్రం, చిత్రపటాన్ని బహుకరించారు. ఆలయం వెలుపలకు వచ్చిన మంత్రి లోకేశ్ దంపతులు గోపూజ చేసి ఆశీస్సులందుకున్నారు. ఆలయంలోపల ఏర్పాటు చేసిన కదిలేవంతెన గురించి జెఇవో శ్రీనివాసరాజు మంత్రికి వివరించారు.

## విష ప్రచారం టిడిపి డిఎన్ఎలోనే ఉంది

❖ వైఎస్సార్సీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి

**హైదరాబాద్, జనవరి 14 ప్రభాతవార్త :** అసత్య ప్రచారాలు చేసే లక్షణం టిడిపి డిఎన్ఏలోనే ఉందని వైఎస్సార్సీ కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. సోమవారం వైఎస్సార్సీ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ షర్మిళపై సోల్ మీడియాలో జరుగుతున్న విష ప్రచారం గురించి హైదరాబాద్‌లో ఫిర్యాదు చేశామని, ఏపి పోలీసులపై నమ్మకం లేకపోవడమే ఇందుకు కారణమని ఆయన తెలిపారు. వ్యక్తిత్వ హననానికి దిగడం టిడిపి రాజకీయ ఏజెంట్‌గా పెట్టుకుందని, రాజకీయంగా ఎదుర్కొనలేకనే తమ పార్టీ నేతలపై చంద్రబాబు నాయుడు అసత్య ప్రచారం చేయిస్తున్నామన్నారు. ఇలాంటి చర్య అత్యంత నీచమైందని, అసహ్యకరమైందన్నారు. ఇది కేవలం వైఎస్ షర్మిళపై జరిగిన విష ప్రచారం కాదని, మహిళలపై జరిగిన దాడి అన్నార. ఆమెపై అసత్య ప్రచారం చేయడంలో టిడిపి నేతల హస్తం లేకపోతే చంద్రబాబు నాయుడు ఎందుకు ఖండించడం లేదని ప్రశ్నించారు. సోషల్ మీడియాలో తనపై తన కుటుంబ సభ్యులపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ అంజనీకుమార్‌కు ఫిర్యాదు చేశారన్నారు.

## ఒంగోలు జాతి వృషభరాజముల ప్రదర్శనను విజయవంతం చేయాలి: మంత్రి శిద్దా



**విజయవాడ, జనవరి 14, ప్రభాతవార్త ప్రతినిధి:** ఈనెల 25న దర్శిలో జగరబోయే జాతీయస్థాయి ఒంగోలు జాతి వృషభ రాజముల ప్రదర్శన మరియు బండ్ల లాగుడు పోటీల్లో రైతులందరూ పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర అటవీ శాఖ మంత్రి శిద్దారాఘవరావు తెలిపారు. ఒంగోలులోని మంత్రి నివాసంలో ఈ సందర్భంగా మంత్రి ఈ కార్యక్రమ గోడపత్రికను ఆవిష్కరించారు. దర్శిలో శ్రీ సంతాన వేణుగోపాలస్వామి దేవస్థానం వ్యవసాయ ప్రాంగణంలో జాతీయ స్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు కార్యక్రమం నిర్వహకులు రమణరెడ్డి, పేరం కొండారెడ్డి తెలిపారు. 7 విభాగాల్లో పోటీలు నిర్వహిస్తామన్నారు. పోటీల్లో పాల్గొనే రైతులు 9948600682 సెల్‌నెంబర్‌లో సంప్రదించి తమ ఎంట్రీలను నమోదు చేసుకోవాలన్నారు.

## తెలుగుదనానికి ప్రతీక సంక్రాంతి పండుగ: మంత్రి దేవినేని

**విజయవాడ, జనవరి 14, ప్రభాతవార్త ప్రతినిధి:** సంవత్సరమంతా మంచి జరగాలనే దానికి ప్రతీకగా ప్రజలంతా భోగిరోజు బోగిమంటలు వేసుకుంటారని జలవనరులశాఖ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు తెలిపారు. సోమవారం గొల్లపూడిలోఓ బోగి పండుగ సందర్భంగా ప్రతే ్యకంగా నిర్వహించిన బోగి మంటల్లో మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ పంట చేతికొచ్చిన వేళ జరుపుకునే పండుగ సంక్రాంతి పండుగన్నారు. కులమతాలకతీతంగా సంక్రాంతి పండుగను తెలుగు ప్రజలు పెద్దఎత్తున జరుపుకుంటారన్నారు. రెండోరోజు సంక్రాంతిని పెద్ద ఎత్తున జరుపుకున ్న తర్వాత మూడోరోజు కనుమ పండుగ రోజు పశువులను బాగా అలంకరించి కొమ్ములకు రంగులు వేస్తామని ఇది మనసంస్కృతికి ప్రతీకనా ్నరు. తెలుగువారు అత్యంత వైభవంగా జరుపుకునే పండుగ సంక్రాంతిని మన సంస్కృతి సంప్రదాయాలకు ఇది నిదర్శనమన్నారు.

ఇప్పటికే 54లక్షల మందికి 14వేల కోట్ల పెన్షన్‌లను వేయి నుండి రెండువేలకు పెంచి ఇస్తునా ్నమన్నారు. కృష్ణాజిల్లాలో పెన్షన్లకు వేయికోట్లు ఇస్తున్నామన్నారు. పవిత్ర సంగమం వద్ద నిర్మిస్తున్న కూచిపూడి ఐకానిక్ బ్రిడ్జితో



సంక్రాంతి ఉత్సవాల్లో మంత్రి దేవినేని

రాజధాని అమరావతికి వెళ్ళటం ఈ ప్రాంతం నుండి చాలా సులువుగా వుంటుందని సంవత్సరంన్నర కాలంలో సాకారమవుతుందన్నారు. అంతేకాకుండా భారతదేశానికి వచ్చిన ప్రతి ఒక్కరు తాజ్‌మహల్‌ను చూడాలనుకుంటారని, అదేవిధంగా అమరావతిని చూడాలను కునేలా రాజధాని నిర్మాణం చేస్తున్నామన్నారు.

ప్రభుత్వమందిస్తున్న వివిధ సంక్షేమ అభివృదిధ కార్యక్రమాల వల్ల ప్రతి ఒక్కరి కుటుంబాల్లో ఆనందం చూస్తున్నామని ఈ సంక్రాంతి పండుగను ఉతా ్సహంతో జరుపుకుంటున్నారన్నారు. ఇదే తరహాల్లో రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరు పండుగ వాతావరణంలో జీవించాలని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ముందుగా మంత్రి గొల్లపూడివన్‌సెంటర్‌కు చేరుకుని ఎన్‌టిఆర్ వి గ్రహానికి పూలమాలలు వేసి వేదపండితుల మంత్రోచ్ఛారణల నడుమ భోగిమంటలు వెలిగించారు. హరిదాసుల గానాలు, గంగిరెడ్ల నాట్యాలతో సంబరాలను లాంఛనంగా ప్రారంబించారు.

మహిళలు వేసిన సంక్రాంతి రంగవల్లికలు ఆకట్టుకునా ్నయి. మంత్రి ఎడ్లబండిపై అన్ని వీధుల్లో కలియతిరిగారు. అందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి జగన్‌మోహన్‌రావు, స్థానిక నేతలు, విజయవాడ రూరల్ తహసీల్దార్ రవీంద్రరావు, ఎంపిడీఓ అనురాధ, పంచాయితీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దుర్గమ్మ ఆలయంలో సంక్రాంతి వేడుకలు



గంగిరెడ్లు, హరిదాసులతో భోగి ఉత్సవాల్లో ఇఒ వి కోటేశ్వరమ్మ

**ఇంద్రకీలాద్రి, జనవరి 14, ప్రభాతవార్త :** దుర్గమ్మ ఆలయంలో సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేకువ ఝామునే భోగి మంటలు వేశారు. గంగిరెడ్ల ప్రదర్శన అలరించింది. చెరుకుగడలు, హరిదాసుల కీర్తనలతో ఆలయ ప్రాంగణం సంక్రాంతిశోభతో అలరారింది. ఆలయ ఇఓ వి కోటేశ్వరమ్మ, అర్చకస్వాములు, సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు. సాయంత్రం చిన్నారులకు భోగిపండ్లు పోశారు.

## ధనుర్మాసం చివరిరోజు వైభవంగా గోదా కల్యాణం

**తిరుమల, జనవరి 14 ప్రభాతవార్త ప్రతినిధి:** ధనుర్మాసం చివరిరోజు సోమవారం టిటిడి ఆధ్వర్యంలోని ఆళ్వారు దివ్యప్రబంధ ప్రాజెక్టు తిరుపతిలో గోదాదేవి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించింది. అన్నమాచార్య కళామందిరంలో ఈ కల్యాణోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోదా కల్యాణంతో భక్తులు పరవశులయ్యారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఎపిఎస్ఎవో బాలాజీ, అర్చకులు పాల్గొన్నారు.

## సంక్రాంతి తిరుగు ప్రయాణాలకు 3020 బస్సులు

**విజయవాడ, జనవరి 14, ప్రభాతవార్త ప్రతినిధి:** సంక్రాంతి పర్వదినాల సందర్భంగా సొంత ఊళ్ళకు చేరుకున్న ప్రయాణీకులు తిరిగి తమ నివాస ప్రాంతాలకు చేరుకునేందుకు ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ ఏరా ్పట్లు పూర్తి చేసింది. ఈ మేరకు తిరుగు ప్రయాణాలకోసం 3020 బస్సులను నడపాలని నిర్ణయించింది. ఈ బస్సులు ఈనెల 16వ తేదీ మొదలు 20వ తేదీవరకు కొనసాగనున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లాల నుండి ప్రధానంగా చెన్నై, బెంగుళూరు, హైదరాబాద్ వంటి రాష్ట్రేతర ప్రాంతాలకు, రాష్ట్రంలోని విశాఖ, విజయవాడ, రాజమండ్రి, అమలాపురం తదితర ప్రాంతాలకు ముఖ్యంగా ఈ బస్సులు నడవనునా ్నరు. హైదరాబాద్‌కు 1115 బస్సులు నడుపుతారు. హైదరాబాద్‌కు వెళ్లేవారికి విజయవాడ నుండి 275 బసస్సులు, గుంటూరునుండి 150, ఒంగోలు నుండి 160 బస్సులు, తూర్పు గోదావరి జిల్లా నుండి 150, కర్నూలు నుండి 100, వెస్ట్‌గోదావరి నుండి 75 బస్సులు నడుపుతారు. బెంగుళూరుకు చిత్తూరు నుండి 200 బసు ్సలు, కడపనుండి 100 బస్సులు, కర్నూలు నుండి 90 బస్సులు, నెల్లూరు నుండి 55 బస్సులు, అనంతపురం నుండి 50 బస్సులు, మిగిలిన ప్రాంతాల నుండి ఇంకొన్ని బస్సులు కలిపి మొత్తం 570 బస్సులు నడుపుతారు. చెన్నైకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి 202 బస్సులు నడుపుతారు. ఇందులో విజయవాడ నుండి 35, నెల్లూరు నుండి 35, కడప నుండి 35 బస్సులుంటాయి. విశాఖకు 219 బస్సులు నడుపుతుండగా విజయనగరం శ్రీకాకుళం నుండి 110 బస్సులు, తూర్పుగోదావరి రీజియన్ నుండి 72 బస్సులు నడుపుతారు. విజయవాడ నుండి అమలాపురం రాజమండ్రి వైపు 175 బస్సులు నడుపుతారు. ఈస్ట్‌గోదావరి రీజియన్ నుండి విజయవాడకు 123 బస్సులు నడుపుతారు. ఇంకా మిగిలిన ప్రాంతాలను దృష్టిలో వుంచుకుని మరికొన్ని బస్సులను కూడా నడుపుతారు. ప్రయాణీకుల రద్దీని దృష్టిలో వుంచుకుని బస్సుల సంఖ్య పెంచుతామని అధికారులు తెలిపారు.

# సైకిలెక్కనున్న సాంబశివుడు?

## ● ఎమ్మెల్సీ లేదా రాజ్యసభకు హామీ

**ప్రభాతవార్త జిల్లా ప్రతినిధి-విజయనగరం :** రాజకీయ కురువృద్ధుడు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి పెనుమత్స సాంబశివరాజు పార్టీ మారనున్నారా.. ఎమ్మెల్సీ లేదా రాజ్యసభ ఎంపీ హామీతో టిడిపి తీర్థం పుచ్చుకుంటున్నారా..ఇటీవల జరుగుతున్న పరిణామాలు చూస్తే ఇది నిజమే అనిపించకమానదు. సాంబశివుడు పార్టీ మారనున్నారన్న వార్త ప్రస్తుతం జిల్లా రాజకీయాలలో హాట్ టాపిక్‌గా మారింది. వైకాపాలో సినియర్ నాయకునిగా,కేంద్ర కమిటీ సభ్యునిగా వ్యవహరిస్తున్న ఆయన ఇటీవల పార్టీలో జరుగుతున్న పరిణామాలతో కినుక వహించారని తెలుస్తోంది. పార్టీ అదినేత జగన్మోహన్‌రెడ్డి జిల్లా పర్యటనలో నెల్లిమర్ల నియోజకవర్గానికి పార్టీ అభ్యర్థిగా సాంబశివరాజును దాదాపుగా ఖరారు చేశారు. దీంతో ఆయన పార్టీలో చురుకుగా వ్యవహరిస్తూ వచ్చారు. అయితే తదనంతరం జరిగిన పరిణామాల క్రమంలో ఆయన అభ్యర్థిత్వానికి పార్టీ రాష్ట్ర నాయకులు బొత్స సత్యనారాయణ విముఖత చూపడమే కాకుండా తన అనుచరునికి నెల్లిమర్ల టిక్కెట్టు ఇప్పించే ప్రయత్నాలు బలంగా చేశారని సమాచారం దీంతో మనస్థాపం చెందిన సాంబశివరాజు అప్పటి నుంచి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. దీనికి తోడు నూతన సంవత్సర వేడుకల్లో పార్టీ శ్రేణులకు సాంబశివరాజు దూరంగా ఉండటంతో ఈ అనుమానాల మరింత బలపడ్డాయి. ఆ రోజు జిల్లా మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావును వ్యక్తిగతంగా కలిసి తన మనసులో మాటను చెప్పారని ఆమేరకు ముఖ్యమంత్రి చంద్రబాబుతో చెప్పి పార్టీలో చేరే విషయంపై చర్చించుకున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా నెల్లిమర్ల టికెట విషయంలో తగిన హామీ లేకపోవడం,పార్టీలో కొత్తగా చేరిన వారికి ప్రాధాన్యం ఇవ్వడం వంటి అంశాలతో ఆయన పార్టీ మారేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు సమాచారం.తొలుత కాంగ్రెస్‌తో టచ్‌లో ఉన్న ఆయన తరువాత టిడిపివైపు మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. ప్రారంభం నుండి జిల్లాలో పార్టీకి పెద్ద దిక్కుగా,అండగా వ్యవహరిస్తూ వస్తున్న సాంబశివరాజు పార్టీ మారనున్నారన్న వార్తలు బలంగా వినిపించడంతో వైకాపా నాయకులు రంగంలోకి దిగి నష్ట నివారణా చర్యలు చేపట్టారని తెలుస్తోంది. ఆయన గనుక ఇప్పటికిప్పుడు పార్టీ మారితే రెండు నియోజకవర్గాలలో పార్టీకి తీవ్ర నష్టం కలుగుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇటు నెల్లిమర్ల, అటు గజపతినగరం నియోజకవర్గాలలో సాంభశివునికి గట్టి పట్టు ఉంది. ఆయా నియోజకవర్గాల పరిధిలోని మండలాల్లో అనేక మంది నాయకులు, కార్యకర్తలను పేరుపెట్టి పిలిచేంత చనువు ఆయనకు ఉంది. జిల్లాలోనే అత్యంత సీనియర్ రాజకీయ నాయకునిగా ఉన్న సాంబశివరాజు పార్టీ మారితే తన అనుచర గణమంతా ఆయన వెనుకాల క్యూ కడుతుంది. ఇదే గనుక జరిగితే వైకాపాకు ఎంత నష్టం వాటిల్లుతుందో అవతలి పార్టీకి అంత లాభం చేకూరుతుందనడంలో సందేహం లేదు. ఈ నేపథ్యంలో ఎలాగైనా సాంబశివరాజును పార్టీ మారకుండా చూడాలని అవసరమైతే గట్టి హామీ ఇచ్చి పార్టీలోనే కొనసాగించాలని ఆ పార్టీ పెద్దలు యోచిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు సాంబశివరాజు లాంటి బలమైన నాయకుడు పార్టీలోకి వస్తే ఎంతో మేలు జరుగుతుందని భావిస్తున్న టిడిపి,కాంగ్రెస్ పార్టీలు ఆయనను ఎలాగైనా పార్టీలోనికి తీసుకురావాలని ప్రయత్నం చేస్తున్నారని సమాచారం. ఇదిలా ఉండగా సాంబశివరాజు పార్టీ మారితే ఆయన స్ఫూర్తితో మరికొంతమంది బలమైన నాయకులు సైతం వైకాపాకు గుడ్ బై చెప్పనున్నట్లు తాజా సమాచారం. ఎన్నికలు సమీపిస్తున్న వేళ జిల్లాలోని ప్రధాన రాజకీయ పార్టీల్లో చోటు చేసుకుంటున్న పరిణామాలు ఆయా పార్టీల్లో వేడిని పుట్టిస్తున్నాయి.

## ఎపిలో వర్గీకరణను మూలపడేశారు : సిఎం చంద్రబాబుపై మందకృష్ణ మాదిగ ఆరోపణలు

**విజయవాడ, జనవరి 13 ప్రభాతవార్త ప్రతినిధి:** తెలంగాణలో వర్గీకరణకు మద్దతిచ్చిన సిఎం చంద్రబాబు నాయుడు ఏపిలో మాత్రం వర్గీకరణ అంశాన్ని మూల పడేశారంటూ ఎమ్మార్పీఎస్ అద్యక్షుడు మందాకృష్ణమాదిగ ఆరోపించారు. సోమవారం ఆయన విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఏపిలో ఎస్సీ వర్గీకరణకు సిఎం చంద్రబాబు ప్రభుత్వం చట్టబద్దత కల్పించే దిశగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. నామినేటెడ్ పోస్టుల్లో మాలలకు మాత్రమే ప్రాధాన్యమిస్తూ మాదిగలను అణగదొక్కుతునా ్నరని చంద్రబాబుపై నిప్పులు చెరిగారు. గత ఎన్నికల సందర్భంగా పెదమాదిగనవుతానని చెప్పిన చంద్రబాబు గద్దెనెక్కిన తరువాత మాదిగలకు ఎటువంటి న్యాయం చేయలేదన్నారు. ఎన్నాళ్ళనుండో పోరాడుతున్న వర్గీకరణ అంశాన్ని మూలనపడేశారని ఆరోపించారు. ఇకనైనా ఎస్సీ వర్గీకరణకు తెలుగుదేశం పార్టీ మద్దతివ్వాలని, చట్టబద్దత కల్పించాలని డిమాండ్ చేశారు.

### బులంద్‌షహార్ హింసాకాండ : ఏడుగురిపై ఎన్ఎస్ఎ కింద కేసులు

**న్యూఢిల్లీ, జనవరి 14:** ఉత్తరప్రదేశ్‌లోని బులంద్‌షహర్‌లో గత నెలలో జరిగిన ఘర్షణలు, హింసాత్మక ఘటనలకు సంబంధించి ఏడుగురు నిందితులపై జాతీయ భద్రతా చట్టం కింద సోమవారం కేసులు నమోదు చేశారు. ఆ ప్రాంతంలో ఆవును వధించారన్న ఆరోపణలపై మితవాద కార్యకర్తలు చేపట్టిన నిరసనల సందర్భంగా హింసాత్మక ఘటనల్లో ఓ పోలీసు అధికారి, పౌరుడు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ చట్టం కింద కేసులు నమోదైన వారిని జాతీయ భద్రతకు ఏ విధంగానైనా విఘాతం కల్గిస్తారని అనుమానం వచ్చిన ముందస్తు సమాచారం లేకుండానే అదుపులోకి తీసుకునే అధికారం అధికారులకు దఖలు పడుతుంది. మితవాద గ్రూపు భజరంగ్‌దళ్ జిల్లా నాయకుడు, ప్రధాన నిందితుడైన యోగేష్‌రాజ్‌ను ఈ నెల 3న అరెస్టు చేశారు. బులంద్‌షహర్‌లో మూక హింస చేలరేగి అందులో ఇన్‌స్పెక్టర్ సుభోద్‌కుమార్ సింగ్, స్థానిక నివాసి సుమిత్ మృతి చెందిన నెల రోజులు దాటిన తర్వాత ప్రధాన నిందితుడు యోగేష్‌రాజ్‌ను అరెస్టు చేశారు. అటవీప్రాంతంలో పశువుల కళేబరాలు కనబడగానే నిందితుడు ఆందోకారులతో కూడిన గుంపును రెచ్చగొట్టాడని, అయితే సమయంలో సమీపంలోని ఓ ప్రాంతంలో మతపరమైన కార్యక్రమానికి భారీ సంఖ్యలో ముస్లిం భక్తులు గుమికూడారు.

## అమరావతి ఫించన్ల పెంపు జరిగేనా?

◆ రాజధాని పేదల్లో తీవ్ర ఆవేదన ◆ ప్రభుత్వ వివక్షపై నిలదీయాల్సిందే

**వెలగపూడి సచివాలయం, జనవరి14,ప్రభాతవార్త :** అమరావతి రాజధానిలో భూమిలేని నిరుపేదలకు అందించే ఫించన్లు గత రెండేళ్ళుగా రెట్టింపు చేయాల్సి న అంశంపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉందని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.రైతులకు అందించే కౌలుకు సంబంధించి 10 సంవత్సరాలకు ఏడాదికి 10శాతం పెంచి ఇస్తామన్న హామీ ప్రకారం పెంచి అందిస్తున్నారు.అయితే నిరుపేదలకు ఇచ్చే రూ.2500ఫించన్లు మాత్రం 4ఏళ ్ళగా అదేఇస్తూ వివక్ష చూపుతున్నారని ఇప్పటికే సీఆర్డీఎ అధికారులు పలుమార్లు వినతులు వెల్లువెతా ్తయి.కానీ పేదలకు అందించే 10శాతం ఫించన్లు పెంచే ఆలోచనపై ప్రభుత్వం, సీఆర్డీ అధికారులు నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తున్నారు.తాజాగా రాష్ట్ర ప్రభుత్వం వృద్దులకు,వితంతువులకు,వికలాంగులకు అందించే ఫించన్లు రెట్టింపు చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు.కానీ అమరావతి పేదల పింఛన్లపై స్పష్టత రాకపోవడంతో రాజధానిలోని 29గ్రామాల పేద కూలీలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.ఇప్పటికే రాజధానిలో బ్రతుకు భారంగా మారినప్పటికి మాపట్ల వివక్ష చూపడం సరికాదంటూ మహిళలు వాపోతున్నారు.భూమిలేని నిరుపేదలను ఆదుకునేందుకు వృత్తి నైపుణ్యత శిక్షణలు ఏర్పాటుచేస్తామని సీఆర్డీఎ హామీలు సక్రమంగా అమలు కాకపోవడంతో పేద మహళా కూలీలందరూ పారిశుద్ ్య కార్మికులుగా మారిన విషయం విధితమే! నిర్మాణ కంపెనీల్లో సచివాలయం తదితరచోట్ల పారిశుద్ధ్య పనులు చేస్తూ అవమానాలకు గురవుతున్నారు.ఇలాంటి సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఫించన్లు రెట్టింపుపై కూడా అమరావతి ఫించనుదారులకు న్యాయం జరగకపోవడంపై మండిపడుతున్నారు.మొత్తం సీఆర్డీఎ పరిధిలోని 29గ్రామాల్లో భూమిలేని నిరుపేద కుటుంబాలు 20,375 ఉండగా వారికి గత 3ఏళ్ళుగా రూ.2500లు పింఛను అందజేస్తున్నారు. దీనికి మొత్తం రూ.5.93కోట్లు ఖర్చుచేస్తున్నారు.అదేరెట్టింపు చేస్తే మరో రూ.5కోట్లు పైచిలుకు భారం పడుతుంది.ఏదేమైనప్పటికి రాష్ట్ర ప్రభుత్వం సీఆర్డీఎ ఈ విషయంపై పునరాలోచించి ఫించన్లు రెట్ట ింపు చేయాల్సి ఉందని లబ్దిదారులు ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు.ఇప్పటికే పేదలకు అందించే అమరావతి ఫించను అమలుపై స్థానిక ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ గతంలో పలు సూచనలు చేసి అమలు జరగడంలో కీలకపాత్ర పోషించిన విషయం పాఠకులకు విధితమే.

## గోవిందుని చెంత 'భోగి'

**శ్రీవారి ఆలయంముందు భోగిమంటలు**



**తిరుమల, జనవరి 14 ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగువారి ప్రముఖ పర్వదినమైన భోగి పండుగను సోమవారం తెల్లవారుజామున కలియుగ వైకుంఠంలో వైభవంగా జరుపుకున్నారు. హిందూ ఆలయ సంప్రదాయం ప్రకారం సూర్యుడు మకరరావిలోకి ప్రవేశించే సమయంలో భోగిమంటలు వేస్తారు. సోమవారం తెల్లవారుజామున తిరుమలలో శ్రీవారి ఆలయం ముందు టిటిడి ఉద్యోగులు. అర్చకులు సంప్రదాయబద్ధంగా ఆలయం ముందు బోగిమంటలు వేశారు. భోగి అంటూ నినాదాలు చేశారు. ఆలయ మహద్వారం గేటుముందు ఈ పండుగ వేడుకల్లో భక్తులు కూడా పాల్గొని స్వామివారి చెంత బోగిమంటలు వేయడం ఆనందం వ్యక్తం చేశారు.

## రేపు తిరుమలలో పార్వేట ఉత్సవం

❖ ఆర్జితసేవలు రద్దు



**తిరుమల, జనవరి 14 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలలో 16వతేదీ బుధవారం పార్వేట ఉత్సవం జరగనుంది. సంక్రాంతి పండుగ మరుసటిరోజు శ్రీనివాసుడు వేటకు వెళ్లడం ఆనవాయితీ. ఈ ఆనవాయితీని టిటిడి పాటిస్తూ కనుమపండుగ రోజు ఆలయానికి కొంత దూరంలో వున్న పార్వేట మండపంకు వెళ్ళి అక్కడ వేటకు వెళతారు. అదే నేపథ్యంలో బుధవారం గోదా కల్యాణం జరగనుంది. గోదా పరిణ యోత్సవం సందర్భంగా ఉదయం 9 గంటలకు ఆండాళ్ అమ్మవారి మాలలను పెద్దజియ్యంగారు మఠం నుంచి ఆలయ నాలుగుమాఢవీధులలో ఊరేగింపుగా శ్రీవారి ఆలయానికి తీసుకెళ్ళి స్వామివారికి సమర్పిస్తారు. అనంతరం మధ్యాహ్నం 1గంటకు మలయప్పస్వామి,శ్రీకృష్ణస్వామి పార్వేటమండపంకు చేరుకుంటారు. అక్కడ ఆస్థానం, పార్వేట కార్యక్రమాలు అనంతరం స్వామివారు తిరిగి ఆలయానికి చేరుకుంటారు.

**ఆర్జితసేవలు రద్దు:** పార్వేట ఉత్సవం సందర్భంగా 16వతేదీ బుధవారం ఆలయంలో నిర్వహించే తోమాల, అర్చన, సహస్ర కళశాభిషేకం, కల్యాణోత్సవం, బ్రహ్మోత్సవం, వసంతోత్సవం, సహస్ర దీపాలంకర సేవలు టిటిడి రద్దుచేసింది.

# నేడు భారత్-ఆసిస్ రెండో వన్డే

## ● రెండో వన్డేలో గెలుపే లక్ష్యంగా కోహ్లీ సేన

**ప్రభాతవార్త స్పోర్ట్స్ ప్రతినిధి:** మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా భారత్-ఆస్ట్రేలియా జట్ల మధ్య రెండో వన్డే మంగళవారం అడిలైడ్ వేదికగా జరగనుంది. రెండో వన్డేను రెండు జట్లు కీలకంగా తీసుకున్నాయి. గెలిచిన ఉత్సాహంతో ఉన్న ఆస్ట్రేలియా అదే జోరును కొన సాగించాలని భావిస్తూ అస్త్రాలకు పదునుపెడుతోంది. మొదటి వన్డేలో రోహిత్ వీరోచిత శతకం చేసినా... రోహిత్‌కు సహకారం అందక ఓటమిపాలైన టీమిండియా... ఎట్టి పరిస్థితుల్లోనూ రెండో వన్డేలో విజయం సాధించాలని కసిగా ఉంది. రెండు జట్లకే రెండో వన్డే కీలకమే. రెండో వన్డేలో భాగంగా కోహ్లీసేన ఇప్పటికే అడిలైడ్ చేరుకుంది. ఈ క్రమంలో అడిలైడ్ వచ్చిన భారత జట్టు సోమవారం ప్రాక్టీస్ చేసింది. ప్రాక్టీస్ అనంతరం కెప్టెన్ విరాట్ కోహ్లీతో పాటు చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ అభిమానులకు ఆటోగ్రాఫ్‌లు ఇచ్చారు. ఎంత బిజీగా ఉన్నప్పటికీ వారి కోసం కొంత సమయం కేటాయించి ఆటో గ్రాఫ్‌లు ఇచ్చారు. తొలి వన్డేలో టీమిండియా 34 పరుగుల తేడాతో ఓటమిపాలైన సంగతి తెలిసిందే. తొలి వన్డేలో టాప్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్ విఫలం కావడంతో...రెండో వన్డే గెలుపే లక్ష్యంగా కోహ్లీసేన సోమవారం ముమ్మరంగా నెట్ ప్రాక్టీస్ చేసింది. టీమిండియా నెట్ ప్రాక్టీస్‌కు సంబందించిన వీడియో బిసిసిఐ తన ట్విట్టర్‌లో అభిమానులతో పంచుకుంది. అయితే, మొదటి వన్డేలో జరిగిన పొరపాట్లను సరిదిద్దుకొని సిరీస్‌ను 1-1తో సమం చేయాలని టీమిండియా భావిస్తోంది. ఏడాది కాలంగా విజయాలు లేక చతికల పడి ఉన్న కంగారు జట్టుకు భారత్‌పై తొలి వన్డే గెలుపు ఉత్సాహాన్ని పెంచింది. అదే జోరును కొనసాగించాలని బౌలింగ్, బ్యాటింగ్ విభాగాల్లో ముమ్మర ప్రాక్టీస్ చేస్తుంది. టాప్ ఆర్డర్ విఫలమవ్వకుండా రెండో వన్డేలో విజయం సాధించాలని ఆసీస్ భావిస్తోంది.



## ఆస్ట్రేలియన్ ఓపెన్ తొలి రౌండ్‌లోనే ఓటమిపాలైన ప్రజ్నేశ్



**తమెల్‌బోర్న్:** మెల్‌బోర్న్ వేదికగా సోమవారం ప్రారంభమైన ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో భారత టెన్నిస్ ఆటగాడు ప్రజ్నేశ్ గుణేశ్వరన్‌కు తొలి రౌండ్‌లోనే నిరాశ ఎదురైం ది. పురుషుల సింగిల్స్‌లో భాగంగా జరిగిన తొలి రౌండ్‌లో 39వ ర్యాంకర్ టియాఫో (అమెరికా) చేతిలో 7-6 (9/7), 6-3, 6-3)తేడాతో ప్రజ్నేశ్ క్షడిపోయాడు. క్వాలిఫయిర్ పోటీ ద్వారా ఆస్ట్రేలియా ఓపెన్ మెయిన్ డ్రాకు అర్హత పొందిన భారత ఆటగాడిగా ప్రజ్నేశ్ గుణేశ్వరన్ నిలిచాడు.

అయితే, తాను తొలిసారి పాల్గొన్న ఆస్ట్రేలియన్ ఓపెన్ తొలి రౌండ్‌లోనే ఓడిపోయి ఇంటిదారి పట్టాడు. తొలి సెట్‌లో ప్రజ్నేశ్ గట్టి పోటీ ఇచ్చినప్పటికీ కడవరకూ పోరాడటంలో విఫలం చెందడంతో ఓటమి తప్పలేదు. ఇరువురి మధ్య జరిగిన తొలి సెట్ ట్రైబ్రేక్‌కు దారితీయగా అందులో టియాఫో పోరాడి గెలిచాడు. ఆపై వరుస రెండు సెట్టల్లో ప్రజ్నేశ్ ప్రతిఘటించలేకపోయాడు. టియాఫో 88శాతం నెట్ పాయింట్లు గెలవగా, ప్రజ్నేశ్ 67శాతం నెట్ పాయింట్లు మాత్రమే గెలవగలిగాడు. ఈ పోరులో ప్రజ్నేశ్ అనవసర తప్పిదాలను పాల్పడ్డాడు. తొలి రౌండ్‌లో ప్రజ్నేశ్‌పై విజయం సాధించిన టియాఫో రెండో రౌండ్‌లో ఐదో సీడ్ కెవిన్ అండర్సన్ (దక్షిణాఫ్రికా)తో తలపడనున్నాడు.

## 11ఏళ్ల తర్వాత మళ్లీ పాక్ గడ్డపైకి డివిలియర్స్



**లాహోర్:** దక్షిణాఫ్రికా మాజీ కెప్టెన్ ఎబి డివిలియర్స్ దశాబ్దం తర్వాత పాకిస్తాన్ గడ్డపై మళ్లీ క్రికెట్ ఆడబోతున్నాడు. 2018 ఐపిఎల్ సీజన్ ముగిసిన తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌కి రిటైర్మెంట్ ప్రకటించిన ఈ హిట్టర్...ప్రపంచవ్యాప్తంగా ప్రైవేట్ లీగ్స్‌లో ఆడుతూ అభిమానుల్ని అలరిస్తున్నాడు. ఈ క్రమంలో ప్రస్తుతం పాకిస్తాన్ సూపర్ లీగ్ (పిఎస్ఎల్)లో లాహోర్ ఖలాండర్స్ టీమ్ తరుపున ఆడుతున్న ఎబి డివిలియర్స్...మ్యాచ్‌ల కోసం త్వరలోనే అక్కడికి వెళ్లబోతున్నాడు. దక్షిణాఫ్రికా తరుపున 2007-08లో ఆఖరిసారి పాకిస్తాన్‌లో డివిలియర్స్ పర్యటించాడు. వాస్తవానికి భద్రతా కారణాల దృష్ట్యా పిఎస్ఎల్ టోర్నీలో విదేశీ క్రికెటర్లు ఆడేందుకు అనాసక్తి కనబర్చగా మ్యాచ్‌ల్ని యూఏఈకి తరలించి ఆడిస్తున్నారు.

అయితే... ఫైనల్‌తో పాటు కొన్ని కీలక మ్యాచ్‌ల్ని మాత్రం పాకిస్తాన్‌లో నిర్వహిస్తామ ని ఇటీవల టోర్నీ నిర్వాహకులు చెప్పగా...విదేశీ క్రికెటర్లు ససేమిరా అన్నారు. అందులో ఎబి డివిలియర్స్ కూడా ఉన్నాడు. కానీ... తాజాగా మనసు మార్చుకున్న ఎబి... తాను పాకిస్తాన్‌కి వెళ్తున్నట్లు ప్రకటించారు.



## సిక్స్ కొట్టబోయి వికెట్లు తొక్కేసిన అఫ్రిది

**లాహోర్:** పాకిస్తాన్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది కామెడీని తలపిస్తూ వికెట్ చేజార్చుకున్నాడు. 2017లో అంతర్జాతీయ క్రికెట్‌కి రిటైర్మెంట్ ప్రకటించిన అఫ్రిది...ప్రైవేట్ టీ20 లీగ్‌లో మాత్రం ఇప్పటికీ తనదైన హిట్టింగ్‌తో సిక్సర్ల మోత మోగిస్తున్నాడు. తాజాగా బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ (బిపిఎల్)లో ఆడుతున్న ఈపవర్ హిట్టర్...ప్రత్యర్థి బౌలర్ సంధించిన బౌన్సర్‌ని స్టాండ్స్‌లోకి తరలించే ప్రయత్నంలో అదుపుతప్పి వెనుక ఉన్న వికెట్లను తొక్కేశాడు. కానీ...థర్డ్ అంపైర్ రిప్లైని పరిశీలించి ఔటిచ్చే వరకు ఆ తప్పుని అఫ్రిది పసిగట్టలేకపోవడం అందర్నీ ఆశ్చర్యపరిచింది. బిపిఎల్ టోర్నీలో కామిల్లా విక్టోరియన్స్ జట్టు తరుపున ఆడుతున్న అఫ్రిది....ప్రత్యర్థి జట్టు చిట్టిగాంగ్ వికింగ్స్ ఫాస్ట్ బౌలర్ ఖలీల్ అహ్మాద్ లెగ్‌సైడ్ విసిరిన బౌన్సర్‌ని బ్యాక్‌ఫుట్‌పైకి వెళ్లి ఫుల్ చేయబోయాడు. కానీ...బంతి అతని బ్యాట్‌కి అందకుండా నేరుగా వికెట్ కీపర్ చేతుల్లోకి వెళ్లగా...అఫ్రిది పట్టుజారి మిడ్‌వికెట్‌ని తొక్కేశాడు. దీంతో...బెయిల్స్ కిందపడినా... స్టంప్ లైట్స్ లేకపోవడంతో కొన్ని క్షణాల పాటు ఎవరూ గుర్తించలేకపోయారు. కానీ...ఆ తర్వాత చూసిన వికెట్ కీపర్ హెహజాద్ ఔట్ కోసం అప్పీల్ చేయగా... ఫీల్డ్ అంపైర్లు ఔట్ నిర్ణయం కోసం థర్డ్ అంపైర్‌కి నివేదించారు. దీంతో...రిప్లైలో అసలు విషయం వెలుగులోకి రాగా...అప్పటి వరకు నాటౌట్ అని ధీమాతో ఉన్న అఫ్రిది నిరాశగా పెవిలియన్ బాట పట్టాల్సి వచ్చింది.


## వివాదాల్ని విడిచి టీమ్‌గా ఆడతాం: మిథాలీరాజ్



**న్యూఢిల్లీ:** న్యూజిలాండ్ పర్యటనలో వివాదాల్ని విడిచిపెట్టి టీమ్‌గా దేశం కోసం ఆడతామని భారత మహిళల క్రికెట్ వన్డే జట్టు కెప్టెన్ మిథాలీరాజ్ స్పష్టం చేసింది. గత ఏడాది జరిగిన టీ20 ప్రపంచకప్‌లో కీలకమైన సెమీస్ మ్యాచ్‌కి మిథాలీ రాజ్‌ని పక్కన పెట్టడం...ఆ తర్వాత అప్పటి కోచ్ రమేశ్ పొవార్‌తో మనస్పర్థలు వెలుగులోకి రావడంతో దేశవ్యాప్తంగా తీవ్ర విమర్శలు చెలరేగాయి. కోచ్ పొవార్‌కి టీ20 కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, బిసిసిఐ పాలకుల కమిటీ సభ్యురాలు డయానా ఎడుల్జి మద్ధతుగా నిలవగా...మిథాలీరాజ్‌కి మాజీ క్రికెటర్లు, అభిమానులు అండగా నిలిచారు. అయితే...ఎట్టకేలకు ఈ వివాదంపై స్పందించిన బిసిసిఐ...సమస్యని పరిష్కరించి కొత్త కోచ్‌గా డబ్ల్యూవి రామన్‌ని నియమించింది. ఈనెల 24 నుంచి న్యూజిలాండ్ పర్యటనకి వెళ్లనున్న భారత్ మహిళల జట్టు అక్కడ మూడు వన్డేలు, మూడు టీ20ల సిరీస్ ఆడనుంది. న్యూజిలాండ్ టూర్ నేపథ్యంలో సోమవారం మీడియాతో మిథాలీరాజ్ మాట్లాడింది. కొత్త ఏడాది...అందులోనూ మొదటి పర్యటన కావడంతో గత ఏడాది జరిగిన వివాదాల్ని వదిలేసి ఫ్రెష్‌గా మ్యాచ్‌లు ఆడాలని ఆశిస్తున్నా. రామన్ కొత్త కోచ్ కావడంతో టీమ్‌లోని క్రికెటర్లందరూ అతనితో చర్చిస్తున్నాం. జట్టు ప్రదర్శన మెరుగవ్వాలంటే...? కోచ్, ఆటగాళ్ల మధ్య సమన్వయం చాలా అవసరం. గతంలో ఎప్పుడూ కూడా అతని వద్ద శిక్షణ తీసుకోలేదు. అయితే ఓ రెండు మూడు సార్లు అతడితో కలిసి మాట్లాడాను. కోచ్‌గా చాలా జట్లకి పనిచేసిన అనుభవం అతనికి ఉండటం మాకు లాభించే అంశమని మిథాలీరాజ్ వెల్లడించింది.

## కిదాంబికి జాక్‌పాట్

### రూ.35 కోట్ల ఒప్పందం



**న్యూఢిల్లీ:** భారత అగ్రశ్రేణి బ్యాడ్మింటన్ క్రీడాకారుడు, తెలుగు తేజం కిందాంబి శ్రీకాంత్ జాక్‌పాట్ కొట్టేశాడు. చైనా బ్రాండ్ లినింగ్‌తో నాలుగేళ్లకు భారీ ఒప్పందం కుదుర్చుకున్నాడు. దీని విలువ రూ. 35కోట్లు. మాజీ ప్రపంచ నంబర్‌వన్ శ్రీకాంత్ భారత్ తరుపున ఆరు సూపర్ సిరీస్ టైటిళ్లు గెలిచిన ఒకే ఒక్క ఆటగాడు కావడం విశేషం. ఇక లీ నింగ్ చైనాలో అతిపెద్ద స్పోర్ట్స్ బ్రాండ్. స్పాన్సర్‌షిప్‌తో పాటు క్రీడా సామాగ్రిని అందజేస్తుంది. భారత్‌లో, అంతర్జాతీయ లీ నింగ్‌కు ప్రచారకర్తగా ఉండటం గౌరవంగా భావిస్తున్నా. వారి ఉత్పత్తులంటే నాకిష్టం. వారి సరికొత్త ఉత్పత్తులు వాడుతూ నేను నిర్ధేశించుకున్న లక్ష్యాలు చేరుకుంటూ దేశ ప్రతిష్ట పెంచేందుకు కృషిచేస్తానని శ్రీకాంత్ అన్నారు. చైనా, ఇండోనేషియా, సింగపూర్, ఆస్ట్రేలియాలో బ్యాడ్మింటన్ జట్లకు లీనింగ్ మద్ధతు ఇస్తోంది. జకార్తలో జరిగిన 2018ఆసియా క్రీడల్లోనూ భారత జట్టుకు అధికారిక స్పాన్సర్‌గా వ్యవహరించింది. టోక్యోలో 2020 ఒలింపిక్స్ జరిగే వరకు టీమిండియా అధికారిక దుస్తులు స్పాన్సర్‌గానూ ఉంటుంది. లీనింగ్ అంటే నాణ్యత, నిలకడ అని శ్రీకాంత్ ఇందుకు సరిగ్గా సరిపోతాడని లీనింగ్ ఇండియా భాగస్వామ్యం సన్‌లైట్ స్పోర్ట్స్ డైరెక్టర్ మహేందర్ కపూర్ తెలిపారు.

## యార్కర్లు సాధన చేస్తున్నా : భువనేశ్వర్

**అడిలైడ్:** జస్ప్రీత్ బుమ్రా భారత యార్కర్ల నిపుణుడు. ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌కు అతడికి విశ్రాంతినివ్వడంతో ఆ బాధ్యతను ఇప్పుడు భువనేశ్వర్ కుమార్ తీసుకున్నాడు. ప్రస్తుతం అతడు బ్యాట్స్‌మెన్ పాదాలకు తగిలేలా యార్కర్లు విసరడం సాధన చేస్తున్నారు. మంగళవారం ఆసీస్‌తో రెండో వన్డే జరగనుంది. ఈ నేపథ్యంలో అతడు నెట్స్‌లో తీవ్రంగా యార్కర్లు విసురుతూ సాధన చేస్తున్నాడు. బుమ్రా లేని లోటు పూడ్చేందుకు ప్రయత్నిస్తున్నాడు. యార్కర్ వేయాలంటే ప్రత్యేక నైపుణ్యాలు కావాలి. బ్యాట్స్‌మెన్ పాదాల వద్ద బంతులు విసిరేందుకు సాధన చేస్తున్నా. డెత్ ఓవర్లలో పరుగులు నియంత్రించేందుకు, వికెట్లు తీసేందుకు ఈ అస్త్రం ఉపయోగపడుతుంది. చాన్నాళ్లుగా నేనీ బందులు విసరడం లేదు. నెలరోజులుగా టెస్టులు జరిగాయి. సుదీర్ఘ ఫార్మట్‌లో యార్కర్లు తరుచూ విసరరు. నేను టెస్టుల్లో ఆడలేదు. ఇప్పుడు వన్డేలు, టీ20లు ఆడుతున్నా కాబట్టి యార్కర్లు సాధన చేస్తున్నా. కొత్త బంతిని స్వింగ్ చేసి వికెట్లు తీయొచ్చు. బంతి పాతబడ్డ తర్వాత యార్కర్లు లేదా స్లో బంతులు విసిరితే వికెట్లు లభిస్తాయి. కొత్త బంతితో బౌలింగ్ చేస్తున్నప్పుడు అంతర్ వృత్తం బయట ఇద్దరు మాత్రమే ఫీల్డర్లు అవసరం అవుతారు.

## నిదహాస్ చేదు అనుభవాల్ని చెరిపేస్తా : శంకర్



**న్యూఢిల్లీ:** విజయ్ శంకర్ ఈ పేరు వినగానే అభిమానులకి వెంటనే గుర్తొచ్చే మ్యాచ్...గత ఏడాది మార్చిలో జరిగిన నిదహాస్ ట్రోఫీ ఫైనల్. బంగ్లాదేశ్‌తో ఆఖరి బంతి వరకు ఉత్కంఠగా సాగిన ఆ మ్యాచ్‌లో ఫాస్ట్ బౌలర్ ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ని ఎదుర్కోవడంలో విజయ్ శంకర్ (19బంతుల్లో 3ఫోర్లతో 17) దారుణంగా విఫలమయ్యాడు. ఎంతలా అంటే...ఆఫ్ స్టంప్‌కి వెలుపలగా ముస్తాఫిజుర్ వరుసగా విసిరిన బంతుల్ని అతను కనీసం టచ్ కూడా చేయలేకపోయాడు. అయితే...ఆఖరల్లో అసాధారణంగా హిట్టింగ్ చేసిన దినేశ్ కార్తీక్ (8బంతుల్లో 2ఫోర్లు, 3సిక్సర్లతో 29నాటౌట్) చివరి బంతికి సిక్స్ బాది భారత్‌ని గెలిపించాడు. దీంతో అప్పట్లో దినేశ్ కార్తీక్ రక్షించింది మ్యాచ్‌నే కాదు. విజయ్ శంకర్ కెరీర్‌ని కూడా అంటూ అభిమానులు పెద్దఎత్తున సెటైర్లు వేశారు. నిదహాస్ ట్రోఫీ ఫైనల్ తర్వాత టీమిండియాకి దూరమైన విజయ్ శంకర్ దాదాపు 9నెలలు తర్వాత మళ్లీ భారత్ వన్డే జట్టులో చోటు దక్కించుకున్నాడు. ఆస్ట్రేలియాతో జరగనున్న చివరి రెండు వన్డేలకి హార్థిక్ పాండ్యా స్థానంలో శంకర్‌కి సెలెక్టర్లు అవకాశం కల్పించారు. అడిలైడ్ వేదికగా మంగళవారం ఉదయం రెండో వన్డే జరగనున్న నేపథ్యంలో సోమవారం మీడియాతో విజయ్ శంకర్ మాట్లాడుతూ....నిదహాస్ ట్రోఫీ చేదు అనుభవాన్ని చెరిపేస్తానని ధీమా వ్యక్తం చేశాడు. ఆ టోర్నీ ఫైనల్ నాకు చాలా పాఠాలు నేర్పింది. మళ్లీ అసాధారణ స్థితికి రావడానికి రెండు రోజులు పట్టింది. ఎవరైనా...జట్టు విజయం కోసమే ఆడతారు. కానీ...ఆ చేదు అనుభవం నన్ను విపరీతంగా బాధించింది. కానీ...కెరీర్‌లో ప్రతి ఒక్కరికి ఇలాంటి అనుభవాలు ఉంటాయని ఆతర్వాత సర్దిచెప్పుకున్నా. ఇప్పుడు నిదహాస్ ట్రోఫీ ఫైనల్ గతం. ఆ మ్యాచ్ తర్వాత బ్యాటింగ్ ఫీల్డింగ్ నా తప్పిదాలని సరిదిద్దుకున్నా. ఆస్ట్రేలియా గడ్డపై వన్డే సిరీస్‌లో భారత్‌ని గెలిపించి ఆ చేదు అనుభవాల్ని చెరిపేస్తానని విజయ్ శంకర్ ధీమా వ్యక్తం చేశార

## అంపైర్ తప్పిదం.. సెంచరీ మిస్

**మెల్‌బోర్న్:** టెక్నాలజీ యుగంలో కూడా ఫీల్డ్ అంపైర్లు పప్పులో కాలేస్తున్నారు. ఈ మధ్య ఈ తరహా ఘటనలు మరి ఎక్కువయ్యాయి. మొన్న భారత్-ఆస్ట్రేలియా వన్డే మ్యాచ్‌లో




అంపైర్ తప్పిదం మ్యాచ్ ఫలితంపై ప్రభావం చూపగా...తాజాగా మరో అంపైర్ అలసత్వం బ్యాట్స్‌మెన్ శతకాన్ని పూర్తిచేసుకోకుండా చేసింది. ఆస్ట్రేలియా బిగ్‌బాష్‌లీగ్‌లో హోబర్ట్ హరికేన్స్, మెల్‌బోర్న్ స్టార్స్ మధ్య సోమవారం జరిగిన మ్యాచ్‌లో ఆసీస్ బ్యాట్స్‌మెన్ డిఆర్‌సి షార్ట్ అంపైర్ తప్పిదానికి బలయ్యాడు. తృటిలో శతకాన్ని చేజార్చుకున్నాడు.

హోబర్ట్ హరికేన్స తరుపున ఓపెనర్‌గా బరిలోకి దిగిన డిఆర్‌సి షార్ట్ 57బంతుల్లో 8ఫోర్లు, 4సిక్స్‌లతో 96 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. అయితే ఇన్నింగ్స్ 18వ ఓవర్‌లో విండీస్ స్టార్‌బౌలర్ డ్వాన్ బ్రావో యార్కర్ సంధించగా...డిఆర్‌సి అద్భుతంగా ఫైన్‌లెగ్ దిశగా బౌండరీ సాధించాడు. కానీ అంపైర్ మాత్రం ఆ ఫోర్‌ను లెగ్‌బైస్‌గా ప్రకటించాడు.

ఈ నిర్ణయంతో డిఆర్‌సి అవాక్కయ్యాడు. వెంటనే అంపైర్ నిర్ణయంపై అసహనం కూడా వ్యక్తం చేశాడు. ఆ సమయంలో డిఆర్‌సి వ్యక్తిగత స్కోర్ 86 పరుగులు. ఆ తర్వాత అతను స్ట్రైకింగ్ చేసినప్పటికీ సెంచరీ పూర్తిచేసుకునే అవకాశం దక్కలేదు. ఆఫోర్‌పై అంపైర్ సరైన నిర్ణయం తీసుకొని ఉంటే డిఆర్‌సి సెంచరీ పూర్తి అయ్యేది.

ఈ ఓవర్‌కు సంబంధించిన వీడియోను క్రికెట్ ఆస్ట్రేలియా అధికార వెబ్‌సైట్ క్రికెట్.కామ్.ఎయూ అధికార ట్విట్టర్‌లో షేర్ చేసింది.

దీంతో అభిమానులు ఆ అంపైర్‌పై తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. సందేహం:గా ఉంటే థర్డ్ అంపైర్ సమీక్ష కోరవచ్చుగా...అసలేం అయ్యింది.

ఈ అంపైర్లకు అంటూ కామెంట్ చేస్తున్నారు. ఈ మ్యాచ్‌లో హరికేన్స్ 59 పరుగులతో ఘన విజయం సాధించింది.

## పాండ్యా, రాహుల్‌కు శ్రీశాంత్ మద్దతు



**ముంబై:** మహిళల పట్ల అసభ్యకర వ్యాఖ్యలు చేసి సస్పెన్షన్‌కు గురైన టీమిండియా క్రికెటర్లు హార్థిక్ పాండ్యా, కెఎల్ రాహుల్‌లకు నిషేధిత క్రికెటర్ శ్రీశాంత్ మద్దతు తెలిపారు. కాఫీ విత్ కరణ్ షోలో సోయితప్పి మాట్లాడిన ఈ యువ ఆటగాళ్లపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతుం డగా...శ్రీశాంత్ మీడియా ముందుకు వచ్చి మద్దతు పలకడం ప్రస్తుతం చర్చనీయాంశమైంది. అంతే కాకుండా పాండ్యా, రాహుల్‌లు మ్యాచ్ విన్నర్లని, ప్రపంచకప్ టోర్నీలో పాల్గొనే భారతజట్టుకు వారి సేవలు ఎంతో అవసరమని అభిప్రాయపడ్డాడు. వారు దూరమైతే జట్టుకు తీవ్రనష్టం కలుగుతుందని చెప్పుకొచ్చాడు. వారు మాట్లాడింది తప్పే అయినప్పటికీ, వారికంటే పెద్ద తప్పులు చేసిన వారు చాలా మంది ఉన్నారని తెలిపాడు. వారంతా యధేచ్ఛగా వారి పనులు వారు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ఇక త్వరలోనే బిసిసిఐ తనపై విధించిన నిషేధాన్ని ఎత్తివేస్తుందని, తన ఫస్ట్ క్లాస్ క్రికెట్‌కు మార్గం సుగమం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశాడు. మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలతో క్రికెట్‌కు దూరమైన శ్రీశాంత్...హిందీ బిగ్‌బాస్ రియాల్టీలో పాల్గొని రన్నరప్‌గా నిలిచిన విషయం తెలిసిందే.

## 'పాండ్య, రాహుల్‌ను చక్కదిద్దడం మన బాధ్యత'

**న్యూఢిల్లీ:** 'కాఫీ విత్ కరణ్' షోలో మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన టీమిండియా యువ క్రికెటర్లు హార్థిక్ పాండ్యా, కెఎల్ రాహుల్ భేషరతు క్షమాపణలు తెలియజేశారు. వారి కెరీర్‌లు నాశనం చేయకుండా బిసిసిఐ సరైన దిద్దబాటు చర్యలు తీసుకోవాలని పాలకుల కమిటీ అధినేత వినోద్ రాయ్ సూచించారు. భేషరతు క్షమాపణలు ప్రకటించినప్పటికీ విచారణ జరిపేందుకు అంబుడ్స్‌మన్‌ను నియమించేందుకు ప్రత్యేక సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయాలని మరోవైపు పది రాష్ట్ర సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. సిఓఏ సభ్యురాలు డయానా ఎడుల్జీ మాత్రం విచారణను సిఓఏ లేదా బిసిసిఐ చేపట్టాలని కోరుతోంది. పాండ్య, రాహుల్‌ను సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. తాజా షోకాజ్ నోటీసులకు రాహుల్, పాండ్యా బదులిచ్చారు. భేషరతు క్షమాపణలు తెలియజేశారు. బిసిసిఐ నిబంధన 41(సి) ప్రకారం విచారణ చేపట్టాలని సిఓఏ అధినేత రాయ్ సూచించారని బిసిసిఐ అధికారి ఒకరు తెలిపారు. ఎడుల్జీ మాత్రం ఆటగాళ్లను కావాలని రక్షించే ప్రయత్నం జరగొచ్చని ఆందోళన వ్యక్తం చేస్తున్నారట. ఈ నేపథ్యంలో రాయ్ ఆమెకు ఓ ఈమెయిల్ పంపించారు. ఆటగాళ్లను ఉద్దేశపూర్వకంగా రక్షించాలన్నది విచారణ లక్ష్యం కావొద్దు. భారత క్రికెట్ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవాలి. షోలో ఆటగాళ్ల ప్రవర్తన బాగాలేదు. వారి వ్యాఖ్యలు చూసిన వెంటనే హద్దుమీరారని చెప్పాను. వారిని హెచ్చరించి సరైన దారిలో పెట్టే బాధ్యత మనదే. వారి ప్రవర్తన సరిదిద్ది విచారణ ముగిసిన వెంటనే మైదానంలోకి పంపించాలి. విదేశాల్లో సిరీస్ జరుగుతున్నప్పుడు వారిని పిలిపించడం సిగ్గుచేటు. నిర్ణయాన్ని ఆలస్యం చేయకుండా దిద్దుబాటు చర్యలు తీసుకోవాలి. 41(సి) నిబంధన ప్రకారం ఆటగాళ్ల వివరణ తీసుకున్న తర్వాత సిఈఓ విచారణ చేపట్టాలి. న్యాయం జరిగేలా చూడాలి. జనవరి 17న కోర్టులో విచారణ ఉంది. అంబుడ్స్‌మన్‌ను నియమించేందుకు సుప్రీం న్యాయమూర్తిని అనుమతి కోరదాం. ఒకవేళ కుదరకపోతే న్యాయ సలహా మేరకు తాత్కాలిక అంబుడ్స్‌మన్‌ను నియమిద్దాం. సిఈఓ ఇచ్చిన విచారణ నివేదికను పరిశీలించి అంబుడ్స్‌మన్ తుది నిర్ణయం తీసుకోవాలని రాయ్ తెలిపారు. బిసిసిఐ అనుబంధ సంఘాలు పది రోజుల్లోపు ప్రత్యేక సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయాలని కోరుతున్నాయి. కొత్త రాజ్యాంగం ప్రకారం బిసిసిఐ కార్యదర్శి 21 రోజుల్లోపు సమావేశం ఏర్పాటు చేయొచ్చు. అత్యవసరం సమావేశం కావాలంటే అధ్యక్షుడు (తాత్కాలిక) మాత్రమే ఏర్పాటు చేయాలి. కోర్టు ఉత్తర్వులు ఉల్లంఘన కిందకు వస్తుందని గతంలో తాత్కాలిక అధ్యక్షుడు సిజె ఖన్నా ఒక సమావేశానికి హాజరైనా సంతకం చేయలేదు. మరో సమావేశానికి హాజరే కాలేదు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.